సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM


పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం

వెల: ₹ 7.00

సంపుటి: 16
సంచిక: 259

ఆదివారం 10-12-2023

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



'అవినీతి, అసత్య వార్తలు క్యాన్సర్ కన్నా ప్రమాదకరం'



సఫారీ సవాల్‌కు సై

భారత గడ్డపై వన్డే ప్రపంచకప్‌ను ఎగరేసుకుపోయిన ఆస్ట్రేలియాను పొట్టి ఫార్మాట్‌లో టీమిండియా గట్టి దెబ్బ కొట్టింది. ఇప్పుడు కూడా దాదాపు అలాంటి జట్టుతోనే దక్షిణాఫ్రికాతో కలిన సవాల్‌కు టీమిండియా సై అంటోంది.


- వివరాలు 12లో



అయిదు పడవల ప్రయాణం

రెండు పడవల మీద ప్రయాణం చాలామందికి కష్టమేమోగానీ కొద్దిమందికి మాత్రం చాలా ఇష్టం. థియేటర్ ఆర్టిస్ట్, మోడల్, హీరోయిన్, ప్రొడ్యూసర్‌గా పేరు తెచ్చుకున్న హుమా ఖురేషి 'జేబా: యాన్ యాక్సిడెంటల్ సూపర్‌హీరో' పుస్తకంతో రైటర్‌గా మారింది. రైటర్‌గా తన అనుభవాలను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకుంది.

'ప్రపంచాన్ని కాపాడిన మహిళ కథ ఇది. సామాజిక కట్టుబాట్లకు అతీతంగా అన్ని వర్గాల వారికోసం రాసిన పుస్తకం' అంటుంది ఖురేషి. నవరసాలలో హాస్యరసం తనకు కష్టం అంటుంది ఖురేషి. 'నేను రాసిన హ్యూమర్ నాకు విపరీతంగా నవ్వు తెప్పించవచ్చు. ఇతరులు అసలే నవ్వకపోవచ్చు. అందుకే హ్యూమర్ రాయడం చాలా కష్టం' అంటుంది ఖురేషి. ఈ పుస్తకంలో కథానాయిక 'జేబా'తో పాటు ఎన్నో క్యారెక్టర్లు ఉన్నాయి. అన్ని క్యారెక్టర్లు తనకు ఇష్టమే అని చెబుతున్న హుమా ఖురేషి రైటర్‌గా కూడా మంచి పేరు తెచ్చుకోవాలని ఆశిద్దాం.



లిటిల్ స్టార్స్ ఇన్ ఫైవ్‌స్టార్

ఒక వ్యక్తి కొంత మంది పిల్లలను ఫైవ్‌స్టార్ హోటల్‌కు తీసుకువెళ్లి వారికి ఇష్టమైన పదార్థాలు తినిపించిన వీడియో వైరల్ అయింది. ఆ పిల్లలకు ఈయన తండ్రి కాదు. కనీసం దూరపుచుట్టం కాదు. వీరు వీధిబాలలు. ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఈ వీడియో 39 మిలియన్‌ల వ్యూస్‌ను దక్కించుకుంది. కవల్‌చాబ్ర అనే వ్యక్తి కారు ట్రాఫిక్ జామ్‌లో నిలిచిపోయినప్పుడు కొందరు పిల్లలు కారు అద్దాలను తుడవడం మొదలు పెట్టారు. వారిని చూడగానే చాబ్రకు 'అయ్యో!' అనిపించింది. వెంటనే పిల్లలను కారులో కూర్చోబెట్టుకొని ఫైస్టార్ హోటల్‌కు తీసుకువెళ్లాడు. ఈ వైరల్ వీడియో ఎంతోమందిని ఇన్‌స్పైర్ చేస్తోంది.





1970లలో బొంబాయి మొత్తంలో 10 ఇంపాలా కార్లు ఉంటే వాటిలో ఒకటి **జూనియర్ మెహమూద్**ది. 1960-70ల మధ్య సినిమాల్లో **జూనియర్ మెహమూద్** ఒక సూపర్‌స్టార్‌లా వెలిగాడు. చైల్డ్ ఆర్టిస్ట్‌గా అతని ప్రాభవం వైరల్‌గా ఉండేది. శుక్రవారం **జూనియర్ మెహమూద్** కన్నుమూశాడు. అభిమానులు అతని పాత పాటలను, సన్నివేశాలను మళ్లీ వైరల్ చేస్తున్నారు.

ఓన్లీ సూపర్‌స్టార్

'హమ్ కాలే హైతో క్యా హువా దిల్ వాలే హై'... పాట 'గుమ్‌నామ్' (1965)లో పెద్ద హిట్. కమెడియన్ మెహమూద్ ఈ పాటకు డాన్స్ చేశాడు. సరిగ్గా మూడేళ్ల తర్వాత 1968లో అదే పాటకు 'బ్రహ్మచారి'లో జూనియర్ మెహమూద్ డాన్స్ చేశాడు. అతని అసలు పేరు నయీమ్ సయీద్. అప్పటికి అతనికి ఏడెనిమిదేళ్లు కూడా లేవు. తనను ఇమిటేట్ చేసిన నయీమ్ సయీద్‌కు మెహమూద్ 'జూనియర్ మెహమూద్' అనే బిరుదు ఇచ్చి ఆశీర్వదించాడు. చనిపోయే వరకూ నయీమ్ అసలు పేరుతో కాకుండా జూనియర్ మెహమూద్‌గానే గుర్తింపు పొందాడు. 1968-70ల మధ్యకాలంలో జూనియర్ మెహమూద్ సూపర్‌స్టార్‌గా వెలిగాడు. సినిమాకు లక్ష రూపాయలు తీసుకునేవాడు. 1969లో రోజుకు 3000 రూపాయలు చార్జ్ చేసేవాడు. రాజేష్ ఖన్నా, జితేంద్ర, సంజీవ్ కుమార్‌లాంటి పెద్ద పెద్ద హీరోలతో కలిసి పని చేశాడు.



ఇంపాలా కారులో తిరిగేవాడు. ఇతను స్టార్ అయ్యే ముందు వరకూ కుటుంబం చాలా పేదరికంలో ఉండేది. అతని తండ్రి రైల్వే డ్రైవర్. కాని ఆ తర్వాత జూనియర్ మెహమూద్ సంపాదనతో అందరూ స్థిరపడ్డారు. రిలీజైన సినిమాకు ఫ్లాప్ టాక్ వస్తే జూనియర్ మెహమూద్‌తో పాట తీసి యాడ్ చేసి ఆడించిన సందర్భాలున్నాయి. శుక్రవారం 67 ఏళ్ల వయసులో జూనియర్ మెహమూద్ ముంబైలో కన్నుమూశాడు. భారతీయ చలనచిత్ర చరిత్రలో చైల్డ్ ఆర్టిస్ట్‌గా స్టార్‌డమ్‌ను చూసిన జూనియర్ మెహమూద్‌ను అభిమానులు తలచుకుని అతని సినిమా సన్నివేశాలను వైరల్ చేస్తున్నారు.

వైరల్

ఈ రెస్టారెంట్‌లో చెంపదెబ్బలు వడ్డిస్తారు!

అనగనగా జపాన్‌లో 'షచిహోకయ-యా' అనే రెస్టారెంట్ ఉంది. నాగోయ నగరంలో ఉన్న ఈ రెస్టారెంట్‌కు రుచుల కోసం కాదు చెంపదెబ్బల కోసం కస్టమర్‌లు క్యూ కట్టేవారు. రెస్టారెంట్‌లోకి అడుగు పెట్టగానే కస్టమర్ చెంప చెళ్లుమనిపిస్తుంది వెయిటర్. ఈ రెస్టారెంట్‌లో ఒక లేడి వెయిటర్ కస్టమర్ చెంప చెళ్లుమనిపిస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది.

'ఇదెక్కడి చోద్యమమ్మా' అని ప్రపంచం బిత్తరపోతుండగానే రెస్టారెంట్ వాళ్లు 'ఎక్స్' వేదికగా ప్రకటన చేశారు. 'మా రెస్టారెంట్‌లో ప్రస్తుతం చెంపదెబ్బలు లేవు. రెస్టారెంట్‌కు రావడానికి ముందు ఈ విషయాన్ని గమనించాలని మనవి' అనేది ఆ ప్రకటన సారాంశం.

పబ్లిసిటీ కోసం చెంపదెబ్బల సంప్రదాయాన్ని ప్రవేశపెట్టారా? లేక దీని వెనుక 'ఈ రెస్టారెంట్‌లో చెంపదెబ్బ తింటే కలిసి వస్తుంది' అనే సెంటిమెంట్ దాగుందా అనేది తెలియదుగానీ రుచులతో సంబంధం లేకుండానే ఈ రెస్టారెంట్ పేరు ప్రపంచవ్యాప్తంగా సుపరిచితం అయింది.



చలిపులికి సవాలు విసురుతూ....

మైనస్ 16 డిగ్రీ సెల్సియస్ టెంపరేచర్‌లో చలికి చేతులు కొంకర్లు పోతాయి. అడుగు తీసి అడుగు వేయాలంటే కష్టం. అలాంటి వాతావరణంలో పుషప్‌లు చేయడం అంత ఈజీ కాదు. అయితే ప్రముఖ ఫిట్‌నెస్ కోచ్ నేహా బంగియాకు అలాంటి వాతావరణం అవరోధం కాలేదు. కశ్మీర్‌కు వెళ్లిన నేహా అక్కడి ఆర్మీ సోల్జర్‌తో కలిసి స్పీడ్‌గా పుషప్‌లు చేస్తున్న వీడియో ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అయింది. 'ఇలాంటి అతిశీతల వాతావరణంలో కొన్నిరోజులు ఉండడానికే మాకు కష్టంగా అనిపించింది. మన సైనికులు మాత్రం ఇలాంటి వాతావరణాన్ని కూడా తట్టుకొని దేశంకోసం పనిచేస్తున్నారు' అని కాప్షన్‌లో రాసింది నేహా బంగియా.





ఏమోయి? తెలుసునా మోయి మోయి!

'ఇంటర్‌నెట్టున ఏ నిమిషానికి ఏ ట్రెండు వచ్చునో ఎవరు ఊహించెదరు' అని పాడుకోవాల్సిన టైమ్ ఇది. ప్రస్తుతం 'మోయి మోయి' అనేది వైరల్ ట్రెండ్‌గా మారింది.'టిక్‌టాక్'లో వైరల్ అయిన సెర్బియన్ పాట నుంచి ఈ ట్రెండ్ వచ్చింది. ఈ ట్రెండ్‌లో భాగంగా రకరకాల మీమ్స్, పేరడీలు, రీల్స్ వస్తున్నాయి. 'మోయి మోయి'కి సొంత డ్యాన్స్‌ను కూడా క్రియేట్ చేశారు.

సెర్బియన్ సింగర్-సాంగ్‌రైటర్ టియా డోర 'మోయి మోయి' సాంగ్ యూట్యూబ్‌లో 60 మిలియన్‌ల వ్యూస్ సొంతం చేసుకుంది. నిజానికి పాటలో 'మోయి మోర్' అని ఉంటుంది. అయితే మిస్టేక్ వల్ల'మోర్' కాస్త 'మోయి'గా మారింది.


తన పాట ట్రెండ్ కావడంతో టియా డోర ఆనందంతో తబ్బిబ్బైపోతూ'థ్రెడ్స్'లో ఇలా స్పందించింది...

'సెర్బియన్ మ్యూజిక్ ప్రపంచవ్యాప్తం కావడం సంతోషంగా ఉంది. ప్రతిరోజూ ప్రపంచం నలుమూలల నుంచి అభినందన సందేశాలు వస్తున్నాయి. ఐ లవ్ యూ'

'మోయి మోయి' ట్రెండ్ నేపథ్యంలో బాలీవుడ్ నటీమణులు ఉర్ఫీ జావెద్, డాలీ సింగ్‌లు ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన వీడియో వైరల్ అయింది. ఈ వీడియోలో ఉర్ఫీ, డాలీసింగ్‌ల 'మోయి మోయి' డ్యాన్స్‌కు ప్రేక్షకులు 'వావ్' అంటున్నారు.



హెల్త్



చెప్పుకోలేని బాధ... ఫిస్టులా!

మల ద్వారం దగ్గర వచ్చే 'ఫిస్టులా' సమస్య బయటకు చెప్పుకోలేని బాధ. మల ద్వారం దగ్గర పెద్ద పేగు తెరచుకుని, జీర్ణమయ్యాక మిగిలిపోయిన వ్యర్థాల్ని అక్కడ్నుంచి బయటకు విసర్జింపచేస్తుంది. అలాంటి ఆ పెద్దపేగు గోడకు రంధ్రాలు పడి... ఆ సన్నటి రంధ్రాలు లోపలివైపునకు పెరుగుతూ పోతే... ఆ కండిషన్‌ను 'ఫిస్టులా' అంటారు. ఇది... మలద్వారం దగ్గరి పెద్దపేగు గోడల్లోకి... సన్నటి క్రాక్‌లు బయల్దేరినట్టుగా లోపలివైపునకు పెరుగుతూ పోతూ, ఇన్ఫెక్షన్లకు తావిస్తూ ఉంటాయి. ఇరుకైన ప్రదేశం... పైగా పేగులోపలి వైపునకు ఇన్ఫెక్షన్ పాకుతూ పోతుండటంతో చికిత్స చేయడం, నయం చేసి తగ్గించడం కష్టమవుతుంది. ఇలాంటి ఈ 'ఫిస్టులా' సమస్యపై అవగాహన కోసం ఈ కథనం.

సాధారణంగా ఫిస్టులా అనేది మలద్వారం గోడ చివరి భాగంలో ఒక గడ్డలా మొదలవుతుంది. ఆ గడ్డను పెరి-యానల్ ఆబ్సెస్ అంటారు. చికిత్స కోసం సర్జరీ చేసినప్పుడు లేదా కొన్నిసార్లు దానంతట అదే గడ్డ చితికిపోతుంది. ఒకసారి అలా చితికాక... ఆ గడ్డ ఉన్న ప్రదేశంలో ఓ రంధ్రం మొదలై... అది పేగుగోడలోకి పాకుతూ ఫిస్టులాగా రూపొందుతుంది. మిగతా శరీరంలో ఎక్కడ పుండు అయినా మాన్పడం చాలా తేలిక. కానీ మలం బయటకు రాకుండా ఏర్పాటైన స్ఫింక్టర్ కండరాలు ఉన్న చోటూ, అలాగే ప్రతినిత్యం పై నుంచి వ్యర్థ పదార్థాలు మల రూపంలో వస్తూ ఉండే చోటు కావడంతో నయం కావడం కష్టంగా మారుతుంటుంది.

లక్షణాలు...

పెరీయానల్ ఆబ్సెస్ గడ్డ సరిగ్గా మలద్వారం పెదవి అంచున పెరిగి... పగిలి... ఎప్పటికీ మానని పుండులా అనిపిస్తూ ఉంటుంది. ఒకవేళ మానినా అది తాత్కాలికమే అన్నట్టుగా ఉంటుంది.

ముందస్తు వైద్య పరీక్షలివి... : ఫిస్టులా బాధితులకు చికిత్స చేసే ముందు... వారికి డయాబెటిస్ లేదా కిడ్నీ ఫెయిల్యూర్ వంటి ఆరోగ్య సమస్యలు ఏవైనా ఉన్నాయా లేవా అన్న విషయాలను తెలుసుకోవాలి. ఉంటే ముందుగా నియంత్రణలో ఉంచుకోవాలి.

- తర్వాత మలద్వారం నుంచి లోపలికి గొట్టాన్ని పంపించి చేసే సిగ్మాయిడోస్కోపీ లేదా కొలనోస్కోపీ వంటి పరీక్షలు చేసి, మలద్వారానికి సంబంధించిన ఇతర వ్యాధులేవీ లేవని నిర్ధారణ చేసుకోవాలి. ఫిస్టులా మొదటిసారే వచ్చి... అది సంక్లిష్టంగా లేనట్లయితే పర్లేదు. కానీ... ఒకవేళ అది మాటిమాటికీ తిరగబెడుతుంటే, దాని తీవ్రతను తెలుసుకునేందుకు ఫిస్టులోగ్రామ్ అనే పరీక్ష చేయాలి. ఎమ్మార్ ఫిస్టులోగ్రామ్ ద్వారా కూడా ఈ పరీక్ష చేయవచ్చు.
- ఫిస్టులాకు శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించే ముందుగా కూడా ఈ ఎమ్మార్ ఫిస్టులోగ్రామ్ చేస్తారు.
- మలద్వారం ద్వారా ఫిస్టులాలోకి అల్ట్రాసౌండ్ ప్రోబ్ అనే ఉపకరణాన్ని లోపలికి పంపుతూ చేసే 'ఎండో-యానల్ అల్ట్రాసౌండ్' అనే పరీక్షతో ఫిస్టులా అన్నది పెద్దపేగు గోడల్లోకి ఎంత లోపలికి వ్యాపించిందో తెలుసుకోవచ్చు.

ఫిస్టులాకు చికిత్సలు...

- **దారంతో చికిత్స:** మందు పూసి ఉన్న ఒక దారాన్ని ఫిస్టులా ముఖద్వారం గుండా... ఆ పైప్‌లో లోనికి వెళ్లగలిగినంత మేరకు ప్రవేశపెట్టే చికిత్స నిర్వహిస్తారు. అప్పుడు ఆ దారానికి అంటి ఉన్న మందు... ఫిస్టులా పైప్‌ను క్రమంగా లోపలి నుంచి ముఖద్వారం వైపునకు మూసుకుపోయేలా చేస్తుంది. ఇలా చేసే చికిత్సలో మలద్వారం స్ఫింక్టర్‌కు అతి తక్కువ నష్టం (డ్యామేజ్) జరుగుతుంది. ఇది ఒకే సిట్టింగ్‌లో కాకుండా... అనేక సిట్టింగ్‌లలో చేసే చికిత్స.
- **ఫిస్టులా ముఖ ద్వార మార్గాన్ని మూసివేసే శస్త్ర చికిత్స:** శరీరంలో మరోచోట ఉన్న మ్యూకోజా కండరాలను సేకరించి ఫిస్టులా ముఖద్వార మార్గాన్ని 'మ్యూకోజల్ అడ్వాన్స్‌మెంట్ ఫ్లాప్' అనే శస్త్ర చికిత్స ద్వారా మూసేస్తారు.
- **వ్యాఫ్ట్ శస్త్రచికిత్స:** 'వ్యాఫ్ట్' అనే సంక్షిప్త రూపానికి... 'వీడియో అసిస్టెడ్ యానల్ ఫిస్టులా ట్రీట్‌మెంట్' విస్తరణ రూపం. ఇందులో బాగా చిన్నదీ, అతి సునిశితమైనదీ అయిన ఓ టెలిస్కోప్‌కు అత్యంత చిన్నదైన వీడియో కెమెరాను అమర్చి ఫిస్టులా పైప్ లోపలికి పంపుతారు. ఫిస్టులా లోపలి మార్గాలను స్పష్టంగా చూస్తూ... క్రమంగా లోపలి నుంచి ఫిస్టులా మార్గాల్ని మూసుకుపోయేలా కాల్చేస్తూ బయటి వైపునకు వస్తారు. ఈ ప్రక్రియను కాటరైజేషన్ అంటారు. లోపల్నించి ఇలా కాటరైజ్ చేస్తూ వస్తున్నందున క్రమంగా ఫిస్టులా మానిపోతుంది.
- ఫిస్టులా పైప్‌లోకి కొన్ని పూడిక పదార్థాలను ఇంజెక్షన్ ద్వారా పంపి, ఆ మార్గమంతా పూడిపోయేలా చేయడం కూడా ఒక చికిత్సా ప్రక్రియ. ఇది గతంలో చేసే పాత పద్ధతి. ఇప్పుడిలా ఎవరూ పెద్దగా చేయడం లేదు.
- **అరుదుగా కొలొస్టమీ :** ఫిస్టులా పదే పదే తిరగబెడుతూ ఇబ్బంది పెడుతుంటే... మల ద్వారాన్ని కొన్నాళ్లపాటు మూసేసే 'కొలొస్టమీ' శస్త్రచికిత్స చేస్తారు. ఇలా చేయాల్సి వచ్చినప్పుడు మలం బయటకు వెళ్లడానికి శస్త్ర చికిత్సతో మరో మార్గాన్ని ఏర్పరచి, అప్పుడు మల ద్వారాన్ని మూసేస్తారు. ఇది చేయడం వల్ల మాటిమాటికీ ఆ మార్గంలో మలం ప్రయాణం చేయదు కాబట్టి ఫిస్టులా పైపులను మూసేయడానికి చేసే చికిత్స సులువవుతుంది.

ఫిస్టులా రకాలు...

- పగిలిన పుండు తెరచుకునే ప్రదేశం ఆధారంగా ఫిస్టులాను రెండు రకాలుగా చెప్పవచ్చు. మొదటిది లో- ఫిస్టులా. ఫిస్టులా తెరచుకునే ముఖద్వారం సరిగ్గా మలద్వారం అంచునే ఉండి, బయటకు కనిపిస్తుంటే దాన్ని లో- ఫిస్టులాగా అంటారు.
- ఇక ఈ పగిలిన ఆబ్సెస్ ఏర్పరచిన రంధ్రం అంతకంటే లోపల (అంటే మలద్వారం లోపలే) ఉంటే దాన్ని హై - ఫిస్టులాగా చెబుతారు.
- కొన్నిసార్లు ఈ ఫిస్టులా ముఖద్వారం... మలద్వారాన్ని మూసి ఉంచే స్ఫింక్టర్ కండరాల్లో ఉండవచ్చు. కొన్ని సందర్భాల్లో ఫిస్టులా అన్నది కేవలం ఒకే పైప్‌లా కాకుండా అనేక పైప్‌లు కలిసిన కాంప్లెక్స్ ట్రాక్స్ (సంక్లిష్ట మార్గాల్లా) కూడా ఉండవచ్చు.

నివారణ ఇలా...

శస్త్రచికిత్స తర్వాత లేదా ముందు నుంచే ఫిస్టులా రాకుండా నివారించుకోవడానికి గాని కొన్ని సూచనలు పాటించడం అవసరం. అవి... మలబద్ధకం లేకుండా చూసుకోవడం, సుదీర్ఘకాలం కూర్చుని ఉండకుండా పనిచేసే సమయంలో తరచూ కుర్చీలోంచి లేస్తూ ఉండటం, బిగుతైన దుస్తులు ధరించకుండా కాస్తంత వదులైన దుస్తులు ధరించడం వంటి సూచనల ద్వారా ఫిస్టులాను చాలావరకు నివారించవచ్చు.



డా॥ ప్రశాంత్ కొయ్యాడ
సీనియర్ సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్

పుట్టు కామెర్లు!

అప్పుడే పుట్టిన చిన్నారికి ఎదురయ్యే వైద్య సమస్య 'పుట్టుకామెర్లు'! తమ బతుకు పోరాటం మొదలుపెట్టీ పెట్టకముందే కనీసం 60 శాతం మంది బుజ్జిపాపాయిలకు ఈ సమస్య ఎదురవుతుంది. చాలామందిలో దానంతట అదే తగ్గిపోయే ఈ సమస్యను చూసి... అప్పుడే బిడ్డనెత్తుకున్న తల్లులూ, తండ్రులూ బెంబేలెత్తుతారు. పైగా బిడ్డను కాపాడుకోవడానికి తమకు తెలిసిన గృహ వైద్యాలూ, చిట్కావైద్యాలు చేస్తారు. అసలు సమస్య కంటే ఆదుర్దాలో తెలిసీతెలియక చేసే ఈ వంటగది చిట్కావైద్యాలే కొన్నిసార్లు ప్రమాదకరంగా పరిణమించవచ్చు. ఈ సమస్యపై అవగాహన కోసం, అపోహలు తొలగించుకోవడం కోసం ఉపయోగపడేదే ఈ కథనం.



బిడ్డపుట్టిన ఆనందాన్ని కాసేపు కూడా ఉండనివ్వకుండానే దాపురించే ఈ సమస్య అసలు ఎందుకొస్తుందనే సందేహం చాలామందిలో ఉంటుంది. పైగా అప్పటికి బిడ్డ ఏదీ తిన లేదూ... తాగలేదు. అంతలోనే... కొత్తగా ఈలోకంలోకి వచ్చీరాగానే వచ్చే పుట్టుకామెర్లకు కారణం తెలుసుకోవాలనే ఆసక్తి కూడా ఉంటుంది.

పుట్టుకామెర్లు ఎందుకొస్తాయంటే...?

అప్పుడే పుట్టిన బిడ్డ తాలూకు చిన్ని కాలేయానికి... బిడ్డలో స్రవించే బిలురుబిన్‌ను ప్రాసెస్ చేసే సామర్థ్యం ఇంకా అలవడదు. దాంతో... జీర్ణ వ్యవస్థలోకి వెళ్లాల్సిన ఆ బిలురుబిన్ రక్తంలో కలుస్తుంది. ఫలితంగా కామెర్లు బయటపడతాయి. అయితే... సమయం గడిచే కొద్దీ కాలేయం తన సామర్థ్యాన్ని పెంచుకుంటుంది. దాంతో బిలురుబిన్‌ను ప్రాసెస్ చేయడం మొదలుపెడుతుంది. ఫలితంగా ఈ కామెర్లు వారం లోపే తగ్గిపోతాయి.

చికిత్స ఎప్పుడంటే?

జీవకార్యకలాపాలు మొదలు కాగానే... వాటిని పూర్తిగా నిర్వహించలేకపోవడంతో వచ్చే (పుట్టు)కామెర్లు కావడంతో వీటిని ఫిజియలాజికల్ జాండిస్ అంటారు. ఫిజియలాజికల్ కార్యకలాపాలు ముమ్మరం కాగానే తగ్గుతాయి కాబట్టి వాటికి ఆ పేరు. అయితే కొన్నిసార్లు... (చాలా అరుదుగానే)... అవి కాస్త ప్రమాదకరంగా మారవచ్చు. అప్పుడు వాటిని పాథలాజికల్ జాండిస్ లేదా ఎగ్జాజరేటెడ్ జాండిస్ అంటారు.

పాథలాజికల్ జాండిస్ ఎందుకంటే...?

కొన్ని అంశాలు పాథలాజికల్ జాండిస్ / ఎగ్జాజరేటెడ్ జాండిస్‌కు దారితీస్తాయి. ఉదాహరణకు... పుట్టిన బిడ్డకు ఉన్న బ్లడ్‌గ్రూపునకూ, తల్లి బ్లడ్ గ్రూపునకు మధ్య సమన్వయం కుదరనప్పుడు;

- తల్లులు బిడ్డలకు సరైన రీతిలో పాలు పట్టకపోవడంతో బిడ్డల్లో ద్రవాహారంలో లోపాలు, ఖనిజ లవణాల లోపం రావడం (డీ-హైడ్రేషన్)తో
- బిడ్డలో స్రవించే జీ6పీడీ అనే ఎంజైమ్ లోపించడం... వంటి సమస్యలతో కామెర్లు మరింత పెరగవచ్చు.

చికిత్సలు...

జాండిస్ పెరిగినప్పటికీ... ఇప్పుడున్న వైద్యసదుపాయాలతో ఆ పరిస్థితిని తేలిగ్గా చక్కదిద్దవచ్చు. బిడ్డలో స్రవిస్తున్న అదనపు బిలురుబిన్‌ను తొలగించడం ద్వారా ఈ పరిస్థితిని అధిగమించవచ్చు. దీనికి చేయాల్సిందల్లా బిడ్డకు తగినంత ద్రవాహారం లభ్యమయ్యేలా చూడటమే. అంటే... బిడ్డకు పుష్కలంగా తల్లిపాలు అందేలా చూడాలి.

దీనికి తోడు ఫొటోథెరపీ అనే చికిత్సలో బిడ్డను కొన్నిరకాల కాంతిపుంజాలకు ఎక్స్‌పోజ్ చేయడం ద్వారా డాక్టర్లు పరిస్థితిని చక్కదిద్దుతారు. చాలా అరుదైన సందర్భాల్లో... పరిస్థితి మరింత జటిలం అయినప్పుడు బిడ్డకు రక్తమార్పిడి చికిత్స చేయాల్సి రావచ్చు.


అపోహలూ... మూఢనమ్మకాలు

ఇంత తేలిగ్గా అధిగమించగల సమస్యను కొందరు తమ అపోహలతో, మూఢనమ్మకాలతో పరిస్థితిని మరింత తీవ్రరూపం దాల్చేలా చేస్తారు.

కొత్తగా తల్లి దండ్రులైన వారు తెలుసుకోవాల్సిన విషయాలివి...

- తల్లి పాలు పట్టడం వల్ల బిడ్డలో కామెర్లు మరింతగా పెరుగుతాయనేది కేవలం అపోహ మాత్రమే. నిజానికి తల్లిపాలతో ఎలాంటి హానీ ఉండకపోగా... తల్లిపాలు పట్టడం వల్లనే బిడ్డకు తగినన్ని ద్రవాలు సమకూరి (హైడ్రేషన్ జరిగి) అది జాండిస్ తగ్గడానికి దోహదపడుతుంది.
- బిడ్డకు నీళ్లు పట్టించడం లేదా కొన్ని ద్రవాల మిశ్రమాన్ని ఇవ్వడం ద్వారా ఈ కామెర్లకు చికిత్స చేయవచ్చునని కొందరు చెబుతారు. కానీ... హైడ్రేషన్ దీనికి మంచిదే అయినప్పటికీ అప్పుడే పుట్టిన పిల్లలకు తల్లి పాలకు మించిన ఆహారం లేదు. కాబట్టి నీళ్లు పట్టించడం, ఇతర ద్రవాల మిశ్రమాలు అప్పుడే పుట్టిన బిడ్డకు ఇవ్వడం ఎంతమాత్రమూ సరికాదు. మంచిదీ కాదు.
- ఉదయపు లేత ఎండ కాంతి పుట్టుకామెర్లకు మంచి చికిత్స అని కొందరు భావిస్తారుగానీ.. లేత ఎండ ద్వారా చర్మం గ్రహించే కాంతితోనే మొత్తం జాండిస్ తగ్గదు. పూర్తిగా తగ్గాలంటే ఫొటో థెరపీ చికిత్సను బిడ్డకు అందించాలి. పైగా ఒక్కోసారి ఎండ వల్ల చర్మం కమిలి బిడ్డకు సన్‌బర్న్స్ రావచ్చు.
- ఇళ్లలోని ట్యూబ్‌లైట్ కాంతితోనూ పుట్టుకామెర్లకు చికిత్స చేస్తేచాలని కొందరు అపోహ పడుతుంటారు. ఆసుపత్రిలో ఈ చికిత్సకు ఉపయోగించే లైట్... మన ఇంటి ట్యూబ్‌లైట్ లాగానే అనిపించినా, ఆ కాంతి వెలువరించే వేవ్‌లెంగ్త్ వేరు... చికిత్సలో ఉపయోగించే తరంగాల వేవ్‌లెంగ్త్ వేరు.

పుట్టుకామెర్ల (ఫిజియలాజికల్ జాండిస్) వల్ల బిడ్డ మానసిక, శారీరక ఎదుగుదలకు ఎలాంటి లోపమూ ఉండదు. ఇది తాత్కాలికంగా వచ్చిపోయే చిన్ని సమస్య అని గుర్తిస్తే... అప్పుడు బిడ్డను కన్న కొత్త తల్లిదండ్రులకు చిన్నారి సమస్య పట్ల అవగాహన, భరోసాతో పాటు, బిడ్డపుట్టిన ఆనందమూ సొంతమవుతుంది.



డా॥ లక్ష్మీ వేద ప్రకాశ్
సీనియర్ నియోనేటాలజిస్ట్ అండ్ పీడియాట్రిషియన్

పొట్టలో గ్యాస్ సమస్య తగ్గించుకోవడం ఇలా...

పొట్టలోని గ్యాస్ చేరి అది బయటకు వెళ్లేవరకు బాధితులకు ఓ సమస్యే. కొన్నిసార్లు గ్యాస్ వల్ల ఛాతీలో నొప్పి వచ్చి, అది గుండెపోటేమో అన్న అనుమానం కలిగించి, మానసికంగా, ఆర్థికంగా కూడా సమస్యాత్మకమవుతుంది.

గ్యాస్ సమస్యను అధిగమించడం ఎలాగంటే...

- మెల్ల మెల్లగా బాగా నమిలి తినాలి. తక్కువ మోతాదుల్లో ఎక్కువసార్లు తినాలి.
- తినేటప్పుడు గాలి నోట్లో పోకుండా, పెదవులను మూసి ఆహారాన్ని నమలాలి.
- కొవ్వు ఎక్కువగా ఉండేవీ, డీప్ ఫ్రై వేపుళ్లు వీలైనంత తక్కువగా తీసుకోవాలి.
- పాలల్లో ల్యాక్టోజ్ రహిత పాలు, పాల ఉత్పాదనలను తీసుకోవడం మేలు.
- సోడాలు, కార్బొనేటెడ్ డ్రింక్స్, కూల్‌డ్రింక్స్ వంటి బీవరేజెస్‌కు దూరంగా ఉండాలి.
- కాఫీ, టీ పరిమితంగా తీసుకోవాలి.
- రోజూ కనీసం రెండు లీటర్ల కంటే ఎక్కువగా మంచినీళ్లు తాగాలి.
- బరువు పెరగకుండా చూసుకోవాలి. రోజూ వ్యాయామం చేస్తూ చురుగ్గా ఉండాలి.
- పొగతాగడం పూర్తిగా మానేయాలి. ఆల్కహాల్ బీవరేజెస్‌కు దూరంగా ఉండాలి.
- కట్టుడు పళ్లు ఉన్నవారు డెంటిస్ట్ సహాయంతో అవి సరిగా అమరేలా చూసుకోవాలి.


'పేద ప్రజల ఆరోగ్యమే నాకు మహాభాగ్యం. ఆరోగ్యశ్రీ సంజీవనిలా పనిచేస్తోంది. ఈ తృప్తి చాలు'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 16 | సంచిక: 259

SUNDAY Special

ఆదివారం 10-12-2023


SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



కాశ్వీ బన్‌గయీ కరోడ్‌పతి

ఉమెన్ ప్రీమియర్ లీగ్ రెండో సీజన్ కోసం జరిగిన మినీ వేలంలో అత్యధికంగా కాశ్వీ గౌతమ్‌కు రూ.2 కోట్లు దక్కాయి.

- వివరాలు 12లో



అనువాదం అదిరింది!

కథ బాగుందా? బొమ్మ అనువాదమైనా సరే తెలుగు ప్రేక్షకులు అదిరిపోయే వసూళ్లు ఇస్తారు. అలా ఈ ఏడాది విడుదలై అదరగొట్టిన డబ్బింగ్ సినిమాలపై కథనం.

- వివరాలు 12లో



దాడుల్లో దొరికింది 290 కోట్లు

కాంగ్రెస్ ఎంపీ సాహుతో పాటు ఇతరులకు చెందిన సంస్థల్లో 'ఐటీ' సోదాల్లో రూ.290 కోట్ల నల్లధనం బయటపడినట్లు సమాచారం.

వివరాలు 6లో ▸



ప్రజలకు భరోసా

తప్పుడు హామీలతో విపక్షాలు సాధించేదేమీ లేదని ప్రధాని మోదీ అన్నారు. కానీ ఈ వాస్తవాన్ని అవి ఇప్పటికీ అర్థం చేసుకోవట్లేదన్నారు.

వివరాలు 6లో ▸



కాల్పుల విరమణకు మోకాలడ్డు

గాజాలో కాల్పుల విరమణ అమల్లోకి రావాలంటూ ఐరాస భద్రతా మండలిలో ప్రవేశపెట్టిన తీర్మానానికి అమెరికా మోకాలడ్డింది.

వివరాలు 6లో ▸



మాట వినే లక్షణమేదీ?

నేటి సమాజంలో ఇతరులు చెప్పేది వినే లక్షణం లోపిస్తోందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ అన్నారు.

వివరాలు 6లో ▸

₹25 లక్షల వరకూ ▸ ఆరోగ్యశ్రీ

పరిమితి పెంచిన రాష్ట్ర ప్రభుత్వం.. కోటిన్నర కుటుంబాలకు అభయం

దేశంలో ఎక్కడాలేని విధంగా ఏపీలో వైఎస్సార్ ఆరోగ్యశ్రీతో రూ.లక్షలు ఖరీదైన వైద్యం పూర్తి ఉచితం

- క్యాన్సర్ లాంటి ఖరీదైన జబ్బుల చికిత్సకు పరిమితి లేకుండా ప్రభుత్వానిదే భారం
- నాడు 1,059 ప్రొసీజర్లతో అరకొరగా ఆరోగ్యశ్రీ.. నేడు 3,257 ప్రొసీజర్లతో బలోపేతం
- చికిత్స అనంతరం కోలుకునే వేళ 'వైఎస్సార్ ఆరోగ్య ఆసరా'తో ఆర్థిక తోడ్పాటు
- నూతన మార్గదర్శకాలపై 18న వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం జగన్ దిశా నిర్దేశం
- 19 నుంచి కొత్త ఫీచర్లతో 1.42 కోట్ల ఆరోగ్యశ్రీ కార్డులు ఇంటింటికీ పంపిణీ



సాక్షి, అమరావతి: ఓ మనిషి ప్రాణాన్ని కాపాడేందుకు వైద్యులు ఎంతో శ్రమిస్తారు.. అందుకే డాక్టర్‌ని దేవుడంటారు! మరి ఏకంగా కోటిన్నర కుటుంబాలకు ఆరోగ్యదాతను ఏమని పిలవాలి? నాలుగున్నరేళ్లలో దాదాపు నలభై లక్షల మందికి ఉచిత వైద్యంతో ప్రాణం పోసిన 'డాక్టర్'ను ఎవరితో పోల్చాలి? ఆస్పత్రి నుంచి ఇంటికి వెళ్లాక జీవన భృతి కోసం ఆదుర్దా పడకుండా రోగికి డబ్బులిచ్చి మరీ చిరునవ్వుతో సాగనంపే మానవీయ కోణాన్ని ఎవరైనా ఎలా మరువగలరు? ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యమిస్తూ డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీకి ఊపిరిలూదిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.25 లక్షల వరకు ఉచితంగా వైద్యం అందించాలని నిర్ణయించారు. తద్వారా గుండె, కిడ్నీ, న్యూరో లాంటి ఎంత పెద్ద జబ్బులకైనా చేతి నుంచి చిల్లి గవ్వ ఖర్చు చేయాల్సిన అవసరం లేకుండా నిరుపేద, మధ్య తరగతి కుటుంబాలకు ఖరీదైన వైద్యం అందనుంది. ఇప్పటికే ఆరోగ్యశ్రీ కింద అందించే చికిత్సల సంఖ్యను 1,059 నుంచి ఏకంగా మూడు రెట్లకుపైగా పెంచి 3,257కి చేర్చిన సీఎం జగన్ ఇక క్యాన్సర్ లాంటి ఖరీదైన జబ్బుల చికిత్సకు సైతం పరిమితి లేకుండా వ్యయాన్ని భరించేందుకు సిద్ధమయ్యారు. ఆరోగ్యశ్రీ సేవలను ప్రజలు అత్యంత సులభంగా పొందేలా

మిగతా 3వ పేజీలో ▶

విపత్తులోనూ విత్తనాలు సిద్ధం

- మిచాంగ్ తుపాను ప్రభావిత జిల్లాల్లో 80 శాతం సబ్సిడీపై రైతులకు సరఫరా
- ఇప్పటికే నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో పంపిణీకి శ్రీకారం.. మిగిలిన జిల్లాల్లో సోమవారం నుంచి..
- 16 జిల్లాలకు 85,885 క్వింటాళ్ల విత్తనాలు అవసరమని గుర్తింపు
- 49 వేల క్వింటాళ్ల శనగ, 21వేల క్వింటాళ్ల వరి, 13 వేల క్వింటాళ్ల అపరాల విత్తనాలు

2లో



వారంలో లెక్కలు

- పంట నష్టంపై రేపటి నుంచి క్షేత్రస్థాయిలో ప్రత్యేక బృందాల పరిశీలన
- 18 నుంచి ఆర్బీకేల్లో సామాజిక తనిఖీలు
- 25న లబ్ధిదారుల జాబితా సిద్ధం
- ఇంకా అర్హులు మిగిలిపోతే దరఖాస్తుకు అవకాశమిస్తూ 31న తుది జాబితా
- సంక్రాంతిలోగా రైతన్నకు పంట నష్ట పరిహారం అందజేత



సాక్షి, అమరావతి: మిచాంగ్ తుపాన్ ప్రభావంతో వాటిల్లిన పంట నష్టాన్ని అంచనా వేసేందుకు ఎన్యుమరేషన్ బృందాలు సోమవారం నుంచి క్షేత్రస్థాయిలో పర్యటించనున్నాయి. తుపాన్ ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురియగా కొన్నిచోట్ల గరిష్టంగా 30 నుంచి 40 సెంటీమీటర్ల వర్షం పడింది. తుపాన్ తీరం దాటే సమయంలో 100–150 కిలోమీటర్ల వేగంతో

మిగతా 2వ పేజీలో ▶

న్యూస్‌రీల్

ఐసిస్ మాడ్యూల్ సూత్రధారి సహా 15 మంది అరెస్ట్



అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థ ఐసిస్‌పై జాతీయ దర్యాప్తు సంస్థ కొరడా ఝుళిపించింది. మహారాష్ట్ర, కర్ణాటకల్లోని పలు ప్రాంతాల్లో దాడులు జరిపి ఐసిస్ మాడ్యూల్ సూత్రధారి సాకిబ్ నచాన్ సహా 15 మందిని అరెస్టు చేసింది.

వివరాలు 6లో ▸

అర్హులందరికీ పథకాల ఫలాలు అందాలి



అర్హులంతా పథకాల ఫలాలను పొందాలనే లక్ష్యంతో ప్రధాని మోదీ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రారంభించారని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. ఎన్టీఆర్ జిల్లా రాయనపాడులో ఈ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు.

వివరాలు 11లో ▸

ఫ్యాక్ట్‌చెక్

'గిట్టుబాటు'పై తడబాట్లు..



- జగనన్న పాల వెల్లువపై విషం కక్కుతున్న రామోజీ
- జేపీవీ ప్రారంభం కాని జమ్మలమడుగులో అమూల్ గిట్టుబాటు ధర ఇవ్వడంలేదంటూ పెడబొబ్బలు
- జేపీవీ ఇంకా ప్రారంభం కాలేదంటే అమూల్ ఇంకా అక్కడకు వెళ్లలేదనే కదా అర్థం..
- మరి అలాంటప్పుడు అమూల్ పాల సేకరణ, గిట్టుబాటు ధరలు ఎలా ఇస్తుంది?

- వివరాలు 11లో

బడుగుల భూముల్లో వెలుగుల పంట

ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతుల జీవితాలను మారుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

ఒక్క రూపాయి ఖర్చులేకుండా అడిగిన వెంటనే విద్యుత్ కనెక్షన్లు ఇస్తున్న డిస్కంలు

- గతంలో నీరులేక వ్యవసాయాన్ని వదులుకున్న బలహీనవర్గాల రైతులు
- ఎలాగోలా సాగుచేద్దామన్నా నీటి కోసం పడరానిపాట్లు పడ్డ అన్నదాతలు
- డీజిల్, పెట్రోల్ మోటార్లకు వేల రూపాయల ఖర్చు
- పక్క పొలం రైతునడిగితే గంటల లెక్కన నీటికి వ్యయం
- అర్ధరాత్రి బోర్ల దగ్గర జాగారం చేసినా చేలు తడవక చేతికందని పంట
- నాలుగున్నరేళ్లుగా వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సర్వీసులిస్తూ సాగుపై ఆశ కల్పించిన సీఎం వైఎస్ జగన్ సర్కారు



విజయనగరం జిల్లా కొండకరకంలో బీసీ రైతు పైడిరాజుకు చెందిన నీటి తొట్టి

- ముఖ్యంగా వెనుకబడిన వర్గాలకు వెంటనే మంజూరవుతున్న సర్వీసులు
- 2019 నుంచి ఇప్పటివరకూ 1,74,688 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతులకు వ్యవసాయ కనెక్షన్లు
- విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో నేడు కళకళలాడుతున్న పంటలు

10లో

బల్క్‌డ్రగ్ పార్కు స్థలం మార్పునకు కేంద్రం ఆమోదం



- కాకినాడ నుంచి నక్కపల్లికి మార్పు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో 2 వేల ఎకరాల్లో అభివృద్ధి
- ప్రభుత్వ భూమిలోనే ఏర్పాటు చేయాలన్న కేంద్రం.. నక్కపల్లి వద్ద అందుబాటులో ఏపీఐఐసీ భూమి
- దీంతో నక్కపల్లికి మారుస్తూ రాష్ట్ర కేబినెట్ నిర్ణయం.. ఓకే అన్న కేంద్రం
- రూ.2,190 కోట్లతో ఫార్మా పరిశ్రమల ఏర్పాటుకు మౌలిక సదుపాయాలు
- 30 వేల మందికి ప్రత్యక్షంగా ఉపాధి

11లో

ఏపీలో రైల్వేల అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది



సింహాచలం రైల్వేస్టేషన్‌ను పరిశీలిస్తున్న కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్

- ఇప్పటివరకు రూ.8,406 కోట్లు కేటాయించాం.. విశాఖ జోన్ ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చిస్తున్నాం
- దీనికి రూ.106 కోట్లు కేటాయించాం
- ఉత్తరాంధ్రలోని 15 రైల్వేస్టేషన్లను ప్రపంచస్థాయిలో అభివృద్ధి చేస్తాం
- సీఎం జగన్ పాలనా విధానాలు భేష్
- రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్

11లో

తెలంగాణ కేబినెట్‌లో సీనియర్లకు ప్రాధాన్యం.. జూనియర్లకు కీలకం



- మంత్రులకు శాఖలను కేటాయించిన తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి
- భట్టి విక్రమార్కకు ఆర్థిక, విద్యుత్ శాఖలు, ఉత్తమ్‌కు సాగునీరు, పౌర సరఫరాల శాఖలు
- రాజనర్సింహకు వైద్యారోగ్య శాఖ
- విద్య, వాణిజ్య పన్నులు, రిజిస్ట్రేషన్లు సహా పలు శాఖలు పెండింగ్
- ఆరుగురు మంత్రులు ఖరారయ్యాక వారికి కేటాయింపు

- వివరాలు 11లో

విపత్తులోనూ విత్తనాలు సిద్ధం

- మిచాంగ్ తుపాను ప్రభావిత జిల్లాల్లో 80 శాతం సబ్సిడీపై రైతులకు సరఫరా
- ఇప్పటికే నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో పంపిణీకి శ్రీకారం
- మిగిలిన జిల్లాల్లో సోమవారం నుంచి పంపిణీ
- 16 జిల్లాలకు 85,885 క్వింటాళ్ల విత్తనాలు అవసరమని గుర్తింపు
- 49 వేల క్వింటాళ్ల శనగ, 21వేల క్వింటాళ్ల వరి, 13 వేల క్వింటాళ్ల అపరాల విత్తనాలు

సాక్షి, అమరావతి: మిచాంగ్ తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు, ఈదురు గాలుల వల్ల పంటలు దెబ్బతిన్న రైతులను అన్నివిధాలుగా ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 80 శాతం సబ్సిడీపై అవసరమైన విత్తనాల పంపిణీకి శ్రీకారం చుట్టింది. ఇప్పటివరకు 16 జిల్లాల నుంచి వచ్చిన ఇండెంట్ ప్రకారం 85,885 క్వింటాళ్ల విత్తనాలను సిద్ధం చేశారు. ఇప్పటికే నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో వరి విత్తనాలు పంపిణీకి శ్రీకారం చుట్టగా.. మిగిలిన జిల్లాల్లో సోమవారం నుంచి పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

సీఎం వైఎస్ జగన్ ఆదేశాలతో...

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆయా ప్రాంతాల్లో బాధిత రైతులకు 80 శాతం సబ్సిడీపై విత్తనాలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. జిల్లాల వారీగా అందిన సమాచారం మేరకు 85,885 క్వింటాళ్ల విత్తనాల కోసం అధికారులు ఇండెంట్ పంపారు. వాటిలో ప్రధానంగా 48,913 క్వింటాళ్ల శనగ, 21,064 క్వింటాళ్ల వరి, 12,407 క్వింటాళ్ల మినుము, 2,445 క్వింటాళ్ల వేరుశనగ, 894 క్వింటాళ్ల పెసర విత్తనాలతోపాటు 98 క్వింటాళ్ల నువ్వులు, 51 క్వింటాళ్ల పచ్చిరొట్ట, 14 క్వింటాళ్ల రాగులు, ఉలవలు, జొన్న విత్తనాల కోసం ఇండెంట్లు వచ్చాయి. జిల్లాల వారీగా చూస్తే అత్యధికంగా బాపట్ల జిల్లాలో 20,850 క్వింటాళ్లు, గుంటూరులో 16,040 క్వింటాళ్లు, నెల్లూరు జిల్లాలో 14,384 క్వింటాళ్లు, పల్నాడులో 10,280 క్వింటాళ్లు, కృష్ణాలో 8,456, తిరుపతిలో 6,377, ప్రకాశంలో 5,005, ఏలూరు జిల్లాలో 1,096 క్వింటాళ్ల చొప్పున, మిగిలిన జిల్లాల్లో వెయ్యి క్వింటాళ్ల లోపు విత్తనాలు అవసరమని అంచనా వేశారు. ఆ మేరకు ఆర్బీకేల్లో విత్తనాలను అందుబాటులో ఉంచుతున్నారు. విత్తనాలపై సబ్సిడీ రూపంలో రూ.64.45 కోట్లు వెచ్చించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.


నెల్లూరు జిల్లా మనుబోలు మండలం పిడూరులో విత్తనాలు పంపిణీ చేస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

మొదలైన పంపిణీ

నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో ఎక్కువ విస్తీర్ణంలో నారుమళ్లు దెబ్బతిన్నాయి. దీంతో ఈ జిల్లాల్లో సాధ్యమైనంత త్వరగా మళ్లీ నారుమళ్లు పోసుకునేందుకు వీలుగా రైతులకు 80 శాతం సబ్సిడీపై వరి విత్తనాలు పంపిణీ చేయాలని సంకల్పించారు. నెల్లూరులో 80 శాతం సబ్సిడీపై వరి విత్తన పంపిణీని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి శ్రీకారం చుట్టారు. తిరుపతి జిల్లాలో కూడా వరి విత్తన పంపిణీ చేపట్టారు.

ఆందోళన వద్దు

తుపాను వల్ల పంటలు దెబ్బతిన్న రైతులెవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు. సీఎం వైఎస్ జగన్ ఆదేశాల మేరకు 80 శాతం సబ్సిడీపై విత్తన పంపిణీకి ఏర్పాట్లు చేశాం. తుపాను ప్రభావిత జిల్లాల్లో నారుమళ్లు, నాట్లు దెబ్బతిన్న రైతులకు ఏ విత్తనం కావాలన్నా పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

– కాకాణి గోవర్ధన్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి

మధురపూడి విమానాశ్రయానికి మహర్దశ

అధునాతన డొమెస్టిక్ టెర్మినల్‌కు నేడు శంకుస్థాపన

సాక్షి, రాజమహేంద్రవరం: మధురపూడి విమానాశ్రయానికి మహర్దశ పట్టనుంది. అంతర్జాతీయస్థాయి వసతులు సమకూరనున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలో ఏ ఎయిర్‌పోర్టుకు లేని విధంగా 3,165 మీటర్ల పొడవున్న రన్‌వే, 11 పార్కింగ్ బేస్‌తో కూడిన ఏప్రాన్ ఉండటం ఈ ఎయిర్‌పోర్టుకు సానుకూల అంశాలు. అంతర్జాతీయస్థాయికి అవసరమైన సదుపాయాలుండటంతో ఎయిర్‌పోర్ట్ సేవలను విస్తృతం చేసేందుకు భారత పౌరవిమానయానశాఖ కార్యాచరణ అమలు చేస్తోంది. రూ.347.15 కోట్లతో అధునాతన డొమెస్టిక్ టెర్మినల్ బిల్డింగ్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టింది. ఈ పనులకు ఆదివారం కేంద్ర విమానయానశాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా శంకుస్థాపన చేయనున్నారు. ఉదయం 11 గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, ఐటీశాఖల మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎంపీ భరత్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా తదితరులు పాల్గొననున్నారు.

వారంలో లెక్కలు

▶ మొదటి పేజీ తరువాయి

ఈదురు గాలులు వీచాయి. ఈ ప్రభావంతో వ్యవసాయ, ఉద్యాన పంటలతో పాటు ఆక్వా, పాడి రంగానికి తీవ్ర నష్టం వాటిల్లింది. ప్రాథమికంగా వ్యవసాయ పంటలకు సంబంధించి లక్ష ఎకరాల్లో పంటలు ముంపునకు గురికాగా మరో లక్షన్నర ఎకరాల్లో నేల కొరిగినట్లు అంచనా వేశారు. 76 వేల ఎకరాల్లో ఉద్యాన పంటలు ముంపు బారిన పడినట్లు అంచనాలున్నాయి. అత్యధికంగా 53 వేల ఎకరాల్లో మిరప, 11 వేల ఎకరాల్లో అరటి, 5 వేల ఎకరాల్లో కూరగాయల పంటలు దెబ్బతిన్నట్లు గుర్తించారు. తుపాను తీరం దాటిన తర్వాత వర్షాలు తెరిపిచ్చి ఉష్ణోగ్రతలు మళ్లీ సాధారణ స్థితికి చేరుకోవడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. తుపాన్ ప్రారంభం నుంచి ఎప్పటికప్పుడు రైతులను అప్రమత్తం చేస్తూ యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా వ్యవసాయ, ఉద్యాన పంట నష్టాన్ని చాలా వరకు నియంత్రించగలిగారు. కోతలు పూర్తయిన చోట తేమతో సంబంధం లేకుండా ఆగమేఘాలపై ధాన్యాన్ని కొనుగోలు చేయగా పొలాల్లో నిలిచిన నీరు కిందకు దిగిపోయేందుకు ఆర్బీకే సిబ్బంది సాయంతో క్షేత్ర స్థాయిలో చర్యలు చేపట్టారు.

సంక్రాంతిలోగా ఇన్‌పుట్ సబ్సిడీ

వాస్తవ నష్టాన్ని అంచనా వేసేందుకు రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యాన శాఖల సిబ్బందితో సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఎన్యుమరేషన్ బృందాలు సోమవారం నుంచి క్షేత్ర స్థాయిలో పర్యటించనున్నాయి. బృందాలు వారం రోజుల పాటు గ్రామ స్థాయిలో పర్యటించి వాస్తవంగా జరిగిన పంట నష్టం అంచనాలను రూపొందిస్తాయి. ఈ జాబితాలను సామాజిక తనిఖీల కోసం ఈనెల 18వతేదీ నుంచి ఆర్బీకేల్లో ప్రదర్శించనున్నారు. 25వ తేదీన లబ్ధిదారుల జాబితాలను ఆర్బీకేల్లో ప్రదర్శిస్తారు. ఇంకా ఎవరైనా అర్హులు పొరపాటున మిగిలిపోతే వారికి కూడా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ 31వతేదీన సవరించిన తుది జాబితాలను ప్రదర్శిస్తారు. అర్హత పొందిన బాధిత రైతులకు సంక్రాంతి లోగా పంట నష్ట పరిహారం అందించేలా ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.

దెబ్బతిన్న బోట్లు, వలలు..

తుపాన్ ప్రభావంతో 15 బోట్లు పూర్తిగా, 72 బోట్లు పాక్షికంగా దెబ్బ తినగా 1,753 వలలు దెబ్బతిన్నట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. సుమారు 700 ఎకరాల్లో రొయ్యలు, చేపల చెరువుల్లో పంట టోర్నడోల ప్రభావంతో కొంత మేర నష్టం వాటిల్లినట్లు గుర్తించారు. తుపాన్ ప్రభావిత జిల్లాల్లో పశువులు, మేకలు, గొర్రెలు మృతి చెందినట్లు నివేదికలున్నాయి.



అత్యంత పారదర్శకంగా...

పంట నష్టం అంచనాల కోసం నియమించిన ఎన్యుమరేషన్ బృందాలు సోమవారం నుంచి వారం రోజుల పాటు పర్యటించనున్నాయి. నష్టపోయిన ప్రతి ఎకరాను గుర్తించేందుకు అత్యంత పారదర్శకంగా పంట నష్టం అంచనాలు రూపొందిస్తారు. సామాజిక తనిఖీలో భాగంగా పంట నష్టం జాబితాలను ఆర్బీకేల్లో ప్రదర్శిస్తాం.

– చేవూరు హరికిరణ్, స్పెషల్ కమిషనర్, వ్యవసాయ శాఖ

న్యాయవాదుల సమ్మెపై హైకోర్టులో పిల్

సాక్షి, అమరావతి: సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా సమ్మె పేరుతో కోర్టు విధులను బహిష్కరించే న్యాయవాదులపై చర్యలు తీసుకునేలా బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ)ను, రాష్ట్ర బార్ కౌన్సిల్‌ను ఆదేశించాలని కోరుతూ హైకోర్టులో పిల్ దాఖలైంది. ఈ వ్యాజ్యంపై విచారించిన హైకోర్టు.. ఈ వ్యవహారంపై వివరణ ఇవ్వాలని బీసీఐ కార్యదర్శి, రాష్ట్ర బార్ కౌన్సిల్ కార్యదర్శి, న్యాయశాఖ కార్యదర్శి, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ (ఆర్‌జీ)తో సహా రాష్ట్రంలో 14 న్యాయవాదుల సంఘాలకు నోటీసులు జారీచేసింది. విచారణను ఈ నెల 20కి వాయిదా వేసింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, న్యాయమూర్తి జస్టిస్ రావు రఘునందన్‌రావు ధర్మాసనం ఇటీవల ఉత్తర్వులు జారీచేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా న్యాయవాద సంఘాలు సమ్మెకు పిలుపునిస్తూ కోర్టు విధులను బహిష్కరిస్తున్నాయని, దీనివల్ల కక్షిదారులు ఇబ్బందిపడుతున్నారని న్యాయవాది తాండవ యోగేష్ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై సీజే ధర్మాసనం విచారించింది. యోగేష్ వాదనలు వినిపిస్తూ.. సమ్మెను సుప్రీంకోర్టు చట్టవిరుద్ధంగా ప్రకటించిందని, అందుకు విరుద్ధంగా న్యాయవాదులు తరచు సమ్మెల పేర్లతో కోర్టు విధుల బహిష్కరణకు పిలుపునిస్తున్నారని తెలిపారు. వారి లైసెన్సులు కూడా రద్దుచేసేలా ఆదేశాలివ్వాలన్నారు.

ఇవిగో నవరత్నాల వెలుగులు



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో నిర్విఘ్నంగా అమలు చేస్తున్న నవరత్న పథకాల ద్వారా కోట్లాది మంది జీవితాల్లో వెలుగు నిండింది. ఈ పథకాల వల్లే తాము ఆనందంగా జీవిస్తున్నామని ఊరూరా ప్రజలు సంతోషంగా చెబుతున్నారు. వారంతా ఏ విధంగా అభివృద్ధిపథం వైపు పయనిస్తున్నారో వారి మాటల్లోనే 'సాక్షి' మీ ముందుకు తెస్తోంది.

నా జీవితంలో కొత్త వెలుగు



నేను ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాను. కిరాయిలు సరిగా లేకపోవడం వల్ల ఇబ్బంది పడేవాడ్ని. ప్రతి ఒక్కరూ సొంత వాహనాలు కొనుక్కోవడం వల్ల ఆటోలు ఉపయోగించుకునే వారి సంఖ్య తగ్గిపోతోంది. రోజంతా ఆటోనడిపితే వచ్చిన కిరాయి డీజిల్ ఖర్చులకు పోయేది. పెద్దగా మిగిలేదికాదు. అప్పులు చేయల్సి వచ్చేది. కుటుంబ పోషణ, పెట్టుబడుల వల్ల ఆటో వృత్తి కొనసాగించడం కష్టమైన తరుణంలో జగనన్న ప్రభుత్వం అధికారంలోకి రావడం మా అదృష్టం. వాహన మిత్ర పథకం కింద ఏటా రూ.10 వేల ఆర్థిక సాయం అందించడంతో ఇబ్బందులు తప్పాయి. నా డబ్బుతో ఆటో మరమ్మతులు చేయించుకోవడంతో పాటు టాక్స్ కట్టేస్తున్నాను. కిరాయి డబ్బులతో కుటుంబాన్ని పోషించుకుంటున్నాను. మా గ్రామంలో నాలా ఇబ్బందులు పడుతున్న 25 మంది ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర పథకం ద్వారా ఆర్థిక సాయం అందుతోంది. దళారుల వద్దకు కాళ్లరిగేలా తిరిగే పనిలేకుండా వలంటీర్ సాయంతో సచివాలయంలోనే పనులు అవుతున్నాయి. అమ్మ ఒడి కింద ఏటా రూ.15 వేలు ఆర్థిక సాయం అందుతోంది. నాభార్య లక్ష్మికి వికలాంగుల పింఛను కింద నెలకు రూ.3 వేలు ఇస్తున్నారు. ఇంటి స్థలం కూడా ఇచ్చారు. ఇంటి నిర్మాణం ప్రారంభించాము. ఈ ప్రభుత్వం వల్ల మేము ఎంతో సంతోషంగా ఉన్నాము.

– మాళీ వరప్రసాద్, దేవవరం గ్రామం, నక్కపల్లి మండలం, అనకాపల్లి జిల్లా
(అచంట రామకృష్ణ, విలేకరి, నక్కపల్లి)

ఈ పేదోడిని ఆరోగ్యశ్రీ బతికించింది



నేను క్షౌర వృత్తి చేసుకుని జీవనం సాగిస్తున్న నాయీ బ్రాహ్మణుడిని. ఇప్పుడు నా వయసు 60 ఏళ్లు. చిన్న తనం నుంచి మా కుల వృత్తి చేసుకుంటూ జీవిస్తున్నాను. ఈ వృత్తి తప్ప నాకు మరే ఆదాయ మార్గం లేదు. ఎనిమిది నెలల కిందట గుండెలో ఆయాసంగా ఉందంటే వైద్యులకు చూపించుకుంటే తక్షణమే గుండెకు ఆపరేషన్ చేయాలన్నారు. రూ.లక్ష పైనే ఖర్చు అవుతుందన్నారు. ఆర్థికంగా అంత స్థోమత లేని నాకు గుండె ఆపరేషన్ అంటే గుండె ఆగినంత పనైంది. అప్పుడు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ పథకం అండగా ఉండడంతో కొంత ధైర్యం తెచ్చుకున్నాను. అనుకున్నట్లుగానే ఆరోగ్య శ్రీ ద్వారా గుండెకు ఆపరేషన్ చేయించుకున్నాను. ఎనిమిది నెలల కిందట కాకినాడలోని ఓ కార్పొరేట్ ఆస్పత్రిలో ఆపరేషన్ చేశారు. రూ.1.40 లక్షలు ఖర్చు అయినట్లు ఆరోగ్య శ్రీ సిబ్బంది ద్వారా తెలిసింది. అంత డబ్బు పెట్టి ఆపరేషన్ చేయించుకునే శక్తి లేని నన్ను ఆరోగ్యశ్రీయే ఆదుకుంది. ఆరోగ్య సిబ్బంది తరుచూ నా ఆరోగ్య సమాచారాన్ని అడుగుతూ అండగా ఉంటున్నారు. ఇప్పుడు నేను పూర్తి ఆరోగ్యంతో నా కుల వృత్తి చేసుకుంటూ నా కుటుంబాన్ని ఎప్పటిలాగే పోషించుకుంటున్నాను. నా భార్యకు చేయూత పథకం కింద ఏటా రూ.18,750 అందుతోంది. నాకు ఏటా చేదోడు పథకం కింద రూ.10 వేలు వస్తోంది. సంతోషంగా ఉన్నాం.

– పరుచూరి సుబ్బారావు, నందంపూడి, అంబాజీపేట మండలం, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా
(వరస సుబ్బారావు, విలేకరి, అమలాపురం టౌన్)

నా చిరకాల కోరిక తీరింది



నాది మధ్యతరగతి కుటుంబం. కూలికి వెళితే కానీ పూట గడవని పరిస్థితి. నా భర్త వెంకటనారాయణ, నేను వ్యవసాయ కూలీలుగా పని చేసేవాళ్లం. కుటుంబ పోషణకు పోను దాచుకున్న డబ్బుతో మా ఇద్దరు ఆడపిల్లల వివాహం చేశాం. 30 ఏళ్లుగా అద్దె ఇళ్లలోనే ఉంటూ జీవనం సాగించే వాళ్లం. సొంత ఇంటి కల ఈ జన్మలో తీరుతుందా అని మథనపడుతున్న సమయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. నా సొంతింటి కల నెరవేరదనుకున్న క్రమంలో పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా మాకు ఇంటి స్థలం ఇచ్చారు. ఇల్లు కూడా మంజూరు చేశారు. ఇంటి నిర్మాణం మొదలుపెట్టాము. ఇల్లు పూర్తయ్యే సమయంలో నా భర్త అనుకోకుండా మృతి చెందారు. దీంతో ఇంటి నిర్మాణం కాస్త మందగించింది. నేను కొంత నిరుత్సాహానికి గురయ్యాను. ప్రభుత్వ ప్రోత్సాహంతో తర్వాత మిగిలిన పనులు కూడా త్వరితగతిన పూర్తి చేసుకున్నా. నా చిరకాల కోరిక తీరదనుకున్న సమయంలో ప్రభుత్వం ఇల్లు కట్టించి ఇవ్వడం జీవితంలో మరచిపోలేని అనుభూతి. గతంలో ప్రతినెల ఒకటో తేదీ వస్తోందంటే ఇంటి పోషణతో పాటు అద్దె కట్టవలసి వచ్చేది. అద్దె కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి నుంచి బయటపడ్డాం.

– దారగాని సరస్వతి, ఐతవరం, నందిగామ మండలం, ఎన్టీఆర్ జిల్లా
(మొవ్వా అనిల్‌కుమార్, విలేకరి, నందిగామ)



అల్లూరి జిల్లాలో పొగమంచు దట్టంగా కురుస్తోంది. శనివారం అరకు లోయ కేంద్ర కాఫీ బోర్డులో 12.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

– సాక్షి, పాడేరు (అల్లూరి సీతారామరాజు జిల్లా)

ఎక్సలెన్స్ సెంటర్లుగా డైట్ కళాశాలలు

- శ్రీకాకుళం, విజయనగరం, కర్నూలు డైట్ కళాశాలలు ఎంపిక
- జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా శిక్షణ, సదుపాయాల కల్పన
- రూ.24 కోట్లు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం
- వచ్చే ఐదేళ్లలో మరో 10 సెంటర్ల అభివృద్ధి

సాక్షి, అమరావతి: ప్రపంచ అవకాశాలను అందుకునేలా.. పోటీ ప్రపంచంలో నిలదొక్కుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ప్రభుత్వ పాఠశాలల్లో బోధన చేసే ఉపాధ్యాయులకు ఈ దిశగా శిక్షణ ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో తొలివిడతగా మూడు జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్)లను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా ఎంపిక చేసింది. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా 125 డైట్ కళాశాలలను మోడల్ డైట్స్ (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్)గా ఎంపిక చేయగా.. వాటిలో రాష్ట్రంలోని శ్రీకాకుళం, విజయనగరం, కర్నూలు జిల్లాలకు చెందిన మూడు డైట్ కళాశాలలకు అవకాశం దక్కింది. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు, శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయ విద్యార్థులను నూతన విద్యా విధానానికి అనువుగా శిక్షణ ఇచ్చేందుకు వీటిని తీర్చిదిద్దనున్నారు. ఈ మూడు సెంటర్ల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం దాదాపు రూ.24 కోట్లను మంజూరు చేసింది. రాష్ట్రంలో మొత్తం 13 డైట్ కాలేజీలు ఉండగా.. మూడు కేంద్రాలకు మోడల్ డైట్ గుర్తింపు లభించింది. మిగిలిన డైట్ కేంద్రాలను 2028 నాటికి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా తీర్చిదిద్దనున్నారు.


శ్రీకాకుళం డైట్ కళాశాల

ఎన్‌ఈపీకి అనుగుణంగా మార్పు

జాతీయ విద్యావిధానం–2020 (ఎన్‌ఈపీ) ప్రకారం డైట్ కళాశాలల్లో శిక్షణ పొందే ఉపాధ్యాయ విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నారు. ప్రస్తుతం సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు ఇన్ సర్వీస్, ఇండక్షన్ శిక్షణ ఇవ్వనున్నారు. దీంతోపాటు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు విద్యా సంబంధ పరిశోధన చేసేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తారు. వృత్తి విద్యా కోర్సుల్లో భాగంగా పారిశ్రామిక భాగస్వాములతో సమన్వయం చేసుకుంటూ వృత్తి నైపుణ్యాలను మెరుగుపరచడం కోసం ప్రత్యేక శిక్షణ ఇస్తారు. అందుకు అవసరమైన సదుపాయాలను మోడల్ డైట్స్‌లో కల్పిస్తారు. ఎక్సలెన్స్ సెంటర్లుగా ఎంపికైన డైట్స్‌లో పూర్తి మౌలిక సదుపాయాలు, స్మార్ట్ తరగతి గదులు, ఐసీటీ ల్యాబ్ (కంప్యూటర్ ల్యాబ్స్), ప్రయోగశాలలు, భద్రత కోసం సీసీ కెమెరాలు, ప్రహరీ, ప్రథమ చికిత్స కిట్స్, స్టాఫ్ క్వార్టర్స్ (సిబ్బందికి వసతి), ఫర్నిచర్, కిచెన్ గార్డెన్, సోలార్ ప్యానల్స్, క్రీడా సౌకర్యాలు, విద్యార్థులకు వసతి గృహాలు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలతో తీర్చిదిద్దుతారు. ఇదిలా ఉండగా, రాష్ట్రంలో 13 డైట్ సెంటర్లు ఉన్నాయని, వాటిలో ఈ ఏడాది మూడు సెంటర్లను కేంద్ర ప్రభుత్వం మోడల్ డైట్స్‌గా ఎంపిక చేసి 24 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని సమగ్రశిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావు తెలిపారు. త్వరలో వీటిలో అన్ని సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. మిగిలిన 10 డైట్ కళాశాలలను 2028 సంవత్సరం నాటికి ఎక్సలెన్స్ సెంటర్లుగా తీర్చిదిద్దే ప్రయత్నంలో ఉన్నట్టు ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.

రూ.25 లక్షల వరకూ ఆరోగ్యశ్రీ

▶ మొదటి పేజీ తరువాయి

ఆధునిక ఫీచర్లతో కొత్తగా కార్డులను రూపొందించిన రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 18వ తేదీన నూతన మార్గదర్శకాలు జారీ చేయనుంది. ఈ సందర్భంగా అదే రోజు రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (సీహెచ్‌వో), ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు, వైఎస్సార్ విలేజ్ క్లినిక్స్, గృహసారథులు, వలంటీర్లనుద్దేశించి సీఎం జగన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడనున్నారు. ఆరోగ్యశ్రీ సేవలను ప్రజలు మరింత మెరుగ్గా వినియోగించుకునేలా విస్తృత ప్రచారం కల్పించడంపై దిశా నిర్దేశం చేస్తారు. అనంతరం 19వ తేదీ నుంచి కొత్తగా రూపొందించిన 1.42 కోట్ల వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ ప్రారంభం కానుంది.

ఆరోగ్యశ్రీతో ఉచితంగా ఖరీదైన శస్త్ర చికిత్సలు

ప్రొసీజర్	ఖర్చు
బైలాట్రల్ కాక్లియర్ ఇంప్లాంటేషన్	రూ. 11,97,248
అల్లోజెనిక్ బోన్ మ్యారో స్టెమ్ సెల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ (14 ఏళ్లపైన)	రూ.11 లక్షలు
అల్లోజెనిక్ బోన్ మ్యారో స్టెమ్ సెల్ ట్రాన్స్‌ప్లాంటేషన్(14 ఏళ్ల లోపు)	రూ.10 లక్షలు
గుండె మార్పిడి	రూ.10,77,510
ఆటో ట్రాన్స్‌ప్లాంటేషన్ ఫర్ లింఫోమాస్	రూ.9,35,000
ఒక చెవికి కాక్లియర్ ఇంప్లాంట్	రూ.6,63,624
మైలోమా ఆటోలోగస్ హెచ్ఎస్‌సీటీ	రూ. 6.50 లక్షలు
ట్రాన్స్‌ప్లాంట్ ఫర్ పీడియాట్రిక్ సాలిడ్ క్యాన్సర్	రూ.6.50 లక్షలు

దేశ ఆరోగ్య రంగంలో తొలిసారిగా...

ఇటీవల జరిగిన వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో పలు పార్టీలు ఆరోగ్యశ్రీ తరహాలో ఉచిత వైద్యం అందిస్తామని హామీలిచ్చాయి. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ రూ.10 లక్షల వరకూ ఉచిత వైద్యం అందిస్తామని హామీ ఇవ్వగా బీఆర్ఎస్ రూ.15 లక్షల వరకూ ఉచిత వైద్యం సదుపాయం కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లో కూడా రాజకీయ పార్టీలు ఇలాంటి హామీలనే ఇచ్చాయి. అయితే దేశంలో ఎక్కడాలేని విధంగా ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.25 లక్షల వరకూ ఉచితంగా వైద్యానికి ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం భరోసా నివ్వడం గమనార్హం. గతంలో క్యాన్సర్ చికిత్సకు ఆరోగ్యశ్రీ కింద ఇచ్చే డబ్బులపై రూ.5 లక్షల వరకు పరిమితి ఉంది. ఆ తర్వాత ఎంత ఖర్చు అయినా రోగులే భరించాల్సి వచ్చేది. ఇప్పుడు ఈ పరిమితిని ఎత్తివేయడం ద్వారా పేద, మధ్య తరగతి ప్రజల ఆరోగ్యానికి పూర్తి భరోసానిస్తున్నారు.



అందరికీ అభయం

2019లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఈ ఏడాది నవంబర్ నెలాఖరు నాటికి ఆరోగ్యశ్రీ పథకం కింద 37,40,525 మంది ఉచితంగా వైద్యం అందుకున్నారు. వీరి వైద్యం కోసం ప్రభుత్వం ఏకంగా రూ.11,859.96 కోట్లు ఖర్చు చేసింది. చికిత్స ఖర్చు రూ.వెయ్యి దాటితే ప్రభుత్వమే ఉచితంగా ఆరోగ్యశ్రీ కింద వైద్యాన్ని అందిస్తోంది. మరోవైపు వైఎస్సార్ ఆరోగ్య ఆసరా కోసం రూ.1,309 కోట్లు వెచ్చించింది. ఇలా నాలుగున్నరేళ్లలో ఆరోగ్యశ్రీ, ఆసరా కోసం ఏకంగా రూ.13,168.96 కోట్లు వెచ్చించింది. గత సర్కారు 2014–19 మధ్య అరకొర ప్రొసీజర్లతో రూ.5,177.38 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. సీఎం జగన్ ప్రభుత్వం దేశంలోనే తొలిసారిగా కరోనాకు సంబంధించిన 10 రకాల చికిత్సలను 2021 మే, జూన్ నెలల్లో ఆరోగ్యశ్రీలోకి చేర్చింది. రెండు లక్షల మందికిపైగా బాధితులకు ఉచితంగా కోవిడ్ చికిత్స కోసం రూ.744 కోట్ల మేర ఖర్చు చేసింది.

2,198 ప్రొసీజర్స్ పథకంలోకి తెచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్

ప్రజారోగ్యానికి పెద్దపీట వేసిన సీఎం జగన్ వైద్య ఖర్చులు రూ.వెయ్యి దాటే ప్రతి చికిత్సకు ఆరోగ్యశ్రీ పథకాన్ని వర్తింపజేస్తామని 2019 ఎన్నికల సమయంలో మేనిఫెస్టో ద్వారా ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే చర్యలు తీసుకున్నారు. 2020 జనవరిలో ప్రొసీజర్లను తొలుత 2059కి పెంచారు. అనంతరం అదే ఏడాది జూలైలో ప్రొసీజర్లను 2,200కి పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. దీనిద్వారా 54 క్యాన్సర్ చికిత్సలు పథకంలో అందుబాటులోకి వచ్చాయి. మరోవైపు 2020 నవంబర్‌లో బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ లాంటి పలు పెద్ద చికిత్సలతో సహా 235 చికిత్సలతో ప్రొసీజర్స్ సంఖ్యను 2,436కి పెంచారు. పది రకాల కరోనా చికిత్సలను పథకంలోకి చేర్చడంతో ప్రొసీజర్స్ 2,446కి చేరాయి. గతేడాది మరో 809 చికిత్సలను చేర్చడంతో ఆరోగ్యశ్రీ పథకంలో 3,257 ప్రొసీజర్లు సమకూరాయి. గర్భిణులకు ఉచితంగా టిఫా స్కాన్ సేవలు అందించేందుకు ఇటీవలే మరో రెండు ప్రొసీజర్లను పథకంలో చేర్చారు. 2019లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చే నాటికి 1,059 ప్రొసీజర్లు మాత్రమే ఉండగా వీటికి అదనంగా 2,198 ప్రొసీజర్లను ఆరోగ్యశ్రీలో చేర్చి మొత్తం 3,257 ప్రొసీజర్లతో పథకాన్ని అమలు చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చరిత్ర సృష్టించారు.

ఇంటికి వెళ్లి యోగక్షేమాల ఆరా..

వైఎస్సార్ ఆరోగ్య ఆసరా ద్వారా 1,519 ప్రొసీజర్లకు సంబంధించి రోగి ఇంటివద్ద కోలుకుంటూ విశ్రాంతి తీసుకునే సమయంలో రోజుకు రూ.225 చొప్పున నెలకు గరిష్టంగా రూ.ఐదు వేలు వరకు ప్రభుత్వం అందిస్తోంది. రోగి ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయిన రోజే బ్యాంకు ఖాతాలో ఆసరా మొత్తాన్ని జమ చేస్తున్నారు. డిశ్చార్జి అనంతరం ఏఎన్‌ఎంలు రోగుల ఇళ్లకు వెళ్లి యోగక్షేమాలను తెలుసుకుంటున్నారు. ఆరోగ్యశ్రీ సేవల్లో ఏవైనా సమస్యలుంటే ఫిర్యాదు చేసేందుకు 104 కాల్ సెంటర్‌ను అందుబాటులోకి తెచ్చారు. 2019లో టీడీపీ సర్కారు దిగిపోయే నాటికి ఆరోగ్యశ్రీ కింద రూ.477.40 కోట్లు, ఈహెచ్ఎస్ కింద రూ.154.1 కోట్లు బకాయిలు పెట్టగా మొత్తంగా రూ.631.56 కోట్లను వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే చెల్లించింది.

ఆరోగ్యశ్రీ భాగ్యం ఇలా

సంవత్సరం	రోగులు	వ్యయం రూ. కోట్లలో
2019-20	3,74,187	1,409.63
2020-21	5,33,776	1,908.02
2021-22	8,25,162	2,715.65
2022-2023	10,95,030	3,336.88
2023-24	9,12,370	2,489.78

(నవంబర్ నెలాఖరు వరకూ)

ఆరోగ్య ఆసరా కోసం వ్యయం రూ.కోట్లలో

సంవత్సరం	రోగులు	నిధులు
2019-20	1,07,233	79.54
2020-21	2,77,563	194.31
2021-22	5,05,515	297.98
2022-23	7,30,254	432.41
2023-24	5,71,902	305.68

(ఇప్పటి వరకూ)

నాడు - నేడు ఆరోగ్యం ఇలా

అంశం	టీడీపీ హయాంలో	ప్రస్తుతం
ఆరోగ్యశ్రీ పరిధిలోకి వచ్చే లబ్ధిదారులు	కేవలం తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలు	తెల్లరేషన్ కార్డు కలిగిన కుటుంబాలతో పాటు రూ.5లక్షల లోపు ఆదాయం ఉన్న మధ్య తరగతి కుటుంబాలు (1.42 కోట్లకు పైగా కుటుంబాలకు ప్రస్తుతం వర్తింపు)
హెల్త్ కార్డు జారీకి టైమ్‌లైన్	ఉండేది కాదు	దరఖాస్తు చేసుకున్న 20 రోజుల్లో దరఖస్తుదారుడి గుమ్మం వద్దనే స్మార్ట్ హెల్త్ కార్డు అందజేత
ప్రొసీజర్స్	1,059	3,257
నెట్‌వర్క్ ఆస్పత్రులు	748	2,309
ఇతర రాష్ట్రాల్లో నెట్‌వర్క్ ఆస్పత్రులు	72	204 ఆస్పత్రుల్లో 716 ప్రొసీజర్‌లతో వైద్య సేవలు
ప్రీ అథరైజేషన్‌కు సగటు సమయం	3 రోజుల వరకు	24 గంటలలోపు
క్లైమ్ ప్రాసెసింగ్‌కు సగటు సమయం	60 రోజులపైనే	21 రోజుల లోపు
ఖరీదైన ప్రొసీజర్స్	ఒక చెవికి కాక్లియర్, గుండె మార్పిడి	రెండు చెవులకు కాక్లియర్ ఇంప్లాంటేషన్, బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ లాంటి ఖరీదైన ప్రొసీజర్స్, వైద్య ఖర్చుతో సంబంధం లేకుండా క్యాన్సర్ రోగులకు కాంప్రహెన్సివ్ కేర్ సేవలు

బాబూ.. ఏనాడైనా రైతులకు పరిహారం ఇచ్చావా?

- రైతు ఏ సీజన్‌లో నష్టపోతే అప్పుడే పరిహారం అందిస్తున్న సీఎం జగన్
- సీఎం ఆదేశాల మేరకు తడిసిన, రంగుమారిన ధాన్యం కొనుగోలు
- తెలంగాణ ఎన్నికల్లో నోటాతో పోటీపడిన జనసేన
- డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ



తాడేపల్లిగూడెం: పద్నాలుగేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు ఏనాడైనా రైతు నష్టపోతే సకాలంలో పరిహారం అందించారా... అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ప్రశ్నించారు. 2018లో హుదూద్ తుపాను వల్ల రైతులు నష్టపోతే ఎకరాకు రూ.10వేలు పరిహారం ఇస్తానని ప్రకటించిన చంద్రబాబు... 2019లో తాను దిగిపోయే వరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని గుర్తుచేశారు. పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం జగన్నాథపురంలో శనివారం కొట్టు సత్యనారాయణ విలేకరులతో మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులు ఏ సీజన్‌లో నష్టపోతే అదే సీజన్‌లో పరిహారం అందించి ఆదుకుంటున్నారని చెప్పారు. టీడీపీ హయాంలో రైస్ మిల్లర్లు, దళారుల కోసం పనిచేశారని, రైతుల కోసం ఏనాడూ పనిచేయలేదని విమర్శించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రం ఏర్పాటుచేసి, అక్కడే ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తోందన్నారు. దళారీ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించి ప్రభుత్వమే రైతు నుంచి నేరుగా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తోందని వివరించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో తడిసిన, రంగు మారిన, మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సీఎం జగన్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. ధాన్యం అమ్మిన రెండు, మూడు రోజుల్లోనే రైతు ఖాతాలో డబ్బులు జమ చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం పంట నష్టపోయిన రైతులకు పంటల బీమా పరిహారంతోపాటు సకాలంలో ఇన్‌పుట్ సబ్సిడీ చెల్లించడమే కాకుండా 80శాతం రాయితీతో విత్తనాలను ప్రభుత్వం సరఫరా చేసేలా సీఎం ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. టీడీపీకి పూర్వ వైభవం తీసుకురావాలని చంద్రబాబు ఎంత గాలి కొట్టినా వృథాయేనని, ఆ పార్టీ పేలిపోయే గాలిబుడగ వంటిదని విమర్శించారు. చంద్రబాబు రాజకీయ జీవితం ముగిసిన అధ్యాయమని అన్నారు. తెలంగాణ ఎన్నికల్లో బీజేపీతో పొత్తు పెట్టుకున్న జనసేన నోటాతో పోటీ పడిందని, ఇందుకు పవన్‌కళ్యాణ్ సిగ్గుపడాలని కొట్టు సత్యనారాయణ ఎద్దేవా చేశారు. తెలంగాణలో బీజేపీతో, ఆంధ్రాలో టీడీపీతో అపవిత్ర పొత్తు పెట్టుకున్న పవన్‌కళ్యాణ్ రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు.

‘గుండ్లకమ్మ’ పాపం గత ప్రభుత్వానిదే

- గత ప్రభుత్వం రిజర్వాయర్ నిర్వహణను గాలికొదిలేయడమే కారణం
- ప్రతిపక్షాలు ప్రతి అంశాన్ని రాజకీయం చేస్తున్నాయి
- సంతనూతలపాడు ఎమ్మెల్యే సుధాకర్‌బాబు



రిజర్వాయర్ ఎస్ఈతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు

మద్దిపాడు: గుండ్లకమ్మ రిజర్వాయర్ నిర్వహణను గత ప్రభుత్వం గాలికొదిలేసి.. సుందరీకరణ పేరుతో నిధులు బొక్కేయడానికే ప్రాధాన్యత ఇవ్వడమే ప్రస్తుత దుస్థితికి కారణమని సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు అన్నారు. గుండ్లకమ్మ రిజర్వాయర్ వద్ద విరిగిపోయిన రెండో గేటును శనివారం పరిశీలించిన ఆయన రిజర్వాయర్ ఎస్ఈ ఆబూదలి, ఈఈ నాగమురళీమోహన్‌తో మాట్లాడారు. రిజర్వాయర్‌లోని మిగిలిన గేట్ల పరిస్థితిపై ఆరా తీశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో గుండ్లకమ్మ రిజర్వాయర్‌కు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత 2014–19 కాలంలో వర్షాలు లేక రిజర్వాయర్‌లో నీరు అతి తక్కువగా ఉండటంతో నాయకులు రిజర్వాయర్‌కు వచ్చిన నిర్వహణ నిధులతో ఉపయోగం లేని పనులు చేసి నిధులను తమ ఖాతాల్లో వేసుకున్నారని విమర్శించారు. రిజర్వాయర్ గేటు గత సంవత్సరం విరిగిపోయినప్పుడు గేట్ల మరమ్మతులకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.90 లక్షలు మంజూరు చేశారని, ఈ ఏడాది రిజర్వాయర్ గేట్లు పూర్తిగా మరమ్మతు చేయించేందుకు రూ.9 కోట్లు విడుదల చేశారని చెప్పారు.

లెగ్మెంట్లు కొట్టుకుపోవడం దురదృష్టకరం

మిచాంగ్ తుపాను కారణంగా గుండ్లకమ్మ జలాశయంలోకి నీరు పుష్కలంగా వస్తుండటంతో నిల్వ చేసేందుకు అధికారులు ప్రయత్నించారని.. దురదృష్టవశాత్తు 2వ గేటు లెగ్మెంట్లు నీటి ఉధృతికి కొట్టుకుపోయాయని ఎమ్మెల్యే సుధాకర్‌బాబు అన్నారు. రిజర్వాయర్‌లో సాగర్ నుంచి ఒక టీఎంసీ నీరు విడుదల చేయించడానికి ప్రయత్నిస్తామని చెప్పారు. గేట్ల మరమ్మతులపై సీఎంవో, నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడేందుకు ఎమ్మెల్యే హుటాహుటిన తాడేపల్లి వెళ్లారు. అంతకుముందు జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబుతో ఫోన్‌లో మాట్లాడారు. కాగా.. మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మండవ అప్పారావు, ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, నాయకులు రిజర్వాయర్‌ను సందర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రిజర్వాయర్‌కు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. రిజర్వాయర్ నిర్వహణ కోసం గత ప్రభుత్వంలో మంజూరైన నిధులను నాయకులు తినేశారన్నారు. టీడీపీ హయాంలో ఎన్ని టీఎంసీల నీరు సాగర్ నుంచి గుండ్లకమ్మ రిజర్వాయర్‌కు తీసుకొచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం వైఎస్ జగన్ రైతుల పక్షపాతి అని, అందుకే రిజర్వాయర్ నిర్వహణకు రూ.9 కోట్లు మంజూరు చేశారన్నారు.

టీడీపీ నాయకుల హడావుడి

గుండ్లకమ్మ రిజర్వాయర్ గేటు విరిగిందన్న విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు శనివారం ఉదయం రిజర్వాయర్ వద్దకు చేరుకుని కొంతసేపు హడావుడి చేశారు. రిజర్వాయర్ నిర్వహించలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని విమర్శించారు. ఎమ్మెల్యేలు గొట్టిపాటి రవి, డోలా బాలవీరాంజనేయస్వామి, మాజీ ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్, టీడీపీ నాయకుడు ముత్తుముల అశోక్‌రెడ్డి రిజర్వాయర్‌ను సందర్శించిన వారిలో ఉన్నారు.

రైతులను ఆదుకుంటాం

ఆందోళన చెందాల్సిన అవసరం లేదు: సీఎస్ కేఎస్ జవహర్‌రెడ్డి




పలివెలలో మొలకెత్తిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న సీఎస్ కేఎస్ జవహర్‌రెడ్డి

కొత్తపేట: మిచాంగ్ తుపాను, భారీ వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులను అన్ని విధాలా ఆదుకునేందుకు వైఎస్ జగన్ ప్రభుత్వం చర్యలు తీసుకుందని.. ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) కేఎస్ జవహర్‌రెడ్డి చెప్పారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పలివెల–పల్లిపాలెం రోడ్డులో పడిపోయిన వరి పంటను, తడిసిన ధాన్యాన్ని సీఎస్ శనివారం పరిశీలించారు. తుపాను వల్ల నియోజకవర్గంలో వరి, ఉద్యాన పంటలకు జరిగిన నష్టాన్ని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి సీఎస్ జవహర్‌రెడ్డికి వివరించారు. పూజారిపాలెం, చౌదరిపురం ప్రాంతంలో పొలాల ముంపునకు కారణమైన గోరింకల డ్రైన్‌ను సీఎస్‌కు చూపించారు. తుపాను హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో తీసుకున్న ముందస్తు చర్యలతో పాటు రైతులకు నష్టపరిహారం, పంటల బీమా తదితర విషయాల్లో చేపట్టిన చర్యలను సీఎస్‌కు కలెక్టర్ హిమాన్షు శుక్లా వివరించారు. ఈ సందర్భంగా సీఎస్ జవహర్‌రెడ్డి మాట్లాడుతూ.. ముందస్తు చర్యలతో తుపాను నష్టాన్ని చాలా వరకు నివారించినట్లు చెప్పారు. తడిసిన ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం నిబంధనలు కూడా సడలించిందని వివరించారు. పంట తడిసిపోవడం వల్ల ధాన్యం మొలకెత్తడం, రంగు మారడం, నూకలవ్వడం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, మిల్లర్లకు నిబంధనలు సడలించి.. వారికి తోలిన ధాన్యం ఎగుమతులకు అనుమతించాలని కోరుతూ కేంద్రానికి లేఖ రాస్తున్నట్లు చెప్పారు. తద్వారా రైతుల నుంచి ధాన్యం కొనుగోలుతో పాటు మిల్లర్ల నుంచి ఎగుమతుల్లో ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పంట నష్టాల నమోదు అనంతరం సాయం అందించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కొత్తపేట ఆర్డీఓ ఎం.ముక్కంటి, ఎంపీపీ మార్గన గంగాధరరావు, జెడ్పీటీసీ గూడపాటి రమాదేవి, మాజీ జెడ్పీటీసీ సాకా ప్రసన్నకుమార్, తహసీల్దార్ జీడీ కిషోర్‌బాబు, ఎంపీడీఓ ఇ.మహేశ్వరరావు, వ్యవసాయ అధికారి జి.పద్మలత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ చేతకానితనం వల్లే రైతులకు తీవ్ర నష్టం

బాపట్ల, పర్చూరు నియోజకవర్గాల పర్యటనలో చంద్రబాబు



సాక్షి ప్రతినిధి, బాపట్ల/యద్దనపూడి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేతగానితనం వల్లే రైతులు తీవ్రంగా నష్టపోయారని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు విమర్శించారు. ఆయన శనివారం బాపట్ల, పర్చూరు నియోజకవర్గాల్లో పర్యటించి తుపానుకు నీటమునిగిన పంట పొలాలు, గండ్లు పడిన కాలువలను పరిశీలించారు. అనంతరం చెరుకూరు, పర్చూరులో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. తుపాను వస్తుందని తెలిసినా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టలేదన్నారు. గుండ్లకమ్మ 2వ గేటు కొట్టుకుపోవడానికి కారణం నేనే అని సిగ్గు లేకుండా వైఎస్సార్ సీపీ మాట్లాడుతోందని విమర్శించారు. పొగాకుకు అనుమతి లేదని ఆపేశారని, మద్యానికి, ఇసుకకు అనుమతి ఉందా అని ప్రశ్నించారు. తుపానుకు దెబ్బతిన్న వరికి హెక్టారుకు రూ.30 వేలు, ఆక్వాకు రూ.50 వేలు, అరటికి రూ.40 వేలు, పత్తికి రూ. 25వేలు, మిరపకు రూ.50వేలు, వేరుశనగకు రూ.25 వేలు, మొక్కజొన్నకు రూ.15 వేలు సాయం అందించాలని డిమాండ్ చేశారు. మరణించిన వారి కుటుంబానికి రూ.10 లక్షలు, గాయపడిన వారికి రూ.2 లక్షలు సాయం అందించాలని అన్నారు. ఇల్లు కోల్పోతే రూ.లక్ష ఇచ్చి ఉచితంగా ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నారు. దెబ్బతిన్న ఇంటికి రూ.20 వేలు, పశువుల షెడ్డుకు రూ. 20వేలు, వీధి వ్యాపారులకు రూ.10 వేలు పరిహారం ఇవ్వాలన్నారు.

గెలిచే అవకాశం ఉన్న వారికే టిక్కెట్లు

సాక్షి, అమరావతి: వచ్చే ఎన్నికల్లో గెలిచే అవకాశం ఉన్న వారికే టిక్కెట్లు ఇస్తానని టీడీపీ అధినేత చంద్రబాబు చెప్పారు. పార్టీ సర్వేల ఆధారంగానే అభ్యర్థులను నిర్ణయిస్తానని తెలిపారు. ఆయన శనివారం ప్రకాశం జిల్లా నేతలతో టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. పని చేయని నాయకుల స్థానంలో కొత్త వారికి అవకాశం ఇస్తానన్నారు. నియోజకవర్గాల ఇన్‌చార్జిలు క్షేత్ర స్థాయిలో విస్తృతంగా తిరగాలని సూచించారు. ఓటర్ల జాబితాల్లో అవకతవకలు జరుగుతున్నాయనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, దీన్ని ఇన్‌చార్జిలు బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. ఈ విషయంలో అధిష్టానమే అన్నీ చూసుకుంటుందని అనుకోవద్దని, పార్టీ ప్రధాన కార్యాలయం నుంచి పంపే వివరాలతోపాటు కింది స్థాయిలో ఏం జరుగుతోందో కూడా చూడాలన్నారు. నాయకుల మధ్య విభేదాలను పరిష్కరించుకుని కలిసి పని చేయాలన్నారు. నియోజకవర్గాల్లో సమస్యలపై ఆందోళనలు చేయాలని చెప్పారు. కేసులకు భయపడకుండా పని చేస్తేనే ఫలితం ఉంటుందన్నారు. ఎన్నికలకు ఇంకా సమయం ఉంటుందని అనుకోవద్దని, ఫిబ్రవరి నెలాఖరుకి ఎన్నికల ఏర్పాట్లు మొదలవుతాయని చెప్పారు.

గుండ్లకమ్మ గేటుకు స్టాప్ లాక్స్

మద్దిపాడు: ప్రకాశం జిల్లా మద్దిపాడు మదండలం కందుల ఓబుల్‌రెడ్డి గుండ్లకమ్మ రిజర్వాయర్ నుంచి నీళ్లు బయటకు పోకుండా ఇరిగేషన్ అధికారులు కట్టడి చేశారు. మిచాంగ్ తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు ఎగువ నుంచి పెద్దఎత్తున ప్రాజెక్టులోకి నీరు వచ్చి చేరుతోంది. దీంతో బలహీనంగా ఉన్న రెండో గేటు దిగువ భాగం శుక్రవారం రాత్రి కొట్టుకుపోయిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచే ఇరిగేషన్ అధికారులు నీటి వృథాను కట్టడి చేసేందుకు ప్రయత్నిస్తూనే ఉన్నారు. శనివారం ఉదయం అమరావతి నుంచి హైలెవల్ టెక్నికల్ బృందం జలాశయాన్ని సందర్శించింది. హైడ్రాలజీ విభాగానికి చెందిన సీఈ టీవీకే కుమార్ నేతృత్వంలోని బృందం శనివారం రాత్రి స్టాప్‌లాక్‌లను అమర్చి సముద్రంలోకి నీటిని వృథాగా పోకుండా అడ్డుకట్ట వేసింది.

క్లుప్తంగా...

లోక్ అదాలత్‌లో భారీగా కేసుల పరిష్కారం

రాష్ట్రవ్యాప్తంగా 21,574, హైకోర్టులో 137 కేసుల పరిష్కారం



సాక్షి, అమరావతి: జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా శనివారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన లోక్ అదాలత్‌లో పెద్ద సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యాయి. ఈ లోక్ అదాలత్‌లో 21,574 కేసులను పరిష్కారించగా, రూ.74.053 కోట్లు పరిహారం అందజేశారు. ఈ 21,574 కేసుల్లో 16,807 పెండింగ్ కేసులు కాగా, 4,767 ప్రీ లిటిగేషన్ కేసులు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని న్యాయస్థానాల్లో 386 లోక్ అదాలత్ బెంచ్‌లు నిర్వహించారు. రాష్ట్ర హైకోర్టులో కూడా లోక్ అదాలత్ జరిగింది. న్యాయమూర్తులు జస్టిస్ తర్లాడ రాజశేఖరరావు, జస్టిస్ వేణుతరుమిల్లి గోపాల కృష్ణారావు బెంచ్‌లను నిర్వహించారు. మొత్తం 137 కేసులు పరిష్కరించారు. రూ.2.85 కోట్లు పరిహారంగా అందజేశారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ ప్యాట్రన్ ఇన్ చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ జస్టిస్ ఏవీ శేషసాయి ఆదేశాలు, మార్గదర్శకత్వంలో లోక్ అదాలత్‌ను విజయవంతంగా నిర్వహించామని న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి ఎం.బబిత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లోక్ అదాలత్ విజయవంతం కావడానికి సహకరించిన న్యాయవాదులకు, కక్షిదారులకు, ఇతర అధికారులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

రైతులను కించపరిచేలా మాట్లాడటం బాధాకరం

మంత్రి కారుమూరి



తణుకు అర్బన్: వ్యవసాయం దండగంటూ ప్రతిపక్ష నేత చంద్రబాబు మరోసారి తన దుర్మార్గ బుద్ధిని బయటపెట్టారని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకులో శనివారం నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జైలు నుంచి బయటకు వచ్చాక తాజాగా చంద్రబాబు హాజరైన సభలో అన్నదాతలను కించపరిచేలా మాట్లాడడం బాధాకరమన్నారు. అన్నదాత ధాన్యం పండించకపోతే తినడానికి అన్నం ఎక్కడి నుంచి వస్తుందని ప్రశ్నించారు. చంద్రబాబు వంటి నయవంచకుడు ఎక్కడా ఉండడని దుయ్యబట్టారు. తుపాను ప్రభావంతో నష్టపోయిన రైతులను మరింత కుంగదీసేలా చంద్రబాబు దుర్భాషలాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రతి రైతుకు అండగా ప్రభుత్వం

ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయెల్




సాక్షి, అమరావతి: ఇటీవల తుపానుతో కురిసిన భారీవర్షాల కారణంగా ఒక్క రైతు కూడా నష్టపోకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయెల్ చెప్పారు. ఆయన శనివారం తాడేపల్లిలో మాట్లాడుతూ.. ఇప్పటికే సీఎం జగన్ తుపాను ప్రభావిత జిల్లాల్లో పర్యటించి రైతులకు మనోధైర్యం కల్పించారని చెప్పారు. ‘ప్రతిరైతుకు ప్రతిగింజకు నష్టపరిహారం అందించేందుకు ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశాలు జారీచేశారు. రాష్ట్ర మంత్రులు జిల్లాల్లో పర్యటిస్తూ రైతులకు బాసటగా నిలుస్తున్నారు. ఇది వాస్తవం. కానీ చంద్రబాబు ఇప్పుడు రాష్ట్రంలో పర్యటిస్తూ నష్టపరిహారం, బాధిత కుటుంబాలను ఆదుకునే విషయం గురించి మాట్లాడుతున్నారు. టీడీపీ హయాంలో తుపాను వల్ల నష్టపోయిన రైతులకు ఏ మాత్రం నష్టపరిహారం ఇచ్చారో చంద్రబాబు చెప్పాలి. తిత్లీ తుపానుతో నష్టపోయిన 30 కుటుంబాలకు మొత్తం రూ.500 ఇచ్చి పండుగ చేసుకోమన్న చరిత్ర చంద్రబాబుది. ఈ విషయాన్ని పరామర్శించడానికి వెళ్లిన పవన్‌కళ్యాణ్‌తో రైతు చెప్పిన సన్నివేశాన్ని ప్రజలంతా చూశారు. శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలంలో తనను ప్రశ్నించిన తిత్లీ తుపాను బాధితుల్ని బుల్డోజర్‌తో తొక్కిస్తా అని చంద్రబాబు బెదిరించడాన్ని ప్రజలు ఇంకా మరచిపోలేదు. రైతులంతా దొంగలే అని చంద్రబాబు అన్న సందర్భాలున్నాయి. రైతులకు అండగా ఉన్నది ఆనాడు మహానేత డాక్టర్ వైఎస్సార్, నేడు సీఎం వైఎస్ జగన్..’ అని పేర్కొన్నారు. ఆర్బీకేలతో రైతులకు భరోసా ఇచ్చింది సీఎం జగన్ అనే విషయాన్ని చంద్రబాబు తెలుసుకోవాలని ఆయన హితవు పలికారు.

పేలవంగా యువగళం పాదయాత్ర

తొండంగి: తుపాను నేపథ్యంలో నిలిపివేసిన టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర శనివారం కాకినాడ జిల్లా తొండంగి మండలంలో తిరిగి ప్రారంభమైంది. జనాదరణ లేక పేలవంగా సాగింది. యు.కొత్తపల్లి మండలం శీలంవారి పాకలు నుంచి బీచ్ రోడ్డులోని పెరుమాళ్లపురం పంచాయతీ శివారు కొత్తచోడిపల్లిపేటలో ప్రవేశించింది. అక్కడి నుంచి తలపంటిపేట వరకూ నడిచిన లోకేశ్ భోజన విరామం తర్వాత మత్స్యకారులతో ముఖాముఖి నిర్వహించారు. అనంతరం పాదయాత్ర పెరుమాళ్లపురం, గడ్డిపేట, వాకదారిపేట, పంపాదిపేట, కొత్తపాకలు మీదుగా ఒంటిమామిడి చేరుకుంది.

> మీరు విశ్వాసము ద్వారా కృప చేతనే రక్షింపబడియున్నారు ; ఇది మీ వలన కలిగినది కాదు. దేవుని వరమే. అది క్రియల వలన కలిగినది కాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు.
>
> – క్రైస్తవ ధర్మం

అక్కడి ఓటు... ఇక్కడి గుట్టు!



జనతంత్రం

వర్ధెల్లి మురళి



తెలంగాణ రాజకీయ పరిణామాల్లో ఓ సూపర్ వీక్ గడిచి పోయింది. ఆదివారం ఎన్నికల ఫలితాల వెల్లడితో ప్రారంభమై శనివారం ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారంతో సూపర్ వీక్ ముగిసింది. ఈ ఏడు రోజుల్లో చాలా పరిణామాలు వేగంగా జరిగిపోయాయి. కొత్త ప్రభుత్వం ఏర్పడింది. ముఖ్యమంత్రి సహా పన్నెండు మంది కొత్త మంత్రులు బాధ్యతలు స్వీకరించారు. అందరూ అనుభవం, సామర్థ్యం కలిగినవాళ్లే కనుక ఎటువంటి ఆక్షేపణలూ మంత్రివర్గంపై వెలువడలేదు. ఇంకో ఆరుగురికి మంత్రివర్గంలో అవకాశం ఉన్నది. ఆ ఖాళీలు పూర్తయితే గానీ అలకలు, అసంతృప్తులు బయటపడవు.

ఏ ప్రభుత్వానికైనా మొదటి మూడు నెలలను హనీమూన్ పీరియడ్‌గా పరిగణిస్తారు. విమర్శకులు గానీ, విపక్షాలు గానీ, మీడియా గానీ పెద్దగా తప్పులెన్నకుండా చూసీ చూడనట్లుగా వ్యవహరించడం ఒక సంప్రదాయం. మన యెల్లో మీడియాకు మాత్రం ఈ సంప్రదాయం నుంచి మినహాయింపు ఉంటుంది. అధికారంలో ఉన్నది మనవాళ్లే అనుకుంటే యెల్లో మీడియా ఐదేళ్లపాటు చిడతలు వాయిస్తూనే ఉంటుంది. మనవాళ్లు కాద నుకుంటే మూడోరోజు నుంచే మూతి విరుపులు మొదలు పెడుతుంది.

గురువారం నాడు కొత్తమంత్రులు ప్రమాణ స్వీకారం చేస్తున్న సమయంలోనే ప్రగతి భవన్ (ఇప్పుడు ప్రజాభవన్) ప్రవేశం దగ్గరున్న ఇనుప కంచెను కొత్త ప్రభుత్వం బద్దలు కొట్టించింది. నిజానికి ఇదొక ప్రతీకాత్మక (సింబాలిక్) చర్య. ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని 'దొరల ప్రభుత్వం'గా కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేసింది. తాము గెలిస్తే 'గడీ' గోడల్ని కూల్చివేస్తామని, ప్రజాపాలన ఏర్పాటు చేస్తామని చెప్పింది. కంచె తొలగింపు అనేది ఆ ప్రచారానికి అనుగుణంగా జరిగిన ఒక సింబాలిక్ చర్య. కనుక ఈ చర్యపై ఎక్కడా వ్యతిరేకత వ్యక్తం కాలేదు. యెల్లో మీడియా ఈ వ్యవహారాన్ని రిపోర్టు చేయడంలో చాలా ఉత్సాహాన్ని ప్రదర్శించింది. ఆ మీడియా ద్వంద్వ ప్రమాణాల గురించి చెప్పడానికే ఈ ప్రస్తావన.

చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు కృష్ణానది కరకట్ట మీద ఒక అక్రమ భవంతిలో నివాసం ఉన్నారు. పైగా దాని పక్కన 'ప్రజావేదిక' పేరుతో నిబంధనలకు విరుద్ధంగా మరో అక్రమ భవనాన్ని నిర్మించారు. వైఎస్ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొత్తలో ఈ అక్రమ నిర్మాణాన్ని కూల్చివేశారు. దీని మీద యెల్లో మీడియా, తెలుగుదేశం పార్టీ ఎంత యాగీ చేశాయో, ఇప్పటికీ ఎలా చేస్తున్నాయో ఆంధ్ర ప్రజలందరికీ తెలిసిన సంగతే.

ఈ వారం రోజుల పరిణామాల్లో కొత్త ప్రభుత్వం తీసుకున్న చెప్పుకోదగ్గ నిర్ణయాల్లో రెండు ముఖ్యమైనవి. మొదటిది ప్రజాభవన్‌లో వారానికి రెండుసార్లు 'ప్రజాదర్బార్'ను నిర్వహించి సమస్యలను తెలుసుకోవడం. కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో రెండింటిని శనివారం నాడు ప్రారంభించడం రెండో కీలక నిర్ణయం. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దురదృష్టవశాత్తు గాయపడి ఆస్పత్రిలో చేరిన విచారకర సంఘటన కూడా ఈ పరిణామాల మధ్యనే చోటుచేసుకున్నది. అధికారం కోల్పోయినప్పటికీ రాష్ట్రంలో నేటికీ అత్యంత ప్రజాదరణ కలిగిన రాజకీయ నాయకుడు నిస్సందేహంగా కేసీఆరే! రెండు కోట్ల పాతిక లక్షలమంది మంది ఓటర్లు పాల్గొన్న తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య ఓట్ల తేడా నాలుగున్నర లక్షలు మాత్రమే!

ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల్లో ముందుగా 'ప్రజా దర్బార్' గురించి మాట్లాడుకుందాం. దీర్ఘకాలంగా పరిష్కారం కాని తమ వ్యక్తిగత సమస్యలను పరిష్కరించుకోవడానికి ఇదొక మార్గంగా తొలుత వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభించారు. ఆయన తర్వాత ఈ కార్యక్రమం ఆగిపోయింది. తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం శుక్రవారం నాడు పునరుద్ధరించింది. మొదటిరోజే మూడు నాలుగు వేలమంది ప్రజాభవన్‌లోకి విజ్ఞాపన పత్రాలతో దూసుకొచ్చారు. పేరుకుపోయిన ప్రజల వ్యక్తిగత సమస్యల్ని పరిష్కరించడానికి ప్రభుత్వం మార్గం చూపించినందుకు సంతోషించాలా? ప్రజా ప్రభుత్వాలు ఏర్పడిన ఏడున్నర దశాబ్దాల తర్వాత కూడా ముఖ్యమంత్రిని దర్శించుకుంటే తప్ప సమస్యకు పరిష్కారం దొరకని పరిస్థితికి విచారించాలా? ఆలోచించవలసి వస్తున్నది.

దీర్ఘకాలంగా పరిష్కారం కాని తమ వ్యక్తిగత సమస్యలను పరిష్కరించుకోవడానికి 'ప్రజాదర్బార్'ను ఒక మార్గంగా తొలుత వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభించారు. ఆయన తర్వాత ఈ కార్యక్రమం ఆగిపోయింది. తిరిగి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం శుక్రవారం పునరుద్ధరించింది. మొదటిరోజే మూడు నాలుగు వేలమంది ప్రజాభవన్‌లోకి విజ్ఞాపన పత్రాలతో దూసుకొచ్చారు. పేరుకుపోయిన ప్రజల వ్యక్తిగత సమస్యల్ని పరిష్కరించడానికి ప్రభుత్వం మార్గం చూపించినందుకు సంతోషించాలా? ప్రజా ప్రభుత్వాలు ఏర్పడిన ఏడున్నర దశాబ్దాల తర్వాత కూడా ముఖ్యమంత్రిని దర్శించుకుంటే తప్ప సమస్యకు పరిష్కారం దొరకని పరిస్థితికి విచారించాలా? ఆలోచించవలసి వస్తున్నది.

వివిధ రకాల ప్రభుత్వ సేవలు, వ్యక్తిగత సమస్యలకు పరిష్కారాలు వీలైనంతవరకు దిగువ స్థాయిలోనే పరిష్కారం దొరకాలి. అందుకోసం రాజకీయ జోక్యం లేని ఒక పారదర్శక వ్యవస్థ ఉండాలి. ఈ రకమైన వ్యవస్థకు విజయవంతమైన ఉదాహరణ ఆంధ్రప్రదేశ్. ఎటువంటి రాజకీయ జోక్యం, పక్షపాతం లేకుండా గ్రామస్థాయిలోనే విలేజ్ సెక్రటేరియట్, వలంటీర్ వ్యవస్థలు పారదర్శకంగా సేవలందిస్తున్నాయి. సమస్యలను పరిష్కరించగలుగుతున్నాయి.

వివిధ రకాల ప్రభుత్వ సేవలు, వ్యక్తిగత సమస్యలకు పరిష్కారాలు వీలైనంతవరకు దిగువ స్థాయిలోనే పరిష్కారం దొరకాలి. అందుకోసం రాజకీయ జోక్యం లేని ఒక పారదర్శక వ్యవస్థ ఉండాలి. ఈ రకమైన వ్యవస్థకు విజయవంతమైన ఉదాహరణ ఆంధ్రప్రదేశ్. ఎటువంటి రాజకీయ జోక్యం, పక్షపాతం లేకుండా గ్రామస్థాయిలోనే విలేజ్ సెక్రటేరియట్, వలంటీర్ వ్యవస్థలు పారదర్శకంగా సేవలందిస్తున్నాయి. సమస్యలను పరిష్కరించగలుగుతున్నాయి. సెక్రటేరియట్‌కు ఒక అర్జీ చేరినట్టయితే ఎన్ని రోజుల్లో దాన్ని పరిష్కరిస్తారో ముందే చెప్పాలి. ఆ గ్రామానికి చెందిన అర్జీల స్టేటస్ రిపోర్టును ఏ రోజుకారోజు అక్కడున్న బోర్డు మీద రాసి పెట్టాలి. ఈ పారదర్శకత సత్ఫలితాలనిచ్చింది. అక్కడ కూడా పరిష్కారం కాకుండా మిగిలిపోయిన సమస్యలను జల్లెడ పట్టడం కోసం రాష్ట్ర ప్రభుత్వం 'జగనన్న సురక్ష' పేరుతో ఒక స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించింది. ఇందులో ప్రజా ప్రతినిధులు, అధికారులందరూ పాల్గొన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో పరిష్కారం దొరికిన సమస్యలు డెలివరీ అయిన సేవలు ఒక కోటికి పైగా ఉన్నాయి.

చిత్తశుద్ధితో సమస్యలను పరిష్కరించాలనుకున్నప్పుడు అటువంటి పారదర్శక వ్యవస్థ అవసరం. గడప దగ్గరే ప్రజలకు సేవలందడం ప్రజాస్వామిక లక్షణం. అర్జీలు చేతబట్టుకొని ప్రయాసపడి రాజధానికి వెళ్లి దర్బార్ దర్శనాల కోసం వేచి ఉండడం ఫ్యూడల్ వ్యవస్థ లక్షణం. ఫ్యూడల్ ధోరణులకు స్వభావ రీత్యానే తెలంగాణ ప్రజలు వ్యతిరేకులు. దారుణమైన ఫ్యూడల్ దోపిడీకి గురైన అనుభవం వారినట్లా మార్చింది. మరి ఎందుకని తొలిరోజున జనం వెల్లువెత్తారు? నియోజక వర్గాల స్థాయిలో మితిమీరిన రాజకీయ జోక్యం, ఎమ్మెల్యేల ఇష్టారాజ్యం పారదర్శకతకు పాతరేశాయి. రెండు మూడుసార్లు ఎన్నికైన కొందరు అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఆడింది ఆటగా పాడింది పాటగా అధికార యంత్రాంగంలో చలామణీ అయింది. తమవాళ్లు కాదనుకున్నవారి పేర్లు లబ్ధిదార్ల జాబితాల్లోకెక్కలేదు. అందుకే వేలాది సమస్యలు పేరుకొని పోయాయి. ఆ సమస్యల పరిష్కారానికి జరిగే ప్రతి ప్రయత్నాన్ని ఆహ్వానించవలసిందే. ఆ మేరకు ప్రజాదర్బార్ ఉపయోగమే. అయితే ఇది సమస్య మూలాల్లోకి వెళ్లగలిగేది కాదు. ఒక సింబాలిక్ చర్యే!

వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమల్లోకి తెస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అందులో రెండు గ్యారెంటీల అమలును రాష్ట్ర ప్రభుత్వం శనివారం నాడు ప్రారంభించింది. అందులో ఒకటి 'ఆరోగ్యశ్రీ' పరిధిని పది లక్షలకు పెంచడం. ఎన్నికల హామీల్లో భాగంగా పదిహేను లక్షలకు పెంచుతామని బీఆర్ఎస్ చెప్పింది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ పరిధిని పాతిక లక్షల రూపాయలకు పెంచింది. గత ప్రభుత్వంతో పోలిస్తే ఈ స్కీమ్‌లోకి వచ్చే ప్రొసీజర్స్‌ను కూడా మూడు రెట్లు పెంచింది. అందువల్ల కాంగ్రెస్ తెలంగాణలో ఇచ్చిన గ్యారెంటీ వారు ఊహించినంత సంచలనం కలిగించ లేకపోయింది.

కానీ, 'మహాలక్ష్మి' స్కీమ్‌కు తొలిరోజు మంచి స్పందన వ్యక్తమయింది. అన్ని వయసుల్లోని మహిళలకు, ట్రాన్స్‌జెండర్లకు ఉచిత బస్సు ప్రయాణాన్ని తొలుత ఢిల్లీలోని 'ఆప్' ప్రభుత్వం ప్రారంభించింది. ఇది సూపర్ హిట్టవ్వడంతో కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ కూడా తన ఎన్నికల గ్యారెంటీల్లో ప్రకటించి విజయం సాధించింది. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రారంభించిన మొదటి పథకం కూడా ఇదే. ఈ పథకం ఆచరణ యోగ్యతపై భిన్నమైన వాదనలున్నప్పటికీ సూత్ర రీత్యా స్వాగతించవలసిన కార్యక్రమం. ఎందుకంటే ప్రయాణం... పర్యటన, విహారం... పేరు ఏదైనా మొబిలిటీ అనేది అభివృద్ధికి సంకేతం. అభివృద్ధికి మొబిలిటీ అవసరం. ఇప్పటికీ కదలిక లేకుండా ఉన్న మహిళల్ని ఈ కార్యక్రమం కదిలించవచ్చు. ఈ కదలిక వారిలో లోకజ్ఞానాన్నీ, నిర్భీతినీ ప్రోది చేస్తుంది. సాధికారతకు తోడ్పడుతుంది. విజయవంతంగా అమలుచేయగలిగితే ఇది ప్రగతికి తోడ్పడే కార్యక్రమం.

తెలంగాణ ఎన్నికలను తెలుగుదేశం పార్టీ రెండు తెలుగు రాష్ట్రాల ఎన్నికలుగా మార్చే ప్రయత్నం చేసింది. తెలంగాణలో ఎన్నికల ముందే కనిపించిన ప్రభుత్వ వ్యతిరేక వాతావరణాన్ని అంచనా వేసుకొని అనధికారికంగా కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించింది. ఏపీ సెటిలర్ల తోడ్పాటుతో తాము బీఆర్ఎస్‌ను ఓడించి కాంగ్రెస్‌ను గెలిపించబోతున్నామని తెలుగుదేశం అభిమాన సంఘీయులు తొడలు మెడలు చరుచుకుంటూ ప్రకటనలు గుప్పించారు. సెటిలర్లంతా తెలుగుదేశం చెప్పినట్టే వింటారనీ, తెలుగుదేశం పార్టీ చొక్కా జేబులో వాళ్లంతా నివసిస్తున్నారనీ భారీ బిల్డప్‌లు ఇచ్చుకున్నారు. కానీ, డామిట్... కథ అడ్డం తిరిగింది!

ఏపీ సెటిలర్ల ఉనికి పెద్దగా లేని జిల్లాల్లో, నియోజక వర్గాల్లో కాంగ్రెస్ విజయాలు సాధించింది. ఖమ్మం జిల్లా మినహాయింపు. అక్కడ గత మూడు ఎన్నికల్లోనూ బీఆర్ఎస్‌కు చేదు అనుభవమే కలిగింది. ఆ పార్టీకి పునాదులు బలంగా పడలేదు. కాంగ్రెస్ పార్టీ టెన్ బై టెన్ స్కోర్ సాధిస్తుందని భావించిన జిల్లా. కానీ ఒక సీటు (భద్రాచలం)ను కోల్పోయింది. ఇక సెటిలర్లు గణనీయమైన ప్రభావాన్ని గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో చూపాలి. ఇక్కడ 24 అసెంబ్లీ సీట్లున్నాయి. పాతనగరంలోని ఏడు సీట్లను మినహాయిస్తే మిగతా ప్రాంతంలో దాదాపు 15 లక్షలమంది ఏపీ నుంచి వలస వచ్చిన ఓటర్లు ఉండవచ్చనే అంచనా ఉన్నది.

తెలుగుదేశం వారి ఆదేశాల ప్రకారం ఏపీ సెటిలర్లంతా నడుచుకుంటే ఈ పదిహేడు సీట్లను కూడా కాంగ్రెస్ పార్టీ గెలిచి ఉండాలి కానీ, ఒక్క సీటు కూడా ఆ పార్టీకి దక్కలేదు. నాంపల్లిలో మజ్లిస్ మినహా మిగిలిన 16 సీట్లను బీఆర్ఎస్ భారీ తేడాతో గెలుచుకున్నది. పాతబస్తీ పరిధిలోని గోషామహల్ సీటును మాత్రం బీజేపీ దక్కించుకోగలిగింది. సాధారణంగా ఎన్నికల సమయాల్లో ఏపీ సెటిలర్లంతా ఒకరకంగా, తెలంగాణ సెటిలర్లు ఒకరకంగా, ఉత్తర భారతీయులు ఇంకో రకంగా స్పందించడం ఉండదు. అప్పటి పరిస్థితులను బట్టి దాదాపుగా ఒకే రకమైన స్పందన నమోదవుతూ వస్తున్నది. ఎప్పుడైతే తెలుగుదేశం వర్గీయులు కాంగ్రెస్‌కు అనుకూలంగా ప్రచారం మొదలుపెట్టారో అప్పుడే ఏపీ సెటిలర్లలో నిట్టనిలువునా చీలిక ఏర్పడింది. తెలుగుదేశం హడావిడి లేకుంటే ఈ చీలిక ఏర్పడేది కాదు.

తెలుగుదేశం పార్టీ అవలంబిస్తున్న కుల రాజకీయాల కారణంగా దాన్ని అనుసరించవలసి వచ్చిన కమ్మ సామాజిక వర్గం వారు మాత్రం కాంగ్రెస్‌కు అనుకూలంగా ఓట్లేయడంతోపాటు ప్రచారంలో కూడా పాల్గొన్నారు. ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత వారు తెలుగుదేశం జెండాలు పట్టుకొని ఊరేగింపుల్లో పాల్గొన్నారు. గాంధీభవన్ దగ్గర జరిగిన ర్యాలీలో పచ్చజెండాలతో డ్యాన్సులు కూడా చేశారు.

తెలంగాణ ఎన్నికలను టీడీపీ రెండు తెలుగు రాష్ట్రాల ఎన్నికలుగా మార్చే ప్రయత్నం చేసింది. తెలంగాణలో ఎన్నికల ముందే కనిపించిన ప్రభుత్వ వ్యతిరేక వాతావరణాన్ని అంచనా వేసుకొని అనధికారికంగా కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించింది. ఏపీ సెటిలర్ల తోడ్పాటుతో తాము బీఆర్ఎస్‌ను ఓడించి కాంగ్రెస్‌ను గెలిపించబోతున్నామని టీడీపీ అభిమాన సంఘీయులు తొడలు మెడలు చరుచుకుంటూ ప్రకటనలు గుప్పించారు. సెటిలర్లంతా తెలుగుదేశం చెప్పినట్టే వింటారనీ, తెలుగుదేశం పార్టీ చొక్కా జేబులో వాళ్లంతా నివసిస్తున్నారనీ భారీ బిల్డప్‌లు ఇచ్చుకున్నారు. కానీ, డామిట్... కథ అడ్డం తిరిగింది! ఏపీ సెటిలర్ల ఉనికి పెద్దగా లేని జిల్లాల్లో, నియోజక వర్గాల్లో కాంగ్రెస్ విజయాలు సాధించింది. ఖమ్మం జిల్లా మినహాయింపు. అక్కడ గత మూడు ఎన్నికల్లోనూ బీఆర్ఎస్‌కు చేదు అనుభవమే కలిగింది. ఆ పార్టీకి పునాదులు బలంగా పడలేదు. కాంగ్రెస్ పార్టీ టెన్ బై టెన్ స్కోర్ సాధిస్తుందని భావించిన జిల్లా. కానీ ఒక సీటు (భద్రాచలం)ను కోల్పోయింది. ఇక సెటిలర్లు గణనీయమైన ప్రభావాన్ని గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో చూపాలి. ఇక్కడ 24 అసెంబ్లీ సీట్లున్నాయి. పాతనగరంలోని ఏడు సీట్లను మినహాయిస్తే మిగతా ప్రాంతంలో దాదాపు 15 లక్షల మంది ఏపీ నుంచి వలస వచ్చిన ఓటర్లు ఉండవచ్చనే అంచనా ఉన్నది. తెలుగుదేశం వారి ఆదేశాల ప్రకారం ఏపీ సెటిలర్లంతా నడుచుకుంటే ఈ పదిహేడు సీట్లను కూడా కాంగ్రెస్ పార్టీ గెలిచి ఉండాలి కానీ, ఒక్క సీటు కూడా ఆ పార్టీకి దక్కలేదు.

తెలుగుదేశం పార్టీని అనుసరించే సామాజిక వర్గం కాంగ్రెస్ వైపు తిరగ్గానే మిగిలిన సామాజిక వర్గాలు వారికి ఎదురు తిరిగాయి. ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్యక్రమాల పట్ల ఆకర్షితులుగా ఉన్న బలహీనవర్గాల ప్రజలు ఇక్కడ కూడా తెలుగుదేశం పార్టీ వ్యతిరేక వైఖరిని తీసుకున్నారు.

సెటిలర్లు అధికంగా కలిగిన పోలింగ్ బూత్‌ల సూక్ష్మ స్థాయి విశ్లేషణలో ఈ సంగతి ప్రస్ఫుటంగా వెల్లడైంది. ఉదాహరణకు కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బూత్ నెంబర్ 24. ఆచార్య వినోభాపురం కాలనీ. ఇక్కడ అత్యధికంగా శ్రీకాకుళం జిల్లా సెటిలర్లు ఉంటారు. అందులోనూ తూర్పు కాపులు ఎక్కువ. ఈ బూత్‌లో బీఆర్ఎస్‌కు 329 ఓట్లు పడ్డాయి. కాంగ్రె స్‌కు 191, జనసేనకు 120 ఓట్లు వచ్చాయి. ఏపీలో జగన్ ప్రభుత్వ పాలన బాగుందనీ, ఇక్కడ తెలుగుదేశం పార్టీ కాంగ్రెస్‌కు ప్రచారం చేస్తున్నందువల్లనే తాము బీఆర్ఎస్‌కు ఓటు వేస్తున్నామనీ సత్తిబాబు అనే వ్యక్తి చెప్పారు.

కూకట్‌పల్లి నియోజకవర్గంలోనే కేపీహెచ్‌బీ కాలనీ బూత్ నెంబర్ 326. ఇక్కడ ఉన్నదంతా ఏపీ సెటిలర్లే. ఒకే కులంగా చూసినప్పుడు కమ్మవారు ఎక్కువ. ఆ తర్వాత స్థానాల్లో శెట్టిబలిజ, యాదవ, గవర తదితర బీసీ కులాలుంటాయి. కాపులు కూడా గణనీయంగానే ఉన్నారు. అదే నిష్పత్తి ఓటింగ్‌లో వెల్లడైంది. కాంగ్రెస్ పార్టీకి 214 ఓట్లు వస్తే, బీఆర్ఎస్‌కు 430 మంది, జనసేనకు 132 మంది ఓటేశారు. స్థానిక బీఆర్ఎస్ అభ్యర్థి కమ్మ సామాజిక వర్గమైనప్పటికీ ఆయనకు 15 నుంచి 20 శాతానికి మించి ఆ కులం ఓట్లు పడలేదని వారే చెప్పారు. ఆ ప్రాంతానికి చెందిన పరుచూరి ప్రసాద్ అనే వ్యక్తి మీడియాతో మాట్లాడుతూ మళ్లీ చంద్రబాబు గెలిస్తేనే ఏపీలో అభివృద్ధి ఉంటుంది కనుక ఆయన అభీష్టం మేరకు ఇక్కడ తాము కాంగ్రెస్‌కు ఓటేస్తున్నట్టు చెప్పారు. తెలంగాణ ఎన్నికల్లో తెలుగుదేశం వర్గీయుల అత్యుత్సాహం మొదటికే మోసం తెచ్చింది. తెలుగుదేశం అనుకూలురు – వ్యతిరేకులుగా ఏపీ సెటిలర్లు చీలిపోయారు. వ్యతిరేకుల ఆధిక్యత నిర్ద్వంద్వంగా రుజువైంది. ఒకరకంగా రాబోయే ఏపీ ఎన్నికల ప్రీ పోల్ సర్వే ఫలితాలను సెటిలర్ల కాలనీలు ప్రకటించాయి.

vardhelli1959@gmail.com

ఇన్ బాక్స్

ఆమె వాదన వినరా!

తృణమూల్ ఎంపీ మహువా మొయిత్రాని లోక్‌సభ అనైతిక వర్తనం, ధిక్కారం ప్రాతిపదికన బహిష్కరించింది. అధికార పక్షం 'ఇది ఆమె చర్యకు సరైన శిక్ష'గా భావిస్తుండగా, ప్రతిపక్షాలు తమపై దాడిగా భావిస్తున్నాయి. అయితే ఈ విషయంలో జరిగిన నేరంకన్నా శిక్ష మరీ కఠినం అనిపిస్తోంది. ఆమె పాల్పడిన లేదా చేసినట్టు ఆరోపించబడ్డ పార్లమెంట్ నిబంధనల అతిక్రమణలు రెండు. అందులో మొదటిది – పార్లమెంట్ ధిక్కార చర్య. రెండోది – సభ్యురాలిగా అనైతిక వర్తనం. అధికారిక వెబ్‌సైట్ ద్వారా పార్లమెంట్‌లో ప్రశ్నలు సంధించడానికి ఉపయోగించాల్సిన తన వ్యక్తిగత ఖాతా పాస్‌వర్డ్ ఇతరుల చేతిలో పెట్టడం... ఆ చర్య ద్వారా లోక్ సభ గౌరవం కోల్పోయే అవకాశం ఉన్నందున ధిక్కార చర్యగా నేరారోపణ. అలా చెయ్యడం మామూలేనంటూ, అయినా అది ధిక్కార చర్యగా నిబంధనల్లో రాసి లేదన్నది ఆమె వాదన. ఇక రెండోది – ఒక కంపెనీ వారి నుండి డబ్బులు తీసుకుని, వారి ప్రత్యర్థి కంపెనీపై లోక్‌సభలో ప్రశ్నలు గుప్పించడం ద్వారా అనైతికంగా ప్రవర్తించడం! ఈ విషయాలపై 'ఎథిక్స్ కమిటీ' విచారణ జరిపి లోక్ సభకు నివేదిక అందజేసింది. పార్లమెంట్ చర్చ చేపట్టి ఆగమేఘాల మీద ఆమె సభ్యత్వాన్ని రద్దు చేసింది. అదేగాక చర్చలో ఆమె వాదన వినిపించుకునే అవకాశం ఇవ్వకపోవడం కూడా సరైన నిర్ణయం కాదు.

ముఖ్యంగా పార్లమెంట్‌లో ప్రశ్నలన్నీ స్పీకర్ అంగీకారంతోనే అనుమతించ బడతాయి. కారణం చెప్పకుండానే ఒక ప్రశ్నను తిరస్కరించే అధికారం ఆయనకు ఉంటుంది. కాబట్టి ఫలానా ప్రశ్న అనుమతించబడిందంటే, దానిపై మరో మాట అక్కరలేదు. ఆమె వేసిన ప్రశ్నలు ఒక కంపెనీని టార్గెట్ చేసినట్టున్నా, పార్లమెంట్ గౌరవానికి కానీ, దేశ శ్రేయస్సుకు కానీ నష్టమేమీ లేదు. ఒక వేళ లంచం తీసుకుని ఆ పనికి పాల్పడ్డా అందుకామె సభ్యత్వం రద్దు చెయ్యడం మరీ పెద్ద శిక్ష. పైగా అలా రద్దు చెయ్యడం ద్వారా ఆమెతో పాటు, ఆమె ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజక వర్గాన్ని కూడా శిక్షించినట్టే భావించాలి. వారి గొంతు పార్లమెంట్‌లో విన్పించే అవకాశాన్ని దూరం చేసినట్టే కదా! కాబట్టి ఆమె వాదన వినడంతో బాటు, సభ్యత్వం రద్దు కాకుండా మందలింపు, జరిమానా లాంటివి విధిస్తే సరిపోయేదని నా అభిప్రాయం.

డబ్బులు తీసుకుని ప్రశ్నలడగడం, ఒక కంపెనీ ప్రయోజనాల్ని వెనకేసుకు రావడం ఒక సభ్యుడు చెయ్యగల నేరం అయినప్పుడు అదే పని ఎన్నికల ఫండింగ్ తీసుకుని పెద్ద స్థాయిలో ఒక పార్టీ చేస్తేనో? ప్రజాస్వామ్య సమాజం ఆలోచించాల్సిన సీరియస్ విషయమిది!

– డా॥ డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం మాజీ ఎంపీ
మొబైల్: 94408 36931

మన సంగీతానికి నీరాజనం!

సందర్భం



ఆర్. మల్లికార్జున రావు

మనిషి జీవితంలో ఓ అంతర్భాగం సంగీతం. అన్ని సందర్భాల్లోనూ ఆ యా భావాలను వ్యక్తం చేయడానికి సంగీతం ఒక వాహిక. అయితే ప్రపంచంలో అనేక రకాల సంగీత సంప్రదాయాలు ఉన్నాయి. వాటిలో భారతీయ సంగీత సంప్రదాయాలకు చాలా విశిష్ట స్థానం ఉంది. భారతీయ సంగీతం రాగ ప్రధానమైనది అయితే పాశ్చాత్య సంగీతం స్వరమేళన ప్రధానం. భారతీయ సంగీతం గురించి వేదాల్లో ఒకటైన సామవేదంలోనూ ప్రస్తావితమయ్యింది.

భరతముని తన 'నాట్యశాస్త్రం' (క్రీ.పూ. 2వ శతాబ్దం నుండి క్రీ.శ. 2 వ శతాబ్దం)లో భారతీయ సంగీతం గురించి విపులంగా వివరించాడు. మధ్య ఆసియా నుండి వచ్చిన తుర్కీయులు, తాతార్లు, పర్షియన్లు, అఫ్గాన్లు పాలన చేస్తున్నప్పుడు భారతీయ సంగీతం ఉత్తర, దక్షిణ సంగీత సంప్రదాయాలుగా విడిపోయింది. ఉత్తర సంప్రదాయాన్ని 'హిందుస్తానీ' సంగీతమనీ, దక్షిణపు సంప్రదాయాన్ని 'కర్ణాటక' సంగీతం అనీ పిలవడం ప్రారంభమయింది. అల్లా ఉద్దీన్ ఖిల్జీ ఆస్థానంలో పార్శీ దేశానికి చెందిన అమీర్ ఖుస్రూ ఉండేవాడు. ఇతడు పార్శీ సంగీతంలోని రాగ క్రమ పద్ధతిని భారతీయ సంగీతంతో మేళవించి ఒక కొత్త సంగీత సంప్రదాయాన్ని సృష్టించాడు. అదే 'హిందుస్తానీ' సంగీతం.

హిందూస్తానీ సంగీతం 'రాగ రాగిణుల' చిత్రకళా సంప్రదాయాన్ని కూడా సృష్టించింది. ఒక రాగాన్ని వినేప్పుడు కలిగే భావనావృత్తి కొన్ని దృశ్యరూపాలతో సంలగ్నమై ఉంటుంది. అటువంటి దృశ్యరూపాన్ని చిత్రరూపంలో పొందుపరచేందుకు ఉత్తర భారతంలో కృషి జరిగింది. ఆ కృషి ఫలితాలే రాగరాగిణి చిత్రాలు. హిందూస్తానీ సంప్రదాయంలో సూరదాసు, తులసీదాసు, మీరాబాయి, జయదేవుడు వంటివారు భక్తి సంగీతాన్ని సుసంపన్నం చేశారు. కొందరు గజల్స్ రూపంలో మధురభక్తిని సృష్టించారు.

దక్షిణ భారతదేశంలో పేరు పొందిన భారతీయ సంగీతం కర్ణాటక సంగీతం. 'కర్ణాటిక్' అనే పదానికి సంస్కృత పదం అయిన 'కర్ణేషు అతతి' (చెవులకు ఇంపైన సంగీతం కనుక కర్ణాటక సంగీతం) మూలం అని కొందరి పరిశోధకుల అభిప్రాయం. 'కరనాడు' అంటే సముద్ర తీరం అనీ, మూడు వైపులా సముద్ర తీరం గల దక్షిణ భారతదేశంలో పుట్టిన సంగీతం కనుక దక్షిణ సంగీత సంప్రదాయానికి కర్ణాటక సంగీతం అనే పేరు వచ్చింది అనీ మరికొందరి అభిప్రాయం.

కర్ణాటక సంగీత సంప్రదాయంలో హిందుస్తానీ సంప్రదాయంలాగా భక్తి, శృంగార రసాలకు ప్రాధాన్యం ఎక్కువగా ఉంటుంది. శృంగార రసం కొన్ని సందర్భాల్లో పరిణతి చెంది భక్తిగా రూపాంతరం చెందుతుంది. త్యాగయ్య, శ్యామశాస్త్రి, పురంధరదాసు,



రామదాసు వంటి వాగ్గేయకారుల పదసాహిత్యం భక్తి కోవకి చెందినది. జావళీలు, ప్రత్యేకించి క్షేత్రయ్య పదాలు శృంగార రసానికి చెందినవి.

కర్ణాటక సంగీతంలో ప్రధాన లక్షణంగా పరిగణించే రాగాన్ని పతంగుడు పేర్కొన్నాడు. రాగాల్లో కొన్ని రాగాలు ఉల్లాసాన్నీ, మరికొన్ని రాగాలు విషాదాన్నీ, కొన్ని కరుణ రసాన్నీ స్ఫురింపజేస్తాయి. ఈ విధంగా ఆ యా రాగాలు శ్రోతల హృదయంలో ఆ యా అనుభూతులను కలిగించగలుగుతున్నాయి.

కర్ణాటక సంగీతశాస్త్రంలో మరో ప్రాధాన్య లక్ష్యం 'శ్రుతి'. 'శ్రు' (అంటే వినుట) అనే ధాతువు నుండి 'శ్రుతి' అనే పదం పుట్టింది. భారతీయ సంగీతానికి గమకాలు ఒక విశిష్టతను చేకూర్చాయి. గానానికి వీటిని మాల అలంకారాలుగా వర్ణింపవచ్చునని సంగీతవేత్తల అభిప్రాయం.

కర్ణాటక సంగీత సంప్రదాయంలో తెలుగు భాష ప్రధాన పాత్ర పోషించింది. తెలుగు భాష మధురమైన భాష. ఈ భాష పదాలకూ, వ్యాకరణానికీ సరైన ప్రాధాన్యమిస్తూ శ్రావ్యమైన కూర్పులను అందిస్తుంది. అలాంటి కూర్పులు వాగ్గేయకారులచే స్వరపరచబడి పద్యం అందాన్ని మరింత పెంచాయి. అందుకనే కాబోలు ఆనాటి తొలి సంకీర్తనాచార్యుడు అన్నమయ్య మొదలుకొని రామదాసు, క్షేత్రయ్య; సంగీత మూర్తి త్రయంలోని త్యాగయ్య, శ్యామశాస్త్రి, తమిళులైన పట్నం సుబ్రహ్మణ్య అయ్యర్, ముత్తయ్య భాగవతార్; కన్నడ దేశానికి చెందిన మైసూర్ వాసుదేవాచారి ఇత్యాది వాగ్గేయకారులు తెలుగు భాషనే ఎంచుకొని, తమ రచనలు సాగించారు. అంతటి విశిష్టమైనది మన తెలుగు భాష.

అందుకనే తెలుగు రాష్ట్రాల పునర్విభజన జరిగిన తరువాత ఆంధ్రప్రదేశ్‌లో మొట్ట మొదటిసారిగా కేంద్ర ప్రభుత్వంతో కలిసి 'కృష్ణవేణి సంగీత నీరాజనం' అనే సంగీతోత్సవాన్ని ఈ డిసెంబరు 10 నుండి 12 వరకు విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో, అలాగే శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, కృష్ణానది దుర్గా ఘాట్‌ల వద్ద ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటల వరకూ నిర్వహిస్తోంది. ఈ సంగీతోత్సవం ముఖ్య ఉద్దేశ్యం మన అద్భుతమైన సంగీత సంప్రదాయాలను పరిరక్షించడం... తద్వారా హరికథ, నామ సంకీర్తన సంప్రదాయాలపై దృష్టిని పునరుద్ధరించే ప్రయత్నం చేయడం; తెలుగు భాష గొప్పతనాన్నీ, వారసత్వాన్నీ వెలుగులోకి తీసుకు రావడం. ఈ ఉత్సవం సంగీత కళాశాలల విద్యార్థులకూ, విశ్వ విద్యాలయాల విద్యార్థులకూ నేర్చుకోవడానికీ, వారి ప్రతిభను ప్రదర్శించ డానికీ ఒక వేదికగా ఉపయోగపడుతుంది.

వ్యాసకర్త ఆంధ్రప్రదేశ్ భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులు

పదవీచ్యుతితో మేలు!

మూడడుగుల నేలను దానమడిగి, ఒక అడుగుతో భూలోకంలో ఉన్న బలిచక్రవర్తి సామ్రాజ్యమంతా ఆక్రమించాడు వామనుడు. రెండో అడుగుతో, బలి అధీనంలో ఉన్న పైలోకాలను కూడా అంగుళం మిగలకుండా ఆక్రమించేశాడు. దొడ్డమనసుతో దానమిస్తానన్న దానవరాజును ఆయన ఇలా 'మోసగించడం' అక్కడున్న ఆయన సేనకు ఆగ్రహం తెప్పించింది. యుద్ధమైపోయింది. వామనుడికి సహాయం వచ్చిన దేవతల ముందు దానవులు వీగిపోయారు. బలి చక్రవర్తిని గరుత్మంతుడు వరుణపాశంతో బంధించాడు. పైపెచ్చు ఆయన మాటిచ్చిన దాన్లో మరో 'అడుగు' నేల ఋణంగా మిగిలిపోయింది. 'ఆ మూడో అడుగు నా తల మీద మోపుకో. నా మాట నిలుస్తుంది' అన్నాడు దానవరాజు. వామనుడు ఆయన కోరినట్టు చేయలేదు, కానీ బలి దుఃస్థితి ఆయన అనుచరులందరికీ ఆవేదనను కలిగించింది.

జ్యోతిర్మయం

అప్పుడే అక్కడికి వచ్చిన భక్త ప్రహ్లాదుడికి మాత్రం బలి పరిస్థితి ఆనందాన్నే కలిగించడం విశేషం. ప్రహ్లాదుడు ఇప్పుడు బాలభక్తుడు కాదు. బలిచక్రవర్తికి ఆయన స్వయానా పితామహుడు. తండ్రికి తండ్రి. 'స్వామీ! నా మనుమడికి మునుపు ఇంద్రపదవి ప్రసాదించిందీ నువ్వే, ఇప్పుడు దాన్ని తిరిగి తీసుకొన్నదీ నువ్వే. ఈ రెండో పని వల్లే ఇతడికి ఎక్కువ మేలు. సామ్రాజ్యంతో పాటు, సామ్రాజ్యాధికారం వల్ల కలిగే మదాన్నీ, మోహాన్నీ, అహంకారాన్నీ ఇలా లాగేసుకోవడమంటే నిజంగా ఈ రాజును శిక్షించడం కాదు, రక్షించడమే! ఎందుకంటే, గర్వమేపార, కన్నులు కానరావు; / చెవులు వినరావు; చిత్తంబు చిక్కు పడును; /మరచు నీ సేవలన్నియు; మహిమ మాన్పి,/ మేలుచేసితి(వి) నీ మేటి మేర చూపి' అన్నాడు.

బలి లాక్కొన్న రాజ్యాన్ని మళ్ళీ ఇంద్రుడికి ఇప్పించడమే తప్ప, మహాదాత అయిన ఒక మహనీయుడిని పరాభవించి చిన్నబుచ్చడం మాధవుడి ఉద్దేశ్యం కానేకాదు. అందుకే, ఆయన అక్కడే అప్పుడే బలి చక్రవర్తి సత్యసంధతనూ, వితరణశీలాన్నీ బహువిధాలుగా కొనియాడడమే గాక, 'సావర్ణి మనువు వేళను/ దేవేంద్రుండగునితండు' అని ప్రకటించి, ఆ వేళ వచ్చేవరకు వైభవంగా సుతల లోకాన్ని ఏలుకొమ్మని పంపాడు. అది చాలక, '...నిన్ను / ఎల్ల ప్రొద్దు వచ్చి ఏను రక్షించెద!' అని హామీ ఇచ్చి, ఆశ్వాసపరచి, ఆశీర్వదించాడు.

ఈ తియ్యని, నెయ్యపు మాటలు విన్న బలి సంతసంతో కన్నీరుమున్నీరై, స్వామికి మనసారా సవినయంగా మొక్కాడట. మొక్కడూ మరి?

– ఎం. మారుతి శాస్త్రి

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, కార్తీక మాసం, **తిథి:** బ.త్రయోదశి తె.5.45 వరకు (తెల్లవారితే సోమవారం), తదుపరి చతుర్దశి, **నక్షత్రం:** స్వాతి ఉ.10.41 వరకు, తదుపరి విశాఖ, **వర్జ్యం:** సా.4.31 నుండి 6.07 వరకు.
దుర్ముహూర్తం: ప.3.58 నుండి 4.46 వరకు, **అమృతఘడియలు:** రా.2.26 నుండి 4.01 వరకు; **రాహుకాలం:** సా.4.30 నుంచి 6.00 వరకు, **యమగండం:** ప.12.00 నుంచి 1.30 వరకు, **సూర్యోదయం:** 6.23, **సూర్యాస్తమయం:** 5.22.

గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటి రెగ్యులేటరీ కమీషన్ (APERC) వారి సమక్షములో

డోర్ నెం.11-4-660, 4వ అంతస్థు, సింగరేణి భవన్, రెడ్‌హిల్స్, హైదరాబాద్-500 004.

ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్

డాక్టర్ వై.ఎస్.ఆర్. విద్యుత్ సౌధ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రక్కన, ఐటిఐ రోడ్, విజయవాడ-520 008

బహిరంగ ప్రకటన

1. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్కరణల చట్టం ప్రకారం ... రిటైల్ సరఫరా లైసెన్స్ నెం.1/2020 కలిగి ఉన్న పంపిణీ సంస్థ "ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపిసిపిడిసిఎల్)", 2024-25 ఆర్థిక సంవత్సరానికి రిటైల్ సరఫరా వ్యాపారమునకు గాను సమగ్ర ఆదాయ అవశ్యకత (ఎ.ఆర్.ఆర్), టారిఫ్ మరియు క్రాస్ సబ్సిడీ సర్‌ఛార్జీల ప్రతిపాదనలను మరియు ఐదవ నియంత్రణ కాలం మొత్తానికి (ఆర్థిక సం.2024-25 నుండి ఆర్థిక సం.2028-29) పంపిణీ వ్యాపారమునకు గాను సమగ్ర ఆదాయ అవశ్యకత (ఎ.ఆర్.ఆర్) మరియు టారిఫ్ ప్రతిపాదనలను తేది:30-11-2023న ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ (ఏపిఈఆర్‌సి) వారికి సమర్పించడమైనది. ఈ ప్రతిపాదనలను గౌరవ కమీషను వారు ఓ.పి. నెం.72/2023 మరియు ఓ.పి. నెం.75/2023గా నమోదు చేయబడినవి.
2. పైన 1వ పేరాలో పేర్కొన్న ప్రతిపాదనల ప్రతులు చీఫ్ జనరల్ మేనేజర్ (ఆర్.ఎ.సి) "ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపిసిపిడిసిఎల్)", కార్పొరేట్ కార్యాలయం, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ ప్రక్కన, ఐటిఐ రోడ్, విజయవాడ-520008 మరియు విజయవాడ, సిఆర్‌డిఏ, గుంటూరు మరియు ఒంగోలు సర్కిల్‌లలో ఉన్న సూపరింటెండింగ్ ఇంజనీర్ ... [illegible] ... www.apcpdcl.in ... www.aperc.gov.in ... [illegible]
3. ఈ టారిఫ్ ప్రతిపాదనలపై సూచనలు/అభ్యంతరాలు/సలహాలు ... తేది:08-01-2024 సా. 5.00 గంటల లోపు ... [illegible]

అభ్యంతర దారుని పేరు, పూర్తి చిరునామా & ఫోన్ నెంబరు (వాట్సప్ నెం. & ఈమెయిల్ ఐడి)	సూచనలు/ అభ్యంతరాలు/ సలహాల సంక్షిప్త వివరాలు	ఏపిసిపిడిసిఎల్ ప్రతిపాదనల మీద అభ్యంతరాలు	ఏపిసిపిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయమునకు అభ్యంతర ప్రతిని & పంపిన రుజువును జతపరచడమైనది (అవును/కాదు)	అభ్యంతర దారు వీడియో సమావేశం ద్వారా స్వయంగా వినాలని కోరుకుంటున్నారా (అవును/కాదు) [illegible]

గమనిక: నిర్దేశిత గడువు తరువాత సమర్పించిన అభ్యంతరములను గౌరవ కమీషను వారిచే పరిగణించబడక పోవచ్చును.

4. ఆర్థిక సంవత్సరం 2024-25 కొరకు లైసెన్సీలు ప్రతిపాదించిన రిటైల్ సరఫరా వ్యాపారం కొరకు ఎఆర్ఆర్, టారిఫ్ మరియు సిఎస్ఎస్ షెడ్యూలు సారాంశం **ఏపిసిపిడిసిఎల్ యొక్క ఎఆర్ఆర్ షెడ్యూలు**

క్రమ సంఖ్య	వివరాలు	2024-25 అంచనాలు (రూ. కోట్లు)	క్రమ సంఖ్య	వివరాలు	2024-25 అంచనాలు (రూ. కోట్లు)
1	ట్రాన్స్‌మిషన్ ఖర్చు	838.64	10	ఇతర ఖర్చులు, ఏవైనా ఉన్నట్లయితే	139.20
2	ఎస్.ఎల్.డి.సి ఖర్చు	20.39	11	పెన్షన్ బాండ్ల పైన అదనపు వడ్డీ	291.68
3	పంపిణీ ఖర్చు	2161.32	12	సరఫరా వ్యయం (7+8+9+10+11)	9027.11
4	పి.జి.సి.ఐ.ఎల్ ఖర్చు	402.62	13	సమగ్ర ఆదాయ అవశ్యకత (6+12)	12551.92
5	యు.ఎన్.ఎల్.డి.సి ఛార్జీలు	0.85	14	ప్రస్తుత టారిఫ్ నుండి వచ్చే రాబడి	9090.81
6	నెట్‌వర్క్ మరియు ఎస్.ఎల్.డి.సి వ్యయం (1 + 2 + 3 + 4 + 5)	3524.81	15	టారిఫేతర రాబడి	392.32
			16	ప్రస్తుత టారిఫ్ వద్ద నికర ఆదాయ లోటు (14+15-13)	-3068.79
7	విద్యుత్ కొనుగోలు / సేకరణ ఖర్చు	8458.24	17	ప్రతిపాదిత టారిఫ్ మరియు ఫుల్ కాస్ట్ రికవరీ టారిఫ్ నుండి రాబడి	3047.26
8	వినియోగదారుల ధరావత్తు మీద వడ్డీ	114.27	18	క్రాస్ సబ్సిడీ సర్ ఛార్జీ మరియు గ్రిడ్ సపోర్ట్ ఛార్జీలు	21.53
9	రిటైల్ సరఫరా వ్యాపారంలో సరఫరా మార్జిన్	23.72	19	నికర ఆదాయ లోటు (16+17+18)	0.00

ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్

పి&టి కాలని, సీతమ్మధార, గురుద్వారా కూడలి ప్రక్కన, విశాఖపట్నం-530 013

బహిరంగ ప్రకటన

1. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్కరణల చట్టం ప్రకారం ... రిటైల్ సరఫరా లైసెన్స్ నెం.12/2000 కలిగి ఉన్న పంపిణీ సంస్థ "ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (ఏపిఈపిడిసిఎల్)" 2024-25 ఆర్థిక సంవత్సరానికి రిటైల్ సరఫరా వ్యాపారమునకు గాను సమగ్ర ఆదాయ అవశ్యకత, టారిఫ్ మరియు క్రాస్ సబ్సిడీ సర్‌ఛార్జీల ప్రతిపాదనలను మరియు ఐదవ నియంత్రణ కాలం మొత్తానికి (ఆర్థిక సం.2024-25 నుండి ఆర్థిక సం.2028-29) పంపిణీ వ్యాపారమునకు గాను సమగ్ర ఆదాయ అవశ్యకత (ఎ.ఆర్.ఆర్) మరియు టారిఫ్ ప్రతిపాదనలను తేది:30-11-2023న ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ (ఏపిఈఆర్‌సి) వారికి సమర్పించడమైనది. ఈ ప్రతిపాదనలను గౌరవ కమీషను వారు ఓ.పి.నెం.73/2023 మరియు ఓ.పి.నెం.76/2023 గా నమోదు చేయబడినవి.
2. పైన 1వ పేరాలో పేర్కొన్న ప్రతిపాదనల ప్రతులు చీఫ్ జనరల్ మేనేజర్ (ఆర్.ఎ & పి.పి), "ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (ఏపిఈపిడిసిఎల్)", కార్పొరేట్ కార్యాలయం, పి & టి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం-530013 మరియు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాజమహేంద్రవరం మరియు ఏలూరు సర్కిల్‌లలో ఉన్న ... [illegible] ... www.apeasternpower.com ... www.aperc.gov.in ... [illegible]
3. ఈ టారిఫ్ ప్రతిపాదనలపై ... తేది:08-01-2024 సా. 5.00 గంటల లోపు ... [illegible]

అభ్యంతర దారుని పేరు, పూర్తి చిరునామా & ఫోన్ నెంబరు (వాట్సప్ నెం. & ఈమెయిల్ ఐడి)	సూచనలు/ అభ్యంతరాలు/ సలహాల సంక్షిప్త వివరాలు	ఏపిఈపిడిసిఎల్ ప్రతిపాదనల మీద అభ్యంతరాలు	ఏపిఈపిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయమునకు అభ్యంతర ప్రతిని & పంపిన రుజువును జతపరచడమైనది (అవును/కాదు)	అభ్యంతర దారు వీడియో సమావేశం ద్వారా స్వయంగా వినాలని కోరుకుంటున్నారా (అవును/కాదు) [illegible]

గమనిక: నిర్దేశిత గడువు తరువాత సమర్పించిన అభ్యంతరములను గౌరవ కమీషను వారిచే పరిగణించబడక పోవచ్చును.

4. ఆర్థిక సంవత్సరం 2024-25 కొరకు లైసెన్సీలు ప్రతిపాదించిన రిటైల్ సరఫరా వ్యాపారం కొరకు ఎఆర్ఆర్, టారిఫ్ మరియు సిఎస్ఎస్ షెడ్యూలు సారాంశం **ఏపిఈపిడిసిఎల్ యొక్క ఎఆర్ఆర్ షెడ్యూలు**

క్రమ సంఖ్య	వివరాలు	2024-25 అంచనాలు (రూ. కోట్లు)	క్రమ సంఖ్య	వివరాలు	2024-25 అంచనాలు (రూ. కోట్లు)
1	ట్రాన్స్‌మిషన్ ఖర్చు	1338.15	10	ఇతర ఖర్చులు, ఏవైనా ఉన్నట్లయితే	90.24
2	ఎస్.ఎల్.డి.సి ఖర్చు	31.66	11	పెన్షన్ బాండ్ల పైన అదనపు వడ్డీ	633.73
3	పంపిణీ ఖర్చు	2862.77	12	సరఫరా వ్యయం (7+8+9+10+11)	16302.77
4	పి.జి.సి.ఐ.ఎల్ ఖర్చు	624.80	13	సమగ్ర ఆదాయ అవశ్యకత (6+12)	21161.86
5	యు.ఎన్.ఎల్.డి.సి ఛార్జీలు	1.72	14	ప్రస్తుత టారిఫ్ నుండి వచ్చే రాబడి	17331.80
6	నెట్‌వర్క్ మరియు ఎస్.ఎల్.డి.సి వ్యయం (1 + 2 + 3 + 4 + 5)	4859.10	15	టారిఫేతర రాబడి	432.65
			16	ప్రస్తుత టారిఫ్ వద్ద నికర ఆదాయ లోటు (14+15-13)	-3397.41
7	విద్యుత్ కొనుగోలు / సేకరణ ఖర్చు	15464.22	17	ప్రతిపాదిత టారిఫ్ మరియు ఫుల్ కాస్ట్ రికవరీ టారిఫ్ నుండి రాబడి	3307.70
8	వినియోగదారుల ధరావత్తు మీద వడ్డీ	195.94	18	క్రాస్ సబ్సిడీ సర్ ఛార్జీ మరియు గ్రిడ్ సపోర్ట్ ఛార్జీలు	89.71
9	రిటైల్ సరఫరా వ్యాపారంలో సరఫరా మార్జిన్	19.24	19	నికర ఆదాయ లోటు (16+17+18)	0.00

సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్

19-13-65/ఎ, విద్యుత్ నిలయం, శ్రీనివాసపురం, తిరుపతి-517 503

బహిరంగ ప్రకటన

1. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్కరణల చట్టం ప్రకారం ... రిటైల్ సరఫరా లైసెన్స్ నెం.15/2000 కలిగి ఉన్న పంపిణీ సంస్థ "సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (ఏపిఎస్‌పిడిసిఎల్)" 2024-25 ఆర్థిక సంవత్సరానికి రిటైల్ సరఫరా వ్యాపారమునకు గాను సమగ్ర ఆదాయ అవశ్యకత, టారిఫ్ మరియు క్రాస్ సబ్సిడీ సర్‌ఛార్జీల ప్రతిపాదనలను మరియు ఐదవ నియంత్రణ కాలం మొత్తానికి (ఆర్థిక సం.2024-25 నుండి ఆర్థిక సం.2028-29) పంపిణీ వ్యాపారమునకు గాను సమగ్ర ఆదాయ అవశ్యకత (ఎ.ఆర్.ఆర్) మరియు టారిఫ్ ప్రతిపాదనలను తేది:30-11-2023 న ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ (ఏపిఈఆర్‌సి) వారికి సమర్పించడమైనది. ఈ ప్రతిపాదనలను గౌరవ కమీషను వారు ఓ.పి.నెం.71/2023 మరియు ఓ.పి.నెం.74/2023 గా నమోదు చేయబడినవి.
2. పైన 1వ పేరాలో పేర్కొన్న ప్రతిపాదనల ప్రతులు చీఫ్ జనరల్ మేనేజర్, (ఆర్ఏసి & ఐపిసి), "సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (ఏపిఎస్‌పిడిసిఎల్)", కార్పొరేట్ కార్యాలయం, డోర్ నెం. 19-13-65/ఎ, విద్యుత్ నిలయం, శ్రీనివాసపురం, తిరుపతి-517503 మరియు నెల్లూరు, తిరుపతి, కడప, అనంతపురం మరియు కర్నూలు సర్కిల్‌లలో ఉన్న ... [illegible] ... www.apspdcl.in ... www.aperc.gov.in ... [illegible]
3. ఈ టారిఫ్ ప్రతిపాదనలపై ... తేది:08-01-2024 సా. 5.00 గంటల లోపు ... 19-13-65/ఎ, విద్యుత్ నిలయం, శ్రీనివాసపురం, తిరుపతి-517503 ... [illegible]

అభ్యంతర దారుని పేరు, పూర్తి చిరునామా & ఫోన్ నెంబరు (వాట్సప్ నెం. & ఈమెయిల్ ఐడి)	సూచనలు/ అభ్యంతరాలు/ సలహాల సంక్షిప్త వివరాలు	ఏపిఎస్‌పిడిసిఎల్ ప్రతిపాదనల మీద అభ్యంతరాలు	ఏపిఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయమునకు అభ్యంతర ప్రతిని & పంపిన రుజువును జతపరచడమైనది (అవును/కాదు)	అభ్యంతర దారు వీడియో సమావేశం ద్వారా స్వయంగా వినాలని కోరుకుంటున్నారా (అవును/కాదు) [illegible]

గమనిక: నిర్దేశిత గడువు తరువాత సమర్పించిన అభ్యంతరములను గౌరవ కమీషను వారిచే పరిగణించబడక పోవచ్చును.

4. ఆర్థిక సంవత్సరం 2024-25 కొరకు లైసెన్సీలు ప్రతిపాదించిన రిటైల్ సరఫరా వ్యాపారం కొరకు ఎఆర్ఆర్, టారిఫ్ మరియు సిఎస్ఎస్ షెడ్యూలు సారాంశం **ఏపిఎస్‌పిడిసిఎల్ యొక్క ఎఆర్ఆర్ షెడ్యూలు**

క్రమ సంఖ్య	వివరాలు	2024-25 అంచనాలు (రూ. కోట్లు)	క్రమ సంఖ్య	వివరాలు	2024-25 అంచనాలు (రూ. కోట్లు)
1	ట్రాన్స్‌మిషన్ ఖర్చు	1628.16	10	ఇతర ఖర్చులు, ఏవైనా ఉన్నట్లయితే	173.79
2	ఎస్.ఎల్.డి.సి ఖర్చు	35.64	11	పెన్షన్ బాండ్ల పైన అదనపు వడ్డీ	621.11
3	పంపిణీ ఖర్చు	4490.33	12	సరఫరా వ్యయం (7+8+9+10+11)	16095.86
4	పి.జి.సి.ఐ.ఎల్ ఖర్చు	497.59	13	సమగ్ర ఆదాయ అవశ్యకత (6+12)	22750.85
5	యు.ఎన్.ఎల్.డి.సి ఛార్జీలు	1.47	14	ప్రస్తుత టారిఫ్ నుండి వచ్చే రాబడి	13767.95
6	నెట్‌వర్క్ మరియు ఎస్.ఎల్.డి.సి వ్యయం (1 + 2 + 3 + 4 + 5)	6653.39	15	టారిఫేతర రాబడి	1299.40
			16	ప్రస్తుత టారిఫ్ వద్ద నికర ఆదాయ లోటు (14+15-13)	-7683.50
7	విద్యుత్ కొనుగోలు / సేకరణ ఖర్చు	15084.14	17	ప్రతిపాదిత టారిఫ్ మరియు ఫుల్ కాస్ట్ రికవరీ టారిఫ్ నుండి రాబడి	7521.03
8	వినియోగదారుల ధరావత్తు మీద వడ్డీ	176.66	18	క్రాస్ సబ్సిడీ సర్ ఛార్జీ, గ్రిడ్ సపోర్ట్ ఛార్జీలు మరియు [illegible]	162.46
9	రిటైల్ సరఫరా వ్యాపారంలో సరఫరా మార్జిన్	40.16	19	నికర ఆదాయ లోటు (16+17+18)	0.00

ఆర్థిక సంవత్సరం 2024-25 నకు రిటైల్ సరఫరా వ్యాపారం కొరకు ప్రతిపాదించిన టారిఫ్ షెడ్యూలు దిగువ తెలుపబడినది

కేటగిరి	వినియోగదారుని కేటగిరి	ఎల్ టి సరఫరా: స్థిర/డిమాండ్ చార్జీలు నెలకు (రూ./హెచ్ పి లేక కిలో వాటు)	ఎల్ టి సరఫరా: ఎనర్జీ చార్జీలు (రూ./యూనిట్)	జి.ఓ.ఆర్.టి.నెం.161, తేది:15-11-2021 ప్రకారం ప్రతిపాదించిన ఫుల్ కాస్ట్ రికవరీ ఛార్జీలు రూ./యూనిట్: ఏపిసిపిడిసిఎల్	ఏపిఈపిడిసిఎల్	ఏపిఎస్‌పిడిసిఎల్	బిల్లింగ్ యూనిట్	హెచ్‌టి సరఫరా: స్థిర/డిమాండ్ చార్జీలు నెలకు (రూ./కెవిఎ)	ఎనర్జీ చార్జీలు (రూ./ యూనిట్): 11కెవి	33కెవి	132కెవి	220కెవి
I	గృహ వినియోగం											
	ఎ) గృహోపకరణము (జనరల్ పర్పస్)											
	0-30	10	1.90	4.37	3.91	5.49	kWh	-	-	-	-	-
	31-75		3.00	4.52	4.57	6.49	kWh	-	-	-	-	-
	76-125		4.50	5.83	4.91	6.49	kWh	-	-	-	-	-
	126-225		6.00	6.67	6.00	6.49	kWh	-	-	-	-	-
	226-400		8.75	8.75	8.75	8.75	kWh	-	-	-	-	-
	>400		9.75	9.75	9.75	9.75	kWh	-	-	-	-	-
	నెల ఒక్కింటికి 500 యూనిట్లు పైబడి వినియోగిస్తున్న వినియోగదారులు స్మార్ట్ మీటర్లు ఎంపిక చేసుకోవచ్చును మరియు అట్టి వినియోగదారులకు ఉ.గం. 10.00 నుండి మ.గం. 12.00 మధ్య వినియోగమునకు యూనిట్ ఒక్కింటికి రూ.1/- చొప్పున టిఓడి తగ్గింపు వర్తిస్తుంది.											
	బి) టౌన్ షిప్‌లు, కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలు మరియు విల్లాలు		-	-	-	-	kVAh	75	7.00	7.00	7.00	7.00
II	వాణిజ్యము మరియు ఇతరములు											
	ఎ (i): వాణిజ్యము											
	0-50	75	5.40	5.40	5.40	5.40	kWh/kVAh	475	7.65	6.95	6.70	6.65
	51-100		7.65	7.65	7.65	7.65	kWh/kVAh					
	101-300		9.05	9.05	9.05	9.05	kWh/kVAh					
	301-500		9.60	9.60	9.60	9.60	kWh/kVAh					
	500 యూనిట్లు పైబడి		10.15	10.15	10.15	10.15	kWh/kVAh					
	టైమ్ ఆఫ్ డే టారిఫ్ (టిఓడి)-పీక్ (సా॥ 6.00 నుండి రా॥ 10.00 వరకు)	-	-	-	-	-	kWh/kVAh		8.65	7.95	7.70	7.65
	(ii) ప్రకటనల హోర్డింగులు	100	12.25	12.25	12.25	12.25	kWh/kVAh	-	-	-	-	-
	(iii) ఫంక్షన్ హాలులు / ఆడిటోరియంలు	-	12.25	12.25	12.25	12.25	kWh/kVAh	-	12.25	12.25	12.25	12.25
	బి) స్టార్టప్ పవర్	-	12.25	12.25	12.25	12.25	kWh/kVAh	-	12.25	12.25	12.25	12.25
	సి) విద్యుత్ వాహనాలు (ఇవిలు) / ఛార్జింగ్ స్టేషన్‌లు*	-					-	-	-	-	-	-
	ఏపిఎస్‌పిడిసిఎల్		7.97	-	-	7.97		-	7.97	7.97	7.97	7.97
	ఏపిఈపిడిసిఎల్		6.70	-	6.70	-			6.70	6.70	6.70	6.70
	ఏపిసిపిడిసిఎల్		6.70	6.70	-	-			6.70	6.70	6.70	6.70
	డి) గ్రీన్ పవర్	-	12.25	12.25	12.25	12.25	kWh/kVAh		12.25	12.25	12.25	12.25
	* ఎలక్ట్రిక్ వాహనాలు / ఛార్జింగ్ స్టేషన్‌ల (హెచ్‌టి) టారిఫ్‌ను సంబంధిత వోల్టేజ్ యొక్క సర్వీస్ ఖర్చుకు లింక్ చేయాలని ప్రతిపాదించడమైనది. స్టేషన్ నిర్వహణ కోసం రాయితీ లేదు.											
III	పరిశ్రమలు											
	(ఎ): పరిశ్రమలు (సాధారణ)	75	6.70	6.70	6.70	6.70	kWh/kVAh	475	-	-	-	-
	టైమ్ ఆఫ్ డే టారిఫ్ (టిఓడి) (అధిక గ్రిడ్ డిమాండ్) (ఫిబ్రవరి '25, మార్చి '25). (ఏప్రిల్ '24 - మే '24) & (సెప్టెంబర్ '24 - అక్టోబర్ - '24)											
	పీక్ (06-10) & (18-22)	-	-	-	-	-			7.80	7.35	6.90	6.85
	ఆఫ్-పీక్ (10-15) & (00-06)	-	-	-	-	-			5.55	5.10	4.65	4.60
	సాధారణం (15-18) & (22-24)	-	-	-	-	-			6.30	5.85	5.40	5.35
	టైమ్ ఆఫ్ డే టారిఫ్ (టిఓడి) (తక్కువ గ్రిడ్ డిమాండ్) (జూన్ '24-ఆగస్ట్-'24) & (నవంబర్ '24 - జనవరి '25)											
	పీక్ (06-10) & (18-22)	-	-	-	-	-			7.30	6.85	6.40	6.35
	ఆఫ్-పీక్ (10-15) & (00-06)	-	-	-	-	-			5.55	5.10	4.65	4.60
	సాధారణం (15-18) & (22-24)	-	-	-	-	-			6.30	5.85	5.40	5.35
	పరిశ్రమల కాలనీలు	-	-	-	-	-	kWh/kVAh	-	7.00	7.00	7.00	7.00
	(బి): సీజనల్ పరిశ్రమలు (ఆఫ్ సీజన్)	75	7.45	7.45	7.45	7.45	kWh/kVAh	475	7.65	6.95	6.70	6.65
	(సి)(ఎ): ఎనర్జీ ఇంటెన్సివ్ పరిశ్రమలు						kWh/kVAh	475	5.80	5.35	4.95	4.90
	(సి)(బి): [illegible]						kWh/kVAh	-	4.00	4.00	4.00	4.00
	(డి): కుటీర పరిశ్రమలు 10 హెచ్ పి** వరకు	20	3.75	3.75	3.75	3.75	kWh/kVAh	-	-	-	-	-
	**-గవర్నమెంట్ జారీ చేసిన ఉత్తర్వులు సూచిక జి.ఓ. ఆర్.టి.నెం. 76, తేది. 27-06-2018 ప్రకారం ధోబి ఘాట్లకు ఉచిత విద్యుత్ సరఫరాను విస్తరించాలి											
IV	ఇన్‌స్టిట్యూషనల్											
	(ఎ): యుటిలిటీలు (వీధి దీపాలు, ఎన్.టి.ఆర్ సుజల పథకం, సివరేజ్‌ & వాటర్ సప్లై స్కీములు)	75	7.00	7.00	7.00	7.00	kWh/kVAh	475	7.65	6.95	6.70	6.65
	(బి): సాధారణ ప్రయోజనాలు	75	7.00	7.00	7.00	7.00	kWh/kVAh	475	7.95	7.25	7.00	6.95
	(సి(i)): మత సంబంధమైన ప్రదేశాలు <= 2 KW	30	3.85	3.85	3.85	3.85	kWh/kVAh	30	5.00	5.00	5.00	5.00
	(సి(ii)): మత సంబంధమైన ప్రదేశాలు > 2 KW		5.00	5.00	5.00	5.00	.	-	-	-	-	-
	(డి): రైల్వే ట్రాక్షన్	-	-	-	-	-	kVAh	350	6.50	6.50	6.50	6.50
V	వ్యవసాయం మరియు సంబంధిత											
	(ఎ) : వ్యవసాయం											
	(i) కార్పొరేట్ రైతులు	-	3.50	7.56	7.08	7.97	kWh	-	-	-	-	-
	(ii) కార్పొరేట్ రైతులు కానివారు	-	-	7.82	7.34	7.97	-	-	-	-	-	-
	(iii) ఉప్పు తయారీ కేంద్రాలు 15 హెచ్ పి. వరకు	-	2.50	7.56	7.20	7.97	kWh/kVAh	-	-	-	-	-
	(iv) చెరుకు గానుగ	-	-	8.00	7.33	7.97	-	-	-	-	-	-
	(v) గ్రామీణ ఉద్యానవన నర్సరీలు	-	-	7.61	7.34	7.97	-	-	-	-	-	-
	(vi) ఫ్లోరీ కల్చర్ ఇన్ గ్రీన్ హౌస్	75	4.50	5.73	6.79	7.97	kWh/kVAh	-	-	-	-	-
	(బి) : ఆక్వా కల్చర్ మరియు పశు సంవర్ధక	30	3.85	7.41	7.00	7.97	kWh/kVAh	30	3.85	3.85	3.85	3.85
	(సి) : వ్యవసాయ ఆధారిత కుటీర పరిశ్రమలు 10 హెచ్ పి వరకు	20	3.75	7.63	7.10	7.97	kWh/kVAh	-	-	-	-	-
	(డి) : ప్రభుత్వ మరియు ప్రైవేటు ఎత్తిపోతల పథకములు	-	6.40	7.69	6.40	7.97	kVAh	-	7.15	7.15	7.15	7.15

ఫుల్ కాస్ట్ రికవరీ ఛార్జీలు: ఏపిఎస్‌పిడిసిఎల్, ఏపిఈపిడిసిఎల్, ఏపిసిపిడిసిఎల్ సంస్థల అన్ని హెచ్‌టి కేటగిరిల ఎనర్జీ ఛార్జీలతో సమానంగా ఫుల్ కాస్ట్ రికవరీ ఛార్జీలు ఉంటాయి.

గమనికలు: (i) తాత్కాలిక సరఫరా: తాత్కాలిక సరఫరా కొరకు విడిగా కేటగిరి లేదు. అయినప్పటికీ, ప్రతి కేటగిరికి వర్తించు నియమ నిబంధనలతో సంబంధిత కేటగిరిలో తాత్కాలిక సరఫరా విడుదల చేయటం జరుగుతుంది మరియు ఈ ఉత్తర్వుల్లో నిర్ణయించిన ధరలు మరియు ఇతర షరతుల ప్రకారము బిల్లింగ్ చేయబడుతుంది. (ii) హెచ్‌టి సరఫరా లేదా యల్‌టి సరఫరా నందు నిర్వచించబడని కేటగిరిలకు కేటగిరి II(A)(i) - వాణిజ్య మాదిరిగా బిల్లు చేయబడతాయి. (iii) ఎనర్జీ ఇంటెన్సివ్ ఇండస్ట్రీస్ హెచ్‌టి-III సి(బి) వినియోగదారులకు మొదటి ఏడు సంవత్సరాలకు రూ.4.00 / యూనిట్ చొప్పున మరియు తదుపరి ఎనిమిది సంవత్సరాలకు రూ.4.50 / యూనిట్‌గా ప్రతిపాదించడమైనది. (iv) గ్రీన్ పవర్ టారిఫ్ ప్రీమియంను అన్ని కేటగిరిల వినియోగదారులకు రూ.0.75 / యూనిట్ నుండి రూ.1.00 యూనిట్‌కు పెంచవలెనని మరియు ప్రత్యేక గ్రీన్ పవర్ అనే కేటగిరిని తొలగించాలని ప్రతిపాదించడమైనది. (v) అన్ని ఇతర షరతులు ఆర్థిక సంవత్సరం 2023-24 నందలి రిటైల్ టారిఫ్ షెడ్యూల్ యొక్క చాప్టర్-X ప్రకారం ఉంటాయి.

ఆర్థిక సంవత్సరం 2024-25 కొరకు ప్రతిపాదించిన క్రాస్ సబ్సిడీ సర్‌ఛార్జీ ధరలు క్రింద తెలుపబడినవి

కేటగిరి		హెచ్‌టి సరఫరా	వర్తించే సిఎస్ఎస్ (రూ/యూనిట్): ఏపిసిపిడిసిఎల్	ఏపిఈపిడిసిఎల్	ఏపిఎస్‌పిడిసిఎల్
11 కెవి వద్ద					
I	B	టౌన్ షిప్‌లు, కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలు మరియు విల్లాలు	0.71	0.76	0.16
II	A (i)	వాణిజ్యము	2.31	2.26	2.23
II	A(iii)	ఫంక్షన్ హాలులు / ఆడిటోరియంలు	2.45	2.45	2.46
II	B	స్టార్టప్ పవర్	2.45	2.45	2.46
II	D	గ్రీన్ పవర్	2.45	-	2.46
III	A	పరిశ్రమలు సాధారణ	1.93	1.69	1.78
III	B	సీజనల్ పరిశ్రమలు	4.02	3.56	2.68
III	C(a)	ఎనర్జీ ఇంటెన్సివ్ పరిశ్రమలు	0.27	-	0.44
IV	A	యుటిలిటీలు	1.88	1.89	1.96
IV	B	సాధారణ ప్రయోజనము	2.34	2.50	2.31
V	E	ప్రభుత్వ / ప్రైవేట్ లిఫ్ట్ ఇరిగేషన్	0.33	0.43	0.00
33 కె.వి. వద్ద					
I	B	టౌన్ షిప్‌లు, కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలు మరియు విల్లాలు	1.50	1.46	1.53
II	A (i)	వాణిజ్యము	1.84	1.98	2.14
II	B	స్టార్టప్ పవర్	2.45	2.45	2.46
II	D	గ్రీన్ పవర్	-	-	2.46
III	A	పరిశ్రమలు సాధారణ	1.50	1.46	1.50
III	B	సీజనల్ పరిశ్రమలు	1.25	1.08	0.04
III	C(a)	ఎనర్జీ ఇంటెన్సివ్ పరిశ్రమలు	-	1.39	0.38
IV	A	యుటిలిటీలు	-	3.13	1.80
IV	B	సాధారణ ప్రయోజనము	1.91	-	1.84
V	E	ప్రభుత్వ / ప్రైవేట్ లిఫ్ట్ ఇరిగేషన్	1.43	1.43	1.26
132 కె.వి. వద్ద					
II	A (i)	వాణిజ్యము	-	2.53	1.82
II	B	స్టార్టప్ పవర్	2.49	2.45	2.46
II	D	గ్రీన్ పవర్	2.45	-	-
III	A	పరిశ్రమలు సాధారణ	1.33	1.37	0.99
III	C(a)	ఎనర్జీ ఇంటెన్సివ్ పరిశ్రమలు	-	0.34	0.29
IV	D	రైల్వే ట్రాక్షన్	1.51	1.07	1.61
V	E	ప్రభుత్వ / ప్రైవేట్ లిఫ్ట్ ఇరిగేషన్	1.43	-	1.43
220 కె.వి. వద్ద					
II	A(i)	వాణిజ్యము	-	1.02	-
II	B	స్టార్టప్ పవర్	-	2.45	-
III	A	పరిశ్రమలు సాధారణ	-	1.20	0.04
III	C(a)	ఎనర్జీ ఇంటెన్సివ్ పరిశ్రమలు	-	0.30	-
IV	D	రైల్వే ట్రాక్షన్	-	-	1.70
V	E	ప్రభుత్వ / ప్రైవేట్ లిఫ్ట్ ఇరిగేషన్	-	1.43	1.43

బహిరంగ విచారణ షెడ్యూలు

6. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలోని అందరు భాగస్వాములకు అవకాశం కల్పించుట కొరకు కమీషన్ వీడియో సమావేశం నిర్వహించును. 3 డిస్కంలకు, ఏపిట్రాన్స్‌కో మరియు ఏపిఎస్ఎల్‌డిసిలకు సంబంధించిన ఈ విచారణలు 29-01-2024, 30-01-2024 మరియు 31-01-2024 తేదీలలో ఉ॥గం.10:30 నుంచి మ॥గం.1:00 వరకు మరియు మ॥గం.2:00 నుంచి సా॥గం.4:30 ని॥ల వరకు నిర్వహిస్తారు.

తేది: 29-01-2024 (సోమవారం) షెడ్యూలు

ఉ.గం.10:30 నుంచి ఉ.గం.10:35	కమీషన్ సెక్రటరీ ప్రారంభ వ్యాఖ్యలు
ఉ.గం.10:35 నుంచి ఉ.గం.10:40	గౌరవ ఛైర్మన్ APERC వారి వ్యాఖ్యలు
ఉ.గం.10:40 నుంచి ఉ.గం.11:45	డిస్కంలు మరియు ఏపిట్రాన్స్‌కో సమర్పణలు
ఉ.గం.11:45 నుంచి మ.గం.1:00	ప్రజల యొక్క సూచనలు/అభ్యంతరములు/సలహాలు
మ.గం.1:00 నుంచి మ.గం.2:00	మధ్యాహ్న భోజన విరామం
మ.గం.2:00 నుంచి సా.గం.4:30	ప్రజల యొక్క సూచనలు/అభ్యంతరములు/సలహాలు

తేది: 30-01-2024 (మంగళవారం) షెడ్యూలు

ఉ.గం.10:30 నుంచి మ.గం.1:00	ప్రజల యొక్క సూచనలు/అభ్యంతరములు/సలహాలు
మ.గం.1:00 నుంచి మ.గం.2:00	మధ్యాహ్న భోజన విరామం
మ.గం.2:00 నుంచి సా.గం.4:30	ప్రజల యొక్క సూచనలు/అభ్యంతరములు/సలహాలు

తేది: 31-01-2024 (బుధవారం) షెడ్యూలు

ఉ.గం.10:30 నుంచి మ.గం.1:00	ప్రజల యొక్క సూచనలు/అభ్యంతరములు/సలహాలు
మ.గం.1:00 నుంచి మ.గం.2:00	మధ్యాహ్న భోజన విరామం
మ.గం.2:00 నుంచి మ.గం.3:00	ప్రజల యొక్క సూచనలు/అభ్యంతరములు/సలహాలు
మ.గం.3:00 నుంచి సా.గం.4:30	డిస్కంలు మరియు ఏపిట్రాన్స్‌కో వారి స్పందన

గమనిక: బహిరంగ విచారణలో పాల్గొంటున్న అభ్యంతరదారులను బట్టి మరియు వారి స్పందనలను అనుసరించి రోజువారి షెడ్యూల్‌లో మార్పులు చేయబడును మరియు అవసరాన్ని బట్టి ది.01-02-2024న కూడా బహిరంగ విచారణ చేపట్టడం జరుగుతుంది.

7. బహిరంగ విచారణలో వీడియో సమావేశం ద్వారా పాల్గొను ఆసక్తి కల సభ్యులు తమ ఉద్దేశాన్ని ముందస్తుగా డిస్కంకు తెలియజేస్తూ కమీషన్‌కు సకాలు సమర్పించవలెను. ఆ ఉద్దేశంతో సభ్యుడు సమీపములోని ఏ కార్యనిర్వాహక ఇంజనీరు/డివిజనల్ ఇంజనీరు కార్యాలయము నుండి తన అభిప్రాయములను సమర్పించాలనుకుంటున్నారో ఆ కార్యాలయమును తెలియజేయాలి.

8. రోజువారీగా తమ దృక్పదం (ఆలోచన) వెల్లబుచ్చే అభ్యంతర దారుల పేర్ల జాబితాను కమీషను తమ వెబ్‌సైట్ నందు ఉంచుతుంది.

9. తమ మౌఖిక సమర్పణలు చేయుటకు ఇంతకుపూర్వం తెలియజేయని వ్యక్తుల నుండి ఏదైనా డిఇ/ఇఇ ఆఫీసుకు అభ్యర్థనలు అందితే వాటిని షెడ్యూలులోని అభ్యంతరములు విన్న తరువాత విచారణ రోజున సంబంధిత డిఇ/ఇఇ వీడియో సమావేశం ద్వారా కమీషన్‌కు తెలియపరుస్తారు. కమీషన్ అనుమతించినచో అట్టి వ్యక్తులు సమర్పణలు చేయవచ్చును. డిస్కమ్ సమావేశపు లింకును ఏర్పాటుచేసి, ప్రజలు డిఇ/ఇఇ కార్యాలయమునకు వెళ్ళనవసరము లేకుండా తమ వ్యక్తిగత ఉపకరణముల ద్వారా అభ్యంతరములను వీడియో సమావేశం పద్ధతిలో సమర్పించుటకు పత్రికలలో వేరుగా ఆ లింకును ప్రచురించబడును.

10. పైన తెలిపిన షెడ్యూలు ప్రకారం విశాఖపట్నంలో వున్న APEPDCL సమావేశమందిరము నందు కమీషను వారు సమావేశమగుదురు.

11. బహిరంగ విచారణలు ప్రత్యక్ష ప్రసారం చేయబడతాయి. ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించే పద్ధతి మరియు విధానం విడిగా ప్రింట్ / ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచురించబడుతుంది.

5. ఐదవ నియంత్రణ కాలం మొత్తానికి అనగా ఆర్థిక సంవత్సరం 2024-25 నుండి 2028-29 వరకు పంపిణీ వ్యాపారం కొరకు ఏపిసిపిడిసిఎల్ ప్రతిపాదించిన ఎఆర్ఆర్ మరియు టారిఫ్ ధరలు

క్రమ సంఖ్య	వివరములు	2024-25	2025-26	2026-27	2027-28	2028-29
1	ఎఆర్ఆర్ (రూ. కోట్లలో)	2261.32	2644.61	3262.68	4184.86	4946.42
2	వీలింగ్ ధరలు (దీర్ఘకాలిక ఓపెన్ యాక్సెస్)					
	33 కెవి (రూ. / కెవిఎ / నెల)	83.02	98.08	130.86	172.08	199.53
	11 కెవి (రూ. / కెవిఎ / నెల)	688.51	762.41	920.11	1101.45	1230.81
	యల్.టి (రూ. / కెవిఎ / నెల)	846.40	950.87	1165.04	1426.30	1606.03
3	వీలింగ్ ధరలు (స్వల్ప కాలిక ఓపెన్ యాక్సెస్)					
	33 కెవి (రూ. / యూనిట్)	0.12	0.14	0.19	0.24	0.28
	11 కెవి (రూ. / యూనిట్)	0.96	1.06	1.28	1.53	1.71
	యల్.టి (రూ. / యూనిట్)	1.18	1.32	1.62	1.98	2.23
4	పంపిణీ నష్టాలు (%)					
	33 కెవి	3.11%	3.10%	3.10%	3.09%	3.08%
	11 కెవి	3.16%	3.15%	3.15%	3.14%	3.13%
	యల్.టి	3.73%	3.72%	3.71%	3.70%	3.69%
5	మూలధన పెట్టుబడులు (రూ. కోట్లలో)	3254.19	1941.86	1251.29	1375.82	1496.24

5. ఐదవ నియంత్రణ కాలం మొత్తానికి అనగా ఆర్థిక సంవత్సరం 2024-25 నుండి 2028-29 వరకు పంపిణీ వ్యాపారం కొరకు ఏపిఈపిడిసిఎల్ ప్రతిపాదించిన ఎఆర్ఆర్ మరియు టారిఫ్ ధరలు

క్రమ సంఖ్య	వివరములు	2024-25	2025-26	2026-27	2027-28	2028-29
1	ఎఆర్ఆర్ (రూ. కోట్లలో)	2882.77	3612.99	5276.91	6681.80	7568.10
2	వీలింగ్ ధరలు (దీర్ఘకాలిక ఓపెన్ యాక్సెస్)					
	33 కెవి (రూ. / కెవిఎ / నెల)	64.28	88.00	151.20	203.54	222.33
	11 కెవి (రూ. / కెవిఎ / నెల)	671.48	792.75	1070.52	1267.25	1352.28
	యల్.టి (రూ. / కెవిఎ / నెల)	855.50	1007.51	1375.28	1618.62	1713.65
3	వీలింగ్ ధరలు (స్వల్ప కాలిక ఓపెన్ యాక్సెస్)					
	33 కెవి (రూ. / యూనిట్)	0.09	0.12	0.21	0.26	0.31
	11 కెవి (రూ. / యూనిట్)	0.93	1.10	1.49	1.76	1.88
	యల్.టి (రూ. / యూనిట్)	1.19	1.40	1.91	2.25	2.38
4	పంపిణీ నష్టాలు (%)					
	33 కెవి	3.34%	3.33%	3.32%	3.31%	3.30%
	11 కెవి	3.39%	3.38%	3.37%	3.36%	3.35%
	యల్.టి	3.42%	3.41%	3.40%	3.40%	3.39%
5	మూలధన పెట్టుబడులు (రూ. కోట్లలో)	4312.12	4481.08	2492.62	2664.76	2936.72

5. ఐదవ నియంత్రణ కాలం మొత్తానికి అనగా ఆర్థిక సంవత్సరం 2024-25 నుండి 2028-29 వరకు పంపిణీ వ్యాపారం కొరకు ఏపిఎస్‌పిడిసిఎల్ ప్రతిపాదించిన ఎఆర్ఆర్ మరియు టారిఫ్ ధరలు

క్రమ సంఖ్య	వివరములు	2024-25	2025-26	2026-27	2027-28	2028-29
1	ఎఆర్ఆర్ (రూ. కోట్లలో)	4490.38	5501.87	6799.51	7834.95	8770.07
2	వీలింగ్ ధరలు (దీర్ఘకాలిక ఓపెన్ యాక్సెస్)					
	33 కెవి (రూ. / కెవిఎ / నెల)	83.17	119.60	162.46	193.84	214.42
	11 కెవి (రూ. / కెవిఎ / నెల)	964.49	1098.20	1268.26	1367.17	1431.84
	యల్.టి (రూ. / కెవిఎ / నెల)	1262.80	1477.11	1740.15	1911.89	2041.61
3	వీలింగ్ ధరలు (స్వల్ప కాలిక ఓపెన్ యాక్సెస్)					
	33 కెవి (రూ. / యూనిట్)	0.12	0.17	0.23	0.27	0.30
	11 కెవి (రూ. / యూనిట్)	1.34	1.53	1.76	1.90	1.99
	యల్.టి (రూ. / యూనిట్)	1.75	2.05	2.42	2.66	2.84
4	పంపిణీ నష్టాలు (%)					
	33 కెవి	3.19%	3.18%	3.18%	3.17%	3.16%
	11 కెవి	3.30%	3.29%	3.29%	3.28%	3.27%
	యల్.టి	5.07%	5.06%	5.04%	5.03%	5.02%
5	మూలధన పెట్టుబడులు (రూ. కోట్లలో)	4505.57	5701.46	4079.49	2759.75	3041.47

తేది: 10-12-2023
ప్రదేశం: విజయవాడ
ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్
ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్

తేది: 10-12-2023
ప్రదేశం: విశాఖపట్నం
ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్
ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్

తేది: 10-12-2023
ప్రదేశం: తిరుపతి
ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్
సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్

అందరికీ 'రామ్ రామ్'

చర్చనీయాంశమైన మధ్యప్రదేశ్ సీఎం చౌహాన్ ట్వీట్

భోపాల్: మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించినప్పటికీ.. ముఖ్యమంత్రి ఎవరన్న దానిపై స్పష్టత రావడం లేదు. అధిష్ఠానం ఆదేశాల మేరకు హరియాణా ముఖ్యమంత్రి మనోహర్ లాల్, బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు లక్ష్మణ్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు డీవీ శర్మ తదితర ముఖ్య నేతలతో ఏర్పాటైన ప్రత్యేక కమిటీ తదుపరి సీఎం ఎవరన్న దానిపై సోమవారం ఓ నిర్ణయానికి రానుంది. పార్టీ నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించి దీనిపై ఓ నిర్ణయం తీసుకోనున్నారు. ఈ క్రమంలో 'అందరికీ రామ్ రామ్'అంటూ ప్రస్తుత సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్ చేసిన ట్వీట్ చర్చనీయాంశంగా మారింది. ఇకపై తాను ముఖ్యమంత్రి పదవిలో ఉండబోనని పరోక్షంగా చెప్పేందుకే ఆయన అలా ట్వీట్ చేశారని గుసగుసలు వినిపిస్తున్నాయి. దీనిపై చౌహాన్ స్పందిస్తూ.. తన ట్వీట్ అంతరార్థం అది కాదని చెప్పారు. ఎవరినైనా పలకరించేటప్పుడు 'రామ్..రామ్'అని చెప్పడం ఇటీవల కాలంలో సర్వసాధారణమైందని, రాముడి పేరుతో దినచర్యను ప్రారంభించడం మన సంస్కృతిలో భాగమని అందుకే అలా ట్వీట్ చేశానని చెప్పుకొచ్చారు. కానీ, ఆయన ట్వీట్‌లో ద్వంద్వ అర్థం ఉండటం రాజకీయంగా దుమారం రేపుతోంది. మధ్యప్రదేశ్‌లో సీఎం రేసులో ప్రధానంగా శివరాజ్ సింగ్‌తోపాటు జ్యోతిరాదిత్య సింధియా, కేంద్ర మంత్రులు నరేంద్ర సింగ్ తోమర్, ప్రహ్లాద్ సింగ్ పటేల్ ఉన్నారు.

ఛత్తీస్‌గఢ్‌లో 20 మంది మావోయిస్టులు లొంగుబాటు

సుక్మా: ఛత్తీస్‌గఢ్‌లోని మావోయిస్టు ప్రభావిత సుక్మా జిల్లాలో శనివారం ఐదుగురు మహిళలు సహా 20 మంది మావోయిస్టులు పోలీసులకు లొంగిపోయారు. వివిధ మావోయిస్టు అనుబంధ విభాగాలకు చెందిన వీరంతా అమానవీయమైన, పసలేని మావోయిస్టుల సిద్ధాంతాలతో విసిగినట్లు తెలిపారని సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ వెల్లడించారు. లొంగుబాటపట్టిన వారిలో మిలిషియా డిప్యూటీ కమాండర్ ఉయిక లఖ్మా, దండకారణ్య ఆదివాసీ కిసాన్ మజ్దూర్ సంఘటన్(డీఏకేఎంఎస్), క్రాంతికారీ మహిళా ఆదివాసీ సంఘటన్(కేఏఎంఎస్), చేతన నాట్య మండలి(సీఎన్ఎం)లకు చెందిన సభ్యులున్నారన్నారు. జిల్లాలోని జాగర్‌గుండా పోలీస్‌స్టేషన్ పరిధిలో వీరు మావోయిస్టు కార్యకలాపాల్లో పాల్గొంటున్నారని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం లొంగిపోయిన వారికి పునరావాస కార్యక్రమాలను వర్తింప జేస్తామన్నారు.

డీప్ ఫేక్ వీడియోలపై కేంద్రం సీరియస్


సాక్షి, న్యూఢిల్లీ: డీప్ ఫేక్ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ముఖ్యమైన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌కు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ సూచనలు చేసింది. ఈ వివరాలను కేంద్ర సహాయమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ రాజ్యసభకు తెలిపారు. 'డీప్ ఫేక్' ఫొటోలు, వీడియోల సృష్టికర్తల ఆగడాలను ఉపేక్షించేదిలేదని, భారీ జరిమానాలను విధిస్తామని ఇటీవల కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్ సంస్థల సమావేశంలో హెచ్చరించిన విషయం తెల్సిందే. సంబంధిత మార్గదర్శకాలను, త్వరలో తీసుకురాబోయే చట్టాలను, నిబంధనలను రాజ్యసభ దృష్టికి తీసికెళ్లినట్లు మంత్రి పేర్కొన్నారు. సెక్షన్ 66డీ కింద కంప్యూటర్ ఆధారిత సాంకేతికతతో ఇలాంటి చర్యలకు పాల్పడితే మూడేళ్ల జైలు శిక్ష, రూ.1 లక్ష జరిమానా విధిస్తామని మంత్రి చంద్రశేఖర్ రాజ్యసభకు తెలిపారు.


ఎంపీ డానిష్ అలీపై బీఎస్పీ బహిష్కరణ వేటు

న్యూఢిల్లీ: లోక్‌సభ సభ్యుడు డానిష్ అలీని శనివారం బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) సస్పెండ్ చేసింది. ఆయన పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆరోపించింది. 'పార్టీ విధానాలు, సిద్ధాంతాలు, క్రమశిక్షణను ఉల్లంఘిస్తూ మీరు ఎలాంటి ప్రకటన చేయరాదని, ఎటువంటి చర్య తీసుకోవద్దని చాలాసార్లు మౌఖికంగా చెప్పాం. అయినప్పటికీ మీరు పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించడం మానలేదు. అందుకే, పార్టీ ప్రయోజనాల రీత్యా మిమ్మల్ని బహుజన్ సమాజ్ పార్టీ సభ్యత్వం నుంచి తక్షణమే సస్పెండ్ చేస్తున్నాం'అని పార్టీ ప్రధాన కార్యదర్శి సతీష్ చంద్ర మిశ్రా డానిష్ అలీకి రాసిన లేఖలో పేర్కొన్నారు.

శ్రీలంక అంతటా కరెంట్ కటకట

కొలంబో: ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుపోయిన శ్రీలంక దేశాన్ని తాజాగా విద్యుత్ సమస్య కలవరపెడుతోంది. సాంకేతిక సమస్య తలెత్తడంతో దేశ వ్యాప్తంగా విద్యుత్ సరఫరా స్తంభించిపోయింది. "విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతున్నాం" అని సిలోన్ ఎలక్ట్రిసిటీ బోర్డు(సీఈబీ) అధికార ప్రతినిధి నోయెల్ ప్రియంథ చెప్పారు. ద్వీప దేశమైన శ్రీలంకలో విద్యుత్ ఉత్పత్తి, సరఫరా వ్యవహారాలను సీఈబీనే చూసుకుంటోంది. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన కారణంగా దేశమంతటా ఇంటర్నెట్ సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని మీడియాలో వార్తలొచ్చాయి. కోట్‌మలే-బియాగామా మధ్య ప్రధాన విద్యుత్ సరఫరా లైనులో సమస్య ఏర్పడటం వల్లే ఈ సమస్య ఉత్పన్నమైందని సమాచారం. 2022 సంవత్సరం నుంచి శ్రీలంక తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న విషయం విదితమే.





అసెంబ్లీల్లో కొత్తనీరు

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కొత్త ట్రెండ్

తొలిసారి నెగ్గినవారు ఏకంగా 38 శాతం
ఛత్తీస్‌గఢ్‌లోనైతే సగానికి పైగా కొత్తముఖాలే
తెలంగాణలో 45, మిజోరంలో 47 శాతం వారే

దేశవ్యాప్తంగా చట్టసభల్లోకి కొత్త నీరు శరవేగంగా చేరుతోంది. ఎన్నికల రాజకీయాల్లో సరికొత్త మార్పులకు శ్రీకారం చుట్టగల ఈ ధోరణి తాజాగా ముగిసిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కొట్టొచ్చినట్టు కన్పించింది. వాటన్నింటిలో కలిపి ఏకంగా 38 శాతం మంది కొత్త ఎమ్మెల్యేలు కొలువుదీరారు! మెజారిటీ సాధనలో వెటరన్ ఎమ్మెల్యేలదే పై చేయిగా నిలిచినా, రాజకీయ రంగంలో మాత్రం మొత్తమ్మీద కొత్త గాలులు వీస్తున్నాయనేందుకు ఈ ఎన్నికలు స్పష్టమైన సూచికగా నిలిచాయి.

మూడింట్లో కొత్తవారి జోరు

మధ్యప్రదేశ్, రాజస్తాన్, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, మిజోరం అసెంబ్లీలకు తాజాగా జరిగిన ఎన్నికల ఫలితాలను విశ్లేషిస్తే పలు ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి వచ్చాయి. విజేతల జాబితాను పరిశీలిస్తే ఇప్పటికే కనీసం రెండు నుంచి మూడుసార్లు నెగ్గిన అనుభవజ్ఞులైన ఎమ్మెల్యేలు అందులో 38 శాతం మంది ఉన్నారు. అయితే సరిగ్గా అంతే శాతం మంది తొలిసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికవడం విశేషం. ఇప్పటికే మూడుసార్లకు మించి ఎమ్మెల్యేలుగా చేసిన వెటరన్లలో ఈసారి 24 శాతం మంది గెలుపొందారు. రాష్ట్రాలవారీగా చూస్తే తొలిసారి ఎమ్మెల్యేల జాబితాలో గిరిజన రాష్ట్రం ఛత్తీస్‌గఢ్ టాప్‌లో నిలవడం విశేషం. అక్కడ ఈసారి మొత్తం 90 మంది ఎమ్మెల్యేల్లో ఏకంగా 52 శాతం మంది కొత్త ముఖాలే! వెటరన్లు కేవలం 18 శాతం కాగా అనుభవజ్ఞులు 30 శాతమున్నారు. తెలంగాణలో కూడా 119 మంది ఎమ్మెల్యేల్లో 45 శాతం మంది తొలిసారి ఎన్నికైనవారే! ఈ దక్షిణాది రాష్ట్రంలో 21 శాతం మంది వెటరన్లు, 34 శాతం మంది అనుభవజ్ఞులు తిరిగి అసెంబ్లీలో అడుగు పెట్టారు. ఇక ఈశాన్య రాష్ట్రం మిజోరంలో కూడా 40 మంది ఎమ్మెల్యేల్లో 47 శాతం మంది కొత్తవారున్నారు. వెటరన్లు 18 శాతం, అనుభవజ్ఞులు 35 శాతంగా ఉన్నారు. పెద్ద రాష్ట్రాల్లో మాత్రం కొత్తవారి హవా కాస్త పరిమితంగానే ఉంది. మధ్యప్రదేశ్‌లో మాత్రం వెటరన్లు 31 శాతం మంది ఉండగా అనుభవజ్ఞులైన ఎమ్మెల్యేల శాతం 36గా ఉంది. రాష్ట్రంలో 33 శాతం మంది కొత్త ఎమ్మెల్యేలు అసెంబ్లీలో అడుగు పెట్టారు. రాజస్తాన్ ఎమ్మెల్యేల్లో మాత్రం 46 శాతం మంది అనుభవజ్ఞులే. వెటరన్లు 24 శాతం కాగా తొలిసారి నెగ్గిన వారు 30 శాతమున్నారు. – సాక్షి, నేషనల్ డెస్క్

మెజారిటీలో వెటరన్లదే పైచేయి

ఓవరాల్ గెలుపు శాతంలో వెనకబడ్డా, మెజారిటీ సాధనలో మాత్రం వెటరన్లు సత్తా చాటారు. మూడు రాష్ట్రాల్లో కొత్తవారు, అనుభవజ్ఞుల కంటే ఎక్కువ మెజారిటీని వెటరన్లు సాధించారు. మొత్తమ్మీద ఐదు రాష్ట్రాల్లోనూ కలిపి చూస్తే వెటరన్లు సగటున 22,227 ఓట్ల మెజారిటీ సాధించగా కొత్తవారు 20,868 ఓట్ల మెజారిటీతో రెండో స్థానంలో ఉన్నారు. ఇక అనుభవజ్ఞుల సగటు మెజారిటీ 20,495 ఓట్లు. జనాకర్షణలో వెటరన్లు ఇప్పటికీ సత్తా చాటుతున్నారనేందుకు వారు సాధించిన మెజారిటీలు నిదర్శనంగా నిలిచాయి.

పార్టీలవారీగా చూస్తే...

ఇక ఐదు రాష్ట్రాల ఫలితాలను పార్టీల వారీగా చూస్తే బీజేపీ ఎమ్మెల్యేల్లో కొత్తవారు 38 శాతం మంది ఉన్నారు. 35 శాతం మంది అనుభవజ్ఞులు కాగా వెటరన్లు 27 శాతం మంది ఉన్నారు. ఇక కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో అనుభవజ్ఞులు బీజేపీ కంటే ఎక్కువగా 43 శాతం మంది ఉన్నారు. తొలిసారి నెగ్గిన వారు 34 శాతం కాగా వెటరన్లు 23 శాతంగా తేలారు. ఇతర పార్టీలన్నీ కలిపి చూస్తే కొత్త ఎమ్మెల్యేలు ఏకంగా 47 శాతముండటం విశేషం! 35 శాతం మంది అనుభవజ్ఞులు కాగా వెటరన్లు 19 శాతానికి పరిమితమయ్యారు. చిన్న, ప్రాంతీయ పార్టీల్లో కొత్త వారి జోరు ఎక్కువగా ఉండనేందుకు ఇది స్పష్టమైన సంకేతమని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

మోదీ హామీలపైనే
ప్రజలకు భరోసా

అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే అందుకు రుజువు

- విపక్షాలు ఇచ్చినవన్నీ తప్పుడు హామీలే
- వాటితో విపక్షాలు సాధించేదేమీ ఉండదు
- వికసిత్ సంకల్ప్ యాత్ర లబ్ధిదారులతో సంభాషణ సందర్భంగా మోదీ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: తప్పుడు హామీలతో విపక్షాలు సాధించేదేమీ ఉండదని ప్రధాని నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు. కానీ ఈ వాస్తవాన్ని అవి ఇప్పటికీ అర్థం చేసుకోవడం లేదన్నారు. బీజేపీ ఇచ్చిన, ఇస్తున్న 'మోదీ హామీలు' దేశవ్యాప్తంగా ప్రజల్లో మార్మోగుతున్నాయని చెప్పారు. "వాటిని వాళ్లు పూర్తిగా విశ్వసిస్తున్నారు. ఇటీవలి ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సాధించిన విజయాలే ఇందుకు చక్కని రుజువు" అని ప్రధాని వివరించారు. కేంద్ర పథకాలు ప్రజలందరికీ చేరేలా చూసేందుకు చేపట్టిన వికసిత్ సంకల్ప్ యాత్ర లబ్ధిదారులతో శనివారం ఆయన ముచ్చటించారు. ఎన్నికల్లో నెగ్గడానికి ముందు ప్రజల హృదయాలను గెలుచుకోవడం చాలా అవసమని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ఏ పార్టీకైనా ప్రజల విజ్ఞతను తక్కువగా అంచనా వేయడం తెలివైన పని కాదని విపక్షాలను ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. "కేంద్ర ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య ప్రత్యక్ష సంబంధాన్ని, భావోద్వేగపూరిత బంధాన్ని ఏర్పాటు చేయగలిగాం. ప్రజలు తమదిగా భావిస్తున్న ప్రభుత్వం మాది. మోదీ ప్రతి ఒక్కరికీ సేవకుడు. పేదలను పూజిస్తాడు. వారి క్షేమం కోసం తపిస్తాడు. ప్రతి పేదా, తల్లి, చెల్లి, రైతు, యువతి, యువకుడు నాకు వీఐపీయే" వ్యాఖ్యానించారు. "విపక్షాలను ప్రజలు నమ్మకపోవడానికి అవి ఇస్తున్న తప్పుడు హామీలు, ప్రకటనలే కారణం. దశాబ్దాల పాటు అధికారంలో ఉన్న వాళ్లు ప్రజా క్షేమాన్ని పట్టించుకుని ఉంటే వారికి నేడు ఇంతటి నిరాదరణ ఉండేదే కాదు. ఎన్నికల్లో గెలిచేది ప్రజాక్షేత్రంలోనే తప్ప సోషల్ మీడియాలో కాదు' అని విపక్షాలకు చురకలు అంటించారు. పక్కా ఇల్లు, తాగునీటి నల్లా, మరుగుదొడ్డి, ఉచిత వైద్యం, రేషన్, గ్యాస్, విద్యుత్, బ్యాంకు ఖాతాల వంటి సదుపాయాలు దేశ ప్రజలందరికీ అందుతున్నాయంటూ హర్షం వెలిబుచ్చారు.

పీటీఐ ప్రధాన కార్యాలయం సందర్శన

ఢిల్లీలో ఉన్న ప్రముఖ వార్తాసంస్థ ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా(పీటీఐ) ప్రధాన కార్యాలయాన్ని ప్రధాని మోదీ శనివారం సందర్శించారు. కొత్తగా ప్రారంభించిన వీడియో సేవలను ఆయన స్వయంగా పరిశీలించారు. 2014లో ప్రధానిగా పగ్గాలు చేపట్టాక ఒక వార్త సంస్థ కార్యాలయానికి మోదీ రావడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ సందర్భంగా అక్కడి సీనియర్ ఎడిటోరియల్, ఎగ్జిక్యూటివ్ విభాగాల సిబ్బందితో మాట్లాడారు. మీడియాకు ఎదురయ్యే సవాళ్లు, మీడియాలో అవకాశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.


శనివారం పీటీఐ కార్యాలయంలో అధికారులతో కులాసాగా మాట్లాడుతున్న ప్రధాని మోదీ

దాడుల్లో దొరికింది 290 కోట్లు

- ఒకే కేసులో ఒకే దర్యాప్తు సంస్థకు భారీగా పట్టుబడటం ఇదే ప్రథమం
- బ్యాంకుల్లో రూ. 250 కోట్ల నగదు జమ
- 40 మెషీన్లతో నోట్ల కట్టలను లెక్కిస్తున్నామన్న ఐటీ అధికారులు


ఎంపీ ధీరజ్ సాహు

న్యూఢిల్లీ/భువనేశ్వర్: ఒడిశా కేంద్రంగా పనిచేస్తున్న డిస్టిలరీ గ్రూప్, అనుబంధ సంస్థల్లో ఆదాయ పన్ను(ఐటీ) అధికారులు చేపట్టిన సోదాల్లో భారీ మొత్తంలో నల్లధనం వెలుగులోకి వస్తోంది. మొత్తంగా రూ. 290 కోట్ల వరకు ఇక్కడ ఉండొచ్చని చెబుతున్నారు. ఇప్పటి వరకు లెక్కించిన రూ. 250 కోట్లను అధికారులు వాహనాల ద్వారా తరలించి ఒడిశాలోని ఎస్‌బీఐ శాఖల్లో జమ చేశారు. ఒకే కేసులో ఒకే దర్యాప్తు సంస్థకు ఇంత భారీ మొత్తంలో లెక్కల్లో చూపని నగదు పట్టుబడటం ఇదే మొదటిసారని అధికార వర్గాలు తెలిపాయి.

మొరాయిస్తున్న కౌంటింగ్ మెషిన్లు

'ఈనెల 6వ తేదీ నుంచి మొదలైన సోదాల్లో బౌధ్ డిస్టిలరీ ప్రైవేట్ లిమిటెడ్ తదితర సంస్థల్లో దొరికిన డబ్బుల కట్టలను లెక్కించడం కష్టసాధ్యమైన విషయంగా మారింది. విరామం లేకుండా లెక్కింపు కొనసాగించడంతో కౌంటింగ్ మిషన్లు మొరాయిస్తున్నాయి. దీంతో, ఇతర బ్యాంకుల నుంచి 40 వరకు చిన్నా పెద్దా కౌంటింగ్ యంత్రాలను తీసుకువచ్చాం. నగదంతా దాదాపుగా రూ. 500 నోట్ల రూపంలోనే ఉంది. ఇప్పటి వరకు రూ. 250 కోట్లను లెక్కించి బ్యాంకుల తరలించాం. శనివారం సాయంత్రానికి లెక్క పెట్టడం పూర్తవుతుంది. మొత్తం రూ. 290 కోట్ల వరకు ఉండొచ్చని అనుకుంటున్నాం. అదేవిధంగా, ఈ డబ్బును సంభాల్‌పూర్, బొలంగీర్ ఎస్‌బీఐ ప్రధాన శాఖలకు తరలించేందుకు మరిన్ని వాహనాలను కూడా తీసుకువచ్చాం. నగదును సర్దేందుకు 200 బ్యాగులను వినియోగించాం' అని అధికారులు వివరించారు.

స్పందించని కాంగ్రెస్ ఎంపీ

ఇప్పటి వరకు సోదాలు జరిపిన ప్రాంతాల్లో జార్ఖండ్‌కు చెందిన కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ ధీరజ్ ప్రసాద్ సాహుకు చెందింది కూడా ఉందని ఐటీ వర్గాలు తెలిపాయి. 'మద్యం పంపిణీదారులు, విక్రేతలు, వ్యాపారుల ద్వారా భారీ మొత్తంలో నమోదు కాని విక్రయాలు, నగదు బట్వాడా జరుగుతున్నాయన్న ఐటీ నిఘా వర్గాల సమాచారం మేరకు ఈ సోదాలు చేపట్టాం'అని ఐటీ వర్గాలు వివరించాయి. సోదాల్లో పాల్గొన్న 150 మంది అధికారులతోపాటు ఆయా ప్రాంతాల్లో లభ్యమైన డిజిటల్ డాక్యుమెంట్ల పరిశీలనకు హైదరాబాద్ నుంచి మరో 20 మంది అధికారులు కూడా వచ్చారన్నారు. దాడులు జరిగిన కంపెనీల అధికారుల వాంగ్మూలాలను సేకరిస్తున్నామన్నారు. ఐటీ దాడుల్లో భారీ మొత్తంలో నగదు వెలుగులోకి రావడంపై ఎంపీ సాహు స్పందన కోసం తమ ప్రతినిధి చేసిన ప్రయత్నాలు విఫలమైనట్లు పీటీఐ తెలిపింది.

10 అల్మారాల నిండా డబ్బుల కట్టలు

'బొలంగీర్ జిల్లాలోని ఓ కంపెనీ ఆవరణలోని సుమారు 10 అల్మారాల్లో రూ. 230 కోట్ల నగదు దొరికింది. మిగతాది తిత్లాగఢ్, సంబల్‌పూర్, రాంచీల్లో లభ్యమైంది. శనివారం బొలంగీర జిల్లా సుదపారకు చెందిన దేశవాళీ మద్యం తయారీదారుకు చెందిన ఇంట్లో మరో 20 బ్యాగుల నిండా ఉన్న డబ్బు లభ్యమైంది. ఇందులో రూ. 50 కోట్ల వరకు ఉంటుందని అనుకుంటున్నాం. దీన్ని లెక్కించాల్సి ఉంది. అదేవిధంగా, శుక్రవారం వెలుగు చూసిన 156 బ్యాగుల్లోని డబ్బును బొలంగీర్ ఎస్‌బీఐ ప్రధాన బ్రాంచికి తరలించి, లెక్కిస్తున్నాం'అని వివరించారు. ఐటీ డీజీ సంజయ్ బహదూర్ మూడు రోజులుగా భువనేశ్వర్‌లో మకాం వేసి, పర్యవేక్షిస్తున్నారు. దాడులకు సంబంధించిన వివరాలను వెల్లడించేందుకు ఆయన నిరాకరించారు.


బొలంగీర్ జిల్లాలో సోదాల్లో ఓ అల్మరాలో బయటపడిన డబ్బు కట్టలు

కాంగ్రెస్ అవినీతి సంప్రదాయాన్ని పెంచి పోషిస్తోంది: బీజేపీ

ఐటీ దాడుల్లో నమ్మశక్యం కాలేని రీతిలో నగదు బయటపడటంపై బీజేపీ స్పందించింది. కాంగ్రెస్ అవినీతి సంప్రదాయాన్ని తరాలుగా ఎలా సజీవంగా ఉంచిందో దీన్ని బట్టి తెలుస్తోందని వ్యాఖ్యానించింది. శనివారం ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో పార్టీ నేత, కేంద్ర మంత్రి మీనాక్షి లేఖి మీడియాతో మాట్లాడారు. 'కేవలం ఒక్క కాంగ్రెస్ నేత వద్ద రూ.300 కోట్ల నగదు దొరికింది. కాంగ్రెస్ నేతలందరి దగ్గరా కలిపితే ఎంత డబ్బు దొరుకుతుందో దీన్నిబట్టి ఊహించుకోవచ్చు'అని ఆమె అన్నారు. వ్యవస్థలో లోపాలను ఆసరాగా చేసుకుని, ఎంతగా అవినీతికి పాల్పడొచ్చో కాంగ్రెస్ నేతలు నిరంతరం అన్వేషిస్తుంటారని పేర్కొన్నారు. రాజ్యసభకు కాంగ్రెస్ తరఫున మూడుసార్లు ఎంపీ అయిన సాహు కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీకి అత్యంత సన్నిహితుడని ఆరోపించారు. కాంగ్రెస్ నేతలు ఆ పార్టీకి ఏటీఎంలుగా మాదిరిగా పనిచేస్తున్నారని విమర్శించారు. రూ.300 కోట్లకుపైగా అవినీతికి పాల్పడిన మద్యం వ్యాపారి ధీరజ్ సాహు ఏటీఎం ఎవరిదని ఆమె ప్రశ్నించారు.

సంరక్షకుడికి రూ. 91 వేల కోట్ల ఆస్తి

స్విస్ కుబేరుడు ప్యూచ్ సంచలన నిర్ణయం

న్యూయార్క్: మలి వయసులో తన బాగోగులు చూసుకున్న వ్యక్తిని దత్తత తీసుకుని ఆస్తి మొత్తం కట్టబెట్టాలని స్విట్జర్లాండ్‌కు చెందిన కుబేరుడు నికోలస్ ప్యూచ్ తీసుకున్న నిర్ణయం సంచలనం సృష్టిస్తోంది. ఎందుకంటే ఆయన ఆస్తి అంతాఇంతా కాదు. ఏకంగా 1,100 కోట్ల డాలర్లు. అంటే దాదాపు రూ.91,700 కోట్లు. 80 ఏళ్ల ప్యూచ్ ప్రపంచ ప్రఖ్యాత లగ్జరీ ఉత్పత్తుల సంస్థ థియరీ హెర్మెస్ వారసుల్లో ఒకరు. 220 బిలియన్ డాలర్ల విలువైన ఈ సంస్థలో నికోలస్ ప్యూచ్‌కు 6 శాతం దాకా వాటాలున్నాయి. ప్యూచ్ పెళ్లి చేసుకోకుండా ఒంటరిగా ఉండిపోవడంతో వారసులెవరూ లేరు. దాంతో ఆయన తదనంతరం భారీ ఆస్తులు ఎవరికి చెందుతాయి? అన్న సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో, గతంలో తన బాగోగులు చూసుకున్న 51 ఏళ్ల నడి వయస్కుడిని దత్తత తీసుకుని వేల కోట్ల ఆస్తులన్నీ అప్పగించనున్నారాయన. ఇప్పటికే దేశ విదేశాల్లోని కోట్ల రూపాయల విలువచేసే కొన్ని భవంతులను అతని పేరిట రాసేశారట. దత్తత ప్రక్రియను పూర్తి చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

మాట వినే లక్షణమేదీ?

సమాజంలో పెరుగుతున్న విభజన: సీజేఐ

ముంబై: నేటి సమాజంలో ఇతరులు చెప్పేది వినే లక్షణం లోపిస్తోందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ ఆవేదన వెలిబుచ్చారు. ఎవరికి వారు తమ వైఖరే గొప్ప అనుకుంటూ ఒక చట్రానికి పరిమితమై బతుకుతున్నారన్నారు. "ఈ ధోరణిని బద్దలు కొట్టాల్సిన అవసరం చాలా ఉంది. ఇతరులు చెప్పేది వినడం గొప్ప కళ. దాని ద్వారా అవగాహన పరిధి ఎంతగానో పెరుగుతుంది. ప్రపంచాన్ని సరికొత్తగా అర్థం చేసుకోగలం"అని హితవు పలికారు. శనివారం ఆయన పుణెలోని సింబయాసిస్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. వ్యక్తిగత వృత్తిగత జీవితంలో ఆగ్రహావేశాలు, హింస, ఇతరులను అగౌరవపరడం వంటివాటితో నష్టాలే తప్ప సాధించేదేమీ ఉండదని విద్యార్థులు అర్థం చేసుకోవాలన్నారు. వినయ విధేయతలు, ధైర్యం, సమగ్రతలే ఆయుధంగా ముందుకు సాగాలని హితవు పలికారు. నేటి యువత ప్రశ్నించేందుకు అస్సలు వెనకాడకపోవడం మంచి పరిణామమన్నారు. సమాజంలో విభజనవాదం నానాటికీ పెరిగిపోతోందని ముంబైలో జమునాలాల్ బజాజ్ అవార్డుల ప్రదానోత్సవంలో సీజేఐ ఆందోళన వెలిబుచ్చారు. "సోషల్ మీడియాలో కన్పిస్తున్న ధోరణులు, అసహనం దీనికి సంకేతాలే. భారత్ కూడా ఇందుకు అతీతం కాదు" అని అభిప్రాయపడ్డారు.

ఎమ్మెల్యేలకు కొత్త కార్లు కొనబోము

మిజోరం ముఖ్యమంత్రి లాల్‌దుహోమా స్పష్టీకరణ

ఐజ్వాల్: మిజోరం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని నూతన ముఖ్యమంత్రి లాల్‌దుహోమా కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులకు కొత్త కార్లు కొనుగోలు చేయబోమని కరాఖండీగా చెప్పేశారు. కొత్త ప్రభుత్వం కొలువుతీరిన ప్రతిసారీ కొత్త కార్ల కొనుగోలుతో ప్రజాధనం వృథా అవుతుందని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇటీవల దిగిపోయిన మంత్రులు, ఓడిన ఎమ్మెల్యేలు వాడిన ప్రభుత్వ వాహనాలనే కొత్త మంత్రులు, శాసనసభ్యులు వాడుకోవాలని సూచించారు.

ఐసిస్ మాడ్యూల్ నేత సహా 15 మంది అరెస్ట్

న్యూఢిల్లీ: అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థ ఐసిస్ (ఇస్లామిక్ స్టేట్)పై జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) కొరడా ఝళిపించింది. సంస్థకు చెందినట్లుగా అనుమానిస్తున్న మహారాష్ట్ర, కర్ణాటకల్లోని పలు ప్రాంతాల్లో శనివారం దాడులు జరిపి 15 మందిని అదుపులోకి తీసుకుంది. వీరిలో ఐసిస్ మాడ్యూల్ సూత్రధారి సాకిబ్ నచాన్ కూడా ఉన్నట్లు ఎన్ఐఏ అధికారులు తెలిపారు. ఇతడు కొత్తవారిని తమ గ్రూప్‌లోకి చేర్చుకుంటూ వారితో విధేయతతో ఉంటామని ప్రమాణం చేయిస్తుంటాడని వెల్లడించారు. మహారాష్ట్రలోని పడ్గా-బోరివలి, థానె, మిరా రోడ్డు, పుణెలతో పాటు కర్ణాటక రాజధాని బెంగళూరులో శనివారం ఉదయం దాడులు జరిపినట్లు వివరించారు. ఐసిస్ తరఫున ఉగ్రవాదాన్ని ప్రేరేపించడం, ఉగ్ర సంబంధ చర్యల్లో వీరు పాల్గొంటున్నట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి పెద్ద మొత్తంలో నగదు, తుపాకులు, ఇతర ఆయుధాలు, నిషేధిత సాహిత్యం, సెల్‌ఫోన్లు, డిజిటల్ పరికరాలను స్వాధీనం చేసుకున్నామన్నారు.

కాల్పుల విరమణపై తీర్మానం
అమెరికా వీటో!


- హమాస్ పుంజుకుంటుందని ఆందోళన
- ఓటింగ్‌కు దూరంగా ఉన్న బ్రిటన్
- విచారం వ్యక్తం చేసిన యూఏఈ

న్యూయార్క్: గాజాలో తక్షణమే కాల్పుల విరమణ అమల్లోకి రావాలంటూ శుక్రవారం ఐరాస భద్రతా మండలిలో ప్రవేశపెట్టిన తీర్మానానికి అమెరికా మోకాలడ్డింది యుద్ధంతో అతలాకుతలమవుతున్న గాజాలో తక్షణమే కాల్పుల విరమణ జరగాలని, బందీలను హమాస్ మిలిటెంట్లు బేషరతుగా వెంటనే విడిచిపెట్టాలంటూ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ చేసిన ప్రతిపాదనకు ఐరాసలోని 90 సభ్యదేశాలు మద్దతు పలికాయి. ఆ దేశం మండలిలో ప్రవేశపెట్టిన ఆ తీర్మానానికి మొత్తం 15 దేశాలకు గాను 13 దేశాల ప్రతినిధులు అనుకూలంగా ఓటేశారు. మరో శాశ్వత సభ్యదేశం బ్రిటన్ ఓటింగ్‌లో పాల్గొనలేదు. గాజాలో మానవతా సంక్షోభ నివారణ నిమిత్తం ఇటీవల ఐరాస చీఫ్ ఆంటోనియో గుటెరస్ అసాధారణ అధికారాన్ని ఉపయోగించారు. తక్షణమే మానవతా కోణంలో కాల్పుల విరమణ జరగాలని, పౌరుల రక్షణ కోసం, అత్యవసర సాయం అందజేయడానికి అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్నీ వినియోగించుకోవాలని మండలి దేశాలకు గుటెరస్ పిలుపునిచ్చారు. యూఎన్ ఛార్టర్‌లోని ఆర్టికల్ 99 కింద ప్రత్యేక అధికారంతో అంతర్జాతీయంగా ఆందోళనలను కలిగించే పరిస్థితుల్లో భద్రతా మండలిని సమావేశపరచవచ్చు. దీనిలో భాగంగా సమావేశమైన మండలిలో యూఏఈ తీర్మానంపై ఓటింగ్ జరిగింది. మండలిలో శాశ్వత సభ్య దేశమైన అమెరికా తన వీటో అధికారంతో ఆ తీర్మానాన్ని అడ్డుకుంది. అమెరికా, ఇజ్రాయెల్ దేశాలు కాల్పుల విరమణను గట్టిగా వ్యతిరేకిస్తున్నాయి. అది హమాస్ పుంజుకునేందుకు ఉపయోగపడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఆ దేశ ప్రతినిధి రాబర్ట్ వుడ్ మండలిలో మాట్లాడుతూ.. 'ఈ తీర్మానం వల్ల క్షేత్రస్థాయిలో ఎలాంటి ప్రభావం ఉండదు. ఇజ్రాయెల్, పాలస్తీనా ప్రజలు శాంతి, భద్రతల మధ్య జీవించాలని అమెరికా బలంగా కోరుకుంటోంది. అయితే, అస్థిరమైన కాల్పుల విరమణకు అంగీకరిస్తే హమాస్ మరో యుద్ధానికి ప్రణాళిక రచిస్తుంది'అని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ముసాయిదాలో సవరణలు చేయాలని అమెరికా అంటోంది. మండలిలో తీర్మానాన్ని అమెరికా అడ్డుకోవడంపై యూఏఈ రాయబారి మహ్మద్ అబుషాహబ్ విచారం వ్యక్తం చేశారు.



సంకల్ప యాత్ర ప్రారంభం

విజయవాడ రూరల్: రాయనపాడులో శనివారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రారంభించారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: సాగర్ నీటి మట్టం శనివారం 522.30 అడుగుల వద్ద ఉంది. ప్రధాన జల విద్యుత్ కేంద్రానికి 23,030 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీకి 1,350 విడుదల చేస్తున్నారు.



కనులపండువగా దీపోత్సవం

నాగాయలంక: శ్రీపార్వతీ సమేత, కన్యకా పరమేశ్వరీ సమన్విత శ్రీనగరేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం రాత్రి సహస్ర కార్తిక దీపోత్సవం కనుల పండువగా నిర్వహించారు.

న్యూస్‌రీల్

కేయూ అంతర కళాశాలల ఖోఖో విజేత పీబీ సిద్ధార్థ



పీబీ సిద్ధార్థ ఖోఖో జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న దృశ్యం

విజయవాడ స్పోర్ట్స్: కృష్ణా యూనివర్సిటీ అంతర కళాశాలల పురుషుల ఖోఖో పోటీల్లో పీబీ సిద్ధార్థ ఆర్ట్స్, సైన్స్ కాలేజీ విజేతగా నిలిచింది. విజయవాడలోని పీబీ సిద్ధార్థ కాలేజీలో రెండు రోజులుగా జరుగుతున్న పోటీలు శనివారం ముగిశాయి. మధ్యాహ్నం హోరాహోరీగా జరిగిన ఫైనల్స్‌లో ఏఎన్ఆర్ కాలేజీ (గుడివాడ) జట్టును పీబీ సిద్ధార్థ జట్టు ఓడించి ప్రథమ బహుమతి సాధించింది. రెండో స్థానంలో ఏఎన్ఆర్ కాలేజీ నిలవగా, మూడో స్థానాన్ని ఆంధ్రా లయోల కాలేజీ(విజయవాడ), ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అవనిగడ్డ) జట్లు దక్కించుకున్నాయి. పీబీ సిద్ధార్థ కాలేజీ వ్యాయామ అధ్యాపకుడు ఎ.చినబాబు పర్యవేక్షణలో పోటీలు జరిగాయి. విజేత జట్లకు పీబీ సిద్ధార్థ కాలేజీ డైరెక్టర్ వేమూరి బాబూరావు, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ సీహెచ్ వెంకటేశ్వర్లు బహుమతులు అందజేశారు.

మాస్టర్ అథ్లెటిక్స్ రాష్ట్ర పోటీల్లో జిల్లాకు 29 పతకాలు



రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులు

విజయవాడస్పోర్ట్స్: మాస్టర్ అథ్లెటిక్స్ 42వ రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉమ్మడి కృష్ణాజిల్లా మాస్టర్ అథ్లెట్స్ శనివారం 29 పతకాలు కైవసం చేసుకున్నట్లు కృష్ణాజిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి జి.వి.ప్రసాదరావు తెలిపారు. ఈ నెల 8వ తేదీన తిరుపతిలో ప్రారంభమైన ఈ పోటీలు 10వ తేదీ ఆదివారం ముగుస్తాయన్నారు. రెండో రోజు శనివారం సాయంత్రానికి రన్నింగ్, హ్యామర్ త్రో, స్విమ్మింగ్, హర్డిల్స్ తదితర విభాగాల్లో జిల్లా అథ్లెట్లు పతకాలు సాధించినట్లు చెప్పారు. ఆదివారం కొనసాగే పోటీల్లో జిల్లాకు మరికొన్ని పతకాలు దక్కే అవకాశం ఉందన్నారు.

15 మంది చిన్నారులకు ఉచిత గుండె ఆపరేషన్లు



గుండె సర్జరీలు చేయించుకున్న చిన్నారులతో వైద్యుల బృందం

లబ్బీపేట(విజయవాడతూర్పు): అత్యంత క్లిష్టతరమైన గుండె సమస్యలతో బాధపడుతున్న 15 మంది చిన్నారులకు విజయవాడ ఆంధ్రా హాస్పిటల్స్‌లో ఉచితంగా ఆపరేషన్లు చేసినట్లు ఆస్పత్రి పీడియాట్రిక్ చీఫ్ డాక్టర్ పీవీ రామారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రా హార్ట్ అండ్ బ్రెయిన్ ఇన్‌స్టిట్యూట్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో శస్త్రచికిత్సల వివరాలు వెల్లడించారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, ఆంధ్రా మదర్ అండ్ చైల్డ్ ట్రస్ట్, హీలింగ్ లిటిల్ హార్ట్స్-యూకే చారిటీ సహకారంతో ఈ నెల 4 నుంచి 9 వరకూ ప్రత్యేక శిబిరం నిర్వహించి 15 మందికి శస్త్రచికిత్సలు నిర్వహించామన్నారు. ఈ చికిత్సలను యూకేకు చెందిన డాక్టర్ సెర్బన్, డాక్టర్ రవీంద్ర, పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్ సౌమ్య, ఆక్టావియా, లీనాలతో పాటు, ఆంధ్రా హాస్పిటల్ గుండె సర్జన్ డాక్టర్ దిలీప్ నిర్వహించారన్నారు. హైదరాబాద్‌కు చెందిన సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ ఎంబీవీ ప్రసాద్ సహకారం అందించారని తెలిపారు. ఇప్పటి వరకూ తమ ఆస్పత్రిలో 2015 నుంచి 3,600 చిన్నారులకు గుండె సర్జరీలు చేశామన్నారు. సమావేశంలో చీఫ్ కార్డియాలజిస్ట్ డాక్టర్ జె.శ్రీమన్నారాయణ, పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ డాక్టర్ కె.విక్రమ్, డాక్టర్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



విజయవాడ ఏపీఐఐసి కాలనీలో నీరు చేరిన పేదల గుడిసెలను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ అదితిసింగ్



కండ్రికలోని వెంచర్లలో మురుగునీరు పారకుండా అడ్డుగా ఉన్న కల్వర్టులను తొలగింపజేస్తున్న వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్



పెదన-గుడివాడ రహదారి పక్కన తడిసిన వరి కంకులను పరిశీలిస్తున్న మంత్రి జోగి రమేష్

సాయం.. శరవేగం

- అన్నదాతకు అండగా ప్రజాప్రతినిధులు, అధికారులు
- ముమ్మరంగా సహాయ చర్యలు
- పొలాల్లో నీరు తొలగింపునకు చర్యలు
- పునరావాస కేంద్రాల్లో వారు తిరిగి స్వస్థలాలకు
- క్షేత్ర స్థాయిలో పంటనష్టం సర్వే



కంకిపాడు మండలం మద్దూరులో ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే పార్థసారథి

సాక్షి ప్రతినిధి,విజయవాడ: మిచాంగ్ తుపాను ప్రభావంతో నష్టపోయిన రైతును ఆదుకోవడానికి ప్రభుత్వం శరవేగంగా చర్యలు తీసుకుంది. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో అధికార యంత్రాంగం సహాయ చర్యలు ముమ్మరం చేసింది. క్షేత్ర స్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు ఇస్తూ నష్ట నివారణకు కృషి చేశారు. ప్రజాప్రతినిధులు వారి వారి నియోజకవర్గాల్లో పంట పొలాలను పరిశీలించి అధైర్యపడొద్దు.. ఆదుకుంటామంటూ రైతుకు భరోసా ఇచ్చారు. తుపాను ముందు నుంచే జిల్లాలో అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. దీంతో ప్రాణ, పంట నష్టం నివారించగలిగారు.

ఇళ్లకు చేరుకున్న తుపాను బాధితులు

లంక, లోతట్టు ప్రాంతాల్లోని 1,234 మందికి 67 పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం కల్పించారు. పునరావాస కేంద్రాల్లో అన్ని వసతులతో, చక్కటి భోజనం ఏర్పాటు చేశారు. తిరిగి ఇంటికి వెళ్లే సమయంలో కుటుంబానికి రూ.2,500 ఆర్థిక సాయం, నిత్యావసర వస్తువులు అందించారు. పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్నవారికి మొత్తం రూ.23,60,500 సాయం చేశారు. పాక్షిక, పూర్తిగా ధ్వంసమైన ఇళ్లకు రూ.19.75 లక్షలు అందజేశారు.

సర్వేకు సన్నాహాలు

కృష్ణాజిల్లాలో 2.71 లక్షల ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా వేశారు. పొలాల్లోకి నీరు వెళ్లిన వెంటనే క్షేత్ర స్థాయిలో పంట నష్టం సర్వే చేయడానికి గ్రామాల్లో అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

ధాన్యం తరలింపునకు చర్యలు

ధాన్యం తరలించడానికి వాహనాల కొరత తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. ఆర్బీకేల నుంచే కాంట్రాక్టర్ల ద్వారా జీపీఎస్ పరికరాలు అమర్చిన వాహనాల్లో ధాన్యం తరలిస్తున్నారు.

పంట సంరక్షణలో నిమగ్నం

కోసిన వరి పనలు నీట మునిగాయి. పొలాల్లోని వాన నీటిని తొలగించి, పంట సంరక్షణ చర్యల్లో రైతులు నిమగ్నమయ్యారు. జిల్లా యంత్రాంగం పొలాల్లో నీరు బయటకు వెళ్లే విధంగా అన్‌నోటిఫైడ్ డ్రెయిన్‌ల్లోనూ తూటికాడ, పూడిక యుద్ధప్రాతిపదికన తొలగిస్తున్నారు. కృష్ణాజిల్లాలో 40 హెక్టార్లలో ఉన్న నీటిని ఉపాధి కూలీలు, యంత్రాల ద్వారా తొలగించారు. దీంతో పొలాల్లో నీరు తగ్గుముఖం పట్టిందని రైతులు చెబుతున్నారు. గ్రామాల్లో విద్యుత్ సరఫరాను ఆ శాఖ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించారు.

ప్రజాప్రతినిధుల భరోసా

అధికార యంత్రాంగంతో పాటు గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్, పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, ఎంపీ బాలశౌరి, ప్రభుత్వ విప్ ఉదయభాను ఎమ్మెల్యేలు కొలుసు పార్థసారథి, సింహాద్రి రమేష్, కైలే అనిల్‌కుమార్, కొడాలి నాని, వసంత కృష్ణప్రసాద్, మొండితోక జగన్‌మోహనరావు, రక్షణనిధి, మచిలీపట్నం నియోజక వర్గ ఇన్‌చార్జి పేర్ని కిట్టు గ్రామాల్లో రైతులతో మమేకమయ్యారు. ధాన్యం రవాణాతో పాటు, రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులను, అధికారులతో సమన్వయం చేసుకుంటూ, పరిష్కరిస్తూ వారిలో ధైర్యం నింపారు. నీట మునిగిన పొలాల్లో సైతం పరిశీలించి, ఆందోళన చెందవద్దని, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

బాగా చూసుకున్నారు



తుపాను పునరావాస కేంద్రంలో బాగా చూసుకున్నారు. రెండు రోజులు మంచి భోజనం పెట్టారు. మా ఇంట్లో కూడా అంత మంచి భోజనం తినలేదు. ఇంటికి వచ్చేటప్పుడు డబ్బులు, బంగాళదుంపలు, కంది పప్పు, ఉల్లిపాయలు, గోధుమపిండి, సరుకులు ఇచ్చి పంపించారు.

– చెట్టు పార్వతి, మోపిదేవి

రైతన్నల వెన్నంటే...

తుపాను రాక ముందు నుంచే కోత కోసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించారు. ఇందులో కృష్ణా కలెక్టర్ రాజాబాబు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, రెండు జిల్లాల జాయింట్ కలెక్టర్లు అపరాజితాసింగ్, డాక్టర్ సంపత్‌కుమార్ మండల స్థాయిలో సిబ్బందిని అప్రమత్తం చేసి, నిరంతరం మిల్లులకు ధాన్యం తరలించడానికి చర్యలు తీసుకున్నారు. ధాన్యం రవాణాకు వాహనాలు, సంచుల కొరత లేకుండా చేశారు.

వలంటీర్ల సేవలు

గ్రామాల్లో ముఖ్యంగా వలంటీర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది వెన్నంటి ఉండి సహాయ చర్యల్లో పాల్గొన్నారు. ప్రధానంగా అవనిగడ్డ నియోజక వర్గంలో కలెక్టర్ రాజాబాబు, జిల్లా ఎస్పీ జాషువా రాత్రి వేళల్లో సైతం గ్రామాల్లో తిరుగుతూ పునరావాస కేంద్రాలకు ప్రజలను తరలించడంలో ప్రధాన పాత్ర పోషించారు.

హోరాహోరీగా వాలీబాల్ ఇన్విటేషన్ టోర్నీ



విజయవాడస్పోర్ట్స్: మహాత్మా కల్చరల్ ఫ్రెండ్స్ (ఎంసీఎఫ్) అసోసియేషన్ నిర్వహిస్తున్న సూరెడ్డి సత్యనారాయణ మెమోరియల్ వాలీబాల్ రాష్ట్ర స్థాయి ఇన్విటేషన్ పురుషుల టోర్నీ రెండో రోజు హోరాహోరీగా జరిగింది. పటమటలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్‌స్టేడియంలో జరుగుతున్న ఈ టోర్నీకి విశాఖ, తూర్పు, పశ్చిమగోదావరి, కృష్ణా, ప్రకాశం జిల్లాల జట్లు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. శనివారం జరిగిన మ్యాచ్‌లలో పశ్చిమగోదారి జట్టుపై కృష్ణా(ఎంసీఎఫ్) జట్టు 2-1 తేడాతో, తూర్పుగోదావరి జట్టుపై విశాఖ జట్టు 3-1, తూర్పుగోదావరి జట్టుపై కృష్ణా(ఎంసీఎఫ్) జట్టు 3-2 తేడాతో గెలుపొందాయి. కృష్ణా(ఎంసీఎఫ్) జట్టులోని దుర్గాప్రసాద్, ఎ.రామ్మోహన్‌చౌదరి, తూర్పుగోదావరి జట్టులోని శివ అద్భుతమైన క్రీడానైపుణ్యాన్ని ప్రదర్శించారు.

ఈత పోటీల్లో పతకాల పంట



పెనమలూరు: జేఎన్‌టీయూకే ఇంటర్ కాలేజీ ఈత పోటీల్లో కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు పతకాల పంట పండించారు. ఇటీవల నరసరావుపేటలో జరిగిన జేఎన్‌టీయూ ఈత పోటీల్లో ఐదుగురు విద్యార్థులు ఆయా విభాగాల్లో విజేతలుగా నిలిచారు. 50, 100, 200 మీటర్ల బ్యాక్ స్ట్రోక్, 50, 100, 200, 800 మీటర్ల ఫ్రీస్టైల్, 50, 100, 200 మీటర్ల బ్రెస్టు స్ట్రోక్ విభాగంలో 15 బంగారు, ఏడు రజత, రెండు కాంస్య పతకాలు సాధించి సత్తా చాటారు. ఈ సందర్భంగా కాలేజీలో శనివారం పతకాలు సాధించిన విద్యార్థులు జి.శశివర్ధన్, సీహెచ్.మౌనిక, ఎస్.కీర్తన, ఎం.దేవీదుర్గసుదీక్ష, ఆర్.గిరీష్‌కుమార్‌ను ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.వి.రత్నప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ పోతిన రఘు అభినందించారు.

సైబర్ వల.. జేబులు గుల్ల

- ఇంటి నుంచే సంపాదన పేరుతో నిరుద్యోగులకు వల
- వాట్సాప్, టెలిగ్రాం చాటింగ్‌తో ముగ్గులోకి దించుతున్న వైనం
- మోసమని గుర్తించక రూ.లక్షల్లో నష్టపోతున్న బాధితులు

విజయవాడ స్పోర్ట్స్: 'విజయవాడ సూర్యారావుపేటకు చెందిన యువకుడు పీజీ పూర్తి చేసి ఓ ప్రయివేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. సొంతగా వ్యాపారం చేయాలన్నది అతని కల. 'ఇంట్లో కూర్చుని వ్యాపారం చేసి నెలనెలా రూ.లక్షల్లో సంపాదించొచ్చు' అంటూ వాట్సాప్‌లో వచ్చిన మెసేజ్ అతడిని ఆకట్టుకుంది. మెసేజ్ పంపిన వారితో చాటింగ్‌లో పరిచయం పెంచుకున్నాడు. 'కొన్ని వెబ్ లింక్‌లు ఓపెన్ చేసి టాస్క్‌లు పూర్తి చేస్తే వెంటనే నగదు మీ బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని' సైబర్ నేరగాళ్లు అతడిని నమ్మించారు. రిజిస్ట్రేషన్‌కు కొంత నగదు చెల్లించి తొలి రెండు టాస్క్‌లు పూర్తి చేయగానే నగదు చెల్లించారు. ఆ తరువాత ఆ యువకుడు మరింత ఉత్సాహంతో కొత్త టాస్క్‌లు కొని పూర్తి చేశాక అతని వ్యాలెట్‌లో డబ్బు కనిపించినా విత్‌డ్రా కాకపోవడంతో సదరు వ్యక్తులను వాట్సాప్, టెలిగ్రాం చాటింగ్‌తో సంప్రదించాడు. 'ఏదో ఎర్రర్ వస్తుంది.. మీరు ఆగకుండా టాస్క్‌లు పూర్తి చేయండి.. నగదు ఎక్కడికీ పోదు' అని నేరగాళ్లు నమ్మించారు. వారిని నమ్మి విడతల వారీగా రూ.80 లక్షలు చెల్లించాక మోసపోయానని గుర్తించిన యువకుడు విజయవాడ సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి, సైబర్ నేరస్తుల బ్యాంక్ ఖాతాను ఫ్రీజ్ చేశారు.



మోసం చేసేది ఇలా..

సైబర్ నేరగాళ్లు బ్యాంక్ ఓటీపీతో మోసాలకు తోడు టెలిగ్రాం, వాట్సాప్‌ల సాయంతో ఉద్యోగ, వ్యాపార ప్రకటనతో నిరుద్యోగులు, చిరుద్యోగులు, మధ్యతరహా వ్యాపారులను బురిడీ కొట్టిస్తున్నారు. పలు మార్గాల ద్వారా ప్రజల ఫోన్ నంబర్లను సేకరిస్తున్న నేరగాళ్లు ముందుగా వాట్సాప్/టెలిగ్రాంలో ఆకర్షణీయమైన మెసేజ్ పంపుతారు. ఇంట్లో కూర్చుని, ఖాళీ సమయంలో పని చేస్తే కుటుంబ ఖర్చులకైనా వస్తాయన్న ఆశతో ఉన్న వారిని సైబర్‌నేరగాళ్లు చాటింగ్‌తో ముగ్గులోకి దింపుతారు. చాటింగ్‌కు నంబర్లు కనిపించని టెలిగ్రాం యాప్‌నే నేరగాళ్లు ఉపయోగిస్తారు. వర్క్ ఎలా చెయ్యాలి, ఇన్‌స్టా, ఫేస్‌బుక్, యూ ట్యూబ్ వీడియోలకు ఎలా లైక్‌లు కొట్టాలి, ఎలా షేర్ చేయాలి, ఆ తరువాత ఎంత డబ్బు వస్తుంది.. అనే విషయాలను చాటింగ్‌లోనే వివరిస్తారు. మచ్చుకు కొన్ని వీడియోలను వాళ్లే పంపించి టాస్క్‌లు ఇస్తారు. నమ్మించేందుకు తొలి రోజే కొంత నగదును వారి బ్యాంక్ ఖాతాలో వేస్తారు. రెండో రోజూ కొన్ని టాస్క్‌లు ఇచ్చి నగదు చెల్లిస్తారు. ఆ తరువాత నుంచి ఎక్కువ డబ్బు సంపాదించాలంటే పేరున్న కంపెనీలు ఆన్‌లైన్‌లో విక్రయించే వస్తువులకు రేటింగ్ ఇవ్వాలని, ఈ పని రిజిస్ట్రేషన్ కోసం రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు చెల్లించాల్సి ఉంటుందని చెబుతారు. వెబ్‌సైట్ వాలెట్‌లో డిపాజిట్ సొమ్ము, ప్రాఫిట్, విత్‌డ్రా వివరాలు నిత్యం స్క్రీన్‌పై కనపడుతూనే ఉంటాయని నమ్మబలుకుతారు. సొమ్ము డిపాజిట్ చేసి టాస్క్‌లో దిగిన తరువాత.. చెల్లించిన సొమ్ముకు రూ.2 వేల నుంచి రూ.3 వేలు కలిపి ప్రాఫిట్ బాక్స్‌లో చూపిస్తారు. అయితే ఆ డబ్బు విత్‌డ్రా అవ్వదు. ఆ డబ్బు విత్‌డ్రా చేసుకోవాలంటే మరి కొంత నగదు చెల్లించి రెండో టాస్క్ పూర్తి చేయాలని నమ్మిస్తారు. ప్రాఫిట్ బాక్స్‌లో ఉన్న నగదు కంటే డిపాజిట్ చేయాల్సిన నగదును తక్కువగానే చెబుతారు. ప్రాఫిట్ బాక్స్‌లో ఎక్కువగా ఉన్న నగదును చూస్తూ ఆత్యాశకు పోయి సైబర్ నేరగాళ్లకు బాధితులు నగదు చెల్లిస్తూనే ఉంటారు. అవతలి వ్యక్తి మాయగాడని తెలుసుకునే లోపు రూ.లక్షల్లో మోసపోతారు. ఆ తరువాత పోలీసులను ఆశ్రయిస్తున్నారు.

పెరుగుతున్న మోసాలు




సైబర్ నేరాలు పెరుగుతున్నాయి. నెలకు పది నుంచి 15 కేసులు నమోదు చేస్తున్నాం. ఇటీవల ఓ యువతి రూ.10 లక్షలు పోగొట్టుకుని ఫిర్యాదు చేసింది. సులువుగా డబ్బులు వస్తాయనే ఆశతోనే ప్రజలు మోసపోతున్నారు. ఉద్యోగం ఇచ్చే వ్యక్తి నెలకు జీతం ఇస్తాడే కానీ మన నుంచి ముందుగా డబ్బులు తీసుకోడనే విషయాన్ని ప్రజలు గ్రహించాలి. ఎన్టీఆర్ జిల్లా పోలీస్‌కమిషనర్ టి.కె.రాణా ఆదేశాలతో ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.

– ఎల్.రాజవర్ష, ఎస్ఐ, సైబర్ క్రైం పోలీస్‌స్టేషన్, విజయవాడ

12న మినీ జాబ్‌మేళా

మచిలీపట్నంటౌన్: ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ, కృష్ణా జిల్లా ఉపాధి కల్పనశాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన మచిలీపట్నంలో మినీ జాబ్‌మేళా నిర్వహిస్తామని జిల్లా ఉపాధి కల్పనాధికారి డి.విక్టర్‌బాబు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం పది గంటలకు స్థానిక నోబుల్ కళాశాల ఎదురుగా ఉన్న జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆవరణలో జాబ్‌మేళా జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు హాజరుకావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 99664 89796 సెల్ నంబరులో సంప్రదించాలని కోరారు.

నేత్రపర్వం.. కార్తిక దీపోత్సవం





విజయవాడ కల్చరల్: విజయవాడ దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత కళాశాల ప్రాంగణం శనివారం రాత్రి కార్తీక దీపాల వెలుగుతో కాంతులీనింది. శివ నామ స్మరణతో కళాశాల పరిసరాలు ధ్వనించాయి. శత సహస్ర దీపార్చన సేవా మండలి ఆధ్వర్యంలో లక్ష దీపార్చన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. 15 ఏళ్లుగా ఈ కార్తీక దీపోత్సవాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తునట్లు నిర్వాహకుడు నాగలింగం శివాజీ తెలిపారు.

లోక్ అదాలత్‌లో 3,085 కేసుల పరిష్కారం



కక్షిదారుడికి చెక్కు అందజేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక

చిలకలపూడి(మచిలీపట్నం): జాతీయ లోక్‌అదాలత్ ద్వారా కక్షిదారుల కేసులు సత్వరం పరిష్కారమవుతాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శనివారం 42 బెంచ్‌ల ద్వారా నిర్వహించిన లోక్‌అదాలత్‌లో 3,085 కేసులను పరిష్కరించామని పేర్కొన్నారు. 2,403 క్రిమినల్ కేసులు, 162 సివిల్ కేసులు, 204 చెక్‌బౌన్స్ కేసులు, 70 మోటారు వాహన ప్రమాద క్లయిమ్‌లు పరిష్కరించామని వివరించారు. బాధితులకు రూ.4 కోట్ల నష్టపరిహారాన్ని ఇచ్చేందుకు ఇన్సూరెన్స్ కంపెనీలు అంగీకరించాయని తెలిపారు. 246 ప్రీలిటిగేషన్ కేసులను పరిష్కరించి అవార్డులు అందజేసినట్లు న్యాయమూర్తి పేర్కొన్నారు. ఈ కేసులు కాకుండా 11,483 పెట్టీ కేసులను కూడా పరిష్కరించామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరో అదనపు జిల్లా జడ్జి చినబాబు, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి.రామకృష్ణయ్య పాల్గొన్నారు.

క్లుప్తంగా

కారు బోల్తా.. తప్పిన ప్రమాదం

ఉంగుటూరు: చెన్నై – కోల్‌కతా జాతీయ రహదారిపై శనివారం ఉదయం చిన్న అవుటపల్లి వద్ద తృటిలో పెనుప్రమాదం తప్పింది. సేకరించిన వివరాల ప్రకారం గన్నవరం మండలం చిన్న అవుటపల్లిలో పిన్నమనేని సిద్ధార్థ ఆస్పత్రి వద్ద ఏలూరు నుంచి విజయవాడ వేగంగా వెళుతున్న కారు బైక్‌ను తప్పించే ప్రయత్నంలో అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని బోల్తాపడింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులకు స్వల్పగాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఆత్కూరు ఎస్‌ఐ సూర్య శ్రీనివాస్ సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. ఈ ఘటనపై ఎలాంటి కేసు నమోదు కాలేదు.

కృష్ణానదిలో కొట్టుకువచ్చిన మృతదేహం

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): కృష్ణానదిలో ప్రకాశం బ్యారేజీ వద్ద మృతదేహం కొట్టుకువచ్చిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. ప్రకాశం బ్యారేజీ వద్ద శనివారం ఉదయం 9 గంటల సమయంలో మృతదేహం కొట్టుకువచ్చింది. ఆ సమయంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న ఇరిగేషన్ సిబ్బంది బొమ్మ వెంకటనారాయణ పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. దీంతో మృతదేహాన్ని ఎస్డీఆర్‌ఎఫ్ సిబ్బంది బయటకు తీశారు. మృతుడి వద్ద లభ్యమైన ఆధారాల ప్రకారం అతను విద్యాధరపురానికి చెందిన గడ్డం జాన్‌కుమార్(36)గా గుర్తించారు. ఇటీవల మృతుడి కుటుంబ సభ్యులు ఇద్దరు మృతి చెందటం, జాన్‌కుమార్‌కు వివాహం కాకపోవటంతో మానసికంగా బాధపడుతున్నాడని అతని బంధువులు పోలీసులకు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చిట్టి గుండెకు భరోసా ఆరోగ్యశ్రీ

- పుట్టుకతో చిన్నారుల్లో గుండె సమస్యలు
- సర్జరీకి రూ. 7 లక్షల వరకు ఖర్చు
- ఆరోగ్యశ్రీలో ఉచితంగా శస్త్రచికిత్సలు



లబ్బీపేట(విజయవాడతూర్పు): పండంటి బిడ్డ పుట్టగానే ఆ తల్లిదండ్రుల ఆనందానికి అవధులుండవు. ఆరు నెలల వయస్సులో ఆ చిన్నారి ముసిముసి నవ్వులు చూసి మురిసిపోతుంటారు. ఆ వయస్సులో అనారోగ్యానికి గురైన చిన్నారిని ఆస్పత్రికి తీసుకెళ్తే వైద్యులు గుండెలో రంధ్రం ఉందని చెప్పే పిడుగులాంటి వార్త వారి గుండెల్ని పిండేస్తుంది. డబ్బులున్న వారైతే పర్వాలేదు. కార్పొరేట్ ఆస్పత్రులకు వెళ్లి రూ.లక్షలు వెచ్చించి వైద్యం చేయించుకోగలరు. కానీ దినసరి కూలీల బిడ్డల పరిస్థితి ఏమిటి. అలాంటి వారికి డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం అభయం ఇస్తోంది. రూపాయి ఖర్చు లేకుండా ఉచితంగా శస్త్రచికిత్సలు చేయించుకోవచ్చుననే భరోసా కల్పిస్తోంది. ఆ భరోసానే నేడు ఎంతో మంది గుండె లోపాలతో పుట్టిన చిన్నారులకు పునర్జన్మను ప్రసాదిస్తుంది.

1500 మందికిపైగా..

గత నాలుగున్నరేళ్లలో విజయవాడలోని ఆస్పత్రిలో ఆరోగ్య శ్రీ పథకంలో 1500 మందికిపైగా గుండె శస్త్రచికిత్సలు ఉచితంగా నిర్వహించారు. ఇక్కడ ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నట్లు తెలిసిన తల్లిదండ్రులు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి చిన్నారులను తీసుకు వచ్చి శస్త్రచికిత్సలు చేయించుకుంటున్నారు. నిరుపేద చిన్నారులకు ఉచితంగా గుండె శస్త్రచికిత్సలు చేయడంతో వైద్యులు,ప్రభుత్వానికి జీవితాంతం రుణపడి ఉంటామంటున్నారు. ఎంతో క్లిష్టతరమైన శస్త్రచికిత్సలను సైతం రూపాయి ఖర్చు లేకుండా పూర్తి ఉచితంగా చేస్తుండటంతో నిరుపేద తల్లిదండ్రులు ఆనందంగా వ్యక్తం చేస్తున్నారు. వారి మాటల్లోనే...

ప్రభుత్వానికి రుణపడి ఉంటాం..



మాది బాపట్ల జిల్లాలోని అమృతలూరు. మా అమ్మాయి నవ్యకు ఐదేళ్లు. పుట్టిన 11 నెలలకు గుండెలో లోపం ఉందని చెప్పారు. సర్జరీకి రూ.5 లక్షల వరకూ ఖర్చు అవుతుందన్నారు. మేము వ్యవసాయ కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తుంటాం. గుండెలో రంధ్రంతో పాటు, ఊపిరితిత్తులకు వెళ్లే రక్తనాళం మూసుకోవడం, మరో రెండు సమస్యలు ఉన్నాయన్నారు. విజయవాడ ఆస్పత్రికి వచ్చాం. ఎలాంటి ఖర్చు లేకుండా ఆరోగ్యశ్రీ కార్డుపై ఉచితంగా సర్జరీ చేశారు. జగనన్న ప్రభుత్వానికి, వైద్యులకు ఎప్పుడూ రుణపడి ఉంటాం. – విజయశ్రీ(నవ్య తల్లి) అమృతలూరు, బాపట్ల జిల్లా

రూ.5 లక్షలు అవుతుందన్నారు..



మాది కాకినాడ జిల్లా చేబ్రోలు. ఆ అబ్బాయి వయస్సు ఏడాదిన్నర. ఏడు నెలల వయస్సులో అనారోగ్యం చేస్తే డాక్టర్ వద్దకు తీసుకెళ్లాం. పరీక్షించి గుండెలో రంధ్రం ఉందని చెప్పారు. రూ.5 లక్షల వరకూ ఖర్చు అవుతుందన్నారు. వ్యవసాయ కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తుంటాం. విజయవాడలో ఆరోగ్యశ్రీలో పిల్లలకు శస్త్ర చికిత్సలు చేస్తున్నారని తెలిసి ఇక్కడకు వచ్చాం. పూర్తి ఉచితంగా గుండె ఆపరేషన్ చేశారు. ఇప్పుడు ఆరోగ్యంగా ఉన్నాడు. చాలా సంతోషంగా ఉంది. – సింహాచలం(మహర్షి తల్లి) చేబ్రోలు, కాకినాడ జిల్లా

అనుమానాస్పద స్థితిలో వలస కూలీ మృతి

ఉంగుటూరు: ఆత్కూరు – పొణుకుమాడు ప్రధాన రహదారి పంటకాలువలో అనుమానాస్పద స్థితిలో వ్యవసాయ వలస కూలీ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అల్లూరి సీతారామరాజు జిల్లా దుమ్రిగూడ మండలం టిక్కిలిబెడ్డ గ్రామానికి చెందిన కొర్రా రమేష్(43) వరికోతలు కోసేందుకు తన బంధువులు 30 మందితో కలిసి ఉంగుటూరు మండలం పొణుకుమాడులోని చింతల వెంకటేశ్వరరావు ఇంటికి ఈ నెల 3న కూలీకి వచ్చారు. అయితే అప్పటి నుంచి తుఫాన్ కావడంతో అక్కడే ఉంటున్నారు. మరుసటి రోజు నుంచి మతిస్థిమితం లేకుండా ప్రవర్తించాడు. 5వ తేదీ ఉదయం చూస్తే రమేష్ కనిపించలేదు. తోటి కూలీలు పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. శుక్రవారం రమేష్ పంట కాలువలో శవమై తేలాడు. అనుమానాస్పద మృతిగా ఎస్‌ఐ సూర్యశ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, ముగ్గురు సంతానం ఉన్నారు.

సంక్రాంతి పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

మధురానగర్(విజయవాడసెంట్రల్): ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ప్రతిభ ఉండి గుర్తింపు లేని సేవాతత్పరులు, ఉద్యోగులను గుర్తించి సర్వేజనాః సుఖినోభవంతు సామాజిక, సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యాన సంక్రాంతి విశిష్ట ప్రతిభ పురస్కారాలు అందజేస్తున్నట్లు సంస్థ స్థాపక అధ్యక్షుడు డాక్టర్ నారాయణ మాష్టారు శనివారం తెలిపారు. ఈ నెల 25వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 96523 47207 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బీభత్సం

గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం): 65వ నంబర్ జాతీయ రహదారిపై గుంటుపల్లి వద్ద ఓ ప్రైవేట్ బస్సు శనివారం రాత్రి బీభత్సం సృష్టించింది. రెండు కార్లను ఢీ కొట్టి అంతటితో ఆగకుండా మరో రెండు బైకుల పైకి బస్సు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో బైకులు నుజ్జునుజ్జు అయ్యాయి. దీంతో గుంటుపల్లి రైల్వే వ్యాగన్ వర్క్‌షాపు సెంటర్‌లో భయానక వాతావరణం నెలకొంది. ఓ కారులో ఉన్న ఇద్దరు రైల్వే ఉద్యోగుల్లో ఒక మహిళకు కాలు విరిగింది. మరో వ్యక్తి గాయపడటంతో ఇద్దరినీ విజయవాడ రైల్వే వైద్యశాలకు తరలించారు. మరో కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులు స్వల్పంగా గాయపడ్డారు. బైక్‌లపై ఉన్న ఇద్దరిలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడగా, మరో వ్యక్తి స్వల్పంగా గాయపడ్డాడు. ఈ నలుగురిని 108 వాహనంలో గొల్లపూడిలోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చేర్పించారు. ప్రమాదంతో హైవేపై భారీగా ట్రాఫిక్ స్తంభించింది. వెస్ట్‌జోన్ ఏసీపీ హనుమంతరావు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలపై విచారించారు. ఇబ్రహీంపట్నం పోలీసులు వాహనాలను తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కానిస్టేబుల్ బైక్ చోరీ

పెనమలూరు: కానూరులో కానిస్టేబుల్ బైక్ చోరీ జరగటంతో పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పెనమలూరు సీఐ టీవీవీ రామారావు తెలిపిన వివరాల ప్రకారం ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న షేక్.ఆలీ మౌలానా షాహుల్‌హమీద్ ప్రసాదంపాడు కోళ్లఫారం రోడ్డులో నివాసం ఉంటున్నాడు. ఆయన బాబాయి ఆరోగ్యం బాగా లేకపోవటంతో కానూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్చారు. ఈ నెల 8న ఆస్పత్రిలోని ఆయన బాబాయిని చూడటానికి వచ్చి బైక్ ఆస్పత్రి బయట పార్క్ చేశాడు. కొద్ది సమయం తరువాత ఆస్పత్రి బయటకు వచ్చి చూడగా పార్క్ చేసిన బైక్ కనిపించలేదు. బైక్ కోసం వెతికినా ఫలితం లేకపోవటంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్ (SAMB-II), హైదరాబాద్
1వ అంతస్తు, D.No. 3-4-1013/A, 1వ అంతస్తు, CAC, TSRTC బస్‌స్టేషన్, కాచిగూడ, హైదరాబాద్.
టెలిఫోన్: 040-23147100 నుండి 23147107, ఇ-మెయిల్ Id: sbi.18359@sbi.co.in
అధీకృత అధికారి వివరాలు: పేరు: శ్రీ బి. కృష్ణమోహన్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్, ఇ-మెయిల్ ID: sbi.18359@sbi.co.in, Cell No.: + 91 8919574216

అనుబంధం - IV A [రూల్స్ 8 (6) మరియు 9(1) కు నిబంధనలు చూడండి]

ఇ.-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్స్ 8(6) మరియు 9(1)కి నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద బ్యాంకుకు ఛార్జ్‌చేయబడిన /తనఖాపెట్టిన స్థిరాస్తుల అమ్మకం.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టబడిన/ చార్జ్‌చేయబడిన దిగువ వివరించిన స్థిరాస్తులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే అస్తి స్వాధీనంలోకి తీసుకోబడినవి. అవి: 1) మేనేజింగ్ డైరెక్టర్ మెసర్స్ Suncorp లైఫ్ స్టైల్స్ లిమిటెడ్ (SLL), ఆఫీస్: ఇ.నం.6-2-953/A/106 & 107, 1వ అంతస్తు, కృష్ణా ప్లాజా, ఖైరతాబాద్, హైదరాబాద్, 2) శ్రీ నుంకు రమేష్ తండ్రి ఎస్. వెంకటరమణ, ఫ్లాట్ నం.07, ప్రియా కాలనీ, ఫేజ్-I, కాకాగూడ, సికింద్రాబాద్-15, 3) శ్రీ కె.శ్రీనివాస రావు తండ్రి కె. నరసింహారావు, ఫ్లాట్ నం.302, B-II, అల్పైన్ హైట్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్, 4) శ్రీ ఎస్‌హెచ్‌వి కుమార స్వామి తండ్రి శ్రీ వెంకటసుబ్బారావు, ఫ్లాట్ నం.202, సిరిరాజ్ అవెన్యూ, బాలాజీ ఎన్‌క్లేవ్, మల్లికార్జునకాలనీ, ఓల్డ్‌బోయిన్‌పల్లి, సికింద్రాబాద్-011, 5) శ్రీ కె.నరసింహారావు తండ్రి కె. పుల్లారావు, ఫ్లాట్ నం.502, బ్లాక్-2, అల్పైన్ హైట్స్, D.No.6-3-1085/1 & 1089/3, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082 మరియు ఆఫీస్: [illegible]

ఋణగ్రహీత/ గ్యారంటార్లు/తనఖాపెట్టిన వ్యక్తులకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరణ

అస్తి ఐడి: SBIN183592607202
సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, పటమట వద్ద నమోదు కాబడిన రిజిస్టర్డ్ సేల్ డీడ్ నం.4233/2003 తేది:11.12.2003 ప్రకారం శ్రీ యడ్లపల్లి వెంకట శేషారావు తండ్రి లేట్ వై. నారాయణ రావు కు చెంది ఉండి ఆంధ్రప్రదేశ్, ఎన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ, కొత్త అసెస్‌మెంట్ నం.223604 (పాత అసెస్‌మెంట్ నం.26249), కొత్త మున్సిపల్ వార్డ్ నం. 28సి, పటమట వద్ద గల ఏసీ షీట్ రూఫ్ చిన్న షెడ్ కలిగి ఉండి 556.05 చ. గజాలు (రిజిస్టర్డ్ సేల్ డీడ్ ప్రకారం- 562 చ.గజాలు) వాస్తవ విస్తీర్ణం గల నివాస ఫ్లాట్, సర్వే నం.71/2లో నివాస ఇంటి నం.40-12-1 గల అస్తి యావత్తు. సరిహద్దులు: తూర్పు: పటమట లంక బజార్, పశ్చిమం: మానికొండ వెంకటేశ్వరరావు మరియు నారాయణం వెంకట హనుమాచార్యులు యొక్క అస్తి, ఉత్తరం: పినుగ శంకరరావు మరియు శ్రీ కోగంటి బాబురావు యొక్క అస్తి, దక్షిణం: పాత్‌వే ఉమ్మడి హక్కుతో స్వంత బజార్.

రిజర్వు ధర, బయానా మరియు వేలం తేది మరియు సమయం వివరాలు:

క్ర. నం.	వేలం తేది & సమయం	రిజర్వు ధర ఇంతకంటే తక్కువకు అస్తి విక్రయించబడదు (రూ.ల్లో)	బయానా (రూ.ల్లో)	బిడ్ ఇంక్రిమెంట్ (రూ.ల్లో)
1	28.12.2023 ఉ.11:00 గం. నుండి మ.12:00 గం. వరకు	3,60,00,000.00	36,00,000.00	1,00,000.00

బిడ్ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేది: 27.12.2023 సా.05:00 గం. వరకు
అస్తి తనిఖీ తేది మరియు సమయం: ఏ రోజునైనా 27.12.2023 వరకు మ.12:00 గం. నుండి సా.04:00 గం.మధ్య ముందస్తు అపాయింట్‌మెంట్‌తో

బయానా చెల్లింపు: కాగోరు బిడ్డర్లు ఇ-వేలం ప్రక్రియలో పాల్గొనేందుకు https://ibapi.in ఇండియన్ బ్యాంక్స్ ఆక్షన్ ప్రాపర్టీస్ ఇన్ఫర్మేషన్ (IBAPI) పోర్టల్ (https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp) లో తమంతట తాము నమోదు చేసుకోవలసి ఉంటుంది. బిడ్డర్ల రిజిస్ట్రేషన్ కనీసం మూడు పని దినములు పడుతుంది కనుక వేలం తేదీకి తగినంత ముందుగా బిడ్డర్లు తమంతట తాము నమోదు చేసుకోవలసి ఉంటుంది. కాగోరు బిడ్డరు, తమ బ్యాంకు అకౌంట్ ద్వారా IBAPI పోర్టల్‌లోని IBAPI వ్యాలెట్‌కు బయానా డిపాజిట్ దాఖలు చేయవలెను.
తనిఖీ మరియు ఏవేని స్పష్టీకరణల కోసం కాగోరు బిడ్డర్లు అధీకృత అధికారి కమ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీ బి. కృష్ణమోహన్, సెల్ నం. 8919574216 లేదా బ్యాంక్ ఆమోదిత రిజల్యూషన్ ఏజెంట్ మెసర్స్ తిరుమల ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ రికవరీ ఏజెన్సీ వారిని సెల్ నం. 9948739933, 9959416251లో సంప్రదించవచ్చును.
గమనిక: ఇ-వేలం తేదీలోగా బకాయిలు పూర్తిగా తిరిగి చెల్లించకపోతే పైన తెలిపిన తేదీన అస్తి యొక్క ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు సంబంధించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/గ్యారంటార్లకు ఇది నోటీసుగా కూడా ఉంటుంది.
అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్ (a) http://bank.sbi/ www.sbi.co.in (b) https://ibapi.inhttps://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.

లొకేషన్ | IBAPI వెబ్‌సైట్ | ఫోటోస్

తేది: 02.12.2023,
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SAM Branch-II, కాచిగూడ, హైదరాబాద్

సాక్షి సండే క్లాసిఫైడ్స్

AUTO MOBILE

VEHICLE FOR SALE

- Suzuki Dezire ZXI, Petrol + CNG, July 2022 Model, White Colour, Fancy Number for sale Ph: 7981303822,9133061339

AUTOMOTIVE

- Caravan For Sales, Rent, Election Campaign, Events. Contact : 98858 84213, 76759 50509

EDUCATION

- శ్రీనివాస టెక్నికల్ ఎడ్యుకేషన్: 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, M.Com, MBA, MCA ✆ 99493 08940
- ONE SITTING : 10th, 12th, B.A, B.Com, B.Sc, M.Com, MBA, BBA, B.Tech., BCA, Veternery/Fisheries/ Dairy Science. (Eligible for Govt Jobs) Cont ✆ : 73383 76874

REAL ESTATE

- విజయవాడలో సెకండ్ హ్యాండ్ ఇండిపెండెంట్ ఇల్లు 2 BHK బిల్డింగ్స్, డెవలప్మెంట్ సైట్స్ దొరుకును. ✆ 8008975044
- గొల్లపూడి, గుంటూరు రాజధాని పరిసర ప్రాంతాలలో మీ ప్లాట్లు, పొలాలు, కమర్షియల్ బిట్స్ అమ్మదలచిన వారు పూర్తి వివరాలతో సంప్ర: ✆ 83096 51864
- విజయవాడ సిటీలో 287చ॥గ॥ 300గ॥ 450గ॥, 475గ॥, 650గ॥, 1000చ॥గ॥ స్థలాలు కలవు. 2 BHK, 3 BHK అపార్ట్‌మెంట్ ప్లాట్లు కలవు. ✆ 88851 00666
- గుంటూరు చుట్టుపక్కల గోరంట్ల, లాం, నల్లపాడు, JKC రోడ్డు, పెదగొట్టిపాడు, పెదకాకాని, సంగడి, తాళ, కొప్పురావూరు,మంగళగిరి, తాడికొండ, రాజధానిలో అన్ని వెంచర్ ప్లాట్లు కొనబడును. 99487 79955

FLAT FOR SALE

- విజయవాడ మహానాడు రోడ్ లో 3 BHK Apartment 1450 Sq feet plinth / 1950 Sq feet overall & fully furnished & for sale ✆ 9866785588.
- కమర్షియల్‌ట్యాక్స్ కాలనీలో, పెద్దపులిపాకలో, భరోసినగర్‌లో, ఫన్‌టైం క్లబ్ రోడ్లో, బాలాజీ నగర్‌లో, NCB కాలనీలో, 5వ నెం. రోడ్డులో 3 B/R ఫ్లాట్స్ అమ్మకం. సంప్ర: 94900 36239
- For sale, newly built 2 B/R, ready to occupy, Flat with cupboards in Kanuru near Vijaya engineering College. ✆ 94405 26023, 92950 04555

- 2 & 3 BHK డీలక్స్ ఫ్లాట్స్ గృహ ప్రవేశానికి సిద్ధంగా వున్నవి. బందరురోడ్డు, అయ్యప్పనగర్ (శివాజీ రోడ్డు) & తాడిగడపలలో ఫ్లాట్స్ ✆ 89856 50007
- శివపార్వతి ప్రెస్టేజ్ ఎస్టేట్స్: పంటకాలువ రోడ్డు ఆనుకొని తులసీనగర్‌లో 2000, 2200 Sft ఈస్ట్ & నార్త్ ఫేస్ & డబుల్ కార్ పార్కింగ్, Undivided Share 98 చ.గ. ఫ్లాట్స్ అమ్మకం. ✆ 94908 72459
- విజయవాడ, ఫిలింనగర్ కాలనీలో CMR రెసిడెన్సీ నందు ఫ్లాట్ నెం. 501, 3 బెడ్‌రూమ్, ఈస్ట్‌ఫేస్, 2100 అ॥ల డీలక్స్ అపార్ట్‌మెంట్ అమ్మకం. సంప్ర ✆ 90004 01600
- 3 BHK Luxury East Facing Flats (1400 Sft) For Sale @ Indiranaik Nagar 2nd Line, Singh Nagar, Vijayawada. Ph : 96524 64449, 88976 87967
- పటమట RTC కాలనీ 4th లైను విక్రం హాస్పిటల్ ఎదురుగా చావడి రెసిడెన్సీలో 3 BHK ఫ్లాట్ 4th ఫ్లోర్‌లో 4.B రీసేల్ అమ్మకమునకు కలదు. ప్రొజెక్టర్ + 4 Ac/s ధర : 91 లక్షలు. ఫోన్ : 85755 59999
- 2 BHK, 3 BHK అపార్టుమెంట్లు అందుబాటు ధరకే అమ్మకం. విజయవాడ, మంగళగిరి NRI హాస్పిటల్ వెనుక గేటెడ్ ట్రిపుల్ గార్డెన్స్‌నందు కొనదలచిన వారు కాల్ చేయండి. ఫోన్ : 98480 82879

HOUSE FOR SALE

- VJAలో బిల్డింగ్స్, అపార్ట్ మెంట్స్ & నున్నలో మామిడి, జామ, నిమ్మ అధిక ఆదాయం తెచ్చే టేకు మొక్కలతో 25 సెంట్ల ఫామ్ ల్యాండ్స్ అమ్మకం. ఇళ్ల నిర్మాణాలకు పార్ట్‌నర్స్ కావలెను. ✆ 93462 07177
- మచిలీపట్నంలో మల్కాపట్నం నందు D.No. 30-331 House 193 గజాలలో అమ్మకమునకు కలదు ✆ 7382436722, 7674889801, 9440060505
- యనమలకుదురు, తాడిగడప డొంకరోడ్డు, తాడే శ్వరి కాలనీ 33అ॥సిమెంట్ రోడ్డు, 175 చ॥గ॥లో W/F,కవర్డ్స్‌తో న్యూ3 BHK G+1 ఇండిపెండెంట్ హౌస్ అమ్మకం ✆ 8247816275/ 9985789892
- పెనమలూరు వాణి గార్డెన్స్‌లో గేటెడ్ కమ్యూనిటీ, CRDA లే-అవుట్, ఉత్తరం ఫేస్, 140 చ.గ.లలో న్యూ ఇండిపెండెంట్ జి+2 బిల్డింగ్ 2 కార్ల పార్కింగ్, లిఫ్ట్ & బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మకమునకు కలదు. సంప్ర: 93929 35436
- విజయవాడ, పెదపులిపాక మెయిన్ రోడ్డులో 155 గ. ఇండిపెండెంట్ జి+1 హౌస్‌లు, East & West Face గృహప్రవేశానికి సిద్ధముగా అమ్మకమునకు కలవు. ✆ 83318 53086
- VJA అజిత్‌సింగ్‌నగర్ పైపులరోడ్ సెంటర్, అలంకార్ బేకరి వెనుక 66 గజాల S/F ఇండివిడ్యువల్ కొత్త ఇల్లు అమ్మకానికి కలదు. రేటు: 45 లక్షలు. ✆ 99495 88162
- (2 Portions) in 212 Sq. Yards, East facing. Adj lane to Ranga Statue, Opp: Vijayalaxmi Theater, Kankipadu Main Road, Ph: 9704240763/ 9441431467

LEASE

Commercial Complex at MACHILIPATNAM Opp: SBI Koneru Centre Branch, Azad Road. Suitable for Hospitals, Educational Institutions & Business Firms.
Sft : 1st Floor - 4000, 2nd - 4000 & Parking Place - 3000
94408 37530

BUILDING FOR SALE

- 72 లక్షలకే గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న G+1 కారు పార్కింగ్ ఇండివిడ్యువల్ 2 కొత్త బిల్డింగ్స్, ఇందిరానగర్, సింగ్‌నగర్, VJAలో అమ్మకం ✆ 96185 77277

COMMERCIAL BUILDING FOR SALE

- క్రాంబేరోడ్, భవానీపురం యమహా షోరూమ్ ఎదురుగా 180 చ॥గ॥లలో పార్కింగ్ మరియు 3 ఫ్లోర్స్ కమర్షియల్ బిల్డింగ్ అన్ని సౌకర్యములతో అమ్మకం. ఫోన్ : 92464 74409, 92464 76079

LAND FOR SALE

- బాపట్ల జిల్లా, కొరిశపాడు మండలం, దైవాల రావూరు గ్రామంలో గల 8 ఎకరాల వ్యవసాయ భూమి (Agri Land) అమ్మబడును ✆ 99891 57441, 99088 62323
- తాడేపల్లికి అతి సమీపంలో చిర్రావూరు to నూతక్కి (బస్‌రూట్) R&B తారురోడ్డు ఫేసింగ్ గల 2 ఎకరాల 14 సెంట్లు పొలం అమ్మకం. వెంచర్‌కు అనువైనది. డైరెక్ట్ పార్టీస్. ఫోన్ : 93948 44524
- ఊటీలో అగ్రికల్చర్ ల్యాండ్స్ కొనండి మరియు ప్రతి సంవత్సరం ఎకరానికి 10 లక్షలు,ట్యాక్స్ లేని లీజు ఆదాయం పొందండి. www.ootylands.com ఫోన్: 9844131155

PLOT FOR SALE

- మైలవరం: కొత్త వెంచర్ లాంచింగ్ ఆఫర్‌గా ఓపెన్ ప్లాట్స్ 7 లక్షలు, ఇండిపెండెంట్ హౌస్ 22 లక్షలు ఈ ఆఫర్ ఆదివారం ఒకరోజు మాత్రమే ✆ 63031 31721
- విజయవాడ YSR జంక్షన్ 1 టౌన్‌కి దగ్గరలో MSR డెవలపర్స్ వారి వెంచర్‌లో కరెంటు, తారు రోడ్డు సౌకర్యంతో వెస్ట్ బైపాస్ ఆనుకొని గజం 10,999/- ✆ 96767 80839, 96425 51617
- నున్న ఇళ్ళ మధ్యలో షణ్ముఖరెడ్డి కాలనీలో తారు రోడ్, కరెంట్, వాటర్ లైన్‌తో ఇల్లు నిర్మించడానికి సిద్ధంగా ఈస్ట్, వెస్ట్ & కార్నర్ ప్లాట్లు Gh: రూ. 13,000/- కొండేటి రాంబాబు, ✆ 98496 06527
- జి.కొండూరు మెయిన్‌రోడ్ ఫేసింగ్ BSNL టవర్స్ ప్రక్కన 250 చ॥గ॥ తూర్పు ఫేస్ ప్లాట్స్ మరియు గూడవల్లి (మోడల్ డైరీ దగ్గర) N.H.దగ్గరలో తూర్పు ఫేసింగ్ 1000 చ॥గ॥ల ప్లాట్స్ ✆ 94944 03040

స్కూల్ బిల్డింగ్ లీజుకు

తాడేపల్లి గూడెం (W.G) లో 1800 చ॥గ॥లలో నిర్మించిన 30,000 అడుగుల G+3 బిల్డింగ్ + గ్రౌండ్‌తో స్కూల్స్, కాలేజీలు, ఇనిస్టిట్యూషన్‌కు లీజుకు ఇవ్వబడును.
77803 85235

- కానూరు: PVP సిద్ధార్థ కాలేజ్ దగ్గర, శ్యామ్‌రాక్ ఇంటర్నేషనల్ స్కూల్ ఎదురుగా, E/F, 2 BHK (1300 S.Ft) ఫ్లాట్ అన్ని సౌ॥తో 45 లక్షలకే అమ్మకం. 3 సం॥ Old ✆ 98661 49659
- రామవరప్పాడు to పాయకాపురం రోడ్ కొనకళ్ళ స్టీల్ వెనుక 1070గ॥ E/ ఫ్రెండ్స్, రామవరప్పాడు అంకమ్మ గుడి దగ్గర హైవే రోడ్ ఫేస్ 450 గ॥ గుండల ప్రశాంతి కాలనీ 200 గ॥, E/F అమ్మకానికి కలదు. Ch.N. రాజా : 92167 94569

TOLET

- విజయవాడ, జి. ఆటోనగర్, ప్లాట్ నెం. 52, 53, డోర్ నెం. 55-3-24/ఎ, ఎ1, 1వ క్రాస్, 2వ రోడ్డు నందు గల గ్యారేజ్ బాడుగకు ఇవ్వబడును. సంప్ర : 9177101117.
- 3 BHK ఫ్లాట్ 2000 Sft మొగల్‌రాజపురం, PVP స్క్వేర్ దగ్గర, జమునజ్యోతి ఎంపోరియమ్ వెనుక రెసిడెన్సీ/కమర్షియల్స్‌కు అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ ✆ 88858 89922
- క్రీస్తురాజపురం SBI రోడ్, గుండుకోటయ్య వీధిలో A/Cరూములు,ఫ్యామిలీ పోర్షన్లు పూర్తి ఫర్నిచర్‌తో ఆఫీసులకు, ఉద్యోగులకు, వ్యాపారులకు, ఫ్యామిలీస్‌కు నెలవారి అద్దె కొరకు ✆ 83099 04493
- గూడూరు టెలిఫోన్ ఆఫీస్ సెంటర్‌లో కె.డి.సి.సి బ్యాంకు ప్రక్కన, కారు పార్కింగ్‌తో కూడిన డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు అద్దెకు కలదు. సంప్రదించండి. ✆ 9391641788
- 3 Rooms Portion with Varendah,1st Floor is Ready for Rent for Office only. Address: Plot No 67, LIC Colony, 3rd Lane, Opp: ITI College, Vijayawada-520008. Contact: 99856 48272
- Tolet/900 sqft @ ground floor @ VJA Gandhinagar suits well for small banks/ offices. Ph: 8169150437

TO-LET COMMERCIAL

- ఏలూరు రోడ్డు, సీతారామపురం సిగ్నల్స్ దగ్గర, వేముల శ్యామలాదేవి రోడ్డు ఫేస్, 1వ ఫ్లోర్ 2200 Sft & 2nd ఫ్లోర్ 2200 Sft మొత్తంగా / విడివిడిగా అద్దెకు కలదు. ✆ 94941 37826
- కానూరు వృద్ధుల ఆశ్రమం వెనుక రోడ్డులో 6000 Sft గల 2 BHK ఫ్లాట్స్-8 హాస్టల్స్‌కు అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ ✆ 8885 88 99 22, 92 99 35 84 70

BUILDING REPAIRS

- అనుభవం గల సివిల్ ఇంజనీర్స్‌తో మీ బిల్డింగ్ పైన, బిల్డింగ్‌కు ఎలాంటి ప్రాబ్లమ్స్ రాకుండా అందంగా Garden Construction చేయబడును & ఇల్లు రీమోడలింగ్ తక్కువ ఖర్చుతో చేయబడును. ✆ 84949 30841, భానుమూర్తి.

SERVICES

- మీరు పోగొట్టుకున్నా / కాలిన / చిరిగినా /10th, ఇంటర్, డిగ్రీ మొ॥ సర్టిఫికేట్స్ తెప్పించబడును. సర్టిఫికేట్స్ కరెక్షన్ పేరు మార్పిడికి గైడెన్స్. స్టూడెంట్స్ సర్వీస్ సెంటర్, గుంటూరు ✆ 9849185616

BUSINESS OFFER

- మీకు తెలిసిన వంట నైపుణ్యంతో మీ ఇంట్లోనే జీరో కిచెన్ ప్రారంభించి స్థిరమైన ఆదాయాన్ని పొందండి. ఉచిత సెమినార్‌లో పాల్గొనేందుకై మీ సిటీ పేరు వాట్సాప్ చెయ్యండి. 6309527444
- స్త్రీ/పు॥ అన్ని జిల్లాల్లో జన జాగరణ ప్రోగ్రాం "నిర్వహిస్తూ నెలకు రూ. 25000/- ఆపైన ఫిక్స్‌డ్ జీతభత్యాలు పొందండి! ఫోన్: 7013544075, 7386275852

FOR SALE

- 30 లక్షల రూ. విలువ గల రన్నింగ్ కండీషన్లో వున్న పౌడర్ కోటింగ్ ఫర్నిచర్ యూనిట్ (5 లక్షల రూ. విలువగల ఫర్నిచర్‌తో కలిపి) 10 లక్షలకు అమ్మబడును. 98855 64599

జ్యోతిష్యము

- షిర్డీలో వాక్సిద్ధి, మంత్ర సిద్ధి పొందిన పండిట్ సాయి సిద్ధాంతి గారు మీ హస్త రేఖలు, జాతకం, బొటన వేలు ముద్రచూసి మీ భవిష్యత్తు చెప్పబడును. ✆ 91774 59538

OLD AGE HOME

- అమ్మ ఓల్డేజ్ హోమ్ & హోమ్ కేర్ నర్సింగ్ సర్వీసెస్ రిటైర్మెంట్ హోమ్- ప్రశాంతమైన ఇంటి వాతావరణంలో డాక్టర్, నర్సులు, కేర్ టేకర్స్‌తో అన్ని వసతులతో సేవలు. VJA. సంప్ర ✆ 73068 99899

WANTED

- Urgent Requirement of Field Officer to work in Security Agency and Accountant also. Contact : ✆ 8008 545 666
- లేడీ హెల్పర్స్, హిందువు, 40 సం॥ లోపు వారు, 10th పాస్/ఫెయిల్, ప్రైవేట్ షాపు నందు 9.30 to 8.30 pm చేయుటకు కావలెను. జీతం+రూట్‌పాస్, 10,000/- ✆ 93482 88381
- రామకృష్ణ గ్రూప్, (India No.1) న్యూ ఢిల్లీ, ముంబాయి, జైపూర్, కలకత్తా, అహ్మదాబాద్ బ్రాంచీల కొరకు 10th ఆపైన చదివిన 20-30 సం.ల వయస్సు గల వారు క్షమణికేట్ కొరకు , టెలీకాలర్స్/ఆఫ్లైన్లు ట్రైనీ మాత్రమే కావలెను. భో+వ+మంచి జీతం. ఇంటర్వ్యూ విజయవాడ. ✆ 9281452830, 9281452840.
- రామకృష్ణ గ్రూప్, (AP No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, వంట/ ఇంటిపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. ✆ 63010 53690, 96032 03355

- Wanted Tiffin Master (27000+), North Indian Master, Chinese Master, Cashier (12000), Part Time Accountant at Nimra Mess, Ibrahimpatnam, Vijayawada ✆ 92992 51799
- ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు లేడీ కంప్యూటర్ ఆపరేటర్స్, లేడీ ఆఫీస్ Incharge కావలెను. అర్హత :డిగ్రీ + కంప్యూటర్ Knowledge age: 27 సం.లోపు, జీ :15-20K ✆ 81439 91842
- ఫార్మాసిస్టులు *రిసెప్షనిస్టులు(F) *అకౌంటెంట్స్ *ఫ్రంట్‌ఆఫీసు మేనేజర్స్ *PRO's(M) *ఆరోగ్యశ్రీ /IPబిల్లింగ్ ఎగ్జిక్యూటివ్స్ *నర్సులు, *ఆయాలు కావలెను. బయోడేటాతో కలవండి. మక్కెన హాస్పిటల్స్, నక్కల రోడ్, విజయవాడ. ✆ 94401 74463
- 1 గ్రామ్ జ్యూయలరీ షాపులో పనిచేయుటకు B.Com చదివిన Accounts నాలెడ్జ్ కలిగిన M/F వారు మరియు సేల్స్ గర్ల్స్ కావలెను. సాయి శ్రీనివాస పెరల్స్, 89, స్వర్ణలోక్ కాంప్లెక్స్, VJA-2. Resume 9393779999 వాట్సాప్ చేయగలరు.
- పుడిచేనపల్లి ప్రాంతంలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ వెంటనే కావలెను. ఫ్రీ రూమ్ సదుపాయం కలదు. అర్హత: 10th, 8 హవర్స్ డ్యూటీ. Call 99485 50868
- ఎలక్ట్రీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను. వయస్సు: 18-30 సం॥లోపు, హౌస్ వైరింగ్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర: ✆ 83329 45498
- ట్రాన్స్‌పోర్ట్ ఇంఛార్జ్, మెకానిక్ & డ్రైవర్స్ కావలెను. ఇంజనీరింగ్ కళాశాల బస్సులు మెయింటెనెన్స్ చేయుటకు అనుభవం కలిగిన ట్రాన్స్‌పోర్ట్ ఇంఛార్జ్ & మెకానిక్ కావలెను. కనీసం 5 సం॥ల అనుభవం కలిగిన బస్సు డ్రైవర్స్ కావలెను. రూట్లు: మంగళగిరి, తెనాలి, నూతక్కి, చంద్రాల, వీరులపాడు, జగ్గయ్యపేట. అమ్రితసాయి ఇంజనీరింగ్ కళాశాల, పరిటాల. కాంటాక్ట్: ✆ 99482 30222, 99481 51444
- రామకృష్ణ గ్రూప్, (India No.1) న్యూ ఢిల్లీ, ముంబాయి, కలకత్తా, అహ్మదాబాద్, హైదరాబాద్, విజయవాడ బ్రాంచీల కొరకు AGM, GM, మేనేజర్స్, MM, DO, HR, PRO, సూపర్వైజర్స్, అడ్మిన్స్, ఫీల్డ్ ఆఫీసర్స్, టీమ్ లీడర్స్, ఆఫీసర్లు, అకౌంటెంట్స్, డ్రైవర్లు, టెలీకాలర్స్, PA/PS, VRS, రిటైర్డ్, Ex. సర్వీస్‌మెన్ మొ॥ వారు M/F కావలెను. భో+ వ+ మంచిజీతం. ✆ 94916 51122, 94918 21122
- URGENTLY REQUIRED Fresh/ Experienced B.tech / B.E / Civil / B.Com / B.A /MBA /B.Arch / M.Arch /Mechanical / Electrical / Accountent / Architects and Marketing Executives For a reputed Engineering & Infrastructures company in Vijayawada Salary: 10000 to 50000. ✆ 98530 66999 Email id : vijay@gouthaminfra.in
- VJA చుట్టుగుంటలోని స్కూల్ నందు అన్ని క్లాసులు బోధించుటకు మహిళా టీచర్లు, ట్యూటర్లు కావలెను. Qly: Any Degree / PG. ✆ 94921 95945.
- గోపాల, కంట్రిక, పాతపాడు, సింగ్‌నగర్, కానూరు లలో అనుభవంగల సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Q: 10th P/F, Age: 22-56, డ్యూటీ: 12 గం, జీ: 10-12 వేలు. ✆ 73860 12524, 9640141999.

- టీమ్ లీడర్స్ కావలెను. సొంత గ్రామం, మండలాల్లో ఫోన్, ఇంటర్నెట్ ద్వారా మంచి ఆదాయం. ఇన్సెంటివ్స్ + బోనస్. వ॥ 20. టీం వర్క్, కంపెనీ డెవలప్‌మెంట్కై ✆ 83418 68943
- డైరెక్ట్ జాయినింగ్ టైల్స్, ఫ్లెక్సీ, టెక్స్‌టైల్స్, ఫార్మా, ట్రాన్స్ పోర్టర్, పాల డైరీ కంపెనీలలో సూపర్వైజర్స్, స్టోర్ ఇన్‌ఛార్జిలు, ITI డిప్లమా all, Ex.ఆర్మీ కావలెను (రూం+భో) జీ: 18-32000/- ✆ 87122 09709
- మా వి.ఐ.కంపెనీలో P/F టైం వర్క్ చేయుటకు టెన్త్,ఇంటర్, డిగ్రీ ఎం.బి.ఏ. అభ్యర్థులు 50 మంది కావలెను. గృహిణులు అర్హులే. P/T 13K, F/T 25K ఆదాయం. వర్క్‌ఫ్రంహోమ్. ✆ 94938 38306
- మా సంస్థ నందు P/F టైం వర్క్ చేయుటకు టెన్త్, ఇంటర్, డిగ్రీ, ఎం.బి.ఏ. అభ్యర్థులు 60 మంది కావలెను. గృహిణులు అర్హులే. P/T 13K, F/T 26K ఆదాయం. వర్క్‌ఫ్రం హోమ్ కలదు. ✆ 78935 61718
- బందరురోడ్డు రాఘవయ్యపార్క్ దగ్గర హాస్పిటల్‌లో & టీచర్ నగర్‌లో పనికి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Q:10th,12 గం॥ డ్యూటీ, జీతం:14K రూమ్ సౌకర్యం ✆ 93911 11702
- విజయవాడలో ఇంటి వద్దనే వుండి Male పేషెంట్‌ని చూసుకొనుటకు ICU expe. certified నర్సులు (GNM.B.Sc నర్సింగ్) వారు కావలెను వ+భో+జీతం ✆ 98853 99999, 78158 35561
- 1. Marketing managers with experience in hospital related marketing. 2. PRO's to work for a hospital in different areas of combined Krishna District. 3. Candidate with knowledge of accounts also to handle admin related works. Knowledge of MS Office is essential. 4. Duty doctor BAMS or BHMS or MBBS in India or Overseas. 5. Fresh post graduate junior consultant orthopedic surgeon. ✆ 9492731359, kowthahr@ gmail.com
- సెక్యూరిటీ గార్డ్స్ : విజయవాడ ఏలూరు రోడ్డులో & ఆటోనగర్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. డ్యూటీ : 8 & 12 గంటలు, జీతం : 12,000/- ✆ 62812 00949, 95020 64738
- Hiring Sales Executives at Royal Enfield Showroom Machavaram, Vijayawada. ✆ 95423 82368
- గుంటూరు సమీపములో గల ఆఫీసులో ఉండి పని చేయుటకు టైపింగ్, డ్రైవింగ్ చేయగల జూనియర్ లాయర్లు మరియు కనీసం 10th చదివిన డ్రైవర్లు కావలెను. ✆ 72070 07725, 96661 14383
- ప్రముఖ కేబుల్ సంస్థ విజయవాడ, నెల్లూరు వైజాగ్ నందు ఫీల్డ్ వర్క్ చేయుటకు వర్కర్స్ కావలెను. Qul: 9th, 10th, ITI, ఇంటర్, Sal: 10000-15000/-. ✆ 93470 17891, 91154 56456
- ఇంటిపని చేయుటకు ఆడమనిషి కావలెను. గుంటూరులోని శాఖాహారులు ఇంట్లోనే ఉండి ఇంటిపని చేయుటకు ఏ బాదర బందీలేని ఒంటరి మహిళ కావలెను. తెలుగు చదవటం వ్రాయటం వచ్చి ఉండవలెను. ఉచితంగా వసతి, భోజన సౌకర్యం కల్పించబడును. జీతం: 12,000/-, బోనస్: 25,000/- ఇవ్వబడును. 90102 99252

- రామచంద్రబ్రదర్స్ ఫర్నిచర్ షోరూమ్స్‌లలో పనిచేయుటకు సేల్స్ మేనేజర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (Gents) మరియు క్యాషియర్స్ (Ladies) కావలెను. నెం: 99638 48003
- అన్‌లోడర్స్ కావలెను. 8గం॥ డ్యూటీ, వయస్సు 20-40yrs, ఆధార్‌కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ కావలెను. మంచి జీతం+ ESIC+PF కలవు. 9100028528, 7396128206
- గుంటూరు విజయవాడలో ఓపెన్ ప్లాట్ల మార్కెటింగ్ కొరకు యువతీ/యువకులు, విశ్రాంత ఉద్యోగులు, గృహిణులు, ఇన్సూరెన్స్ ఏజెంట్స్, అన్ని మార్కెటింగ్ రంగాలవారు. జీతం+ఇన్సెంటివ్స్. 9849098989
- లేడి టెలికాలర్స్ కావలెను. అర్హత ఏదైన డిగ్రీ, అనుభవం గలవారికి ఆకర్షణీయమైన జీతం కలదు. పూర్తి బయోడేటాతో 6303076155
- మా బ్యాంకింగ్ రిటైల్ Assetలో పనిచేయుటకు Recruitment Managers, Receptionist, కంప్యూటర్ ఆపరేటర్స్, డ్రైవర్స్ Below Age 23 Years Males & Females కావలెను. జీతం : 20k to 30k. Food & Accommodation కూడా కల్పించబడును. ఫోన్: 88914 51082
- షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో లేడి సూపర్ వైజర్స్, లేడి నర్సులు, కాంపౌండర్స్, ఆయాలు భార్యభర్తలు కావలెను. Ph: 9391036931, 9246585901
- త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ. 18K Ph: 9160900024/ 9640400073
- Sri Gowtham Jr. College (Kanuru, Pappulamillu Centre) Wanted:- JL's (M/F), Wardens (M), Accountants, V.P.Com Operator, Telecallers, Wanted:- Dayscole Pro in Kanuru Area Contact: 8328258722, 7013243663, (After 2 PM)

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రత్యుత్తరం కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్లుప్తంగా

నేడు లక్ష దీపోత్సవం

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): విశ్వ హిందూ పరిషత్ విజయవాడ మహానగర్ నారాయణి సేన సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 5.30 గంటలకు మొగల్రాజపురం రావిచెట్టు సెంటర్‌లో లక్ష దీపోత్సవం నిర్వహిస్తున్నామని ఆ సంస్థ అధ్యక్షుడు పిట్టల గోవింద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏటా కార్తికంలో దీపోత్సవం చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొవాలనుకునేవారు ఆదివారం సాయంత్రం 5 గంటలలోపు 77949 78373 నంబర్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ రుద్రాక్షను ఉచితంగా అందజేస్తామని తెలిపారు.

17న వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ జిల్లా మహాసభ



గాంధీనగర్(విజయవాడసెంట్రల్): నగరంలోని ఐవీ ప్యాలెస్‌లో ఈ నెల 17వ తేదీ వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ ఎన్టీఆర్ జిల్లా మహాసభ జరగనున్నట్లు జోనల్ కోఆర్డినేటర్ ఒగ్గు గవాస్కర్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సాయిరాం తెలిపారు. గవర్నర్‌పేట కోర్టుల భవనం బీబీఏ హాల్ వద్ద మహాసభల వాల్ పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాసభలకు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులు హాజరవుతారన్నారు. జిల్లా మహాసభలను న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పిళ్లా రవి, మన్మథరావు, సూరిబాబు, చిన్నం రామకృష్ణ, చంద్రమౌళి, చావలి అబ్రహంలింకన్, కల్యాణ్, వైవీ సీహెచ్ రాజశేఖర్, రాజేష్, సౌమ్య, ఉషాజ్యోతి, ప్రభాకర్, నాగిరెడ్డి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

బహుజన అధికారులు, ఉద్యోగుల ఫెడరేషన్ ఆవిర్భావం

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): బహుజన సిద్ధాంత- భావజాలంతో బహుజన ఆఫీసర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (బోఫ్) ఆవిర్భవించింది. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఫెడరేషన్ ఆవిర్భావ సభ జరిగింది. సభలో తొలుత 'ప్రతి విద్యార్థి ఇంటా భారత రాజ్యాంగం' పుస్తకాలను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ, రాష్ట్ర కమిటీలు, వివిధ కమిటీలను నియమించారు. సమాఖ్య జాతీయ అధ్యక్షుడిగా డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా షేక్ అబ్దుల్ రజాక్, ఏపీ అధ్యక్షుడిగా ముత్తవల్లి అబ్దుల్ సలార్, కార్యదర్శిగా దేవరకొండ సాంబశివరావు, ఉపాధ్యక్షుడిగా ప్రణీత వర్మ తదితరులను నియమించారు. సమావేశంలో బహుజన రీసెర్చ్ వింగ్, అడ్వైజరీ బోర్డు, సాంస్కృతిక వింగ్, క్రమశిక్షణ కమిటీ, పలు కమిటీలను ప్రకటించారు.

క్రీస్తు బోధనలు సదా స్మరణీయం

విజయవాడ కల్చరల్: క్రీస్తు బోధనలు సదా స్మరణీయమని క్రిస్టియన్ మ్యూజిక్ కాలేజీ విశాఖపట్నం ఫౌండర్, డైరెక్టర్ డాక్టర్ మహర్షి అన్నారు. పోలుకొండ మంగతాయారు స్మారక సాంఘిక సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యాన గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో కవి సమ్మేళనం, డాక్టర్ మహర్షి రచించిన శాస్త్రీయ సంగీత తెలుగు క్రైస్తవ కీర్తనలు గ్రంథావిష్కరణ, పరిచయ సభ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. పుస్తకాన్ని ఆవిష్కరించిన డాక్టర్ మహర్షి మాట్లాడుతూ క్రీస్తు మానవాళికి శాంతి సందేశం అందించినట్లు తెలిపారు. సీనియర్ జర్నలిస్ట్ ఘంటా విజయకుమార్ మాట్లాడుతూ శాంతి దూత సేవలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సంస్థ వ్యవస్థాపకురాలు వి.ఉమామహేశ్వరి సంస్థ లక్ష్యాలను వివరించారు. ఏసయ్య జీవనం-పాపవిమోచనం అంశంగా జరిగిన కార్యక్రమాన్ని పి.కల్యాణి సమన్వయ పరిచారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కవులు స్వీయ కవితా గానం చేశారు. కార్యక్రమంలో రెవరెండ్ డీజీకే పాల్, బ్రదర్ అనిల్‌కుమార్, సిస్టర్ నిర్మల, స్వర్ణదీపిక సంపాదకుడు శివాజీరాజు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న స్వాముల నిత్యాన్నదానం



గన్నవరం: స్థానిక కోనాయి చెరువు సమీపంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో స్వాములకు నిత్య అన్నదాన నిర్వహిస్తున్నారు. సురేష్ స్వామి నేతృత్వంలో దాతల సహకారంతో 15 రోజులుగా అన్నదానం కొనసాగుతోంది. ప్రతి రోజు 300 నుంచి 400 మంది అయ్యప్ప స్వాములు, భవానీలు, శివ, గోవిందస్వామి మాల ధరించిన స్వాములకు అన్నదానం చేస్తున్నారు. మండల దీక్షలు పూర్తయ్యే వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని సురేష్‌స్వామి తెలిపారు. నిత్య అన్నదాన కార్యక్రమానికి సహకారం అందిస్తున్న దాతలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

కార్యకర్తలూ.. పట్టుదలతో పని చేయాలి

వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్



సమావేశంలో మాట్లాడుతున్న దేవినేని అవినాష్

ఆటోనగర్(విజయవాడతూర్పు): రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రతి కార్యకర్త పట్టుదలతో పని చేయాలని వైఎస్సార్ సీపీ 'తూర్పు' దేవినేని అవినాష్ పిలుపు నిచ్చారు. 16వ డివిజన్‌లో శనివారం వైఎస్సార్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు ఇచ్చి హామీలను 99 శాతం అమలు చేసిందన్నారు. డివిజన్‌లోని బూత్ కమిటీలు బలోపేతంగా ఉండాలన్నారు. డివిజన్‌వాసులను సమన్వయం చేసుకొని పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. డివిజన్లలో అనుకున్నదాని కంటే ఎక్కువ అభివృద్ధి జరిగిందన్నారు. నవరత్నాలను అర్హులైన ప్రతి ఇంటికి చేర్చామని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వినూత్న పథకాలతో జనరంజక పరిపాలన అందిస్తున్నారని.. ప్రతి ఒక్కరూ నిలవాలని దిశా నిర్దేశం చేశారు.

మాయగాళ్లు వస్తారు..

'ఎన్నికల సమయం దగ్గర పడింది. మాయ మాటలు చేప్పేవారు వస్తారు. జాగ్రత్తగా ఉండండి. వారి హయాంలో చేసిన అభివృద్ధి లేకపోయినా తప్పుదోవ పట్టించడానికి కుయుక్తులు పన్నుతారు'. చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. వారికి బుద్ధి చెప్పాలన్నారు. మీ వద్దకు వస్తే వారు మీకు చేసింది ఏముందో చెప్పమనండి... అప్పుడు వారు తలదించుకొని వెళ్లే విధంగా వారికి బుద్ధి చెప్పాలని అవినాష్ సూచించారు. అసత్య ప్రచారాలు చేస్తారని వాటిని తిప్పికొట్టాలన్నారు. అనుకూల మీడియాను పెట్టుకొని అబద్ధాలు సృష్టిస్తారని చాలా జాగ్రత్తగా ఉండాలని చెప్పారు.

డివిజన్‌లోని ప్రజలకు చెప్పండి

వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు చేసిన అభివృద్ధిని ఇంటింటికీ వెళ్లి చెప్పండి. ఇంకా చేయాల్సిన పనులు ఉంటే నా దృష్టికిగానీ కార్పొరేటర్లకుగానీ వివరించండి. అభివృద్ధి ఆగదు.. నిరంతం చేస్తూనే ముందుకు పోతామన్నారు. అనంతరం విజయవాడ సిటీ పోలీస్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘంవారు అవినాష్‌ను కలిశారు. అసోసియేషన్ శాశ్వత కార్యాలయ స్థలాన్ని కేటాయించాలని ఆయనను కోరారు. ఈ సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఉమ్మడిశెట్టి రాధిక, బహదూర్, డివిజన్ కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు

కృష్ణలంక(విజయవాడతూర్పు): అర్హతే ప్రామాణికంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జనరంజక పాలన చేస్తున్నారని వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. కృష్ణలంక 21వ డివిజన్‌లోని రెహమాన్ వీధిలో డివిజన్ వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో శనివారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో పార్టీ పిలుపు మేరకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొడుతూ ప్రజలకు వాస్తవాలు వివరించాలని కోరారు. ఓటర్ లిస్టులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎలాంటి అవకతవకలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ నేత కడియాల బుచ్చిబాబు, 21వ డివిజన్ కార్పొరేటర్ పుప్పాల కుమారి, క్లస్టర్ ఇన్‌చార్జి సాయికృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు టి.పి.రెడ్డి, కసగాని దుర్గారావు, మేడా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

● కనుల పండువగా దీపోత్సవం





శత సహస్ర దీపార్చన సేవా మండలి ఆధ్వర్యాన దుర్గాపురంలోని సంగీత కళాశాలలో శనివారం కార్తిక దీపోత్సవం కనుల పండువగా సాగింది. దీనిలో భాగంగా సామూహిక సత్యవ్రతం, లక్ష దీపార్చన చేశారు. తాళ్లాయపాలెం పీఠాధిపతి శివస్వామి 'కార్తిక' ప్రాశస్త్యాన్ని భక్తజనానికి వివరించారు.

- సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

దాసాంజనేయస్వామి ఆలయంలో నూతన ధ్వజస్తంభానికి పూజలు

మధురానగర్(విజయవాడసెంట్రల్): మాచవరం దాసాంజనేయస్వామివారి ఆలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాలను పురస్కరించుకుని ఎమ్మెల్యే మల్లాది విష్ణు శనివారం ధ్వజస్తంభానికి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే విష్ణు మాట్లాడుతూ ఎంతో మహిమాన్వితమైన దాసాంజనేయస్వామి ఆలయంలో తుపానుకు ధ్వజస్తంభం మరమ్మతులకు గురైన నేపథ్యంలో కొత్తది ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆలయ ఈవో నాగినేని భవాని, ధర్మకర్తల మండలి చైర్మన్ కనపర్తి కొండలరావు మాట్లాడుతూ ఈ నెల 19 నుంచి 22 వరకు ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాలు జరుగుతాయని తెలిపారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, ప్రత్యేక ఆహ్వానితులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

యోగాతో మానసిక, శారీరక సమతుల్యత



ఇబ్రహీంపట్నం: నిత్య యోగ సాధన ద్వారా శారీరక, మానసిక సమతుల్యతకు దోహదపడుతుందని ప్రముఖ యోగాగురువు లంకే జనార్దన్ తెలిపారు. స్థానిక ఎస్‌వీసీటీ కల్యాణ మండపంలో శాంతివన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత యోగ శిక్షణ తరగతులు శనివారం ప్రారంభించారు. క్రమంతప్పని యోగాతో మెరుగైన ఆరోగ్యం పొందొచ్చన్నారు. సూక్ష్మ వ్యాయామాలు, ఆసనాలు, ప్రాణాయామం సాధన చేయించారు. తొలుత ఎన్టీటీపీఎస్ ఎస్ఈ సురేష్‌బాబు జ్యోతి వెలిగించి శిబిరం ప్రారంభించారు. ఏఈఈ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

టిఫిన్‌బండి అందజేత



ఆటోనగర్(విజయవాడతూర్పు): దేవినేని నెహ్రూ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన శనివారం సాయంత్రం 16వ డివిజన్‌కు చెందిన దొడ్డి రమణకు జీవనోపాధికి టిఫిన్‌బండిని వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాధిక, బహదూర్ పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బంది కలగకుండా దర్శనం

దుర్గగుడి ఈవో రామారావు



యాగశాల వద్ద ఉభయదాతల వివరాలను పరిశీలిస్తున్న ఈవో రామారావు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రికి విచ్చేసే భక్తులకు ఇబ్బంది కలిగించకుండా ప్రశాంత వాతావరణంలో దర్శనం కల్పించాలని దుర్గగుడి ఈవో కె.ఎస్.రామారావు పేర్కొన్నారు. ఇంద్రకీలాద్రిపై ప్రసాదం కౌంటర్లు, మల్లేశ్వరాలయ పనులను ఈవో రామారావు శనివారం పరిశీలించారు. తొలుత సర్వ దర్శనం, రూ.100, రూ.300 క్యూలైన్లను పరిశీలించారు. భక్తులకు త్వరితగతిన అమ్మవారి దర్శనం అయ్యేలా క్యూలైన్లను ముందుకు నడపాలని ఆలయ అధికారులను ఆదేశించారు. నటరాజస్వామి ఆలయం సమీపంలోని ప్రసాదం కౌంటర్లను తనిఖీ చేసిన ఈవో రామారావు భక్తులతో మాట్లాడారు. ప్రసాదం త్వరితగతిన భక్తులకు అందేలా చూడాలని సిబ్బందికి సూచించారు. అనంతరం కొబ్బరి కాయలు కొట్టే కౌంటర్‌లో ఈవో రామారావు భక్తులతో మాట్లాడారు. కొబ్బరి కాయలు తమ చేతుల్లో నుంచి తీసుకుని సిబ్బందే పగలగొడుతున్నారని, డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఈవో దృష్టికి తీసుకెళ్లారు. భక్తుల నుంచి ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం మల్లేశ్వరస్వామి వారి ఆలయం సమీపంలో పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. యాగశాలలోని చండీహోమంలో ఉభయదాతల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మల్లేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆలయం చుట్టూ రాతి మండపం పనులు వేగంగా పూర్తవ్వడానికి చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈవో వెంట ఏఈవో ఎన్.రమేష్‌బాబు, ఏఈ లక్ష్మణ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

హరిహరసుతయే శరణమయ్యప్ప

- గొల్లపూడి అయ్యప్ప సన్నిధిలో మార్మోగుతున్న శరణఘోష
- మాలధారులకు రెండు నెలలు అన్నదానం



మాలధారికి పండ్లు పంపిణీ చేస్తున్న భక్తురాలు(ఫైల్)



గొల్లపూడిలోని అయ్యప్ప స్వామి దేవాలయం



భక్తులకు మాలధారణ చేస్తున్న శ్రీనాథ్ నంబూద్రి (ఫైల్)

భవానీపురం(విజయవాడపశ్చిమ): స్వామియే శరణమయ్యప్ప.. హరిహర సుతయే శరణమయ్యప్ప అంటూ విజయవాడ రూరల్‌లోని గొల్లపూడి అయ్యప్ప స్వామి ఆలయ పరిసరాలు మార్మోగుతున్నాయి. ఆలయం 1969లో అయ్యప్ప స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వామి వివేచనానంద చేతుల మీదుగా ప్రారంభమైంది. శబరిమలలో ఆలయ నమూనాలోనే గొల్లపూడిలో నిర్మించారు. ఇక్కడ కేరళలోని నంబూద్రి బ్రాహ్మణులతో పూజలు నిర్వహిస్తున్నారు. శబరిమలలో జ్యోతి దర్శన సమయంలో ఇక్కడ కూడా కర్పూర జ్యోతితో స్వామి భక్తులకు దర్శనమిస్తారు. శబరిమలలో మాదిరిగా కాకుండా ఇక్కడ స్త్రీలకు కూడా దేవాలయ ప్రవేశం ఉండటం విశేషం.

భక్తిశ్రద్ధలతో..

కార్తిక మాసంలో పలువురు భక్తులు అయ్యప్ప స్వామి మాలధారణ చేస్తారు. గొల్లపూడి అయ్యప్ప దేవాలయంలో గత నెల 17న ధ్వజారోహణ మహోత్సవం ప్రారంభమైంది. ఇందులో భాగంగానే మండల పూజలు మొదలయ్యాయి. అదే రోజు ఆలయానికి అనుబంధంగా ఉన్న భవనంలో మాలధారులకు ప్రారంభమైన అన్నదానం సంక్రాంతి పండుగ వరకు కొనసాగుతుంది. ఇందులో అయ్యప్ప, భవానీ, శివ మాలధారులకు అన్నప్రసాద వితరణ చేస్తున్నారు. స్వాములతోపాటు వచ్చేవారికి నామమాత్రపు చార్జీలతో అన్నప్రసాదాన్ని అందిస్తున్నారు.

ఏటా సుమారు 40 వేల మంది మాలధారణ

గొల్లపూడి అయ్యప్ప దేవాలయంలో ఏటా సుమారు 40 వేల మంది భక్తులు మాలదారణ చేస్తుంటారు. రోజుకు వెయ్యి నుంచి 1500 మంది వరకు మాలధారణ చేస్తుండగా ఇప్పటికి సుమారు 25వేల మంది మాలధారణ చేసుకున్నారని ఆలయ పూజారుల్లో ఒకరైన శ్రీనాథ్ నంబూద్రి తెలిపారు. ఈ ఏడాది తొలిసారిగా మాలధారణ (కన్నె స్వాములు) చేసుకునేవారు ఎక్కువ కావడం, అందులో ఆడపిల్లలు ఉండటం విశేషం. గతంలో మాదిరిగా కాకుండా ఈ ఏడాది బృందాలు, బృందాలుగా శబరిమల ప్రయాణమవుతున్నారు.

కేయూ బాక్సింగ్ పోటీల్లో ఓవరాల్ చాంప్ కేబీఎన్



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): కృష్ణా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల బాక్సింగ్ పోటీల్లో తమ కళాశాల ఓవరాల్ చాంపియన్ షిప్‌ను సాధించినట్లు కేబీఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు తెలిపారు. ఇటీవల జరిగిన బాక్సింగ్ పోటీల్లో మహిళ విభాగంలో ఒకరు పురుషుల విభాగంలో ఐదుగురు పాల్గొనగా వెళ్లిన క్రీడాకారులు పతకాలు సాధించారని తెలిపారు. తమ కళాశాల మహిళా బాక్సర్ రక్షిత ఉత్తమ బాక్సర్‌గా బంగారు పతకం సాధించిందని తెలిపారు. తమ కళాశాల నుంచి రక్షిత, బాజీబాబా, సాయి, కిరీటి, సోనుభార్గవ్, పృధ్వీ తదితరులు కృష్ణా విశ్వవిద్యాలయం పక్షాన త్వరలో చండీగఢ్‌లో జరిగే అంతర్ విశ్వవిద్యాలయ పోటీలకు హాజరవుతారని వివరించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను, వారిని తీర్చిదిద్దిన కళాశాల క్రీడావిభాగాధిపతి డి.హేమచంద్రరావును కళాశాల కార్యదర్శి తూనికుంట్ల శ్రీనివాసు తదితరులు అభినందించినట్లు వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు అండగా జగనన్న

డీసీఎంఎస్ చైర్ పర్సన్ స్నిగ్ధ



కానూరులో గీజర్లు అందచేస్తున్న డీసీఎంఎస్ చైర్ పర్సన్ పడమట స్నిగ్ధ

పెనమలూరు: రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు జగనన్న అండగా ఉండి పారదర్శక పాలన అందిస్తున్నారని డీసీఎంఎస్ చైర్ పర్సన్ పడమట స్నిగ్ధ అన్నారు. రక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో కానూరు సిద్దిక్ నగర్‌లోని మదర్సాకు రూ.50 వేలు విలువ చేసే గీజర్లను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్నిగ్ధ మాట్లాడుతూ పేదరిక నిర్మూలనే లక్ష్యంగా జగనన్న కృషి చేస్తున్నారని తెలిపారు. అన్ని వర్గాలకు అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేసి పేద కుటుంబాల ఉన్నతికి కృషి చేస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభుత్వమేనని తెలిపారు. మహిళల ఆర్థికాభివృద్ధి, విద్యా, వైద్యం, వ్యవసాయం ఇలా అన్ని రంగాల్లో రాష్ట్రం ముందంజలో ఉందని అన్నారు. కార్యక్రమంలో మదర్సా ప్రిన్సిపాల్ సోహైల్ అక్తర్, సభ్యులు హఫీజ్ ఇబ్రహీం, హమీద్, డైరెక్టర్ ఖాదర్ వహాబ్ హనూరియాజ్ పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

ముగిసిన సంగీతోత్సవాలు



సుధీర్‌శర్మ సంగీత కచేరి

విజయవాడ కల్చరల్: గాయక సార్వభౌమ సంగీత పరిషత్ స్వరఝరి సంగీత సాహిత్య సేవా సంస్థ ఆధ్వర్యంలో సంగీత విద్వాంసుడు పారుపల్లి రామకృష్ణయ్య పంతులు 140వ జయంతిని పురస్కరించుకుని నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న సంగీతోత్సవాలు శనివారం ముగిశాయి. కార్యక్రమంలో ప్రవాసాంధ్ర సంగీత విద్వాంసుడు కొరిడే సుధీర్‌శర్మ పలు వాగ్గేయకారుల కీర్తనలను మధురంగా ఆలపించారు. వయోలిన్‌పై ఎస్.జనార్దన్, మృదంగంపై బీఎస్ ప్రశాంత్, కంజీరాపై శ్రీకాంత్ సహకరించారు. సుధీర్‌శర్మ మాట్లాడుతూ శాస్త్రీయ సంగీత విలువలను కాపాడుకోవాల్సిన అవసముందన్నారు. స్వరఝరి అధ్యక్షుడు మోదుమూడి సుధాకర్ మాట్లాడుతూ పారుపల్లి రామకృష్ణయ్య పంతులు స్ఫూర్తితో కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. నిర్వాహకులు సుధీర్‌శర్మను ఆత్మీయంగా సత్కరించారు. కార్యక్రమంలో సంగీత విద్వాంసులు అన్నవరపు రామస్వామి, అంజనా సుధాకర్, వేమూరి విశ్వనాథ్ పాల్గొన్నారు.

సమకాలీనమైన కవిత్వం కాలానికి నిలుస్తుంది



మాట్లాడుతున్న అకాడమీ సభ్యుడు ప్రసేన్ వేదికమీద కవి ఖాదర్‌మొహిద్దీన్

విజయవాడ కల్చరల్: సమకాలీనమైన కవిత్వం కాలానికి నిలుస్తుందని కేంద్ర సాహిత్య అకాడమీ సభ్యుడు ప్రసేన్ అన్నారు. అకాడమీ ఆధ్వర్యంలో ఎంజీరోడ్డులోని బాలోత్సవ భవన్‌లో కవిసంధి వినూత్న సాహిత్య కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కవులు సాహిత్యంతో పరిచయం చేసుకోవాలని ఆధునిక కవిత్వంలో వస్తున్న మార్పులను అధ్యయనం చేయాలని సూచించారు. పుట్టమచ్చ కవి ఖాదర్‌మొహిద్దీన్ గురించి మాట్లాడుతూ సమకాలీనమైన అంశాలు ఆయన కవిత్వంలో కనిపిస్తాయని చెప్పారు. కవి ఖాదర్‌మొహిద్దీన్ తాను రచించిన పుట్టమచ్చ కవితా సంపుటిలోని కవిత్వాన్ని వినిపించారు. నేడు కవిత్వంలో వస్తున్న మార్పులు, వస్తువు, రచనా సంవిధానం అంశంగా కవులు ఆయనతో ముఖాముఖి చర్చించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని కవులు కవిసంధి కార్యక్రమంలో పాల్గొన్నారు.

ముగిసిన ఫ్యాకల్టీ శిక్షణ



ధనేకులలో శిక్షణ పూర్తి చేసిన అధ్యాపకులు

పెనమలూరు: గంగూరు ధనేకుల ఇంజినీరింగ్ కాలేజీలో శనివారం ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ముగిసింది. ఈ నెల 4వ తేదీన ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ ప్రిన్సిపల్ కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ శిక్షణను ప్రారంభించారు. వివిధ యూనివర్సిటీల నుంచి వచ్చిన ప్రొఫెసర్లు వారం రోజుల పాటు లార్జ్ స్కేల్ ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్ డిజైన్ సాంకేతిక పురోగతిపై శిక్షణ ఇచ్చారు. డిజైన్ టూల్స్, అనల్‌లాక్ డిజైన్, భద్రత, ప్రాజెక్టులు వివిధ అంశాలపై ప్రొఫెసర్లు వివరించారు. ముగింపు కార్యక్రమంలో డైరెక్టర్ రవిప్రసాద్, ప్రిన్సిపాల్ కడియాల రవి, డీన్‌లు రావి సత్యప్రసాద్, ఏ.సుధీర్‌బాబు, డీవీవీ.శ్రీకాంత్, ఎం.వంశీకృష్ణ, వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

అత్తింటి వేధింపులపై కేసు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): అత్తింటి వేధింపులపై కొత్తపేట పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. మహంతిపురం ఐస్ ఫ్యాక్టరీ ప్రాంతానికి చెందిన హనిమకు ఖమ్మం జిల్లా కొణిజెర్లకు చెందిన వేణుతో ప్రేమ వివాహమైంది. కొంత కాలంగా అత్త నర్సమ్మ, మామ వెంకన్న, ఆడపడుచు శ్రావణి, ఆమె భర్త వేణుకు లేనిపోనివి చెప్పి వేధింపులకు గురి చేస్తున్నారు. భర్త విడాకులు ఇవ్వాలని బెదిరించాడు. దీంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది

క్లుప్తంగా...

కేసుల సత్వర పరిష్కారానికి కృషి

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి



పెనమలూరు: న్యాయస్థానాల్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి తగిన చర్యలు చేపడుతున్నామని ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి తెలిపారు. కృష్ణాజిల్లా, పెనమలూరులోని సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీలో శనివారం జరిగిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. న్యాయస్థానాల్లో సివిల్ ప్రొసీజర్ కేసుల్లో తీర్పులు జాప్యం జరుగుతుండటంతో కక్షిదారులకు సత్వర న్యాయం చేకూర్చుతూ చట్టంలో ఉన్న సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా మధ్యంతర ఉత్తర్వులు ఇస్తున్నామని ఆయన తెలిపారు. కేసులో తుదితీర్పునకు చాలా సమయం పడుతున్నందున కొన్ని సందర్భాల్లో సహజ న్యాయ సూత్రాలు పాటించాల్సి ఉంటుందని ఆయన వివరించారు. నేరం ఒప్పుదల, నేర విచారణ పరిధి, న్యాయ అంశాలను న్యాయమూర్తి జస్టిస్ వి.దుర్గాప్రసాద్ సదస్సులో వివరించారు. న్యాయమూర్తి బీవీఎల్ఎన్ చక్రవర్తి ఎలక్ట్రానిక్ సాక్ష్యం, వాటిలో లోపాలు, ఆధునిక సాక్ష్యాధారాల పద్ధతులను వెల్లడించారు. ఏపీ బార్ కౌన్సిల్ చైర్మన్ గంటా రామారావు, సభ్యులు చలసాని అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేదు

- శ్రీవారి లడ్డూ, వడ ప్రసాదంపై పోటు సిబ్బంది

తిరుమల: నాణ్యత విషయంలో ఎలాంటి రాజీకి తావు లేకుండా దిట్టం మేరకు శ్రీవారి లడ్డూ, వడ ప్రసాదాలు తయారు చేస్తున్నామని తిరుమల శ్రీవారి ఆలయ పోటులో పనిచేస్తున్న శ్రీ వైష్ణవ బ్రాహ్మణులు స్పష్టం చేశారు. ఇటీవల డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో లడ్డూ నాణ్యతకు సంబంధించి భక్తుల నుంచి వచ్చిన సూచనలను పరిగణనలోకి తీసుకున్న టీటీడీ అధికారులు పోటు సిబ్బందితో శనివారం సమావేశమయ్యారు. అందులో పనిచేస్తున్న పలువురు మాట్లాడుతూ తాము కొన్ని తరాలుగా పారంపర్యంగా లడ్డూ తయారీలో నైపుణ్యం సాధించామని చెప్పారు. లడ్డూ తయారీకి వినియోగించే నెయ్యి, శనగపిండి, చక్కెర, ఎండు ద్రాక్ష, బాదం తదితర దినుసులను దిట్టం ప్రకారం టీటీడీ అధికారులు అందిస్తున్నారని, లడ్డూ నాణ్యత తగ్గే అవకాశం లేదని స్పష్టం చేశారు.

పాలనా వికేంద్రీకరణతోనే అభివృద్ధి

ఉత్తరాంధ్ర జేఏసీ చైర్మన్ హనుమంతు లజపతిరాయ్




వికేంద్రీకరణకు మద్దతుగా గిరిజనుల ర్యాలీ

అనంతగిరి (అల్లూరి సీతారామరాజు జిల్లా): రాష్ట్రంలోని మూడు ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్న మంచి సంకల్పంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనా వికేంద్రీకరణకు శ్రీకారం చుట్టారని ఉత్తరాంధ్ర జేఏసీ చైర్మన్ హనుమంతు లజపతిరాయ్ స్పష్టం చేశారు. అనంతగిరిలో గిరిజనులతో కలిసి వికేంద్రీకరణకు మద్దతుగా శనివారం ఆయన ర్యాలీ నిర్వహించారు. విశాఖ పరిపాలనా రాజధానిగా సంకల్పించిన నేపథ్యంలో వెల్‌కమ్ సీఎం సార్ అంటూ గిరిజనులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. లజపతిరాయ్ మాట్లాడుతూ.. విశాఖపట్నం పరిపాలన రాజధానిగా ప్రజలందరూ స్వాగతిస్తున్నారన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధికి ఎప్పటికప్పుడు మంత్రులతో సీఎం చర్చిస్తున్నారన్నారు. ఏఎంసీ డైరెక్టర్ కిరసాని రామదాసు సహకారంతో చీరలు, గొడుగులు పంపిణీ చేశారు.

అక్రమ రవాణా బాధితులకూ మానవ హక్కులు వర్తిస్తాయి

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు ఆదిలక్ష్మి



నివేదికను విడుదల చేస్తున్న ఆదిలక్ష్మి

సాక్షి, అమరావతి: అక్రమ రవాణా బారిన పడిన బాధిత మహిళలకూ మానవ హక్కులుంటాయని, వారిని కూడా సమాజంలో గౌరవించి ఆదరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు టి.ఆదిలక్ష్మి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అక్రమ రవాణా బాధిత మహిళలతో విముక్తి, హెల్ప్ సంస్థ సంయుక్తంగా విజయవాడలో శనివారం సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరయిన ఆదిలక్ష్మి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా బాధిత మహిళలను, వారి పిల్లలను సమాజం నేరస్తులుగా చిన్నచూపు చూస్తున్నదన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కో–ఆర్డినేటర్ బీవీఎస్ కుమార్, మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఎన్టీఆర్ జిల్లా ఇన్‌చార్జి వాసవి, విముక్తి రాష్ట్ర అధ్యక్షురాలు అపూర్వ, రాష్ట్ర కార్యదర్శి బి.పుష్పవతి, హెల్ప్ సంస్థ ప్రాజెక్టు కో–ఆర్డినేటర్ వి.భాస్కర్ మాట్లాడుతూ అక్రమ రవాణా, వ్యాపార లైంగిక దోపిడీ బాధిత మహిళలకు 'కమ్యూనిటీ ఆధారిత పునరావాసం' కల్పించాలని కోరారు.

బడుగుల భూముల్లో వెలుగుల పంట

ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతుల జీవితాలను మారుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం



ఈ చిత్రంలో కనిపిస్తున్న రైతు పేరు బలగం అప్పలనరసయ్య. ఊరు విజయనగరం జిల్లా కొండకరకం. బీసీ వర్గానికి చెందిన ఈయన తన రెండున్నరెకరాల పొలంలో సాగుకోసం పక్క రైతు నుంచి గంటల లెక్కన నీటిని అడిగి తెచ్చుకుని అందుకు తగ్గట్లుగా డబ్బులిచ్చేవాడు. ఆ భారాన్ని తట్టుకోలేక గతంలో విద్యుత్ సర్వీసు కోసం ఏళ్ల తరబడి ప్రయత్నించినా ఫలితంలేదు. కానీ, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక ఉచిత విద్యుత్ సర్వీసు కోసం దరఖాస్తు చేసిన నెలన్నరలోనే కొత్త సర్వీసు మంజూరైంది. ఇప్పుడా రైతు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. పగటిపూట నిరంతరాయంగా 9 గంటలు విద్యుత్ వస్తోంది. దీంతో ఏడాది పొడవునా వరి, కాయగూరలు పండిస్తున్నాడు. ''నీటికి లోటు లేకపోవడంతో గతం కంటే పెట్టుబడి ఖర్చులు తగ్గి దిగుబడులు పెరిగాయి'' అని ఆ రైతు కంటి నిండా ఆనందంతో చెబుతున్నాడు.

విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల నుంచి సాక్షి ప్రతినిధి బోణం గణేష్

కొండా కోనల్లో ప్రకృతినే నమ్ముకుని జీవించే అడవి బిడ్డలు.. రాళ్లు, రప్పల్లో వర్షాలపై ఆధారపడి సాగు చేసుకునే బడుగు జీవులు తరతరాలుగా వెనుకబాటుతనంలోనే బతుకులీడుస్తున్నారు. **ఇన్నేళ్లుగా వారిని పట్టించుకున్న వారే** లేరు. ఇప్పుడు వీరి జీవితాల్లో రాష్ట్ర ప్రభుత్వం వెలుగులు నింపుతోంది. రోజు గడిస్తే చాలనుకున్న వారి కుటుంబాలకు సీఎం వైఎస్ జగన్ భరోసానిచ్చి ఉచిత విద్యుత్‌తో వారి ఇంట వెలుగులు నింపుతున్నారు. నిరాదరణకు గురైన వారిని తలెత్తుకుని జీవించేలా చేస్తున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి పగటి పూట ఉచితంగా తొమ్మిది గంటలు విద్యుత్‌ను అందిస్తుండటంతో కూలీలుగా ఉన్న వారు **సైతం రైతులుగా మారుతున్నారు. ముఖ్యంగా** ఉత్తరాంధ్రలో వెనుకబడ్డ జిల్లాలైన విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ఈ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. రాష్ట్రంలోని ఆంధ్రప్రదేశ్ తూర్పు, మధ్య, దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థల పరిధిలో 19.29 లక్షల వ్యవసాయ విద్యుత్ సర్వీసులున్నాయి. వెనుకబడ్డ సామాజికవర్గాలకు వ్యవసాయ సర్వీసులు ఇవ్వడంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది. దీంతో 2019 నుంచి ఇప్పటివరకూ 1.74 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతులకు కొత్తగా వ్యవసాయ విద్యుత్ సర్వీసులు మంజూరు చేశారు. పాత వాటితో కలిపి ఆయా వర్గాలకు చెందిన మొత్తం 5.02 లక్షల సర్వీసులకు ఉచిత విద్యుత్ అందిస్తున్నారు. దీంతో ఒకప్పుడు రాళ్లు, రప్పలకు నిలయమైన కొండలు నేడు పంట **పొలాలతో పచ్చగా కళకళలాడుతున్నాయి.**

డిస్కంల వారీగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వ్యవసాయ విద్యుత్ సర్వీసుల వివరాలు..

డిస్కం	ఎస్సీ	ఎస్టీ	బీసీ	మొత్తం
ఏపీఈపీడీసీఎల్	7,282	5,234	94,798	1,07,314
ఏపీసీపీడీసీఎల్	17,607	8,369	60,351	86,327
ఏపీఎస్‌పీడీసీఎల్	37,377	11,597	2,60,059	3,09,033



కూలీలుగా ఉన్న మేం రైతులుగా మారాం..



గతంలో నాకున్న ఐదున్నరెకరాల్లో వర్షాధారంగానే పంటలు పండించే వాళ్లం. మా గ్రామంలో అసలు బోర్లే ఉండేవి కావు. ఎక్కడైనా ఉన్నా అర్ధరాత్రి బోర్ల దగ్గర జాగారం.. అయినా చేలు తడవక పంట చేతికొచ్చేది కాదు. జగనన్న ప్రభుత్వం వచ్చాక దరఖాస్తు చేసిన నెలరోజుల్లోనే ఉచిత విద్యుత్ సర్వీసు ఇచ్చారు. ఇప్పుడు నాతో సహా అందరికీ విద్యుత్ సర్వీసులు రావడంతో కూలీలుగా ఉన్న మేమంతా రైతులుగా మారాం. గతంలో పంటకు పెట్టుబడి పెట్టిన తరువాత వానలు పడక నష్టపోయే వాళ్లం. ఇప్పుడు పగటిపూట తొమ్మిది గంటలు విద్యుత్ ఇస్తుండటంతో నీటికి కొదవలేదు. దిగుబడులు బాగున్నాయి.

– ఇజ్జిరోతు సూరప్పలనాయుడు, ఎస్సీ రైతు, రామతీర్థం, విజయనగరం జిల్లా

ఉచిత విద్యుత్ మా బతుకుల్ని మార్చేసింది..



భూమి ఉన్నా పండించుకునేందుకు నీరు లేక నిరుపయోగంగా వదిలేయాల్సి వచ్చేది. కూలి పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునే వాళ్లం. మా పరిస్థితిని ఉచిత విద్యుత్ మార్చేసింది. వ్యవసాయానికి విద్యుత్ కావాలని అడిగిన నెలరోజుల్లోనే అధికారులు సర్వీసును మంజూరు చేశారు. ఒకరి దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన దుస్థితి నుంచి మా పొలంలో మేం వ్యవసాయం చేసుకుంటూ ఇంకొందరికి పని కల్పించే స్థాయికి వచ్చాం.

– వోళ్ల పైడిరాజు, బీసీ రైతు, కొండకరకం గ్రామం, విజయనగరం జిల్లా

దరఖాస్తు చేసుకున్న వెంటనే కనెక్షన్ ఇచ్చారు..



నాకు రెండెకరాల పొలం ఉంది. వరి, మొక్కజొన్న, కాయగూరల పంటలు సాగు చేస్తున్నాం. గతంలో వానొస్తేనే పంట పండేది. లేదంటే మా కుటుంబం మొత్తం పస్తులుండేది. మా లైన్‌మెన్‌ని అడిగితే ఉచిత విద్యుత్ సర్వీసు గురించి చెప్పాడు. దరఖాస్తు చేసుకున్న వెంటనే సర్వీసు ఇచ్చారు. ఇప్పుడు పంటలు బాగా పండుతున్నాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు భరోసా, చేయూత వంటి సంక్షేమ పథకాలూ అందుతున్నాయి. ఈ ప్రభుత్వం వల్ల మా బతుకులు బాగుపడ్డాయి.

– జమ్మాల తవిటిదొర, ఎస్టీ రైతు, కొరిసీల గ్రామం, పార్వతీపురం మన్యం జిల్లా

బాగుపడుతున్న బలహీన వర్గాలు..



వ్యవసాయాన్ని రాష్ట్రంలో పండుగలా మార్చాలన్న లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్ అధికారం చేపట్టిన నాటి నుంచే అడుగులు వేస్తున్నారు. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం, విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం)ల అధికారులూ చర్యలు చేపడుతున్నారు. రానున్న 30 ఏళ్ల వరకూ ఉచిత విద్యుత్‌ను రైతులకు హక్కుగా అందించేందుకు సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ (సెకీ) ద్వారా ఏటా 7 వేల మెగావాట్ల విద్యుత్ కొనుగోలుకు శ్రీకారం చుట్టారు. వ్యవసాయ సర్వీసులకు నాణ్యమై విద్యుత్ సరఫరా అందించేందుకు, అవసరమైన విద్యుత్ వ్యవస్థను ఆధునీకరించేందుకు రూ.1,700 కోట్లు వెచ్చించారు. దీంతో ముఖ్యంగా బలహీన వర్గాలకు ఉచిత విద్యుత్‌వల్ల ప్రయోజనం చేకూరుతోంది.

– ఐ.పృథ్వీతేజ్, జే పద్మజనార్దనరెడ్డి, కె. సంతోషరావు, డిస్కంల సీఎండీలు

ఒక్కో సర్వీసుపై సర్కారుకు రూ.1.20లక్షల ఖర్చు..



ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతులకు విద్యుత్ సర్వీసులతో పాటు ట్రాన్స్‌ఫార్మర్లను ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. ట్రాన్స్‌ఫార్మర్ దెబ్బతింటే సీఎం ఆదేశాల మేరకు 48 గంటల్లోనే బాగుచేయడం, లేదా కొత్తది ఇస్తున్నాం. బోరు దగ్గర విద్యుత్ సర్వీసుకు 180 మీటర్ల వరకు ఉచితంగా విద్యుత్ లైన్లను ఏర్పాటుచేస్తున్నాం. ఈ మొత్తం ప్రక్రియకు ఒక్కో వ్యవసాయ సర్వీసుకు అయ్యే దాదాపు రూ.1.20 లక్షల ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోంది.

– మువ్వల లక్ష్మణరావు, ఎస్ఈ, విజయనగరం సర్కిల్, ఏపీఈపీడీసీఎల్

నదుల అనుసంధానంపై 14న ప్రత్యేక కమిటీ భేటీ

- కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి షెకావత్ అధ్యక్షతన ప్రత్యేక కమిటీ సమావేశం

సాక్షి, అమరావతి: నదుల అనుసంధానాన్ని వేగవంతం చేయడానికి కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ అధ్యక్షతన కేంద్రం ఏర్పాటుచేసిన ప్రత్యేక(స్పెషల్) కమిటీ ఈ నెల 14న ఢిల్లీలో సమావేశం కానుంది. జాతీయ జలవనరుల అభివృద్ధి సంస్థ(ఎన్‌డబ్ల్యూడీఏ) ప్రతిపాదించిన గోదావరి–కావేరి అనుసంధానంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించనుంది. గోదావరి, కృష్ణా, కావేరి పరివాహక ప్రాంతాల(బేసిన్)లోని రాష్ట్రాల జలవనరుల శాఖ మంత్రులు, ముఖ్య కార్యదర్శులను సమావేశానికి ఎన్‌డబ్ల్యూడీఏ డైరెక్టర్ జనరల్ భోపాల్‌సింగ్ ఆహ్వానించారు. దేశంలో దుర్భిక్షానికి విరుగుడు నదుల అనుసంధానమేనని.. ఆ ప్రక్రియను వేగవంతం చేయడం కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని 2012లో సుప్రీంకోర్టు ఆదేశించింది. ఆ మేరకు కేంద్ర జల్ శక్తి శాఖ మంత్రి అధ్యక్షతన, ఆ శాఖ కార్యదర్శి, సీడబ్ల్యూసీ(కేంద్ర జల సంఘం)చైర్మన్, ఎన్‌డబ్ల్యూడీఏ డైరెక్టర్ జనరల్, రాష్ట్రాల జలవనరుల శాఖ మంత్రులు, ముఖ్య కార్యదర్శులు సభ్యులుగా ప్రత్యేక కమిటీ ఏర్పాటుకు 2014, జూలై 24న కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేస్తూ 2014, సెప్టెంబర్ 23న ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తూ కేంద్ర జల్ శక్తి శాఖ ఉత్తర్వులిచ్చింది. అప్పటి నుంచి ఇప్పటివరకూ ప్రత్యేక కమిటీ 20 సార్లు సమావేశమైంది. చివరిసారిగా గతేడాది డిసెంబర్ 13న సమావేశం జరిగింది. ఈనెల 14న నిర్వహిస్తున్న సమావేశం 21వది కావడం గమనార్హం. దేశంలో నదుల అనుసంధానంతో పాటు ఈ సమావేశంలో ప్రధానంగా గోదావరి–కావేరి అనుసంధానం తొలి దశపై చర్చించనున్నారు. ఛత్తీస్‌గఢ్ కోటాలో వాడుకోని 141.3 టీఎంసీలను నాగార్జునసాగర్(కృష్ణా), సోమశిల(పెన్నా) మీదుగా గ్రాండ్ ఆనికట్(కావేరి)కి తరలించేలా అనుసంధానాన్ని రూపొందించింది. ఆవిరి ప్రవాహ నష్టాలు పోనూ ఆంధ్రప్రదేశ్‌కు 41.8, తెలంగాణకు 42.6, తమిళనాడుకు 38.6, పుదుచ్చేరికి 2.2, కర్ణాటకకు 9.8 టీఎంసీలు అందించాలని ప్రతిపాదించింది. దీనిపై ఛత్తీస్‌గఢ్ సర్కార్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. తమ కోటాలో నీటిని తరలిస్తే న్యాయపోరాటం చేస్తామంది. గోదావరి, ఉప నదుల్లో నికర జలాల్లో ఎగువ రాష్ట్రాలకు కేటాయించగా మిగిలిన నీరు, వరద జలాలపై పూర్తి హక్కును దిగువ రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌కు ట్రిబ్యునల్ ఇచ్చింది. ఇదే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎత్తిచూపుతూ.. రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేలా అనుసంధానాన్ని చేపట్టాలని ఎన్‌డబ్ల్యూడీఏకు పలుమార్లు స్పష్టం చేసింది. తమ రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షిస్తూ అనుసంధానం చేపట్టాలని తెలంగాణ సర్కార్ సూచించింది. నీటి కోటాను పెంచాలని కర్ణాటక సర్కార్ డిమాండ్ చేసింది. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలు మాత్రమే అనుసంధానానికి సమ్మతి తెలిపాయి.

జనసేన కేడర్‌కు, పవన్‌కు వార్

- జనసేన వెంట టీడీపీ ఉందని ప్రజలను నమ్మించాలి
- మాజీ ఎంపీ చేగొండి హరిరామ జోగయ్య

పాలకొల్లు సెంట్రల్: ప్రస్తుతం జనసేన కేడర్‌కు, పవన్‌కళ్యాణ్‌కు మధ్య వార్ జరుగుతోందని మాజీ ఎంపీ చేగొండి హరిరామజోగయ్య పేర్కొన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. 'పవన్ ఓట్లు కావాలంటారు.. జనసేన నాయకులు అధికారం కావాలంటారు. ఏది ముందు ఏది వెనుక అని విశ్లేషిస్తే జేజేలు, చప్పట్లు కాదు కావాల్సింది ఓట్లు అని పవన్‌కళ్యాణ్ అంటున్నారు.. ఓట్లు సరే అధికారం సంగతేంటి అని జనసైనికులు ప్రశ్నిస్తున్నారు. ఓట్లు వేసి జనసేనను గెలిపిస్తే అధికారం అదే వస్తుందని పవన్ అంటుంటే.. అధికారం వస్తుందని నమ్మిస్తే ఓట్లు అవే వస్తాయని జనసేన నేతలు అంటున్నారు. తాను కోరుకుంటున్నది అధికారం కాదని, రాష్ట్ర శ్రేయస్సు, ప్రజాశ్రేయస్సు అని పవన్ అంటుంటే.. అధికారం చేజిక్కకుండా ప్రజాశ్రేయస్సు ఎలా సాధిస్తారని పార్టీ నేతలు ప్రశ్నిస్తున్నారు..' అని పేర్కొన్నారు. ప్రస్తుతం జనసేన కేడర్, పవన్‌కు మధ్య జరుగుతున్న వార్ ఇదని తెలిపారు. తెలంగాణలో రాజ్యాధికారం చేపట్టడంలో ఆఖరి వరుసలో ఉందని సర్వేలు చెబుతున్నా తన సత్తా చూపించాలనే ఆతృతతో బీజేపీతో కలిసి పవన్ ఎన్నికల రంగంలోకి దిగడం సాహసోపేతమని పేర్కొన్నారు. తెలంగాణలో రాజ్యాధికారం చేపట్టలేదని తెలిసీ ఓటర్లు తమ ఓట్లను జనసేన–బీజేపీ కూటమికి వేసి ఎందుకు చేతులు కాల్చుకుంటారని ప్రశ్నించారు. ఏపీలో పరిస్థితి మాత్రం వేరని తెలిపారు. పవన్ 60 శాసనసభ సీట్లకు తక్కువ కాకుండా పోటీచేయవచ్చని పేర్కొన్నారు. అధికారం దక్కించుకోవడం పవన్ వంతు అయితే.. జనసేన–టీడీపీ కూటమికి ఓట్లు వేసి నెగ్గించుకోవడం తమ వంతు అని జనసేన కేడర్ దృఢ సంకల్పంతో ఉందని తెలిపారు. జనసేన టీడీపీని కలుపుకొని వైఎస్సార్‌సీపీని ఓడించి రాజ్యాధికారం దక్కించుకోవడానికి, ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి దగ్గరలో ఉందని తెలిపారు. టీడీపీ వెనుక జనసేన అని కాకుండా.. జనసేన వెంట టీడీపీ ఉందని చెప్పి మూడునెలల్లో అధికారంలోకి రావడం తథ్యమని ప్రజలను నమ్మించగలగాలని ఆయన పేర్కొన్నారు.

దళిత మహిళా అధికారిపై
టీడీపీ నేత సోమిరెడ్డి దూషణలు

- నెల్లూరు ఐటీడీఏ పీవోకు ఫోన్ చేసి వ్యక్తిగత దూషణలు
- మాజీ మంత్రి తీరుతో ఆ అధికారి తీవ్ర మనస్తాపం
- ఆమెకు మద్దతుగా రోడ్డెక్కిన గిరిజన సంఘాలు



మాట్లాడుతున్న గిరిజన జేఏసీ అధ్యక్షుడు పాలకీర్తి రవి, తదితరులు

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఓ దళిత మహిళా అధికారిపై దూషణలు చేయడంతో దళిత, గిరిజన వర్గాల్లో ఆగ్రహం పెల్లుబుకుతోంది. నెల్లూరు జిల్లా ఐటీడీఏ పీవోగా పనిచేస్తున్న ఆ అధికారికి ఫోన్ చేసి వ్యక్తిగత దూషణలకు దిగిన ఆడియో సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. ఓ సీనియర్ రాజకీయ నేతగా సమాజంలో హుందాగా ఉండాల్సిన వ్యక్తి తన స్థాయి మరిచి ప్రవర్తించడంపై అన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. సోమిరెడ్డి అనుచరుడు కేసీ పెంచలయ్య గత టీడీపీ పాలనలో ఎస్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రూ.8 లక్షల విలువైన టాటా ఇండికా వాహనాన్ని రాయితీపై పొందారు. దానికి రూ.లక్ష వరకు రాయితీ వస్తుండగా, మిగతాది ప్రతి నెలా రూ.15 వేలు కంతు చెల్లించాల్సి ఉంది. ఇలా కంతులు చెల్లించుకుంటూ ఐదేళ్లలో పూర్తి స్థాయిలో చెల్లించాల్సి ఉంది. కానీ గిరిజన సంఘం నేత ఇప్పటికి కేవలం రూ.60 వేలే చెల్లించాడు. ఆరేళ్లు పూర్తి కావస్తున్నా వాహన కంతులు చెల్లించకపోవడంతో ఐటీడీఏ అధికారులు పలుమార్లు నోటీసులిచ్చారు. కానీ ఆయన నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో నాలుగు రోజుల కిందట వాహనాన్ని సీజ్ చేశారు. దీంతో కోపోద్రిక్తుడైన మాజీ మంత్రి.. ఐటీడీఏ పీవో మందా రాణికి ఫోన్ చేసి వ్యక్తిగత దూషణలకు దిగారు. నువ్వు.. అంటూ ఏకవచనంతో మాట్లాడుతూ దూషించారు. సోమిరెడ్డి దూషణతో మనస్తాపం చెందిన ఆమె జిల్లా కలెక్టర్ హరినారాయణన్‌కు ఫిర్యాదు చేశారు.

సోమిరెడ్డి తీరును నిరసిస్తూ రోడ్డెక్కిన గిరిజన సంఘాలు

దళిత అధికారిపై వ్యక్తిగత దూషణలు చేసిన సోమిరెడ్డి తీరును నిరసిస్తూ శనివారం దళిత, గిరిజన సంఘాలు రోడ్డెక్కి ఆందోళన చేశాయి. ఐటీడీఏ కార్యాలయం వద్ద గిరిజన సంఘ నేత పాలకీర్తి రవి మాట్లాడుతూ కుల సంఘం ముసుగులో సోమిరెడ్డి అనుచరుడిగా ఉన్న వ్యక్తి వాహన కంతులు చెల్లించకుండా విలాస జీవితం గడుపుతున్నారని విమర్శించారు. తన మద్దతుదారుడి వాహనం సీజ్ చేస్తే అదేదో ఘోరం జరిగినట్టు మహిళా అధికారిపై ఫోన్‌లో బెదిరింపులకు దిగి నానా యాగీ చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

పవన్ సీఎం రేసులో లేనట్టే!

బాబుతో భేటీ మరుసటి రోజే సీఎం పదవిపై పవన్ కీలక వ్యాఖ్యలు

- టీడీపీ తనకు సీఎం పదవి కేటాయించే పరిస్థితి లేదన్నట్టు పార్టీ శ్రేణులకు సంకేతాలు
- టీడీపీ అభ్యర్థుల్ని జనసేన గెలిపిస్తేనే సీఎం పదవిపై మాట్లాడదామంటూ వ్యాఖ్య
- అధినేత వ్యాఖ్యలతో ఆశ్చర్యపోయిన పార్టీ శ్రేణులు
- జనసేనకు చంద్రబాబు ఇచ్చే సీట్లే తక్కువ
- మిగతా అన్ని చోట్లా టీడీపీని గెలిపిస్తే ఆ పార్టీకే సొంతంగా మెజార్టీ
- అప్పుడు పవన్‌ను చంద్రబాబు ఎందుకు పట్టించుకుంటారు?
- సీఎం పదవిలో ఎందుకు వాటా ఇస్తారంటూ జనసేనలోనే చర్చ



సాక్షి, అమరావతి: తెలుగుదేశం పార్టీతో పొత్తుతో తాను సీఎం రేసులో లేనన్న విధంగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తన పార్టీ శ్రేణులకు సంకేతాలు ఇచ్చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ ఘోర పరాజయం అనంతరం బుధవారం హైదరాబాద్‌లో చంద్రబాబు, పవన్ భేటీ జరిగింది. ఆ భేటీలో ఏమి చర్చించారో ఎవరికీ తెలియదు. అయితే, ఆ మరుసటి రోజే (గురువారం) ముఖ్యమంత్రి పదవిని తాను కోరుకోవడం లేదని పవన్ విశాఖపట్నంలో జరిగిన సభలో పార్టీ శ్రేణులందరికీ స్పష్టమైన సంకేతాలిచ్చారు. రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీతో పొత్తు తప్పదని ఆ సభలో స్పష్టం చేశారు. జనసేన పోటీ చేసే అన్ని స్థానాల్లో గెలవడంతో పాటు మిగిలిన అన్ని స్థానాల్లో టీడీపీని కూడా గెలిపించాలని చెప్పారు. సీఎం పదవిపై తాను, బాబు మాట్లాడుకుంటామని అన్నారు. అవసరమైతే తనను తాను తగ్గించుకుంటానని కూడా చెప్పారు. పవన్ వ్యాఖ్యలతో ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు కంగుతిన్నారు. తనను తాను తగ్గించుకుంటానంటే సీఎం రేసు నుంచి తప్పుకొన్నట్లేనని ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు భావిస్తున్నారు. అదీ కాక.. పొత్తులో జనసేన పోటీ చేసిన స్థానాల్లో గెలవడం పక్కనపెడితే.. మిగిలిన స్థానాల్లో టీడీపీని జనసేనే గెలిపించడమేమిటని ప్రశ్నిస్తున్నారు. చంద్రబాబు పొత్తుల చరిత్ర పరిశీలిస్తే.. మిత్రపక్షాలనే మోసం చేస్తారన్నది సుస్పష్టమని జనసేన నేతలు చెబుతున్నారు. పొత్తు పెట్టుకున్న పార్టీలకు చంద్రబాబు ఇచ్చేదే అరకొర సీట్లేనని, అక్కడా తన మనుషులను పోటీకి దింపి, పొత్తులో ఉన్న పార్టీనే దెబ్బేసే ఘనుడని, అలాంటి బాబు జనసేనకు ఇచ్చే సీట్లెన్ని, అందులో గెలిచేవెన్ని అని చర్చోపచర్చలు చేస్తున్నారు. ఎక్కువ సీట్లు తీసుకొనే టీడీపీని జనసేన కష్టపడి గెలిపిస్తే.. అప్పుడు మెజార్టీ స్థానాలు గెలిచిన ఆ పార్టీ జనసేనకు ఎందుకు ప్రభుత్వంలో ప్రాతినిధ్యం కల్పిస్తుందని ప్రశ్నిస్తున్నారు. చంద్రబాబు చరిత్ర తెలిసిన వారెవరూ ఇలాంటి భ్రమలు పెట్టుకోరని స్పష్టంగా చెప్పేస్తున్నారు. ఈ విషయాలన్నీ తెలిసి కూడా పవన్ ఇలా మాట్లాడారంటే.. ఆయన సీఎం పదవిపై ఆశ వదులుకున్నట్లేనని భావిస్తున్నారు. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన భేటీలో జనసేనకు చాలా తక్కువ సీట్లిస్తామని చంద్రబాబు చెప్పి ఉంటారని, ముఖ్యమంత్రి పదవిపై సైతం ఎటువంటి పంపకాలకు అవకాశమే లేదని తేల్చి చెప్పి ఉంటారని, అందువల్లే పవన్ విశాఖలో అటువంటి వ్యాఖ్యలు చేశారని జనసేన నాయకులు అంటున్నారు.

తొలి నుంచి పవన్ నోట భిన్నమైన మాటలే..

జనసేన పార్టీ ఏర్పాటు నుంచీ సొంత పార్టీ ప్రయోజనాలకన్నా, చంద్రబాబు, తెలుగు దేశం పార్టీ ప్రయోజనాలకే పవన్ పెద్ద పీట వేస్తున్నారని బలమైన ప్రచారం ఉంది. అదే నిజమని నిరూపించేలా పవన్ పలు మార్లు వ్యాఖ్యలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి అభ్యర్థిత్వంపై రకరకాలుగా మాట్లాడుతున్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన – టీడీపీతో పొత్తుపై చర్చ మొదలైనప్పుడు, పవన్‌కు కూడా సీఎం పదవిని కేటాయించాలని టీడీపీని కోరాలని పార్టీ శ్రేణుల నుంచి పెద్ద ఎత్తున డిమాండ్లు వచ్చాయి. దీనిపై పవన్ స్పందిస్తూ.. తాను సీఎం పదవిని చేపట్టడానికి సిద్ధమంటూ కొన్ని సందర్భాల్లో, 2019లో రెండు చోట్లా ఓడిపోయాక ఇప్పుడు టీడీపీని సీఎం పదవి ఎలా అడుగుదామంటూ పార్టీ నాయకులందరినీ గందరగోళపరుస్తూ మరోసారి మాట్లాడారు. ఆ తర్వాత రెండ్రోజులకే మళ్లీ సీఎం పదవిని చేపట్టడానికి సిద్ధమని అన్నారు. టీడీపీ కోరకముందే పొత్తుకు పవన్ సిద్ధపడటం, జనసేనకు కేటాయించే సీట్లు ప్రాధాన్యతే కాదన్నట్టు మాట్లాడుతున్న తమ అధినేత అజెండా ఏమిటో స్పష్టంగా తెలిసిపోతోందని జనసేన నేతల్లో చర్చ సాగుతోంది.

రాష్ట్రానికి మరిన్ని శ్రీసిటీలు కావాలి

సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని



శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డిని సన్మానిస్తున్న కొమ్మినేని

సాక్షి, అమరావతి/సత్యవేడు (తిరుపతి జిల్లా): శ్రీసిటీ తరహాలో రాష్ట్రంలో మరిన్ని పారిశ్రామిక పార్కులు అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని సి.ఆర్.మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధిలో శ్రీసిటీ కొత్తపుంతలు తొక్కుతుందని కితాబిచ్చారు. శనివారం ఆయన శ్రీ సిటీని సందర్శించి పరిశ్రమలను పరిశీలించారు. 2008లో దివంగత నేత ఏర్పాటు చేసిన శ్రీ సిటీ ఇప్పటి వరకు సుమారు 2 లక్షల 50 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించిందని తెలిపారు. 28 దేశాలకు చెందిన పరిశ్రమలు ఇక్కడ ఏర్పాటయ్యాయని, దేశంలో విదేశీ పెట్టుబడుల అనువుగా భావించే 10 ముఖ్య ప్రాంతాల్లో శ్రీ సిటీ ఒకటిగా నిలవడం గర్వకారణమన్నారు. శ్రీ సిటీ ద్వారా 65 వేల మందికి ప్రత్యక్షంగానూ, 2.5 లక్షల మందికి పరోక్షంగానూ ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పారిశ్రామిక అభివృద్ధి లక్ష్యానికి అనుగుణంగా పలు పరిశ్రమలు రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్న సంగతిని ఆయన గుర్తు చేశారు. కొమ్మినేనిని శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్రసన్నారెడ్డి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఓఎస్‌డీ ఎస్. శ్రీనివాస్ జీవన్, శ్రీసిటీ జీఎం రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలో ఐటీ సోదాలు

విజయవాడ స్పోర్ట్స్: విజయవాడలో ఐటీ సోదాలు సంచలనం సృష్టిస్తున్నాయి. కేంద్ర భద్రతా బలగాల నడుమ ఐటీ అధికారులు బృందాలుగా సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ తనిఖీల్లో కీలక డాక్యుమెంట్లు సీజ్‌చేసి క్షేత్రస్థాయిలో కూపీ లాగుతున్నట్లు సమాచారం. ఎంజీ రోడ్డులోని ఆంజనేయ జ్యూయలర్స్‌లో రెండురోజుల నుంచి తనిఖీలు చేస్తూనే ఉన్నారు. అధికారులు షోరూమ్‌లోకి ప్రవేశించిన వెంటనే షట్టర్లు మూసేయడంతోపాటు నో సేల్స్ బోర్డు తగిలించి, షోరూమ్ సిబ్బందిని బయటకు పంపించి అకౌంటెంట్లు, మేనేజర్ల సమక్షంలో రికార్డుల్ని పరిశీలిస్తున్నారు. తవ్వేకొద్దీ అక్రమాల డొంక కదులుతున్నట్టు తెలుస్తోంది. మరో రెండురోజులు ఈ సోదాలు జరిగే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. షోరూమ్ నిర్వాహకులు బంగారం అక్రమ రవాణా, పన్ను ఎగవేతకు పాల్పడ్డారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా వీటిపైనే అధికారులు ఆరాతీస్తున్నట్టు తెలుస్తోంది. క్రయవిక్రయాలకు సంబంధించి సాఫ్ట్, హార్డ్ కాపీలను నిశితంగా పరిశీలించి, వాటి లెక్కలను అడుగుతున్నట్లు తెలిసింది.

క్లుప్తంగా...

ఏపీలో డెంగీ మరణాలు లేవు
లోక్‌సభలో కేంద్రం వెల్లడి

సాక్షి, న్యూఢిల్లీ: గత నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో డెంగీ వల్ల ఎవ్వరూ మృతి చెందలేదని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ఎస్పీ సింగ్ భగేల్ తెలిపారు. దేశవ్యాప్తంగా డెంగీ కేసులు, మృతుల గురించి పలువురు లోక్‌సభ సభ్యులు ప్రశ్నించగా.. సహయ మంత్రి బదులిచ్చారు. ఈ ఏడాది ఇప్పటివరకు 2,34,427 మంది డెంగీ బారిన పడగా.. 274 మంది మరణించారని చెప్పారు. అత్యధికంగా బీహార్‌లో 74 మంది మృతి చెందారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో 2020లో 925, 2021లో 4,760, 2022లో 6,391, 2023లో నవంబర్ వరకు 5,936 కేసులు నమోదవ్వగా.. ఒక్కరూ మృతి చెందలేదని కేంద్ర మంత్రి చెప్పారు. తెలంగాణలో 2020లో 2,173, 2021లో 7,135, 2022లో 8,972 కేసులు నమోదవ్వగా.. ఒక్కరూ మృతి చెందలేదని తెలిపారు. కానీ 2023లో నవంబర్ వరకు 7,894 కేసులు నమోదవ్వగా.. ఒకరు మరణించారని చెప్పారు. .

శ్రీవారి సేవలో ఆర్జేడీ అధినేత లాలూ



ఆలయం వెలుపల లాలూ కుటుంబ సభ్యులు

తిరుమల : ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబ సమేతంగా శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వేకువ జామున లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన సతీమణి రబ్రీ దేవి, కుమారుడు తేజస్వి యాదవ్, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి సుప్రభాత సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనం అనంతరం వీరికి వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం తేజస్వీ యాదవ్ మాట్లాడుతూ.. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారిని వేడుకున్నట్టు చెప్పారు.

మళ్లీ వైఎస్సార్‌సీపీదే విజయం
మంత్రి ఆర్కే రోజా



రాజానగరం: రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో మరోసారి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వస్తుందని, జగన్‌మోహన్‌రెడ్డి రెండో పర్యాయం కూడా సీఎం అవుతారని రాష్ట్ర టూరిజం, సాంస్కృతిక, యువజన, క్రీడాశాఖ మంత్రి ఆర్‌కే రోజా స్పష్టం చేశారు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరంలో ఆమె మీడియాతో మాట్లాడారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల పై మీడియా అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. తెలంగాణకు, ఆంధ్రాకు అస్సలు పోలికే లేదన్నారు. అక్కడ ప్రజలకు ఐదేళ్ల అధికారంలో ఉన్న వారు ఏం చెప్పారో, ఏ హామీలిచ్చారో, ఏ విధంగా అమలు చేశారో అక్కడ విషయాలన్నారు. ఏపీలో మేనిఫెస్టోతో చెప్పిన హామీలన్నింటినీ అమలు చేసి చూపిన ఘనత జగన్ సర్కారుకు దక్కిందన్నారు. పేదల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సీఎంగా జగన్‌కు ప్రజల్లో చెక్కుచెదరని ఆదరాభిమానాలు ఉన్నాయన్నారు.

సౌత్ అండ్ వెస్ట్ జోన్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు ప్రారంభం

రాజానగరం : తూర్పుగోదావరి జిల్లా ఆదికవి నన్నయ వర్సిటీలో శనివారం సౌత్ అండ్ వెస్ట్ జోన్ వెయిట్ లిఫ్టింగ్ మెన్ అండ్ ఉమెన్ చాంపియన్ షిప్ 2023–24 పోటీలు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి ఆర్‌కే రోజా ఈ పోటీలను ప్రారంభించారు. నాలుగు రోజులు జరగనున్న పోటీల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, గుజరాత్, పాండిచ్చేరి, గోవా రాష్ట్రాల నుంచి 90 వర్సిటీలకు చెందిన సుమారు 800 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారు.

నేడు నేవీ డే
పాక్‌పై విజయానికి ప్రతీకగా ఏటా నౌకాదళ దినోత్సవం

సాక్షి, విశాఖపట్నం: భారత్ పాకిస్తాన్ మధ్య జరిగిన యుద్ధంలో విజయానికి ప్రతీకగా ఏటా డిసెంబర్ 4న నౌకాదళ దినోత్సవం (నేవీ డే) నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం విశాఖలోని తూర్పు నౌకాదళ ప్రధాన కేంద్రంలో జరుగుతుంది. ఈ ఏడాది మిచాంగ్ తుపాను కారణంగా 4న జరగాల్సిన వేడుకలను 10కి వాయిదా వేశారు. తూర్పు నౌకాదళం ఆధ్వర్యంలో ఆర్‌కే బీచ్ వద్ద ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటల నుంచి ఈ ప్రదర్శనలు ప్రారంభమవుతాయి. నేవీ యుద్ధ నౌకలు, యుద్ధ విమానాలు, సబ్‌మెరైన్స్, హెలికాప్టర్లతో సిబ్బంది విన్యాసాలను ప్రదర్శిస్తారు. సుమారు 2 వేలమంది నౌకాదళ సిబ్బంది ఈ విన్యాసాల్లో పాలుపంచుకుంటారు. వీటిని ప్రజలు ప్రత్యక్షంగా వీక్షించవచ్చు.

ముఖ్య అతిథిగా గవర్నర్ నజీర్

నౌకాదళ దినోత్సవానికి ఈ ఏడాది ముఖ్య అతిథిగా గవర్నర్ అబ్దుల్ నజీర్ హాజరు కానున్నారు. ప్రత్యేక విమానంలో మధ్యాహ్నం 12.30 గంటలకు విశాఖ విమానాశ్రయం చేరుకుని 1 గంటకు పోర్టు గెస్ట్‌హౌస్‌కు వస్తారు. సాయంత్రం 4.15 గంటలకు నేవీ విన్యాసాలకు హాజరవుతారు. సాయంత్రం 5.35 గంటల వరకు అక్కడే ఉండి, అనంతరం తూర్పు నౌకాదళ (ఈఎన్‌సీ) చీఫ్ వైస్ అడ్మిరల్ రాజేష్ పెందార్కర్ ఆధ్వర్యంలో నేవీ హౌస్‌లో 'ఎట్ హోం' పేరిట నిర్వహించే తేనీటి విందుకు హాజరవుతారు. తిరిగి రాత్రికి రాజ్‌భవన్‌కు చేరుకుంటారు.

ఏపీకి జగనే ఎందుకు కావాలంటే.. వివరించే కార్యక్రమంలో భాగంగా..



విశాఖపట్నంలోని సుందరయ్యనగర్‌లో సంక్షేమ పథకాలతో కూడిన బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీ ఎంవీవీ



పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో సంక్షేమ పట్టికను ఆవిష్కరిస్తున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు



శ్రీకాకుళం జిల్లా కత్తివరంలో మహిళకు పథకాల బ్రోచర్‌ను అందిస్తున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి తదితరులు

'గిట్టుబాటు'పై తడబాట్లు..

జగనన్న పాల వెల్లువపై విషం కక్కుతున్న రామోజీ

- జేపీవీ ప్రారంభం కాని జమ్మలమడుగులో అమూల్ గిట్టుబాటు ధర ఇవ్వడంలేదంటూ పెడబొబ్బలు
- జేపీవీ ఇంకా ప్రారంభం కాలేదంటే అమూల్ ఇంకా అక్కడకు వెళ్లలేదనే కదా అర్థం..
- మరి అలాంటప్పుడు అమూల్ గిట్టుబాటు ధరలు ఎలా ఇస్తుంది?
- పాల ఉత్పత్తి అధికంగా ఉన్నప్పుడు సేకరణ ధర తగ్గిస్తూ.. తక్కువగా ఉన్నప్పుడు పెంచుతూ ప్రైవేట్ డెయిరీలు మాత్రం దోచేస్తున్నాయి
- అమూల్ మాత్రం ఎస్ఎన్ఎఫ్, ఫ్యాట్ శాతానికి అనుగుణంగా ధరల నిర్ణయం
- పైగా.. పాలుపోసిన 10 రోజుల్లో రైతుల ఖాతాల్లో నిక్కచ్చిగా డబ్బులు జమ
- ఇవన్నీ తెలిసినా సీఎం జగన్ ప్రతిష్టను దిగజార్చడం, ప్రభుత్వంపై బురదజల్లడమే ఈనాడు పని
- ప్రైవేట్ డెయిరీల అరాచకాన్ని ఎండగట్టకుండా సర్కారుపై ఈనాడు క్షుద్ర రాతలు

సాక్షి, అమరావతి: అతికినట్లు అబద్ధం చెప్పాలని ఈనాడు రామోజీరావు తెగ తాపత్రయపడతారు. కానీ, ఆ తడబాటులో చెప్పకుండానే ఆయన నిజాలు చెప్పేస్తూ ఉంటారు. ఎందుకంటే.. సీఎం వైఎస్ జగన్, రాష్ట్ర ప్రభుత్వంపై తారాస్థాయిలో ఆయనకున్న అక్కసు, విద్వేషం వెళ్లగక్కడంలో ఆయన ఏం చేస్తున్నారో.. ఏం రాస్తున్నారో తెలుసుకోలేని స్థితిలోకి వెళ్లిపోయారు. తాజాగా.. వైఎస్సార్ జిల్లా జమ్మలమడుగులో అమూల్ సంస్థవల్లే గిట్టుబాటు ధర లభించడంలేదని.. అమూల్ ఉద్దేశ్యపూర్వకంగానే పాల సేకరణ ధరలు తగ్గించేసిందని పెడబొబ్బలు పెడుతూ ఈనాడు ఎప్పటిలాగే సిగ్గూఎగ్గూ గాలికొదిలేసి 'రోడ్డెక్కిన పాడి రైతులు' అంటూ చేతికొచ్చింది ఎడాపెడా రాసిపారేసింది. నిజానికి.. అసలు జగనన్న పాల వెల్లువ (జేపీవీ) పథకం ఆ మండలంలో ఇంకా శ్రీకారం చుట్టనేలేదు. అలాంటప్పుడు అమూల్ పాల సేకరణ ధరలు ఎలా ఇస్తుంది? ఈ మండలంలో జేపీవీ ఇంకా ప్రారంభం కాలేదంటే అమూల్ ఇంకా అక్కడకు వెళ్లలేదనే కదా అర్థం. మరి అమూల్ నుంచి గిట్టుబాటు ధర ఎలా లభిస్తుంది? ఇంత చిన్న లాజిక్‌ను రామోజీ ఎలా మిస్సయ్యారు? ఇక ఇదే జిల్లాలో ఇప్పటికే కొన్ని మండలాల్లో అమలవుతున్న జేపీవీతో పాడి రైతులు ఎంతో లబ్ధిపొందుతున్నారు. ఇది ఎవరూ కాదనలేని నిజం. కానీ, జమ్మలమడుగులో పాడి రైతులు పాలు నేలపాలు చేశారంటే అక్కడున్న ప్రైవేట్ డెయిరీలు లేదా ప్రైవేట్ వ్యాపారులు సరైన ధరలు ఇవ్వడంలేదనే కదా అర్థం. పాడి రైతుల నిరసనతో అక్కడ అమూల్ అవసరం ఎంతుందో దీనిబట్టి తెలీడంలేదా రామోజీ.. అబద్ధం చెప్పాలన్న ఆతృతలో నిజం కక్కేసి మీ నిజ స్వరూపాన్ని బయటపెట్టుకున్నారు కదా.. అలాగే, ఈ ఉదంతంతో అక్కడ అమూల్ అవసరం ఎంతుందో స్పష్టం చేస్తోంది కదా..!

అసలు విషయం ఏమిటంటే..

వైఎస్సార్ జిల్లా జమ్మలమడుగు ఆర్డీఓ కార్యాలయం వద్ద కొంతమంది పాడి రైతులు తమకు గిట్టుబాటు ధర రావడం లేదంటూ తమ వెంట తెచ్చుకున్న పాలతో గాంధీ విగ్రహానికి క్షీరాభిషేకం చేసి మరికొంత నేలపాలు చేసి నిరసన తెలిపారు. ఈ మండలంలో పాల వ్యాపారులతోపాటు ప్రైవేటు డెయిరీలు పాడి రైతుల నుంచి పాలు సేకరిస్తున్నాయి. మొన్నటి వరకు లీటర్ రూ.80 వరకు చెల్లించేవారు. పాల ఉత్పత్తి పెరిగిందనే సాకుతో ఇప్పుడు వీరు పాల సేకరణ ధరను రూ.55కు మించి ఇవ్వడంలేదు. దీంతో తమకు గిట్టుబాటు ధర రావడం లేదంటూ వారంతా నిరసన వ్యక్తంచేశారు. కానీ, ఇందులోని నిజానిజాలు ఏమీ తెలుసుకోకుండా.. ఒకవేళ తెలిసినా తెలీనట్లు నటిస్తూ జగనన్న పాల వెల్లువ పథకం కింద పాలు సేకరిస్తున్న అమూల్ సంస్థవల్లే గిట్టుబాటు ధర లభించడంలేదని.. అమూల్ కావాలనే పాల సేకరణ ధరలు తగ్గించేసిందని ఈనాడు నిస్సిగ్గుగా ఆరోపించింది.



రోడ్డెక్కిన పాడి రైతులు
- వైయస్ఆర్ జిల్లాలో పాలు పారబోసి నిరసన
- సేకరణ, గిట్టుబాటు ధర

విజయవంతంగా అమలవుతుంటే..

నిజానికి.. డిసెంబర్ 2020లో జగనన్న పాలవెల్లువ (జేపీవీ) పథకాన్ని ప్రారంభించిన జిల్లాల్లో వైఎస్సార్ జిల్లా కూడా ఒకటి. ఈ జిల్లాలో చక్రాయపేట, లింగాల, పులివెందుల, సింహాద్రిపురం, తొండూరు, వేంపల్లి, వేముల మండలాల్లోని 100 గ్రామాల్లో ఈ పథకానికి శ్రీకారం చుట్టారు. అనంతరం పెండ్లిమర్రి, వీరపునాయనపల్లి మండలాలకు విస్తరించారు. ప్రారంభంలో 1,483 మహిళా పాడి రైతుల నుంచి రోజుకు 4,066 లీటర్ల పాలు సేకరించే వారు. ప్రస్తుతం ఈ తొమ్మిది మండలాల పరిధిలో 162 గ్రామాల్లో పాలుపోసేవారి సంఖ్య 4,416 మందికి చేరగా, రోజుకు 23,964 లీటర్లు పాలు సేకరిస్తున్నారు. ఇక పాల సేకరణ ధరలను అమూల్ సంస్థ మూడేళ్లలో ఏడుసార్లు పెంచింది. గేదె పాలకు లీటర్‌కు రూ.71.47 నుంచి రూ.89.76కు, ఆవు పాలకు లీటర్‌కు రూ.34.20 నుంచి రూ.43.69కు చొప్పున పెంచారు. గేదె పాలపై లీటర్‌కు రూ.18.29, ఆవుపాలపై లీటర్‌కు రూ. 9.49 చొప్పున పెంచారు. పైగా ఈ జిల్లాలో ఇప్పటివరకు 471.30 టన్నుల పశువుల దాణాను 2,100 మంది మహిళా పాడి రైతులకు పంపిణీ చేశారు. ఏడాదిలో 180 రోజులపాటు పాలుపోసిన రైతులకు రాయల్టీ ఇన్సెంటివ్ రూపంలో రూ.4.93 కోట్లు చెల్లించారు. ఇదే జిల్లాలోని 20 మండలాల్లో మరో 270 గ్రామాల్లో విస్తరించేందుకు కసరత్తు చేస్తున్నారు.

విచ్చలవిడిగా ప్రైవేట్ డెయిరీల దోపిడీ..

అమూల్ పనితీరు ఇలా ఉంటే.. సాధారణంగా ప్రైవేటు డెయిరీలు, పాల వ్యాపారులు మాత్రం పాల ఉత్పత్తి అధికంగా ఉన్నప్పుడు పాల సేకరణ ధరలు తగ్గించడం.. ఉత్పత్తి తక్కువగా ఉన్నప్పుడు పెంచడం వంటి జిమ్మిక్కులు చేస్తూ పాడి రైతులను దోచుకుంటుంటారు. కానీ, అమూల్ మాత్రం ఎప్పుడైనా ఒకే విధంగా ఎస్ఎన్ఎఫ్, ఫ్యాట్ శాతానికి అనుగుణంగా ధరలు నిర్ణయిస్తూ అణా పైసలతో సహా పాలుపోసిన 10 రోజుల్లో వారి ఖాతాల్లో జమచేస్తోంది. ఈ నేపథ్యంలో.. జమ్మలమడుగు రాజుపాలెం, పెద్దముడియం మండలాల్లో జేపీవీ ప్రాజెక్టును విస్తరించేందుకు కార్యాచరణ సిద్ధం చేశారు. వాస్తవానికి జమ్మలమడుగు మండలంలో ఏ ఒక్క గ్రామంలోనూ జేపీవీ ప్రారంభించలేదు, అమూల్ పాలసేకరణ జరగడంలేదు. కానీ, ఈ వాస్తవాలేమీ తెలుసుకోకుండా గిట్టుబాటు ధర కల్పనలో విఫలమైన ప్రైవేటు డెయిరీలను ఎండగట్టడం మానేసి, దాన్ని ప్రభుత్వానికి ఆపాదించి, సీఎం వైఎస్ జగన్ సొంత జిల్లాలోనే అమూల్ సంస్థ గిట్టుబాటు ధర ఇవ్వడంలేదంటూ ఈనాడు పెడబొబ్బలు పెట్టింది. ప్రభుత్వంపై రామోజీకి అక్కసు, ఆక్రోశం ఏ స్థాయిలో ఉందో మరోసారి తేటతెల్లమైంది.

బల్క్ డ్రగ్ పార్కు స్థలం మార్పునకు కేంద్రం ఆమోదం
కాకినాడ నుంచి నక్కపల్లికి మార్పు

సాక్షి, అమరావతి: బల్క్ డ్రగ్ పార్కును కాకినాడ నుంచి అనకాపల్లి జిల్లా నక్కపల్లికి మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ పార్కును కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వ సంయుక్త భాగస్వామ్యంతో 2 వేల ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడ రూ.2,190 కోట్లతో ఫార్మాస్యూటికల్ పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తారు. ఇందు కోసం రూ.1,000 కోట్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం భూమిని సమకూరుస్తోంది. అయితే, ప్రభుత్వ భూమి మాత్రమే ఉండాలని కేంద్రం మార్గదర్శకాల్లో స్పష్టం చేసింది. దీంతో కాకినాడ నుంచి నక్కపల్లి ప్రాంతానికి ఈ పార్కును మార్చారు. నక్కపల్లి వద్ద ఏపీఐఐసీ భూమి అందుబాటులో ఉండటం, అక్కడ ఇప్పటికే ఫార్మా రంగానికి చెందిన పలు పరిశ్రమలు ఉండటంతో రాష్ట్ర మంత్రివర్గం ఇటీవల ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, త్వరలోనే టెండర్లను న్యాయ పరిశీలనకు (జ్యుడిషియల్ ప్రివ్యూకు) పంపుతామని ఏపీఐఐసీ వీసీ ఎండీ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. న్యాయపరిశీలన అనంతరం ఆమోదం రాగానే టెండర్లు పిలుస్తామని చెప్పారు. చైనా నుంచి ఫార్మా దిగుమతులను అరికట్టాలన్న ఉద్దేశంతో దేశంలో మూడు బల్క్ డ్రగ్ పార్కులు ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించింది. తెలంగాణ వంటి 16 రాష్ట్రాలతో పోటీ పడి రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును దక్కించుకుంది. పూర్తిగా పర్యావరణహితమైన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ పార్కును అభివృద్ధి చేస్తారు. దీని ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఫార్మా హబ్‌గా తయారవుతుందని, రూ.14,340 కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షిస్తుందని అంచనా. ఇక్కడ 30,000 మందికి ప్రత్యక్షంగా, 40,000 మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుందని భావిస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 200కు పైగా ఫార్మా యూనిట్లు ఉన్నాయి. బల్క్ డ్రగ్ పార్కు ద్వారా అదనంగా 100కు పైగా యూనిట్లు వస్తాయని బల్క్ డ్రగ్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ ప్రతినిధులు అంచనా వేస్తున్నారు.

అర్హులందరికీ పథకాల ఫలాలు అందాలి

- సంకల్ప యాత్ర లక్ష్య సాధనలో ప్రజలే అంబాసిడర్లు
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్
- ఎన్టీఆర్ జిల్లా రాయనపాడులో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రారంభం



వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో పాల్గొన్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

విజయవాడ రూరల్: వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లక్ష్య సాధనలో ప్రజలే అంబాసిడర్లని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ పథకాల ఫలాలను పొందాలనే గొప్ప లక్ష్యంతో ప్రధాని మోదీ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని చెప్పారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం రాయనపాడులో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం ప్రారంభించారు. ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్(ఐఈసీ) వాహనాన్ని, కేంద్ర పథకాల స్టాల్స్‌ను సందర్శించారు. అనంతరం విశేష సేవలందించిన ఏఎన్ఎం దుర్గాభవానీ, ఆశావర్కర్ వీరాంజనేయమ్మ, శానిటేషన్ వర్కర్ పరమేశ్వరి, అంగన్‌వాడీ వర్కర్ హిమబిందు, సేంద్రియ వ్యవసాయంతో స్ఫూర్తిగా నిలిచిన పువ్వాడ రమేశ్, గ్రామ వలంటీరు స్వాతి శ్యామలను ఆమె సత్కరించారు. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. వివక్షకు తావు లేకుండా 2047నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రధాని మోదీ కృషి చేస్తున్నారని వివరించారు. ఇందులో భాగంగానే నవంబర్ 15 నుంచి దేశవ్యాప్తంగా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జరుగుతోందన్నారు. పేదలందరి అభివృద్ధికి అన్నివిధాలుగా సహకరించాలనే ఉద్దేశంతో మోదీ గ్యారెంటీ వ్యాన్ గ్రామగ్రామానికీ వెళుతోందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యాల సాధనకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నాయని చెప్పారు. మహిళా సాధికారత సాధనలో ప్రధాని మోదీ, సీఎం జగన్ ఎల్లప్పుడూ ముందుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు, జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, ఎస్ఎల్‌బీసీ కన్వీనర్ ఎం.రవీంద్రబాబు, ఉన్నతాధికారులు మొహమ్మద్ దివాన్, మోనాలిసా దాస్ తదితరులు పాల్గొన్నారు.

కమ్మపల్లిలో టీడీపీ మూకల దౌర్జన్యం



గాయాలతో ఆస్పత్రిలో చేరిన సాక్షి విలేకరి సాహిద్, స్థానికుడు వసీం

సాక్షి, తిరుపతి: చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సోమల మండలం కమ్మపల్లిలో శనివారం టీడీపీ వర్గాలు దౌర్జన్యాలకు పాల్పడ్డాయి. గతంలో పనిచేసిన సంఘమిత్రను రికార్డులు అడిగిన ప్రస్తుత సంఘమిత్రపై దాడిచేశాయి. ఈ విషయం తెలిసి కవరేజీకి వెళ్లిన సాక్షి విలేకరిపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. చివరికి పోలీసులపైనా తిరగబడ్డారు. కమ్మపల్లిలో గతంలో సంఘమిత్రగా పనిచేసిన టీడీపీ సానుభూతిపరురాలు మమత గ్రూపు సభ్యులతోపాటు తన బంధువులు, తన సామాజికవర్గం వారికి ఎక్కువగా రుణాలిప్పించారు. సభ్యులు తిరిగి చెల్లించిన సొమ్మును తన బంధువులు, సామాజికవర్గం వారి రుణాలు తీర్చేందుకు జమచేశారు. రూ.2.5 లక్షలు చెల్లించాలని బ్యాంకు నోటీసులు ఇవ్వడంతో సభ్యులు ఏపీఎం శివకుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన విచారణలో అవకతవకలు వెలుగులోకి వచ్చాయి. దీంతో మమతను తొలగించి భార్గవిని సంఘమిత్రగా నియమించారు. డ్వాక్రా సంఘాలకు సంబంధించిన రికార్డులు ఇవ్వమని పలుమార్లు మమతను అడిగినా స్పందించలేదు. రికార్డుల్ని మహారాష్ట్రలోని మునిరత్నంనాయుడి వద్ద దాచారు. రికార్డులు ఇవ్వడంలేదని భార్గవి ఫిర్యాదు చేయగా.. పోలీసులు విచారణ నిమిత్తం శనివారం మునిరత్నంనాయుడు, మమతలను పిలిపించారు. రికార్డులు ఊళ్లో ఇస్తానని మమత చెప్పడంతో సంఘమిత్ర భార్గవి, సభ్యులు కమ్మపల్లి చేరుకున్నారు. అయితే మమతకు సంబంధించిన వారంతా సంఘమిత్ర భార్గవి ఇంటిని చుట్టుముట్టి వీరంగం చేశారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఓ యువతి దుస్తులు చించి కొట్టారు. భార్గవి, స్థానికులు సమాచారం ఇవ్వడంతో పోలీసులు, విలేకరులు అక్కడికి చేరుకున్నారు. ఈ ఘటనలను చిత్రీకరిస్తున్న సాక్షి విలేకరి సాహిద్ నుంచి టీడీపీ శ్రేణులు మొబైల్ ఫోన్ లాక్కుని ధ్వంసం చేశారు. టీడీపీకి చెందిన చిట్టిబాబునాయుడు, మునిరత్నంనాయుడు, రమేష్‌నాయుడు, హరీష్‌నాయుడు, యువరాజ్ నాయుడు, గిరినాయుడు, త్రిలోక్‌నాయుడు, దేవరాజులునాయుడు సాక్షి విలేకరి సాహిద్ జుట్టుపట్టుకుని, దుస్తులు విప్పి మూకుమ్మడిగా దాడిచేశారు. అడ్డొచ్చిన వసీంపైనా దాడిచేశారు. దాడిలో తీవ్రంగా గాయపడిన సాక్షి విలేకరి సాహిద్, వసీంలను స్థానికులు ఆస్పత్రికి తరలించారు. కొందరు టీడీపీ వర్గీయులు పోలీసు వాహనం గాలితీసేసి పోలీసులపై దాడికి దిగారు.

● తెలంగాణ

కొలువు దీరిన తెలంగాణ మూడో శాసనసభ

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర మూడో శాసనసభ శనివారం కొలువుదీరింది. ఉదయం 11.00 గంటలకు శాసనసభ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ప్రొటెం స్పీకర్‌గా నియమితులైన చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ ఎమ్మెల్యేల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. తొలుత సీఎం రేవంత్ రెడ్డి.. ఆ తర్వాత ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు సీతక్క, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్‌రావు ప్రమాణం చేశారు. అనంతరం మహిళా ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారం చేసిన తరువాత అక్షర క్రమంలో సభలోని సభ్యులతో ప్రమాణం చేయించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 61 మంది, బీఆర్ఎస్ నుంచి 32 మంది, ఎంఐఎం నుంచి ఆరుగురు, సీపీఐ నుంచి గెలిచిన ఒక్కరు ఎమ్మెల్యేలుగా ప్రమాణం చేశారు. ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ఒవైసీని నియమించడాన్ని నిరసిస్తూ బీజేపీకి చెందిన 8 మంది సభ్యులు సభకు హాజరు కాలేదు. కాలు జారి పడిన కారణంగా శస్త్ర చికిత్స చేయించుకొన్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయనకు సహాయకారిగా ఉన్న మాజీ మంత్రి కె. తారక రామారావు సహా ఏడుగురు బీఆర్ఎస్ సభ్యులు, వ్యక్తిగత కారణాలతో ముగ్గురు కాంగ్రెస్ సభ్యులు ప్రమాణస్వీకార కార్యక్రమానికి గైర్హాజరయ్యారు.

ఏపీలో రైల్వేల అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది

- సీఎం జగన్ పాలనా విధానాలు భేష్
- రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్



కప్పస్తంభానికి మొక్కుకుంటున్న మంత్రి అశ్విని వైష్ణవ్

సాక్షి, విశాఖపట్నం/సింహాచలం/సాక్షి ప్రతినిధి విజయనగరం : ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే వ్యవస్థ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని.. అందుకే బడ్జెట్‌లో ఇప్పటివరకూ ఏపీకి రూ.8,406 కోట్లు కేటాయించామని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా శనివారం ఉదయం విశాఖ చేరుకున్న ఆయన సింహాచలం స్టేషన్‌ని సందర్శించారు. అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్‌లో భాగంగా రూ.20 కోట్లతో జరుగుతున్న స్టేషన్ అభివృద్ధి పనుల్ని బీజేపీ నేతలతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విశాఖ రైల్వేస్టేషన్‌కు శాటిలైట్ స్టేషన్‌గా సింహాచలంను అభివృద్ధి చేస్తున్నట్లు ప్రకటించారు. విశాఖ కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వేజోన్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోందనీ.. ఇప్పటికే రూ.106 కోట్లు జోన్ నిర్మాణానికి కేటాయించామని ఆయన గుర్తుచేశారు. దీనిపై సీఎం వైఎస్ జగన్, సీఎస్, స్పెషల్ సీఎస్‌తో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని.. త్వరగా సమస్యని పరిష్కరించి.. జోన్ నిర్మాణ కార్యకలాపాలు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నామని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఇక ఉత్తరాంధ్రలోని 72 రైల్వేస్టేషన్లలో 15 స్టేషన్లని ఎంపిక చేసి ప్రపంచస్థాయి స్టేషన్లుగా అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. త్వరలోనే మరిన్ని వందేభారత్ సర్వీసులు పట్టాలెక్కనున్నట్లు ఆయన తెలిపారు. విజయనగరం జిల్లా కంకటాపల్లి రైలు ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు కొనసాగుతోందని వివరించారు. మరోవైపు.. దేశంలో 5జీ మొబైల్ సర్వీసులు విస్తరించే ప్రక్రియ విజయవంతంగా జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ జీవీఎల్, వాల్తేరు డీఆర్ఎం సౌరభ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అప్పన్నను దర్శించుకున్న మంత్రి..

అంతకుముందు.. కేంద్రమంత్రి సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ ధ్వజస్తంభం వద్ద దేవస్థానం అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

కేకే మార్గంలో డబుల్ లైన్

ఇక అరకు వెళ్లే కొత్తవలస–కిరండూల్ (కేకే) రైలు మార్గంలో రెండో లైన్ వేయడానికి ఏర్పాట్లుచేస్తున్నట్టు కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్ వెల్లడించారు. వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా శనివారం ఆయన విజయనగరం జిల్లా వేపాడ మండలం వీలువర్తిలో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రంలో సీఎం వైఎస్ పరిపాలనా విధానాలు బాగున్నాయని ప్రశంసించారు. కేంద్ర నుంచి మద్దతు ఉంటుందని చెప్పారు. ప్రధాని మోదీ సందేశాన్ని లైవ్‌లో నాయకులు, ప్రజలు తిలకించారు.

● తెలంగాణ

సీనియర్లకు ప్రాధాన్యం.. జూనియర్లకు కీలకం

మంత్రులకు శాఖలను కేటాయించిన తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి

సాక్షి, హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ కేబినెట్ ఏర్పాటైన మూడో రోజున మంత్రులకు శాఖల పంపిణీ జరిగింది. సీఎంగా రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎంగా భట్టి విక్రమార్క, మరో 10 మంది మంత్రులుగా ఈనెల 7న ప్రమాణం స్వీకారం చేసిన విషయం తెలిసిందే. వారికి సీఎం రేవంత్ శనివారం శాఖలను కేటాయించారు. పురపాలక, హోంశాఖలను తన వద్దనే ఉంచేసుకున్న రేవంత్.. విద్య, వాణిజ్య పన్నులు, స్టాంపులు–రిజిస్ట్రేషన్లు, పశుసంవర్థక శాఖ, కార్మిక, దళిత అభివృద్ధి, మైనార్టీ, ఎస్టీ సంక్షేమ శాఖలను పెండింగ్‌లో పెట్టారు. మరో ఆరుగురి నియామకం తర్వాత శాఖలను కేటాయించనున్నారు.

శాఖల కేటాయింపు ఇలా..

మంత్రి	శాఖలు
ఎ.రేవంత్‌రెడ్డి (సీఎం)	పురపాలక–పట్టణాభివృద్ధి, సాధారణ పరిపాలన, శాంతిభద్రతలు (హోమ్), మంత్రులకు కేటాయించని ఇతర శాఖలు
మల్లు భట్టి విక్రమార్క	ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖలు
ఉత్తమ్‌కుమార్‌రెడ్డి	సాగునీరు, ఆయకట్టు అభివృద్ధి, ఆహారం–పౌరసరఫరాలు
దామోదర రాజనర్సింహ	వైద్యం–ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, శాస్త్ర–సాంకేతిక శాఖలు
కోమటిరెడ్డి వెంకటరెడ్డి	ఆర్ అండ్ బీ, సినిమాటోగ్రఫీ
దుద్దిళ్ల శ్రీధర్‌బాబు	ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, వాణిజ్యం–పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాలు
పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి	రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార–పౌర సంబంధాలు
పొన్నం ప్రభాకర్	రవాణా, బీసీ సంక్షేమం
కొండా సురేఖ	అటవీ–పర్యావరణం, దేవదాయ
సీతక్క	పంచాయతీరాజ్–గ్రామీణాభివృద్ధి (గ్రామీణ నీటి సరఫరా), మహిళా–శిశు సంక్షేమం
తుమ్మల నాగేశ్వరరావు	వ్యవసాయం, మార్కెటింగ్–సహకార, చేనేత–జౌళి
జూపల్లి కృష్ణారావు	ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, పర్యాటక–సాంస్కృతిక–పురావస్తు శాఖలు

పెండింగ్‌లో ఉన్న శాఖలు ఇవీ.. : విద్య, వాణిజ్య పన్నులు, రిజిస్ట్రేషన్లు, పశు సంవర్థకం, కార్మిక, దళిత అభివృద్ధి, ఎస్టీ అభివృద్ధి, మైనార్టీ సంక్షేమం, మంత్రులకు కేటాయించని ఇతర శాఖలు

● తెలంగాణ

బీఆర్ఎస్ శాసనసభాపక్ష నేతగా కేసీఆర్

సాక్షి, హైదరాబాద్: అసెంబ్లీలో బీఆర్ఎస్ శాసన సభా పక్ష నేతగా పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం కె.చంద్రశేఖర్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొత్తగా ఎన్నికైన ఆ పార్టీ ఎమ్మెల్యేలు శనివారం ఉదయం 9 గంటలకు తెలంగాణ భవన్‌లో భేటీ అయ్యారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కేసీఆర్, ఆయనకు తోడుగా ఉన్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ఈ సమావేశానికి హాజరు కాలేదు. మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి హరీశ్‌రావు, పార్టీ పార్లమెంటరీ నేత కే.కేశవరావు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. పార్టీ శాసనసభాపక్ష నేతగా కేసీఆర్ పేరును పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రతిపాదించారు. మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఈ ప్రతిపాదనను బలపరిచారు. పార్టీ తరఫున ఎన్నికైన శాసనసభ్యులు ఈ ప్రతిపాదనను బలపరుస్తూ చప్పట్లు కొట్టడంతో కేసీఆర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. శాసనసభా పక్ష డిప్యూటీ లీడర్ నియామకం ఎంపిక బాధ్యతను కేసీఆర్‌కు అప్పగిస్తూ ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశాన్ని హరీశ్‌రావు సమన్వయం చేశారు. సమావేశం ముగిశాక ఎమ్మెల్యేలు ప్రత్యేక బస్సులో అసెంబ్లీకి బయలుదేరి వెళ్లారు. అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్‌పార్కులో తెలంగాణ అమరుల స్తూపం వద్ద నివాళి అర్పించిన తర్వాత అసెంబ్లీ ప్రాంగణానికి చేరుకున్నారు.



క్వార్టర్ ఫైనల్లో భారత్

జూనియర్ పురుషుల హాకీ ప్రపంచకప్‌లో భారత్ క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. కౌలాలంపూర్‌లో పూల్ ‘సి’లో శనివారం జరిగిన పోరులో యువ భారత్ జట్టు 10–1తో కెనడాను చిత్తు చేసింది. ఈ విజయంతో తమ పూల్‌లో రెండో స్థానంలో నిలిచిన భారత్ నాకౌట్‌కు అర్హత సంపాదించింది. భారత జట్టులో ఆదిత్య అర్జున్ (8వ, 43వ నిమిషాల్లో), రోహిత్ (12వ, 55వ ని.), అమన్‌దీప్ లక్రా (23వ, 51వ ని.) రెండేసి గోల్స్ సాధించారు. విష్ణుకాంత్ (42వ ని.), రాజిందర్ (42వ ని.), కుష్వాహా సౌరభ్ ఆనంద్ (51వ ని.), ఉత్తమ్ సింగ్ (58వ ని.) తలా ఒక గోల్ చేశారు. కెనడా తరఫున నమోదైన ఏకైక గోల్‌ను జూడ్ నికోల్సన్ 20వ నిమిషంలో చేశాడు. మంగళవారం జరిగే క్వార్టర్ ఫైనల్లో భారత్... పూల్ ‘డి’ విజేత నెదర్లాండ్స్‌తో తలపడుతుంది.

ఆసియా కప్ క్రికెట్ (అండర్-19)లో నేడు
భారత్ X పాకిస్తాన్
ఉ.గం. 11 నుంచి స్టార్ స్పోర్ట్స్‌లో ప్రత్యక్ష ప్రసారం

కాశ్వీ బన్‌గయీ కరోడ్‌పతి

- డబ్ల్యూపీఎల్ వేలంలో చండీగఢ్ పేసర్‌కు రూ. 2 కోట్లు
- ఆసీస్ ప్లేయర్ అనాబెల్‌కూ రూ. 2 కోట్లు
- 30 మందిని ఎంచుకున్న ఐదు జట్లు


కాశ్వీ గౌతమ్


వృంద


అనాబెల్

ముంబై: ఉమెన్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) రెండో సీజన్ కోసం జరిగిన మినీ వేలంలో ఇద్దరు భారత యువ క్రీడాకారిణుల పంట పండింది. చండీగఢ్‌కు చెందిన పేస్ బౌలర్ కాశ్వీ గౌతమ్, కర్నాటక బ్యాటర్ వృందా దినేశ్‌ల పంట పండింది. కాశ్వీని గుజరాత్ జెయింట్స్ రూ. 2 కోట్లకు ఎంచుకోగా...వృందాను రూ.1 కోటి 30 లక్షలకు యూపీ వారియర్స్ తీసుకుంది. ఆస్ట్రేలియా యువ క్రీడాకారిణి అనాబెల్ సదర్లాండ్‌ను కూడా ఢిల్లీ క్యాపిటల్స్ రూ. 2 కోట్లకే తమ జట్టులోకి చేర్చుకుంది. గత ఏడాదిలాగే ఈ సారి కూడా అద్భుత ఫామ్‌లో ఉన్నా... శ్రీలంక కెప్టెన్ చమరి అటపట్టును వేలంలో ఏ జట్టూ తీసుకోలేదు. మొత్తం 165 మంది ప్లేయర్లు మహిళల లీగ్‌లో వేలం కోసం అందుబాటులోకి రాగా ఐదు జట్లూ కలిపి 30 మందిని ఎంచుకున్నాయి. వీరిలో 9 మంది విదేశీ క్రికెటర్లు ఉన్నారు. 2024 ఫిబ్రవరిలో డబ్ల్యూపీఎల్ రెండో సీజన్ మ్యాచ్‌లు జరుగుతాయి.

వారిద్దరికి ఎందుకంటే...

గత సీజన్ వేలంలో భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌కు వేలంలో రూ.1.80 కోట్లు పలకగా, ఇప్పటి వరకు భారత్‌కు ఆడని (అన్‌క్యాప్డ్) కాశ్వీకి అంతకంటే ఎక్కువ మొత్తం లభించడం విశేషం. సీమ్ బౌలింగ్ ఆల్‌రౌండర్ అయిన కాశ్వీ కోసం అన్ని జట్లూ పోటీ పడ్డాయి. గత నెలలో జాతీయ టి20 టోర్నీలో 12 వికెట్లు తీసిన కాశ్వీ ఇటీవల ఇంగ్లండ్‌తో జరిగిన ‘ఎ’ సిరీస్‌లో ఆడింది. అంతకు ముందు ఆసియా కప్ అండర్-23లో విజేతగా నిలిచిన జట్టులోనూ సభ్యురాలు. కాశ్వీ కనీస ధర రూ. 10 లక్షలతో వేలం మొదలు కాగా, ప్రధానంగా పోటీ యూపీ, గుజరాత్ మధ్యే నడిచింది. చివరకు గుజరాత్ ఆమెను సొంతం చేసుకుంది. మూడేళ్ల క్రితం అండర్-19 వన్డేలో ఒకే ఇన్నింగ్స్‌లో 10 వికెట్లు తీసిన రికార్డు కాశ్వీకి ఉంది. 22 ఏళ్ల వృంద దూకుడైన బ్యాటింగ్‌కు మారుపేరు. గత రెండు సీజన్లుగా నిలకడగా ఆడిన వృంద ఈ ఏడాది సీనియర్ వన్డే టోర్నీలో 477 పరుగులతో కర్నాటక ఫైనల్ చేరడంలో కీలక పాత్ర పోషించింది. అనాబెల్ ఆసీస్ తరఫున 23 వన్డేలు, 22 టి20లు ఆడింది.

వేలంలో టాప్

అనాబెల్ (ఆస్ట్రేలియా) - రూ. 2 కోట్లు
కాశ్వీ గౌతమ్ (భారత్) - రూ. 2 కోట్లు
వృంద దినేశ్ (భారత్) - రూ.1.30 కోట్లు
షబ్నిమ్ (దక్షిణాఫ్రికా) - రూ. 1.20 కోట్లు
ఫోబ్ లిచ్‌ఫీల్డ్ (ఆస్ట్రేలియా) - రూ. 1 కోటి
ఏక్తా బిష్త్ (భారత్) - రూ. 60 లక్షలు
వేర్‌హమ్ (ఆస్ట్రేలియా) - రూ. 40 లక్షలు

మన ప్లేయర్లు ముగ్గురు...

భారత్ తరఫున 17 టి20లు ఆడిన ఆంధ్ర ఓపెనర్ సబ్బినేని మేఘనను బెంగళూరు రూ. 30 లక్షలకు, ఇంకా సీనియర్ స్థాయిలో ఆడని హైదరాబాద్ బ్యాటర్ ఏడుకొండల త్రిష పూజితను గుజరాత్ జెయింట్స్ రూ. 10 లక్షలకు తీసుకున్నాయి. 2008నుంచి 2014 మధ్య భారత్ తరఫున 50 వన్డేలు, 37 టి20లు ఆడి ఆ తర్వాత జాతీయ జట్టుకు దూరమైన 35 ఏళ్ల హైదరాబాద్ లెఫ్టార్మ్ స్పిన్నర్ గౌహర్ సుల్తానాను రూ. 30 లక్షలకు యూపీ వారియర్స్ ఎంచుకోవడం విశేషం. మరో హైదరాబాద్ అమ్మాయి గొంగిడి త్రిష మాత్రం వేలంలో ఎంపిక కాలేదు.

సిరీస్ అప్పగించేశారు!

- రెండో టి20లోనూ భారత్ ఓటమి
- 2-0తో సిరీస్ ఇంగ్లండ్ మహిళల సొంతం


భారత కెప్టెన్ హర్మన్‌ను అవుట్ చేసిన ఆనందంలో ఇంగ్లండ్ జట్టు

ముంబై: భారత మహిళల జట్టు ఆఖరి మ్యాచ్ మిగిలుండగానే టి20 సిరీస్‌ను ఇంగ్లండ్‌కు అప్పజెప్పింది. శనివారం జరిగిన రెండో టి20లో హర్మన్‌ప్రీత్ కౌర్ సేన 4 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ చేతిలో పరాజయం చవిచూసింది. దీంతో ఇంగ్లండ్ 2–0తో సిరీస్ కైవసం చేసుకుంది. టాస్ నెగ్గిన ఇంగ్లండ్ ఫీల్డింగ్‌కు మొగ్గు చూపగా ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత అమ్మాయిల జట్టు 16.2 ఓవర్లలో 80 పరుగులకే కుప్పకూలింది. జెమీమా రోడ్రిగ్స్ (33 బంతుల్లో 30; 2 ఫోర్లు) మాత్రమే ఇంగ్లండ్ బౌలింగ్‌ను కొంత వరకు ఎదుర్కోగలిగింది. స్మృతి మంధాన (10) మాత్రమే రెండంకెల స్కోరు చేయగా... మిగతా వారంతా సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. ‘ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్’ చార్లి డీన్ (2/16), లారెన్ బెల్, సోఫీ ఎకిల్‌స్టోన్, సారా గ్లెన్ తలా రెండు వికెట్లు తీశారు. తర్వాత సునాయాస లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఇంగ్లండ్ త్వరత్వరగా వికెట్లు కోల్పోయి కాస్త తడబడింది. అయితే చివరకు 11.2 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 82 పరుగులు చేసి గెలిచింది. ఓపెనర్లు డాని వైట్ (0), సోఫియా డన్‌క్లీ (9) విఫలమైనా... అలైస్ కాప్సీ (21 బంతుల్లో 25; 4 ఫోర్లు), నట్ సీవర్ (16) కాసేపు క్రీజులో నిలవడంతో విజయం దక్కింది. సిరీస్‌లో నామమాత్రమైన చివరి టి20 మ్యాచ్ నేడు ఇదే వేదికపై జరుగుతుంది.

రెండో టెస్టులో కివీస్ గెలుపు

మిర్పూర్: రెండో టెస్టులో న్యూజిలాండ్ 4 వికెట్ల తేడాతో బంగ్లాదేశ్‌పై గెలిచింది. రెండు టెస్టుల సిరీస్‌ను 1–1తో సమం చేసింది. బౌలింగ్‌కే అనుకూలిస్తున్న పిచ్‌పై నాలుగో రోజు 14 వికెట్లు కూలాయి. 38/2 ఓవర్‌నైట్ స్కోరుతో శనివారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన బంగ్లాదేశ్ 35 ఓవర్లలో 144 పరుగులకే ఆలౌటైంది. జాకీర్ హసన్ (59) ఒంటరి పోరాటం చేశాడు. ఎజాజ్ పటేల్ 6, సాన్‌ట్నర్ 3 వికెట్లు పడగొట్టారు. 137 పరుగుల లక్ష్యాన్ని 39.4 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి కివీస్ ఛేదించింది. ఫిలిప్స్ (40 నాటౌట్; 4 ఫోర్లు, 1 సిక్స్), సాన్‌ట్నర్ (35 నాటౌట్; 3 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. మెహదీహసన్ మిరాజ్ 3, తైజుల్ ఇస్లామ్ 2 వికెట్లు తీశారు.

సఫారీ సవాల్‌కు సై

- భారత్, దక్షిణాఫ్రికా మధ్య టి20 పోరు
- నేడు ఇరు జట్ల మధ్య తొలి మ్యాచ్
- రా.గం. 7.30 నుంచి ‘స్టార్‌స్పోర్ట్స్–1’లో ప్రసారం

దర్బన్: భారత గడ్డపై వన్డే ప్రపంచకప్‌ను ఎగరేసుకుపోయిన ఆస్ట్రేలియాను పొట్టి ఫార్మాట్‌లో టీమిండియా గట్టి దెబ్బ కొట్టింది. అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్‌లో స్టార్లు, అనుభవజ్ఞులు లేకపోయినా... సూర్యకుమార్ సేన టి20 సిరీస్‌ను సాధించింది. ఇప్పుడు కూడా దాదాపు అలాంటి జట్టుతోనే విదేశీ గడ్డపై గట్టి ప్రత్యర్థి అయిన దక్షిణాఫ్రికాతో కఠిన సవాల్‌కు టీమిండియా సై అంటోంది. రిజర్వ్ బెంచ్ మెరిసేందుకు, ఐపీఎల్ వేలానికి ముందు అందరికంటా పడేందుకు యువ ఆటగాళ్లకు ఇది లక్కీ చాన్స్ అని చెప్పొచ్చు. యశస్వి జైస్వాల్, రుతురాజ్ ఆస్ట్రేలియా బౌలింగ్‌పై తమ సత్తా చాటుకున్నారు. మిడిలార్డర్‌లో రింకూ సింగ్, జితేశ్ శర్మలు కూడా వచ్చిన అవకాశాల్ని వినియోగించుకున్నారు. ఇదంతా బాగున్నప్పటికీ సిరీస్ స్వదేశంలో జరిగింది. ఇప్పుడు విదేశీ గడ్డపై యంగ్ ఇండియా ఏ మేరకు రాణిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

గిల్, జడేజా రావడంతో...

ఆసీస్‌పై విజయవంతమైన జట్టుకు తాజాగా రెగ్యులర్ ఓపెనర్ శుబ్‌మన్ గిల్, సీనియర్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా, సీమర్ సిరాజ్‌లు కలవడం టీమిండియాకు కచ్చితంగా కలిసొచ్చే అంశం. ఓపెనింగ్‌లో రుతురాజ్ ఫామ్‌లో ఉండటం, టాపార్డర్‌లో శ్రేయస్ అయ్యర్ అందుబాటులో ఉండటం ప్రత్యర్థి బౌలింగ్‌కు ఇబ్బందికరం. దీంతో బ్యాటింగ్ ఆర్డర్ ఇంకాస్త పటిష్టంగా మారింది. రవిబిష్ణోయ్, అర్ష్‌దీప్‌లతో బౌలింగ్ విభాగం కూడా మెరుగైన స్థితిలో ఉంది. సీనియర్లు రోహిత్ శర్మ, కోహ్లి, రాహుల్‌లు లేని జట్టును ఆల్‌రౌండ్ నైపుణ్యంతో కూడిన జట్టు ముందుకు తీసుకెళ్తుందనడంలో ఎవరికీ ఏ సందేహం లేదు.



మార్క్‌రమ్ సారథ్యంలో...

దక్షిణాఫ్రికా కూడా పలువురు సీనియర్ ఆటగాళ్లు బవుమా, రబడా, నోర్జే, ఇన్‌గిడి గైర్హాజరీలో కొత్త ముఖాలతో బరిలోకి దిగుతుంది. మార్క్‌రమ్ నేతృత్వంలోని సఫారీ జట్టుకు సొంతగడ్డ అనుకూలతలు ఉన్నప్పటికీ టి20 ఫార్మాట్‌లో ఏదైనా సాధ్యమే! హెండ్రిక్స్, స్టబ్స్, క్లాసెన్, మిల్లర్‌లు ధనాధన్ ఆటలో మెరిపించే సత్తా ఉన్నవారు. కొయెట్జీ, షమ్సీ, కేశవ్ మహరాజ్‌లు బౌలింగ్‌లో ఇటీవల నిలకడగా రాణిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇరు జట్ల మధ్య హోరాహోరీ సమరం తప్పదు.

పిచ్–వాతావరణం

టి20లకు సరిపోయే పిచ్. బ్యాటింగ్‌కు అనుకూలమైనప్పటికీ ఉదయం వాన ముప్పుతో ఆరంభంలో నెమ్మదించే అవకాశముంది. అయితే మ్యాచ్ సమయానికల్లా (రాత్రి) వర్షం బెడద ఉండకపోవచ్చు.

జట్లు (అంచనా)

భారత్: సూర్యకుమార్ (కెప్టెన్), గిల్, రుతురాజ్, అయ్యర్, రింకూ సింగ్, జితేశ్ శర్మ, జడేజా, దీపక్ చహర్, కుల్దీప్ / రవి బిష్ణోయ్, సిరాజ్, అర్ష్‌దీప్.
దక్షిణాఫ్రికా: మార్క్‌రమ్ (కెప్టెన్), హెండ్రిక్స్, బ్రీట్జ్‌కే, స్టబ్స్ / క్లాసెన్, మిల్లర్, ఫెరీరా, జాన్సెన్, కేశవ్ మహరాజ్, కొయెట్జీ, బర్గర్, షమ్సీ

టైటాన్స్ మరో ఓటమి



బెంగళూరు: ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్) తాజా సీజన్‌లోనూ తెలుగు టైటాన్స్ నిరాశజనక ప్రదర్శన కొనసాగిస్తోంది. వరుసగా మూడో మ్యాచ్‌లోనూ జట్టు పరాజయం చవిచూసింది. శనివారం బెంగళూరులో జరిగిన పోరులో యూపీ యోధాస్ 48–33 స్కోరుతో టైటాన్స్‌పై గెలిచింది. టైటాన్స్ కెప్టెన్ పవన్ సెహ్రావత్ 11 పాయింట్లు సాధించాడు. రజనీశ్ (6), మిలాద్ (4) మెరుగనిపించారు. యూపీ జట్టులో సురేందర్ గిల్ (14) అదరగొట్టాడు. మిగతా వారిలో ప్రదీప్ నర్వాల్ (8), నితీశ్ (5), నితిన్ పన్వార్ (4) రాణించారు.

ప్రొ కబడ్డీ లీగ్ పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	టై	పా
గుజరాత్ జెయింట్స్	4	3	1	0	16
యూపీ యోధాస్	3	2	1	0	11
పట్నా పైరేట్స్	2	2	0	0	10
పుణేరి పల్టన్	2	2	0	0	10
బెంగాల్ వారియర్స్	2	1	0	1	8
యు ముంబా	3	1	2	0	6
తమిళ్ తలైవాస్	1	1	0	0	5
దబంగ్ ఢిల్లీ	2	1	1	0	5
హరియాణా స్టీలర్స్	2	1	1	0	5
జైపూర్ పింక్ పాంథర్స్	2	0	1	1	4
బెంగళూరు బుల్స్	4	0	4	0	4
తెలుగు టైటాన్స్	3	0	3	0	1

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, పా-పాయింట్లు

సినిమా

2023 రౌండప్

అనువాదం అదిరింది



కథ బాగుందా? బొమ్మ (సినిమా) అనువాదం అయినా తెలుగు ప్రేక్షకులు అదిరిపోయే వసూళ్లు ఇస్తారు. అలా ఈ ఏడాది డబ్బింగ్ బొమ్మల వసూళ్లు బాగానే ఉన్నాయి. కొన్ని భారీ వసూళ్లు సాధిస్తే.. కొన్ని ఫర్వాలేదనిపించుకున్నాయి. కొన్ని చిత్రాలు నిరాశపరిచాయి. ఏది ఏమైనా ఈ ఏడాది అనువాదం బొమ్మ అదిరిందనే చెప్పాలి. ఆ విశేషాల్లోకి...

● జైలర్

రజనీకాంత్‌కి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. అయితే ఇటీవల ఆశించిన విజయాలు ఇవ్వకుండా ఫ్యాన్స్‌ను నిరుత్సాహపరిచిన ఆయన ‘జైలర్’తో మళ్లీ హిట్ ట్రాక్‌లోకి వచ్చేశారు. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో రజనీకాంత్, రమ్యకృష్ణ జోడీగా నటించారు. ఈ మూవీలో జైలర్ ముత్తువేల్ పాండ్యన్‌గా రజనీ నటించారు. కళానిధి మారన్ నిర్మించిన ఈ చిత్రంలో మోహన్ లాల్, జాకీ ష్రాఫ్, శివరాజ్ కుమార్ వంటి స్టార్స్ అతిథి పాత్రల్లో అలరించారు. తెలుగు, తమిళ భాషల్లో ‘జైలర్’ సూపర్ హిట్.

● వారసుడు.. లియో

విజయ్ హీరోగా నటించిన తమిళ చిత్రం ‘వారిసు’. వంశీ పైడిపల్లి దర్శకత్వంలో ‘దిల్’ రాజు, శిరీష్, పరమ్ వి. పొట్లూరి, పెరల్ వి. పొట్లూరి నిర్మించిన ఈ సినిమా సంక్రాంతి రేస్‌లో జనవరి 11న తమిళంలో రిలీజైంది. ‘వారసుడు’ పేరుతో తెలుగులోకి అనువదించి, సంక్రాంతి పోటీలోనే జనవరి 14న రిలీజ్ చేశారు. తమిళంలో సూపర్ హిట్‌గా నిలిచిన ఈ మూవీ తెలుగులోనూ హిట్‌గా నిలిచింది. ఇక విజయ్ నటించిన మరో చిత్రం ‘లియో’. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాను సూర్యదేవర నాగవంశీ తెలుగులో డబ్ చేసి, అక్టోబర్ 19నే రిలీజ్ చేశారు. తెలుగులో ‘లియో’ టైటిల్‌పై వివాదం చెలరేగినా, ఆ తర్వాత సద్దుమణిగింది. తమిళంలో బ్లాక్ బస్టర్‌గా నిలిచిన ‘లియో’ తెలుగులోనూ మంచి వసూళ్లు రాబట్టింది.

మాతృక హిట్..

అనువాదం ఫట్

తమిళ్, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో హిట్‌గా నిలిచిన పలు చిత్రాలు తెలుగులో ఫర్వాలేదనిపించుకున్నాయి. కొన్ని మాతృకలో హిట్టయినా, ఇక్కడ ఆశించిన ఫలితం సాధించలేకపోయాయి. విశాల్ ‘మార్క్ ఆంటోనీ’, అదా శర్మ ‘ది కేరళ స్టోరీ’, ఎస్.జె. సూర్య, రాఘవా లారెన్స్‌ల ‘జిగర్తాండ డబుల్ ఎక్స్’, రక్షిత్‌శెట్టి ‘సప్తసాగరాలు దాటి’ రెండు భాగాలు, దుల్కర్ సల్మాన్ ‘కింగ్ ఆఫ్ కోత’, కార్తీ ‘జపాన్’, రాఘవా లారెన్స్ ‘చంద్రముఖి 2’, శివ రాజ్‌కుమార్ ‘ఘోస్ట్’, రిషబ్ శెట్టి ‘బాయ్స్ హాస్టల్’, పూ రాము, కాళీ వెంకట్ కీలక పాత్రల్లో నటించిన ‘దీపావళి’ వంటి చిత్రాలు మాతృకలో ఫర్వాలేదనిపించినా తెలుగులో ఆశించిన స్థాయిలో ప్రేక్షకాదరణ పొందలేకపోయాయి. సల్మాన్ ఖాన్ ‘టైగర్ 3’, టైగర్ ష్రాఫ్ ‘గణపథ్’ వంటి హిందీ చిత్రాలు తెలుగులో హిట్ టాక్‌ని సొంతం చేసుకోలేకపోయాయి.

● పొన్నియిన్ సెల్వన్-2

కల్కి కృష్ణమూర్తి నవల పొన్నియిన్ సెల్వన్ ఆధారంగా దర్శకుడు మణిరత్నం తెరకెక్కించిన చిత్రం ‘పొన్నియిన్ సెల్వన్ 1’. చోళ సామ్రాజ్యం నేపథ్యంలో సాగే కథ ఇది. విక్రమ్, ఐశ్వర్యా రాయ్, త్రిష, కార్తీ, ‘జయం’ రవి, శోభిత ధూళిపాళ్ల, ప్రకాశ్‌రాజ్, శరత్‌కుమార్ కీలక పాత్రల్లో నటించారు. మణిరత్నం, సుభాస్కరన్ నిర్మాతలు. రెండు భాగాలుగా రూపొందిన ఈ సినిమా తొలి భాగం గత ఏడాది విడుదలై, తమిళ్, తెలుగు భాషల్లో హిట్ అయింది. ‘పొన్నియిన్ సెల్వన్ 2’ ఈ ఏడాది ఏప్రిల్ 28న రిలీజైంది. తెలుగులో నిర్మాత ‘దిల్’ రాజు రిలీజ్ చేయగా మంచి వసూళ్లు రాబట్టింది.

● పఠాన్.. జవాన్

‘జీరో’ (2018) సినిమా తర్వాత దాదాపు నాలుగేళ్ల గ్యాప్ తీసుకుని షారుఖ్ ఖాన్ నటించిన చిత్రం ‘పఠాన్’. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో స్పై యాక్షన్ నేపథ్యంలో ఆదిత్యా చోప్రా నిర్మించిన ఈ సినిమా కలెక్షన్ల సునామీ సృష్టించింది. ప్రపంచ వ్యాప్తంగా రూ. వెయ్యి కోట్లకు పైగా వసూళ్లు సాధించిన తొలి హిందీ సినిమాగా ‘పఠాన్’ రికార్డులు సృష్టించింది. తెలుగులోనూ ఈ సినిమా హిట్‌గా నిలిచింది. ఇక షారుక్ నటించిన మరో చిత్రం ‘జవాన్’ కూడా తెలుగులో ఓకే అనిపించుకుంది. తమిళ దర్శకుడు అట్లీ తెరకెక్కించిన ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా దాదాపు రూ. 1200 కోట్లు వసూలు చేసిందని ట్రేడ్ వర్గాలు పేర్కొన్నాయి. షారుక్ నటించిన తాజా చిత్రం ‘డంకీ’ ఈ నెల 21న రిలీజ్ కానుంది. ఈ సినిమా కూడా హిట్ అయితే మూడు విజయాలతో షారుక్ ఈ ఏడాది హ్యాట్రిక్ సాధించినట్లే.

● యానిమల్

‘అర్జున్ రెడ్డి’ ఫేమ్ సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహించిన హిందీ చిత్రం ‘యానిమల్’. రణ్‌బీర్ కపూర్, రష్మిక మందన్నా జంటగా నటించారు. భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా నిర్మించిన ఈ చిత్రం డిసెంబర్ 1న రిలీజైంది. తెలుగులో ఈ చిత్రాన్ని ‘దిల్’ రాజు రిలీజ్ చేశారు. ఈ చిత్రంలోని అడల్ట్ కంటెంట్‌పై కొన్ని విమర్శలు వచ్చినప్పటికీ అవేవీ వసూళ్లను ఆపలేకపోయాయి. విడుదలైన రోజు నుంచి ఇప్పటికీ భారీ వసూళ్లతో దూసుకెళుతోంది.


● బిచ్చగాడు 2

విజయ్ ఆంటోని కెరీర్‌లో బ్లాక్ బస్టర్‌గా నిలిచిన చిత్రం ‘బిచ్చగాడు’ (‘పిచ్చైకారన్’). శశి దర్శకత్వం వహించిన ఈ సినిమా 2016లో విడుదలై ఘనవిజయం సాధించింది. తెలుగులో ‘బిచ్చగాడు’గా విడుదలై, బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ‘బిచ్చగాడు’ విడుదలైన ఏడేళ్లకు ఈ ఏడాది ‘బిచ్చగాడు 2’ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. విజయ్ ఆంటోని హీరోగా నటించి, స్వీయ దర్శకత్వంలో నిర్మించిన ఈ చిత్రం భారీ అంచనాలతో తమిళ, తెలుగు భాషల్లో విడుదలైంది. రిలీజ్ రోజున మిక్స్‌డ్ టాక్ వచ్చినా, మంచి వసూళ్లు రాబట్టింది.

● 2018

కేరళ ప్రాంతంలో 2018లో వచ్చిన వరదల నేపథ్యంలో తెరకెక్కిన చిత్రం ‘2018’. టోవినో థామస్, కుంచకో బోబన్, అపర్ణా బాలమురళి, లాల్, ఆసిఫ్ అలీ నటించారు. జూడ్ ఆంటోని జోసెఫ్ దర్శకత్వం వహించారు. వేణు కున్నప్పిళ్లై, సీకే పద్మకుమార్, ఆంటోని జోసెఫ్ నిర్మించిన ఈ సినిమా మే 5న ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైంది. రూ. వంద కోట్లు వసూలు చేసిన తొలి మలయాళ చిత్రంగా రికార్డు సృష్టించింది. మలయాళంలో విడుదలైన 20 రోజులకే ఈ చిత్రం తెలుగులోనూ ‘2018’ పేరుతోనే అనువాదం అయింది. నిర్మాత ‘బన్నీ’ వాసు తెలుగులో విడుదల చేయగా, ఇక్కడ కూడా హిట్‌గా నిలిచింది. 2018లో కేరళలో వచ్చిన వరదలు, అప్పుడు ప్రజలు పడ్డ ఇబ్బందులు, భావోద్వేగాలను కళ్లకు కట్టినట్లు చూపించారు.

రామ్‌చరణ్‌కి గోల్డెన్ బాలీవుడ్ యాక్టర్ అవార్డు



హీరో రామ్ చరణ్‌కు అంతర్జాతీయ స్థాయిలో మరో అరుదైన గుర్తింపు దక్కింది. అమెరికాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 2023 పాప్ గోల్డెన్ అవార్డ్స్‌లో గోల్డెన్ బాలీవుడ్ యాక్టర్‌గా నిలిచారు. ఈ విషయాన్ని పాప్ గోల్డెన్ కమిటీ అధికారికంగా వెల్లడించింది. ‘ఆర్ఆర్ఆర్’తో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న రామ్ చరణ్‌తో పాటు ఈ అవార్డు కోసం షారుఖ్ ఖాన్, దీపికా పదుకోన్, అదా శర్మ, విషెస్ బన్సల్, అర్జున్ మాథుర్, రిద్ధి డోగ్రా, రాశీ ఖన్నా నామినేషన్స్ దక్కించుకోగా ఫైనల్‌గా రామ్ చరణ్‌ని వరించింది. ఇటీవలే రామ్ చరణ్ ‘ది అకాడమీ ఆఫ్ మోషన్ పిక్చర్స్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్’ (ఆస్కార్) క్లాస్ ఆఫ్ యాక్టర్స్ జాబితాలో చోటు దక్కించుకున్నారు. తాజాగా ‘గోల్డెన్ బాలీవుడ్ అవార్డు’ కి ఎంపికవడంతో ఆయన అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు.

ఇలా కదా సినిమా తీయాలి అనిపించింది

\- అల్లు అరవింద్


● వెంకటేశ్, అల్లు అరవింద్, చందు, సాయిపల్లవి, నాగార్జున, నాగచైతన్య, బన్నీ వాసు

“వాస్తవ ఘటనలతో తెరకెక్కుతోన్న ‘తండేల్’ చిత్రం స్క్రిప్ట్, ప్రీ ప్రొడక్షన్‌కి ఏడాదిన్నర పట్టింది. ప్రీ ప్రొడక్షన్ వర్క్‌లో ‘తండేల్’ టీమ్ అంతా కూర్చొని ప్రతి విషయాన్ని చర్చించుకున్నప్పుడు సంతోషంగా అనిపించింది. ఇలా కదా సినిమా తీయాలి అనే తృప్తి కలిగింది’’ అని నిర్మాత అల్లు అరవింద్ అన్నారు. నాగచైతన్య హీరోగా సాయి పల్లవి హీరోయిన్‌గా నటిస్తున్న చిత్రం ‘తండేల్’. చందు మొండేటి దర్శకత్వంలో గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ సమర్పణలో ‘బన్నీ’ వాసు నిర్మిస్తున్న ఈ సినిమా శనివారం ప్రారంభమైంది. ముహూర్తం వేడుకకు హీరో నాగార్జున కెమెరా స్విచ్చాన్ చేయగా, హీరో వెంకటేశ్ క్లాప్ ఇచ్చారు. అల్లు అరవింద్ స్క్రిప్ట్‌ను దర్శకుడికి అందజేశారు. ఈ సందర్భంగా నాగచైతన్య మాట్లాడుతూ–‘‘తండేల్’ అన్ని సినిమాల్లా కాదు. బలమైన కథ, చాలా ప్రత్యేకమైనది.. కావాల్సిన సమయం తీసుకొని పక్కాగా ప్లాన్ చేసుకొని వెళ్దామని అరవింద్‌గారు ప్రోత్సహించారు. నా కెరీర్‌లో గుర్తుండిపోయే విజయాన్ని ‘100% లవ్’ సినిమాతో అరవింద్ గారే ఇచ్చారు. ఇప్పుడు ‘తండేల్’ని ఆయన నిర్మించడం ఆనందంగా ఉంది’’ అన్నారు. ‘‘ఏడాదిన్నరగా ‘తండేల్’ కథపై పని చేశాం. నేను నా బెస్ట్ ఇస్తాను’’ అన్నారు చందు మొండేటి. ‘‘మూడేళ్ల క్రితం ఈ స్క్రిప్ట్ గీతా ఆర్ట్స్‌కి వచ్చింది.. అప్పటి నుంచి కథ విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నాం. ఏడాదిన్నరగా ప్రీ ప్రొడక్షన్ పనులు జరిగాయి’’ అన్నారు ‘బన్నీ’ వాసు. ఈ చిత్రానికి సంగీతం: దేవిశ్రీ ప్రసాద్, కెమెరా: శ్యామ్‌దత్.

ప్రేక్షకులు కనెక్ట్ అవుతారు

\- దర్శకుడు సాయికిరణ్ దైదా



“తెలుగులో ఇప్పటిదాకా వచ్చిన హారర్ సినిమాలకు పూర్తి భిన్నంగా ‘మా పిండం’ ఉంటుంది. భయపెట్టాలని హారర్ సీన్స్ పెట్టలేదు. బలమైన కథ ఉంది. ప్రేక్షకులకు ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతుంది’’ అన్నారు దర్శకుడు సాయికిరణ్ దైదా. శ్రీరామ్, ఖుషీ రవి జంటగా నటించిన చిత్రం ‘పిండం’. యశ్వంత్ దగ్గుమాటి నిర్మించిన ఈ సినిమా ఈ నెల 15న రిలీజ్ కానుంది. సాయికిరణ్ దైదా మాట్లాడుతూ– ‘‘చిన్నప్పటి నుండి నాకు రాయడం అంటే ఇష్టం. అమెరికాలో వ్యాపారం చేస్తున్నా స్క్రిప్ట్‌లు రాసేవాడిని. కోన వెంకట్‌గారు అమెరికాలో పరిచయమయ్యారు. నేను రాసుకున్న ఓ క్రైమ్ కామెడీ కథ ఆయనకు నచ్చింది. సిద్ధు జొన్నలగడ్డ హీరోగా ఆ సినిమా డల్లాస్‌లోనే షూటింగ్ జరగాల్సి ఉంది. కోవిడ్ కారణంగా కుదరలేదు. నల్గొండ జిల్లాలో జరిగిన ఒక ఘటన చుట్టూ కల్పిత కథ అల్లుకుని ‘పిండం’ తీశాను. ఇది హారర్ సినిమా కాబట్టి భయపెట్టే సీన్స్ మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టాను. నెక్ట్స్ ‘కృష్ణుడి లంక’ టైటిల్‌తో సినిమా చేయబోతున్నాను’’ అన్నారు.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయంముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



కాపు (డైరెక్ట్) 40, లేట్ మ్యారేజ్, 5'8", B.Com, బిజినెస్ చేస్తున్న వెల్ సెటిల్డ్ వరునికి మంచి సంప్రదాయ వధువు కావలెను. ఫోన్: 7032918043 [H-788107]

రెడ్డి/41yr's/డైవర్స్ /2nd మ్యాచ్/ 5'6/ 35,000/-, P.M, కులపట్టింపు లేని వరునికి (1st, 2nd మ్యారేజ్, లేట్ మ్యారేజ్) వధువు కావలెను. నో బ్రోకర్స్, డైరెక్ట్: 7013898951 [H-788107]

SC మాల 43 ఒంటరి రెండవ బిజినెస్ / మంచి ఆస్తి ఇల్లు గల వరునికి 1వ లేదా 2వ వధువు (కుల పట్టింపు లేదు) కావలెను. ఫోన్: 8919914094. (డైరెక్ట్). [H-788498]

SC హిందు మాల / M.Tech, IIT/ C. Govt. సైంటిస్ట్ /DRDO/90,000/- PM / 5'11" ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. ఫోన్: 9966760501. [HA-13210]

ముదిరాజ్ /కట్న ప్రసక్తి లేదు /B.Tech / C. Govt. ఇన్స్‌పెక్టర్/కస్టమ్స్ Dept / 80,000/- PM/6' ఎత్తు/28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. ఫోన్ 9618007652. [HA-13210]

SC హిందుమాదిగ / కట్నప్రసక్తి లేదు/ B.Tech/ C.Govt. ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్/GST Dept/ 1Lakh PM/5'10" ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. ఫోన్: 9963410191. [HA-13210]

2nd మ్యారేజ్/విడోయర్/కుల ప్రసక్తి లేదు/ B.com/Own బిజినెస్/ 60,000/- PM/5'8" ఎత్తు /45 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. డైరెక్ట్. సంప్ర॥ 9391354049. [HA-13210]

SC మాల/కట్నప్రసక్తి లేదు/B.Tech/ Govt. Asst. ఇంజనీర్/ ట్రాన్స్‌కో / 90,000/- PM / 5'10" ఎత్తు/28 సం॥ల వరునికి వధువు కావలెను. ఫోన్: 8341650195. [HA-13210]

విశ్వబ్రాహ్మణ: 39Yr/ MBA/ Deputy Sales Manager/ 50 వేలు (pm), 2nd మ్యాచ్ గల అందమైన వరునికి విశ్వబ్రాహ్మణ కులానికి చెందిన వధువు కావలెను. (అర్జెంట్) డైరెక్ట్ సంప్ర: 7981066406 [H-793631]

మాదిగ: 30సం॥ 5'11 B.Tech Job SWE Sal 20-L P/A Only Son Well Settled in Hyd వరుడికి తగిన వధువు కావలెను. 6281925716 [HA-12575]

మాల: 32సం॥ 5'9 B.Tech IIT 25-L P/A SWE Job Settiled in Hyd బాగ స్థిరపడిన వరుడికి వధువు కావలెను. కట్న ప్రసక్తి లేదు. 9390933661 [HA-12575]

ఆర్యవైశ్య: 29/5'9" / B.Tech, MBA SWE Job 20-L P/A WELL Settled వరుడికి తగిన వధువు కావలెను. 8897091964 [HA-12575]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: koreddy43@gmail.com, Facebook.com/koreddymarriagebureau

వధువు కావలెను

Reddy/ B.Tech/MS/H1/USA *1996/5'11"/ 150K/50Cr *1994/5'9"/120K/150Cr *1995/ 5'9"/110K/50 Cr *1995/5'10"/260K/70Cr * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/BE(BITS) / MBA(IIM) / Very Hand some Boy/1994/5'11"/70L/yr / 20Cr *IIT/ 1994/5'9"/1Cr/yr/30Cr *1988/5'7"90L/yr/30Cr *Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015

Reddy/ Divorcee / BIG Industrialist/ B.Tech/MS/MBA/1981/5'8"/Handsome Boy/500Cr/50L/M Income. * Cont: K.C. Reddy-Hyd-Ph:9347807015

Reddy/Business/B.Tech/M.Tech/MS/1994/ 6'/150Cr *1997/5'11"/100Cr *1995/5'8"/500Cr *1994/5'11"/150Cr. * Cont: K.C.Reddy-Mar-Bureau-Hyd. Ph: 9347807015/9849321309

Reddy/B.Tech / BIG Business *1995/ 5'10"/200Cr *1995/5'9"/500Cr *1990/6'/ 1000Cr *1989/5'11"/500Cr. * Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015/9849321309

Reddy/B.Tech (Business) 1995/6'/150Cr *1994/5'10" / 100Cr *1997/5'11"/100Cr * 1997/6'/400Cr *1995/5'8"/250Cr. * Cont: K.C. Reddy Ph: 9849321309/ 9347807015

Reddy/ Business/ B.Tech/1991/6'/80Cr *1988/5'8"/200Cr * 1994/5'11"/150Cr *1995/ 5'10"/80Cr *1994/5'11"/250Cr. * Cont: K.C. Reddy/Ph:9849321309/9347807015

Reddy/MBBS/MD/DM/MCH *1995/ 5'10"/ 400Cr*1994/5'10"/75Cr *1993/ 5'10"/50Cr *1989/5'9"/30Cr *1990/ 5'11"/100Cr. * Cont: K.C. Reddy / Ph: 9849321309/9347807015

Reddy/USA Doctor *1990/6'/50Cr *1991/5'10"/ *1989/5'9"/* 1992/5'11"/ *1998/5'8" *1995/5'8" *Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ B.Tech/MS/H1/ USA *1991/5'11"/ 200Cr *1994/5'10"/150Cr *1997/5'9"/60Cr * 1995/5'9"/50Cr *1991/5'7"/60Cr. * Cont : K.C.Reddy-Hyd- Ph:9849321309/ 9347807015 [P-833]

వరుడు కావలెను

Reddy/Now in Hyd/B.Tech/MS/ H1/ USA/1988/5'4"/50Cr/Needs India or USA Well Settled Married or Un Married. * Cont: K.C. Reddy- Ph: 9347807015

Reddy/MD Doctor USA/Most Beautiful/USA Citizen/1995/5'7"/Rich Family/ Needs any Well Settled * Cont :K.C. Reddy-Hyd-Ph: 9347807015

Reddy/IIT/B.Tech/MS/USA/150K/10Cr *1996/5'7"/*1997/5'4" *1995/ 5'6" *1999/5'6" *1990/5'8"/ *Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/B.Tech/MS/H1/USA/*1998/5'4" /10Cr *1997/5'5"/10Cr *1996/ 5'8"/ 15Cr *1996/5'7"/50Cr *1996/5'5"/10Cr * Cont : K.C.Reddy-Hyd- Ph: 9347807015

Reddy/B.Tech / 1993 / 5'3"/500Cr *1997/ 5'4"/ 150Cr *M.Sc/1994/5'3"/400Cr *MBBS /1997 /5'6" / 500Cr *1998 / 5'4" / 200Cr. * Cont: K.C. Reddy- Hyd Ph: 9347807015

Reddy/ MBBS / MD / Most Beautiful/ 1999/5'4"/200Cr *1994/5'6"/100Cr *1995 /5'3"/50Cr (The only Daughter). * Cont: K.C. Reddy-Hyd- Ph: 9347807015

Reddy/Divorcee / MBBS/MD/1991/5'2"/ 40Cr *B.Tech/1993/10Cr *1988/5'6"/30Cr *1985/5'5"/400Cr *MD/1994/5'5"/50Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015

Reddy/B.Tech/1996/5'7"/50Cr *1995/ 5'5"/120Cr *1995/5'5"/70Cr *1993/ 5'3"/ 500Cr *1997/5'4"/150Cr. * Cont: K.C. Reddy-Hyd-Ph: 9849321309/9347807015

Reddy/B.Tech / 1996/5'4"/30Cr * 1998/ 5'5"/ 100Cr *1996/5'7"/40Cr *1995/ 5'7"/ 10Cr *1998/5'4"/30Cr. *Cont: K.C. Reddy-Hyd- Ph: 9849321309/ 9347807015

Reddy/B.Tech/1993/5'6"/50Cr *1990/5'4"/ 50Cr *1992/5'4"/25Cr *1996/5'5"/100Cr/ 1993/5'7"/100Cr. * Cont: K.C. Reddy-Hyd- Ph: 9849321309/9347807015

గంగపుత్ర(బెస్త): 29/5'8"/ M.Tech, GOVT. Job 18-L P/A OWN House వరుడికి తగిన వధువు కావలెను. కట్న ప్రసక్తి లేదు. 9581616774 [HA-12575]

SC మాల/ఏకైక కుమారుడు / B.Teh/ Govt.Asst. స్టాటిస్టికల్ ఆఫీసర్/1 లక్ష PM/ 5'10" ఎత్తు/31 సం॥ల వరుడికి అందమైన వధువు కావలెను. Ph: 8897389698 [HA-13219]

SC మాదిగ & క్రిస్టియన్/B.Tech (EEE)/ C.Govt.బ్యాంక్ మేనేజర్/ యూనియన్ బ్యాంక్ / 75000/-PM/ 5'8" ఎత్తు/28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9515755529, 9703978131 [HA-13219]

SC మాల & క్రిస్టియన్/M.Tech (IT)/ Govt. A.E.E / ట్రాన్స్‌కో/ 18 Lakhs. PA/ 5'8" ఎత్తు/28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9676995093 [HA-13219]

యాదవ / కట్న ప్రసక్తి లేదు/CA/అకౌంటెంట్/80,000/-PM/ 5'10" ఎత్తు /28 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. Ph: 7075953400, 7842467951 [HA-13221]

కుల ప్రసక్తి లేని, 37 సం॥ల బిజినెస్ చేస్తున్న వరుడికి రెండవ, విడో పిల్లలు ఉన్న వారైనా వధువు కావలెను. డౌరీ ప్రసక్తి లేదు. Ph: 6301055248, 7396730091 [HA-13221]

ప్రభుత్వ ఉపాధ్యాయుడు, సంవత్సరానికి 11 లక్షల ఆదాయం, అందమైన 50 years, Divorce, వరునికి అందమైన పిల్లలు లేని, లేక బాదరబందిలేని వధువు కావలెను. Cast నోబార్, డైరెక్ట్. ఫోన్: 7981235733 [H-788107]

వైశ్య(డైరెక్ట్) 52/5'3 లేట్ మ్యారేజ్ B.A.,B.L. బిజినెస్ చేస్తున్న వెల్‌సెటిల్డ్ వరునికి వధువు కావలెను. (1లేదా 2వ మ్యారేజి) A.P., W.G.Dist., తణుకు. సంప్ర: 93812 12746. [P-1871]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి Citizen, BS, 27, 6' 1", Engineer, 150 K, 100 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 30, 5' 11", Engineer, 150 K, H1, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 26, 6', Data Analyst, 25 Crores, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 11", Deloitte, 170 K, H1, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి BE, MBA, 25, 5' 5", Consultant, 12 L P/A, 25 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Canada, BE, MS, 26, 5' 2", Analyst, 115 K, 8 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Govt, MBA, 27, 5' 3", 18 L P/A, 18 Crores, Hyd, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 26, 5' 5", Sr SWE, 120 K, 4 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి BE, MS, 28, 6' 1", SWE, 200 K, 80 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Australia, BE, MS, 29, Analyst, Rich Family, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 26, 5' 11", PG Doctor, Hyd, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, CFA, 49, 5' 6", Sr Consultant, 18 L P/A, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 26, 5' 4", 10 Crores, Hyderabad, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 4", Amazon, 200 K, USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 27, 5' 3", Analyst, 12 L P/A, 20 Crores, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, MSc, 37, 5' 4", Hyderabad, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818. LETTER

Reddy/40/5.8/B.Tech/soft ware Employee good salary any 1st and 2nd FAIR అందమైన అమ్మాయి తోడుకు కావలెను. Direct contact: 7337586682. [L-806272]

క్రిస్టియన్ మాల 40, 6 ft ప్రైవేట్ జాబ్ వరుడుకి వధువు కావలెను. కులం, కట్నం పట్టింపు లేదు. విడోయర్స్, డైవర్సీస్. నో బ్రోకర్స్, ఓన్లీ జెన్యూన్ కాల్ 9550913919 [Y-784392]

B.TECH, MBA, 5'8", 29 Y ,handsome, affluent SC telugu Boy in family business with bureaucratic parents, seeks beautiful well educated telugu girl from good family. Cont: 90142 69518. [B-536]

★★

కుల పట్టింపు లేదు, MBA, 40, 5.8, ఎరుపు సొంత బిజినెస్ 10Cr ప్రాపర్టీ వరునికి విడో, లేటు, డైవర్సీ, 45 సం॥ లోపు వధువు కావలెను.(నోబ్రోకర్స్): 81438 97696 [B-1184082]

వరుడు కావలెను



రెడ్డి/ 28y ./ B.Tech / SWE / 14L PA/ 9 Acers ఫామ్‌ల్యాండ్ గల సాంప్రదాయ కుటుంబ వధువుకు వరుడు కావలెను. Ph: 9553652167 [H-793546]

రెండవ మ్యాచ్/Widow/46/DPRO Officer/ 1.7L PM/Own Villa, 30A Land/ 16 కోట్ల ఆస్తులు గల ఆర్థికంగా స్థిరపడిన వధువుకు కుల ప్రసక్తిలేని వరుడు కావలెను. Ph: 7207586729 [H-793546]

కాపు / 30y / M.Com / Govt.Emp/ 95,000/-PM/Hydలో Own House/ కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9848226983 [H-793546]

రెడ్డి/విడో/50y/Fair, నెల్లూరు/Govt. Job / Own House (Rents) Well Settled ఏ బాదరబంధీలేని అందమైన ఏకైక వధువుకు వరుడు కావలెను. Ph: 7997175138 [H-793546]

రెడ్డి/ 26y /Fair / MBA / Business/15 Lakhs P/కోట్ల ప్రాపర్టీ గల ఏకైక వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 6309344166 [H-793546]

రెడ్డి/2nd మ్యారేజ్ : కుల, మత, ఆస్తి ప్రసక్తి లేదు/వయసు: 30/ఎత్తు: 5'4"/బిజినెస్‌లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం OK). Ph: 8143011223 [HA-13219]

SC మాల/25/ 5'5" /B.Tech(NIT) /Preventive Officer in Customs/65,000/-PM అందమైన సాంప్రదాయక కుటుంబానికి చెందిన వధువుకు తగిన వరుడు కావలెను. Ph: 7095019114 [HA-13219]

రెండో పెళ్ళి/63y&61y&59y&57y&55y &53y & 51y& 50y &48y &47y& 46y &44y & 43y& 42y& 40y& 39y&37y &35y& 33y&31y& 30y &28y& 26y & 24y/ "మాసేవ" (Since 1998): PH/WA: 9291503949 [HA-13219]

కమ్మ/ 29y / 5'6"/ V.Fair / B.Tech/SWE Hyd/20L P/A, *28y/5'4"/Fair/MBA, Hyd 8L P/A, India or US మ్యాచెస్ కమ్మ వరులు కావాలి. Ph: 8019658575, 7386338574 [HA-13219]

SC హిందూ/25/5'4"/B.Tech/SWE/ 60,000/- PM & 32/5'4"/ B.Tech Digital Assistant/ 40,000/-PM వెల్ సెటిల్డ్ గల అందమైన అమ్మాయిలకు తగిన వరులు కావలెను. Ph: 9949919285 [HA-13219]

2వ పెళ్లి/43y/ పిల్లలులేని Govt. ఎంప్లాయి / 75000/-PM / అందమైన వధువుకు సెటిల్డ్ ఎంప్లాయి వరుడు కావలెను. Ph: 8340059430 [HA-13219]

SC మాల & క్రిస్టియన్/M.Tech (EEE) / C.Govt. డిప్యూటీ మేనేజర్/ SBI/ 65000/- PM/5'4" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9676995093 [HA-13219]

ఆస్తి,కుల పట్టింపులేని వధువుకి వరుడు కావలెను/60y/విడో/ఫ్యామిలీ పెన్షనర్/ 50,000/-PM/ఫైనాన్స్ బిజినెస్/1L PM/పిల్లలులేరు. ఫోన్: 6281731720. [H-793393]

రెడ్డి/విడో/49y/5'5"/V.Fair/Gov Teacher సొంత ఇల్లు & రెంట్స్/25 ఎకరాల పొలం/3L PM / సాంప్రదాయకమైన వెల్‌సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తి లేదు. ఫోన్: 7093717220. [H-793393]

రెడ్డి/విడో/58y/ఎర్రని ఛాయ/ప్రభుత్వ రిటైర్డ్/ 22 ఏళ్ళు కల వెల్‌సెటిల్డ్ సాంప్రదాయ వధువుకు స్నేహ స్వభావం కల వరుడు కావలెను. ఫోన్: 9121509718. [H-793393]

కాపు/విడో/52y /డిగ్రీ/ప్రైవేట్‌జాబ్/ సొంత ఇల్లు/9 ఎకరాల ల్యాండ్ కల వధువుకు కుల, ఆస్తి పట్టింపులేని వరుడు కావలెను. ఫోన్: 9703982351. [H-793393]

2వ పెళ్ళి/కులప్రసక్తి లేదు/ 50y/MBBS MD/ GOVT డాక్టర్/3లక్షలు PM / సొంత ఇల్లు/ రెంట్స్ / 100 కోట్ల ఆస్తి గల పిల్లలులేని తెల్లని అందమైన వరుడికి వధువు కావలెను. (పిల్లలున్నా ok). ఫోన్: 8341454870. [H-793393]

క్రిస్టియన్ మాదిగ/50 లక్షల ఆస్తి/B.Tech /Govt. Asst ఇంజనీర్/RWS/60,000/- PM/ 5'5" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9963410191. [HA-13210]

రజక/ B.Tech /Govt. క్యాషియర్/ ఇండియన్ బ్యాంక్/32,000/- PM/ 5'4" ఎత్తు/24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9515942275. [HA-13210]

క్రిస్టియన్ మాల/ఏకైక కుమార్తె/B.Tech/ C. Govt. Sr.Asst/ఇస్రో/ 50,000/- PM/ 5'5" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9966760501. [HA-13210]

రజక/B.Tech/C.Govt. బ్యాంక్ P.O/ SBI/50,000/-PM/5'4" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8341650195. [HA-13210]

వడ్డెర/M.SC/Agri/అగ్రికల్చర్ Dept/Govt. అగ్రికల్చర్ ఆఫీసర్/45,000/- PM/ 5' 4" ఎత్తు/25సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8341650195. [HA-13210]

డైవర్సీ 2వ పెళ్ళి 39 yrs Govt ఎంప్లాయ్ 2,75,000/- (pm) వెల్ సెటిల్డ్, కులపట్టింపు లేని అందమైన వధువుకి వరుడు కావలెను. (పిల్లలు ఉన్న & ఇల్లరికం Ok) సంప్ర: 7386550413 [H-793631]

రెడ్డి 35yrs/5'4"/1st మ్యాచ్/ కులపట్టింపు లేదు/ ఫెయిర్/ MA. English/ Govt. ఎంప్లాయ్ 60k (pm) వెల్ సెటిల్డ్, ఫ్యామిలీ & సొంత ఇల్లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం Ok) సంప్ర: 8008474869 [H-793631]

2వ పెళ్లి/ కుల ప్రసక్తి లేదు/ 40yrs/ PG/ Govt. ఆఫీసర్ 3 లక్షలు (pm) సొంత ఇల్లు+కార్ పిల్లలు లేని 100 కోట్ల ఆస్తి గల V.ఫెయిర్ వెల్ సెటిల్డ్ వధువుకి వరుడు కావలెను. (పిల్లలు ఉన్న & ఇల్లరికం Ok) 7396213824 [H-793631]

కాపు 45yrs/ కులపట్టింపు లేదు/ 2nd మ్యాచ్, Govt ఎంప్లాయ్ 75K(PM), వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ బిజినెస్ & 4 సొంత ఇల్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం Ok) సంప్ర: 9492081545 [H-793631]

CNB: IInd Match కాపు 42/5'4"/ MBA సెంట్రల్ Govt Job 10-L P/A OWN House అందమైన వధువుకు వరుడు కావలెను. (No. Issues) 7702195227 [HA-12575]

వడ్డెర/B.Sc / Govt.AEO / అగ్రికల్చర్ Dept/ 40,000/-PM/5'4" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 7075953400, 7842467951 [HA-13221]

రెడ్డి/విడో/54Y/ongolలో సొంత ప్లాట్లు/ HYD లో/ సొంత బిజినెస్, రెంట్స్/ మంచి ఆస్తి గల వధువుకి కుల, ఆస్తి ప్రసక్తి లేని వరుడు కావలెను. (అర్జెంట్) (ఇల్లరికం ok) (నో బ్రోకర్స్.) 7799083500, 7386880643 [H-788107]

వాకలి/Hyd 33 yr/5'6"/ ఫెయిర్/ MBA/ ప్రైవేట్ జాబ్ 60k (pm), Good Looking అందమైన వధువుకి తగిన వరుడు కావలెను. సంప్రదించండి. 8688671906 [H-788107]

బ్రాహ్మణ/24/5'3"/B.Sc *27/5'4"/MBA *30/ 5'3"/ B.Sc *27/5'2"/ఇంటర్ *32/5'2"/ ఇంటర్ వధువులకు వరులు కావలెను. జాబ్/ బిజినెస్ / పురోహితులకు త్వరగా కుదుర్చబడును. Ph: 7842635086 [HA-13891]

మాల : B.Tech, MS (USA), 5'3/30 yr / 150 K / 1 Cr / US లో చేస్తున్న వధువు కొరకు అమెరికాలో చేస్తున్న వరుడు సంప్ర ✆ 81065 01199 [B-535]

Reddy/ 32/5'3"/PG/ Doctor Seeks Groom Doctor, Engineer, Business, Local or Abroad. Ph: 9391198332 [HA-13221]

★★

బ్రాహ్మణ మరియు రెడ్డి విడో 58 Yrs సొంత ఇల్లు గల Govt. ఉద్యోగి పిల్లలు లేని వధువుకి వరుడు కావలెను. సంప్ర: 9000438044. [T-4766]

యాదవ/31yrs/5'.4"/B.Tech /ప్రభుత్వ ఉద్యోగినికి తగిన ప్రభుత్వ ఉద్యోగి / ఆర్థిక స్తోమత గల వరుడు కావలెను. డైరెక్ట్ సంప్ర: 7997486067, నో బ్రోకర్స్. [T-1261157]

మాల క్రిస్టియన్స్ 2nd Match వయస్సు 32 5'3", B.Tech. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, జీతం: లక్ష రూపాయలు వధువుకి వరుడు సాఫ్ట్‌వేర్ ఎంప్లాయ్ కావలెను. (క్రిస్టియన్స్ (or) హిందూస్) ✆ : 77949 11019 [R-1151833]

వేదికలు



శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/Est: 1995, గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, 1st/ 2nd దేశ/విదేశ సంబంధాలకై సం॥ S.రాములు గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకురాలు: స్వర్గీయ S.శారదాగౌడ్, Ph: 8790690909 [H-793387]

ధృవ మ్యారేజెస్. అన్ని కులాల వారికి 1/2/విడో/డైవర్స్ తగిన సంబంధాలు చూడబడును. 22 నుండి 60 సం॥ వారికి. 9949395407 [H-793556]

Brahmin పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13220]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13220]

Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13220]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 9949233422/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13220]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Nikhil, Ph: 7032712544/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-13220]

పెళ్లి సంబంధాలు-కాపు, మున్నూరు కాపు, తెలగ, బలిజ, చౌదరి, రెడ్డి కులస్తులకు, సాఫ్ట్ వేర్స్, డాక్టర్స్, అబ్రాడ్ వారికి Specialగా చూడబడును, పూర్ణ మ్యాట్రిమోనీ, తిరుపతి, 7093722724. [T-1983]

★★

Kalyani Matrimony: గౌడ, కాపు మరియు అన్ని కులాల వారి ఉన్నతమైన సాంప్రదాయబద్ధమైన పెండ్లి సంబంధాల కొరకు వెంటనే సంప్ర: 8500747535/ 9533133969. kalyanimatrimony.in [H-793389]

Reddys-Naidus Matrimony- రెడ్లు- నాయుడులకు మాత్రమే- ఫ్రీ రిజిస్ట్రేషన్ & క్విక్ రెస్పాన్స్. వాట్సప్: 7337355435, చిత్తూరు. [T-4793]

సాక్షి పెళ్ళిచూపులు ప్రకటనల కొరకు

3+2 3 ప్రకటనలకు చెల్లించండి 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

AP+TS+Metros: (Chennia + Bengaluru + Delhi + Mumbai)	1800/- for 4 Lines, 485/- Extra Line
Telangana: (Incl. Hyd)	1100/- for 4 Lines, 300/- Extra Line
Andhra Pradesh: (Incl. Hyd)	1350/- for 4 Lines, 375/- Extra Line

* Color 25% Extra | గమనిక: ప్రకటనలపై 5% GST అదనం

అనంతపూర్-9912220718 | గుంటూరు - 9912220349
కర్నూలు - 9010825556 | విజయవాడ - 9912225442
YSR కడప - 9951602932 | తాడేపల్లిగూడెం-9912220558
తిరుపతి - 9912220586 | రాజమండ్రి - 9912220358
నెల్లూరు - 9951602861 | విశాఖపట్నం - 9912220550
ఒంగోలు - 9912225431 | శ్రీకాకుళం - 9912220343

సాక్షి కార్యాలయంలో లేదా ... హెడ్ ఆఫీస్, ... విజయవాడ-10, ✆ 9912225442, sakshivjs@gmail.com

● అయ్యప్ప మాలధారణ భక్తులు భారీగా తరలిరావడంతో కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయం శబరిమలను తలపించింది. శనివారం ఉదయం నుంచి స్వామివారి దర్శనార్థం భక్తులతో పాటు అయ్యప్ప భక్తులు భారీగా వచ్చారు. దీంతో ఆలయం కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్లన్నీ నిండిపోవడంతో అధికారులు మహాలఘు దర్శనం ఏర్పాటు చేశారు. క్యూలైన్‌లో భక్తులకు ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, ఈఓ వెంకటేశు తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేశారు.

అంబేడ్కర్ విగ్రహానికి అవమానం

టీడీపీ శ్రేణులే ఈ దుశ్చర్యకు పాల్పడ్డాయని కత్తి పద్మారావు ఆరోపణ

పొన్నూరు:గుంటూరు జిల్లా పొన్నూరులో అంబేడ్కర్ విగ్రహం వద్ద ఓ వ్యక్తి అవమానకర చేష్టలకు దిగటం ఉద్రిక్తతకు దారితీసింది. ఈ ఘటన పట్ల దళిత సంఘాలు, జై భీమ్ సభ్యులు ఆందోళనకు దిగారు. పొన్నూరు ఐలాండ్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ప్రాంతీయ గ్రంథాలయ ఉద్యోగి, టీడీపీ సానుభూతిపరుడు ముప్పవరపు శ్రీనివాసరావు అవమానకరంగా ప్రవర్తించాడు. దుస్తులు విప్పి.. పక్కన ఉన్న మెట్లపైకి ఎక్కి విగ్రహంపై మూత్ర విసర్జన చేశాడని స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై దళిత సంఘాలు, జై భీమ్ సభ్యులు ఆందోళనకు దిగారు. అంబేడ్కర్‌ను అవమానించిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సుమారు రెండు గంటలపాటు వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సంఘాల నేతలతో చర్చలు జరిపినా ఫలితం లేదు. కాగా, ఈ ఘటనలో ఎవరి ప్రమేయం ఉన్నా ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. వారణాసిలో ఉన్న ఆయన జిల్లా ఎస్పీతో మాట్లాడారు. అంబేడ్కర్ లాంటి విశిష్ట వ్యక్తులను అగౌరవపరిచే చర్యలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. కాగా, ఈ ఘటనకు పాల్పడింది టీడీపీ శ్రేణులేనని దళిత మహాసభ వ్యవస్థాపకుడు డాక్టర్ కత్తి పద్మారావు ఆరోపించారు. జనవరిలో విజయవాడలో 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించబోతున్న తరుణంలో అగ్రకులాలకు చెందిన వారు ఆయనను అగౌరవపరుస్తూ విషం చిమ్ముతున్నారన్నారు. దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సీఎం జగన్‌కు లేఖ రాశారు.



అంబేడ్కర్ విగ్రహం వద్ద వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

నేటి నుంచి 'కృష్ణవేణి సంగీత నీరాజనం'

సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహణ

సాక్షి, అమరావతి: మన సంస్కృతి, వారసత్వ సంప్రదాయాలను చాటి చెప్పడంతో పాటు పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు భారత పర్యాటక, సాంస్కృతిక మంత్రిత్వ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా 'కృష్ణవేణి సంగీత నీరాజనం' వేడుకను నిర్వహించనున్నారు. సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నుంచి ఈనెల 12వ తేదీ వరకు విజయవాడలోని దుర్గా ఘాట్, తుమ్మలపల్లి కళాక్షేత్రం, పున్నమి ఘాట్, బెర్మ్ పార్కు వేదికలపై ఈ కార్యక్రమం జరగనున్నది. ఈ వేడుకలో శాస్త్రీయ సంగీతంతో పాటు హరికథ, ప్రాంతీయ వంటకాలు, స్థానిక హస్తకళలు, చేనేత వస్త్రాల ప్రదర్శన వంటివి ఏర్పాటు చేయనున్నారు. 21 మంది ప్రసిద్ధ సంగీతకళాకారులు ఈ వేడుకలో పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పూర్తి వివరాలకు https://krishnavenimusicfest. comలో చూడవచ్చు.

కులవాదులను తరిమికొడతాం

1,168వ రోజు రిలే దీక్షలో బహుజన నాయకులు

తాడికొండ: ఒక సామాజికవర్గానికి చెందిన వారికే రాష్ట్రాన్ని దోచిపెట్టి, పేదల హక్కులను అడ్డుకుంటూ ఇబ్బందులకు గురిచేస్తున్న చంద్రబాబు అండ్‌కోను రాజకీయంగా తరిమికొడతామని బహుజన పరిరక్షణ సమితి నాయకులు హెచ్చరించారు. తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్ యాక్సెస్ రోడ్డు జంక్షన్‌లో బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు శనివారం నాటికి 1,168వ రోజుకు చేరుకున్నాయి. పలువురు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఓ సామాజికవర్గమంతా కట్టగట్టుకుని కోల్పోయిన అధికారాన్ని తెచ్చుకునేందుకు చేస్తున్న ఆగడాలు బహుజనులను హక్కులకు దూరం చేస్తున్నాయని మండిపడ్డారు. పేదవారికి ఇళ్ల స్థలాలు, ఇల్లు అందకుండా తప్పుడు కేసులు వేసిన వ్యక్తులపై తగిన చర్యలు తీసుకోవాలని న్యాయస్థానాలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో పేదలకు ఇంగ్లిష్ మీడియం విద్య, అభివృద్ధి వికేంద్రీకరణ ద్వారా సమాన హక్కులు పొందకుండా బాబు అండ్ కో అడ్డుకుంటున్నారన్నారు. రాజధాని పేరుతో రూ.3.50 లక్షల కోట్లు దోపిడీ చేసిన చంద్రబాబు కోర్టుల ద్వారా బెయిల్ తెచ్చుకుని అధికారం కోసం రోడ్ల వెంబడి తిరుగుతూ దాడులు చేయిస్తున్నారని విమర్శించారు. పలు కుంభకోణాల్లో నిందితుడు, ఆర్థిక ఉగ్రవాది చంద్రబాబును వెంటనే అరెస్టు చేసి జైలులో పెట్టి తమకు రక్షణ కల్పించాలని కోరారు. ప్యాకేజీ ఇస్తేగానీ బయటకు రాని పవన్‌కళ్యాణ్ రాష్ట్రంలో పోటీ చేస్తే.. నోటాకు వచ్చినన్ని ఓట్లు కూడా రావని ఎద్దేవా చేశారు. నాయకులు ఏటూరి ఆదాం, మాదిగాని గురునాథం, పులి దాసు, కారుమూరి పుష్పరాజు, నూతక్కి జోషి తదితరులు పాల్గొన్నారు.



Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.